Pubilshed from Vijayawada
PRGI NO : APTEL/2011/41440

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు
Prajabhoomi Telugu Daily
www.prajabhoomi.com




విజయవాడ Vijayawada | సంపుటి : 14 Vol.No : 14 | సంచిక : 152 Issue No.152 | ఆదివారం Sunday | అక్టోబరు 26, 2025 26 October 2025 | ఎడిటర్ : రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి Editor : Ankireddypalle Ramamohan Reddy | పేజీలు : 12 Pages 12 | వెల : 3 రూ Rs 3/-
Published From : Vijayawada, Anathapuramu, Eluru, Kadapa, Kakiknada, Tirupathi Circulated at Andharapradesh & Telangana



లాలూ, రబ్రీ సర్కార్ వస్తే..

## మళ్లీ ఆటవిక పాలనే

అమిత్ షా

ప్రజాభూమి, ప్రతినిధి పాట్నా : బీహార్ అసెంబ్లీ ఎన్నికలు దగ్గరపడుతున్నకొద్దీ నేతల ప్రచారాలు కూడా ఊపందు కున్నాయి. నేడు ఖగారియాలో జరిగిన ఎన్నికల ప్రచారంలో బిజెపి సీనియర్ నేత, కేంద్ర హౌంమంత్రి అమిత్ షా పాల్గొన్నారు.

2 పేజీలో..



12 వేల ప్రత్యేక రైళ్లు

## ఎక్కడున్నాయి?

» రాహుల్‌గాంధీ

ప్రజాభూమి, ప్రతినిధి న్యూఢిల్లీ : బీహార్, జార్ఖండ్‌తో పాటు పలు ఉత్తరాది రాష్ట్రాల ప్రజలు ఛట్ పండుగను బాగా జరుపుకుంటారు. ఈ పండుగ సందర్భంగా ఎక్కడకెక్కడికో వలస వెళ్లిన బీహార్ ప్రజలు స్వరాష్ట్రానికి చేరుకుంటారు.



# కూటమిలో కాక రేపుతున్న కొలికపూడి..?

(రామమోహన్ రెడ్డి)

కొలిక పూడి శ్రీనివాస రావు .ఈ పేరు ఉభయ తెలుగు రాష్ట్రాలకే గాక ప్రపంచంలో ఉన్న తెలుగువారికి పరిచయం అక్కర్లేనిది. ఎందుకంటే 2019 సార్వత్రిక ఎన్నికల్లో నవ్యాంధ్రప్రదేశ్ లో వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తొలినాళ్ళ నుంచి అలుపెరుగకుండా అనేక వేదికల ద్వారా అమరావతి అభివృద్ధి అనే అజెండాను ఈయన భుజస్కంధాలపై వేసుకుని అప్పటి ప్రభుత్వం పై దుమ్మెత్తిపోశారు. ఒకానొక దశలో మీడియా వేదిక గా బిజెపి నేతపై చెప్పేత్తి కొట్టారు.అది ఆనాడు ఆవేదన అనుకున్నారు అందరూ.కానీ అదే ఆవేశం ఇప్పుడు కూడా ఉండటం తో అధిష్టానం ఆలోచన లో పడ్డది.వివేకవంతుడైనా వారికే ఎమ్మెల్యే సీటు ఇచ్చినా ఇంత అవివేకం గా తయారు కావడం దేనికీ అన్న ప్రశ్న అధిష్టానం మనసులో కలచి వేయడం అనేక మార్లు హెచ్చరికలు, సర్దుబాటు అయ్యి ఒకానొక దశలో ముఖ్యమంత్రి చంద్రబాబు సైతం కొలికపూడి ని దూరం పెట్టారన్నది వాస్తవం.

» ఆది నుంచి వివాదాస్పదుడి గానే ముద్ర » ప్రతిపక్ష మే కాదు సొంత పార్టీ నేతలపైన వెనుకాడని వైనం » 16 నెలల్లో ఎన్నో పొరపెచ్చులు » నాడు ఎంపీ చిన్ని నే సమస్య పరిష్కారకుడు » నేడు చిన్నీనే అసలు సమస్య అంటూ విమర్శలు » సంచలనం లేపుతున్న కొలికపూడి వ్యాఖ్యలు » అధిష్టానం ఆదేశాలు పట్టించుకోని వైనం » తాను చెప్పాలనుకున్నది చెప్పడమే » రేషన్ మాఫియా డాన్ రామచంద్రుడి దే నిజమే » కూటమి కి కొరకరాని కొయ్యగా కొలికపూడి మారాడా » మొదటిసారే ఇలా అయితే ఇక ఇదే చివరి సారి కానుందా » నాడు ఓ తహసీల్దార్ పై యుద్ధమే చేశారు » సర్పంచ్ నే . చె... కొడతానన్నారు » నేడు ఎంపీ చిన్నికే చీవాట్లు పెడుతున్నారు » అధిష్టానంకు అంతుచిక్కని వైనం » ఎంపీ చిక్కుల్లో పడినట్లేనా » ఎవరి దారి వారిది..ఎడారిది ప్రజల దారి.. » రసకందాయంలో తిరువూరు రాజకీయాలు

2 పేజీలో..

పట్టుమని పదహారు నెలల పాలనలో ఎన్నో వివాదాస్పద వ్యాఖ్యలు. మరెన్నో వివాదాలు. పాలిచ్చే ఆవును వదులుకుని తన్నే ఎద్దును తెచ్చుకున్నా మా అన్న ధోరణిలో అధిష్టానం ఆలోచన లో పడ్డ చేసేదేమి లేక కొనసాగిస్తు న్నట్లుగా ఉన్నారన్నా అపవాదు కూడా కొలికపూడి మూటగట్టుకుం టున్నారున్న అనుమానాలు ఇప్పటికే వ్యక్తమయ్యాయి .ఎందుకిలా అని వివరాల్లోకి వెళితే..



## 'మొంథా' వస్తోంది..

» అందరూ అప్రమత్తంగా ఉండండి
» ఎటువంటి ప్రాణ, ఆస్తినష్టం జరగకూడదులి
» ముందస్తు చర్యలతో తక్షణం సన్నద్ధమవ్వండి
» అత్యవసర సేవలకు ఆటంకం లేకుండా అధికార యంత్రాంగం పనిచేయాలి
» జిల్లా కలెక్టర్లు, ఎస్పీలకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశం
» వాతావరణ శాఖ రెడ్ అలెర్ట్‌తో సీఎం చంద్రబాబు టెలీ కాన్ఫరెన్స్

ప్రజాభూమి ప్రధాన ప్రతినిది, అమరావతి: రాష్ట్రానికి 'మొంథా' తుఫాను పొంచివున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, ఇతర ఉన్నతాధికారులతో శనివారం టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. 'మొంథా' తుపాన్ రాష్ట్రంపై ఈనెల 26, 27, 28, 29 తేదీల్లో తీవ్ర ప్రభావం చూపించనుందని వాతావరణ శాఖ రెడ్ అలెర్ట్ జారీ చేయడంతో అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని సీఎం సూచించారు.

2 పేజీలో..

మైనార్టీ యువతకు జర్మనీలో

## ఉద్యోగావకాశాలు

మంత్రి ఎన్ఎండి ఫరూక్



ప్రజాభూమి, ప్రతినిధి అమరావతి : రాష్ట్రంలో మైనార్టీ యువతకు జర్మనీలో ఉద్యోగావకాశాలను ప్రభుత్వం కల్పిస్తున్నట్లు మైనార్టీ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం, నైపుణ్యాభివృద్ధి సంస్థ, ఓవర్సీస్ మ్యాన్ పవర్ కంపెనీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (ఓఎంసి ఎపి), ఐఇఎస్ సహకారంతో జర్మనీలో ఎలక్ట్రిషియన్ ఉద్యోగాల కోసం అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రెండేళ్ల ఐటిఐ, మూడేళ్ల ఎలక్ట్రిషియన్ ట్రేడ్ విద్యార్హత కలిగి, వయోపరిమితి గరిష్టంగా 30 ఏళ్లలోపు ఉండి, ఎలక్ట్రిషియన్ పనుల్లో కనీసం రెండేళ్ల అనుభవం ఉన్న అభ్యర్థులు జర్మనీలో ఉద్యోగాలకు అర్హులన్నారు. ఉద్యోగాలకు ఎంపికైన వారికి నెలకు రూ.2,600 నుంచి 2,700 యూరోలు (భారత

- మిగతా 2లో..

## మొంథా తుపాను...


కాకినాడ తీరం తాకే అవకాశం ఉంది

» ప్రజలకు ఎప్పటికప్పుడు సమాచారం తెలియజేస్తూ అప్రమత్తం చేయండి
» ఏలేరు రిజర్వాయర్ ఆయకట్టు రైతులకి ముందస్తు సమాచారం ఇవ్వండి
» తుపాన్ హెచ్చరికల నేపథ్యంలో కాకినాడ జిల్లా కలెక్టర్ కు దిశానిర్దేశం చేసిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్



ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి : బంగాళాఖాతంలో ఏర్పడిన మొంథా తుపాను కాకినాడ పరిసరాల్లో తీరాన్ని తాకే అవకాశం ఉందన్న వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. ఎలాంటి పరిస్థితులనైనా ఎదుర్కొనేందుకు యంత్రాంగం సన్నద్ధంగా ఉండాలని తెలిపారు. శనివారం కాకినాడ జిల్లా కలెక్టర్ తో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు.

- మిగతా 2లో..



## ఈ దశాబ్దం మోడి దే

సిఎం చంద్రబాబు

ప్రజాభూమి, ప్రతినిధి అమరావతి : ఈ దశాబ్దం మోడీ దే అని ఎపి సిఎం చంద్రబాబు నాయుడు అభివర్ణించారు. ఎన్డీయే ప్రగతిశీల ప్రభుత్వమని కొనియాడారు. పీటీఐకి ఇచ్చిన ఇంటర్వ్యూలో భాగంగా వ్యాఖ్యలు చేశారు. త్వరలో జరగబోయే బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీయే విజయం సాధిస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. బీహార్ సిఎం నీతీష్ కుమార్, అధికార కూటమి అభ్యర్థుల తరపున ప్రచారం చేస్తానని వెల్లడించారు.





ప్రాజెక్ట్ డైరెక్టర్ నిర్లక్ష్యమే

## భర్త ప్రాణాలు తీసింది

» టెక్నికల్ అసిస్టెంట్ మృతిపై భార్య ఆరోపణ » బాధిత కుటుంబానికి సహాయం కోసం పోరాటం

ప్రజాభూమిప్రత్యేకప్రతినిధి (అమరనాథ్) - తిరుపతి : తిరుపతి జిల్లాలో సాంకేతిక సహాయకుడిగా విధులు నిర్వహించిన వి కోటేశ్వరరావు మృతి కేసు చుట్టూ తీవ్ర చర్చ మొదలైంది. ఆయన భార్య విందూరు మల్లేశ్వరి కన్నీటి పర్యంతమై తన భర్త ప్రాణాలు తీసినది జిల్లా ప్రాజెక్ట్ డైరెక్టర్ నిర్లక్ష్యమేనని ఆరోపిస్తూ, న్యాయం కోసం తాను పోరాటం చేస్తున్నట్లు తెలిపారు. బాలయపల్లి మండలం నిడిగల గ్రామానికి చెందిన కోటేశ్వరరావు, గూడూరు మండల పరిధిలో టెక్నికల్ అసిస్టెంట్‌గా పని చేసేవారు. 2022-23 ఆర్థిక సంవత్సరంలో దొరవారిసత్రం మండలంలో జరిగిన సోషల్ ఆడిట్‌లో కొలతల తేడాల పేరుతో ఆయనను సస్పెండ్ చేశారు. అప్పటి నుండి కోటేశ్వరరావు నిర్దోషి అని చెబుతూ న్యాయం కోసం తిరుపతి జిల్లా డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ (పిడి) కార్యాలయాన్ని వదల్లేదు. మల్లేశ్వరి తెలిపిన వివరాల ప్రకారం, తన భర్త ప్రతీ రోజు ఉదయం నుంచి సాయంత్రం వరకు కార్యాలయం వద్దే కూర్చుని బాధను వ్యక్తం చేసేవారని, కానీ అధికారులు లోపలికి కూడా అనుమతించలేదని వేదనతో చెబుతున్నారు. ఆయన మాట ఎవరూ వినలేదు. తన నిర్దోషిత్వం నిరూపించుకునే అవకాశం కూడా ఇవ్వలేదు.

2 లో



దూసుకొస్తున్న

## తుపాను

» జిల్లాల్లో భారీ వర్షాలు
» ఆగ్నేయ బంగాళాఖాతంలో అల్పపీడనం
» ఆదివారం సాయంత్రానికి వాయుగుండంగా, సోమవారం నాటికి తుపానుగా మారే అవకాశం

⏭ వివరాలు 2లో..

# సంపాదకీయం

## బీహార్‌లో వేడెక్కుతున్న రాజకీయం !



బీహార్ శాసనసభ ఎన్నికల వేళ విమర్శలు, ప్రతి విమర్శలతో ప్రచారం వేడెక్కింది. ఆర్‌జెడి పరిపాలన నాటి అవినీతి గురించి వందేళ్లయినా చర్చించుకుంటారని ప్రధాని మోడీ చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపాయి. దీనిపై ఆర్జెడి నేత తేజస్వి యాదవ్ ఘాటుగానే స్పందించారు. డబుల్ ఇంజిన్ సర్కార్‌తో బీహార్‌కు ఒరిగిందేమిటని నిలదీశారు. ఇకపోతే ఇక్కడ ఎన్నికలను ఎదుర్కొంటున్న ఇండియా బ్లాక్ మహ ఠట్‌బంధన్ తమ ముఖ్యమంత్రి అభ్యర్థిగా ఆర్‌జెడి నేత తేజస్వీ యాదవ్‌ను ఏకాభిప్రాయంతో ప్రకటించి అధికార జెడియు నేతృత్వంలోని ఎన్‌డిఎకి తిరుగులేని సవాల్ విసిరింది. అయితే కూటమి నేతల మధ్య ఏకాభిప్రాయం మాత్రం కుదరలేదు. అందుకే పలుచోట్ల పరస్పర పోటీకి దిగారు. దీనికితోడు ప్రచార పోస్టర్లలో రాహుల్ బొమ్మ లేకుండా ఆర్‌జెడి ముందుకు వెళుతోంది. ఇవే అంశాలను ఎన్‌డిఎ ఎత్తిచూపు తోంది. వారిమధ్యన పొత్తులే సరిగా లేవని, అది మహాగట్‌బంధన్ ఎలా అవుతుందని ప్రశ్నిస్తున్నారు. ప్రశాంత్ కిశోర్ పార్టీ ఏ మేరకు ప్రభావం చూపుతుందన్నది కూడా ముఖ్యం. పికె కూడా వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్న ఈ రెండు కూటములను నిలవరించి ముందుకు రావడం కష్టమే. అలాగని హంగ్ ఏర్పడుతుందని ఎక్కడా చెప్పడం లేదు. బీహార్‌లో గత దశాబ్దంన్నర పాలనా కాలంలో నితీష్ వేసిన వేషాలు అన్నీ ఇన్నీ కావు. పదవే లక్ష్యంగా కూటములు ఫిరాయించిన చరిత్ర ఆయన స్వంతం. ఆయన విధానాన్ని బిజెపి అందివచ్చిన ప్రతిసారీ వల వేసి ఉపయోగించుకుంది. 2020 అక్టోబర్-నవంబర్‌లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో తొలుత బిజెపి పంచన చేరి నితీష్ సిఎం అయ్యారు. ఆ పార్టీ తనను ఇబ్బంది పెడుతోందని పదవికి రాజీనామా చేసి మహా ఘట్‌బంధన్ వైపు వచ్చి తిరిగి సిఎం అయ్యారు. రెండేళ్లన్నా గడవక ముందే, సరిగ్గా సార్వత్రిక ఎన్నికల ముంగిట 2024 జనవరిలో ఎన్‌డిఎ తీర్థం పుచ్చుకొని పదవి కాపాడుకున్నారు. 2024 లోక్‌సభ ఎన్నికల్లో బిజెపికి కావాల్సిన సీట్లు తగ్గగా తన సీట్లతో భుజం కాసి కేంద్రంలో సంకీర్ణ ప్రభుత్వ ఏర్పాటుకు సహకరించారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో నితీష్ పార్టీకి బిజెపి కంటే తక్కువ సీట్లొచ్చినా ఆయన్నే సిఎం కుర్చీలో కూర్చోబెట్టామంటున్న బిజెపి ప్రస్తుత ఎన్నికల్లో తన గొంతును సవరిస్తోంది. మొత్తం 243 సీట్లలో బిజెపి, జెడియు చెరో 101 పోటీ చేసి, తతిమ్మా స్థానాలను తమ భాగస్వామ్య పార్టీలకు కేటాయించాయి. కూటమి విస్తృత ప్రయోజనాల కోసం తాము గతంలో పోటీ చేసిన సీట్ల కంటే ఇరువురం దిగొచ్చి తగ్గించుకున్నామని బిజెపి చెబుతున్నదాంట్లో నిజం కనిపించదు. రాష్ట్రంలో బలమైన ప్రాంతీయ పార్టీ జెడియును మింగేసి ఆ స్థానాన్ని బిజెపి ఆక్రమిస్తోందని కొన్నేళ్ల బీహార్ రాజకీయ పరిణామాలను బట్టి తెలుస్తుంది. నితీశ్‌ను నమ్మినట్ఉ కనిపిస్తున్నా..ఎప్పుడైనా మింగేందుకు సిద్ధంగా ఉంది. ఈ ఎన్నికల్లో మెజార్టీ సీట్లు సాధిస్తే నితీశ్‌ను పక్కన పెట్టడం ఖాయమని తెలుస్తోంది. బిజెపి రాజీకయంగా వేసే ఎత్తుగడలు పలు రాష్టాల్లో ఇప్పటికే రుజువైంది. అందుకు తార్కాణం మహారాష్ట్రనే. సిఎం ఏక్‌నాథ్ షిండే నేతృత్వంలో ఎన్‌డిఎ అసెంబ్లీ ఎన్నికల్లో పాల్గొన్నప్పటికీ బిజెపికి ఎక్కువ సీట్లు రావడంతో సిఎం పదవిని బిజెపి తీసుకొని కూటమి పొత్తు ధర్మానికి నీళ్లొదిలింది. అటువంటిదే బీహార్‌లో నితీష్ విషయంలో బిజెపి చేయదని గ్యారంటీ లేదు. ఇకపోతే ఎన్నికలకు ముందుగానే తమ ఉప ముఖ్యమంత్రి అభ్యర్థిగా వికాశ్ శీల్ ఇన్సాన్ పార్టీ అధ్యక్షుడైన ముఖేష్ సహాని పేరును సైతం ప్రకటించి ఎన్నికల సమరానికి సై అంది. అయితే ఆర్‌జెడి గత పాపాలు వెన్నాడుతున్నాయి. లాలూ హయాంలో జరిగిన కుంభకోణాలు ఎన్నో ఉన్నాయి. తమ భాగస్వామ్య పార్టీల మధ్య సీట్ల సర్దుబాటులో ఎలాంటి ఇబ్బందులూ లేవని డాంబికాలు పలుకుతున్న ఎన్‌డిఎ తమ సిఎం అభ్యర్థి ఎవరో ఎన్నికల అనంతరమే ప్రకటిస్తామని బిజెపి, అమిత్‌షా దాటవేస్తూ వచ్చారు. జెడియు చీఫ్, ముఖ్యమంత్రి నితీష్ కుమార్ నేతృత్వంలో ఎన్‌డిఎ ఎన్నికలకు వెళు తోందని అంటూనే, ఈ సారి నితీష్ సిఎం అవుతారన్న గ్యారంటీ లేదని చెప్పకనే చెప్పారు. దీన్నిబట్టి నితీష్ మెడపై బిజెపి కత్తి వేలాడతీసిందని అర్థమవుతుంది. బీహార్‌లో గెలిచేందుకు బిజెపి తొక్కని అడ్డదార్లు లేవు. ఎన్నికల సంఘాన్ని ప్రభావితం చేసి ప్రత్యేక ఓటర్ల సవరణ (ఎస్ఐఆర్)ను ప్రయోగించింది. ఇ.సి కి ఎంతమాత్రం సంబంధం లేని పౌరసత్వ నిర్ధారణ అంశాన్ని చేర్చేలా పావులు కదిపింది. దీనిపై ప్రతిపక్షాలు సుప్రీం కోర్టు వరకు వెళ్లాల్సి వచ్చింది. ఏకంగా 65 లక్షల ఓట్లు తొలగించారు. దీనిపై విచారణకు సుప్రీం కోర్టు ఆదేశించినా ఇంకా పూర్తి స్థాయిలో విచారణ లేదు. ఓట్ల చోరీపై మహా గట్‌బంధన్ పెద్ద ఆందోళనే చేసింది.మహా గట్‌బంధన్‌కు సంబంధించి 11 సీట్లలో స్నేహ పూర్వక పోటీలు కొనసాగుతున్నాయి. నితీష్ ప్రభుత్వంపై ప్రజల్లో ఆగ్రహం వ్యక్తమవుతోందని ఇప్పటికే ముందస్తు సర్వేలు చెప్తున్నాయి. బీహార్‌లో బిజెపి, దాని మిత్రులను ఓడిస్తేనే కేంద్రంలో బిజెపి సంకీర్ణ ప్రభుత్వ కార్పొరేట్ విధానాలకు కొంత మేరకైనా బ్రేకులు పడతాయని విపక్ష కాంగ్రెస్ భావిస్తోంది. ఆ లక్ష్య సాధన కోసం తమలోని చిన్న చిన్న ఇబ్బందులను పరిష్కరించుకొని మహా గట్‌బంధన్ పని చేయాలని వారు కోరుకుంటున్నారు. అయితే ఈసారి బీహార్‌లో ఎవరికీ అనుకూలంగా పరిస్థితి లేదు. అలాగే ఎవరిని ప్రజలు వ్యతిరేకిస్తున్నారో కూడా చెప్పలేక పోతున్నారు. ఈ దలు రేపటి ఎన్నికల్లో ప్రజలు ఎవరివైపు అన్నది వేచిచూడాలి.

# కూటమిలో కాక రేపుతున్న కొలికపూడి..?

కూటమిభాగస్వామ్యం లో టీడీపీ తరపున తిరువూరు నుంచి గెలిచారు కొలికపూడి.గెలిచిన తొలినాళ్లలో నే జేసీబీ ఎక్కి అక్రమ నిర్మాణాలు అంటూ స్వయంగా కూల్చివేయడం జరిగింది. ఆ తరువాత నియోజకవర్గ పరిధిలో రేషన్ మాఫియా లారీలను అప్పుతున్నారని పలువురు యూట్యూబర్లను అరెస్ట్ చేయించడం జరిగింది. ఆతరువాత తిరువూరు నుంచి తరలిస్తున్న అక్రమరేషన్ లారీలను ఏ కొండూరు వద్ద ఆపిన కొంతమంది యూట్యూబర్లను కొట్టిన సంఘటన వెనుక ఎమ్మెల్యే హస్తం ఉందనే విమర్శలు వెల్లువెత్తాయి. ఆ తరువాత క్వారీ తవ్వకాలపై ఓ దిన పత్రిక (ప్రజా భూమి కాదు) కథనాలను ప్రచురించిందని నోరుపారేసుకోవడం సంచలనం గా మారింది.ఇక ఓ సర్పంచ్ పేకాట లో దొరికాడని నానా భూతులు మాట్లాడటం ఆ సర్పంచ్ భార్య ఆత్మహత్య యత్నం చేయడం పెనుదుమారం రేపింది. తిరువూరు అభివృద్ధి కి పత్రికా కథనాలే కారణమని అనడం ఒక విదంగా చాలా హాస్యాస్పద విషయంగా నాడు మారింది.ఎందుకంటే పత్రికా కథనాలలో క్వారీ తవ్వకాలపై తప్పుడు రాతలు రాసారని ఒక వైపు అంటూనే ఇంకో వైపు తహసీల్దార్ కు పిర్యాదులు ఇస్తుంటే అభివృద్ధి ఆగిపోతుందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేయడం ఆ తహసిల్దార్ పై ఆయనే కలెక్టర్ కు పిర్యాదు చేసి బదిలీ కూడా చేయించడం జరిగింది. నియోజకవర్గ అభివృద్ధికి అడ్డుపడితే అది సమాజ విరుద్ధం అవుతుందని ఆయన ఆవేదన చెందడం లో అర్థం ఉంది.కానీ సర్పంచ్ పేకాట ఆడితే,క్వారీ తవ్వకాలపై వార్తలు రాస్తే అభివృద్ధి ఆగిపోయిందని అనడం ప్రజలు ఫక్కున నవ్వుకున్నారు.పోనీ ఎమ్మెల్యే ప్రతిపక్ష పార్టీ కాదుగా అమ్మో వార్తలు వస్తే అధికార పార్టీ వారు అడ్డుకుని రాద్దాంతం చేసి ఇబ్బందులు పెడతారు అనుకోవచ్చు.ఇక్కడ విచిత్రమేమిటంటే ఎమ్మెల్యే అధికార పార్టీనే అధికారులు కూడా ప్రభుత్వ ఆదేశాలు పాటించి తీరాల్సిందే.మరి అభివృద్ధి కి ఎక్కడ విఘాతం కలుగుతుందని అందరు కూడా ఆలోచన లో పడ్డారు.

తిరువూరు రేషన్ డాన్ పరాయి జిల్లా నుంచి వచ్చి గత మంత్రి జోగి అనుచరిడిగా ఉంటూ పగలు రాత్రి లేకుండా అక్రమ రవాణా చేస్తుంటే అన్నామో రామచంద్ర అని మొత్తుకుంటుంటే కూటమి ప్రభుత్వం వచ్చాక కూడా కొన్ని రోజులు ఆగినా ఆ తరువాత యదారాజ తదాప్రజా గా అన్నట్లు లారీలు జోరుగా తిరుగుతున్నా వారికే మద్దతు పలికినట్లుగా ఇప్పటికి పుకార్లు షికార్లు చేస్తున్నాయి. .అందుకు నిదర్శనం ఆనాడు ఇబ్రహీంపట్నం పోలీసులు సీజ్ చేసిన లారీలే.ఆ తరువాత ఏ కొండూరు ,కంచికచర్ల పోలీసులు పట్టుకున్న లారీలు సాక్ష్యం. ఇవన్నీ కూడా తిరువూరు పరిధిలో నుంచి వస్తున్న అక్రమ రేషన్ బియ్యమే నన్న ఆరోపణలు వినిపించాయి..ఇలాంటి వాటిపై ఉక్కుపాదం మోపాల్సిన ఎమ్మెల్యే ప్రజాక్షేత్రం లో ఇలా మాట్లాడటం ఎంతవరకు సమంజసం అన్న ప్రశ్న ఉత్పన్నమయింది.దీనిపై ఆనాడు విజయవాడ ఎంపీ కేశినేని శివనాద్ తో కూడిన టీడీపీ బృందం నియోజకవర్గ పరిధిలో చర్చలు జరిపి సమస్య ఉత్పన్నం కాకుండా సర్దుబాటు చేశారు.మళ్లీ మాజీ ఏఎంసీ చైర్మన్ రమేష్ రెడ్డి విషయంలో ఏకంగా రాజీనామా చేస్తానని హుకుం జారీ చేసి అధిష్టానం కు అల్టిమేటం ఇవ్వడం తో అధినాయకుడు తీవ్ర అసంతృప్తితో కొంత కాలం ముఖ్యమంత్రి దూరం పెట్టారనే విషయాలు బహిర్గతమయ్యాయి.నేడు అదే ఎంపీ కేశినేని శివనాథ్ పై చిర్రెత్తి పోయి సంచలన విషయాలు వెల్లడి చేయగా అయోమయంలో అధిష్టానం పడక తప్పని పరిస్థితి. రాష్ట్రంలో ఉన్న 1745 నియోజకవర్గాల లో 135 మంది ఉన్న టీడీపీ శాసన సభ్యులలో కేవలం ఒక తిరువూరు ఎమ్మెల్యే తీరు పార్టీకి చెడ్డ పేరు తెచ్చిపెడుతోందన్న భావన లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉన్నారన్న ఊహాగానాలు అనాడు వినిపించినా క్రమేణా సర్దుమణివి నట్టు గా భావించారు. బహిరంగంగానే ఓ మహిళా తనను అత్యాచారం చేశాడని కేసు పెట్టి దేశం మొత్తం సంచలనం గా మారిన సత్యవేడు నియోజకవర్గ పరిధిలో కూడా ఇలాంటి తల నొప్పుల పార్టెకి రాలేదు.కానీ తిరువూరు నియోజకవర్గ పరిధిలో అక్రమ మైనింగ్,ఇసుక, పిడిఎస్ రైస్ ల దందాలో వాటాల దగ్గర తేడాలు వచ్చి ఇలా జరుగుతున్నాయా అన్న అనుమానాలు కూడా వ్యక్తం అవుతుండగా ,ఇప్పటికీ నకిలీ మద్యం ములకల చెరువు ,ఇబ్రహీం పట్నం వ్యవహారం కూటమి ప్రభుత్వానికి కొంత ఇరకాటంలో పెట్టె సమస్య గా ఉన్న నేపథ్యంలో ప్రతిపక్ష పార్టీల విమర్శలకు గట్టి గా ఊతం మిచ్చేలా కొలికపూడి వ్యాఖ్యలు ఉండటం తీవ్ర చర్చనీయాంశంగా మారింది.అది కూడా టిడిపి అనుకూల మీడియా గా ముద్ర వేసుకున్న ప్రముఖ ఛానెల్ ద్వారా సంచలన ఆరోపణలు చేయడం చూస్తుంటే కొలికపూడి వ్యవహారం తీవ్రస్థాయిలోనే ఉందనే చెప్పాలి. స్వాతంత్ర్యము వచ్చినప్పటి నుంచి బడుగు బలహీన వర్గాలకు చెందినవారు రాజకీయాలలో ఏ పదవిలో ఉన్న అగ్రవర్ణ కులస్తుల ఆధిపత్యమే అక్కడ చెల్లుబాటు కావడం సర్వసాధారణం అన్న విషయం అందరికి తెలిసిందే.దీనిని దృష్టిలో ఉంచుకుని అందరిలో మెలిగిన నాయకుడే చివరికి రాణిస్తాడన్నది తెలుసుకోగలిగితే ఆ నాయకుడు మనుగడ సాధిస్తారన్నది నిత్యాసత్యం.ఈ నేపథ్యంలో కొలికపూడి కథలో ఎక్కడ తేడా వచ్చింది ఈ కథకు ముగింపు ఎలా ఉంటుందనేది ఇప్పుడు ఏపీ రాజకీయాలలో హాట్ టాఫిక్.ఏది ఏమైన ఈ రాష్ట్రంలో కొంతమంది నేతల తీరు వల్ల కూటమి ప్రభుత్వం కీ కొంత చెడ్డ పేరు మూటగట్టుకోక తప్పదనే వాదన విజ్ఞులైన వారి నుండి వినిపిస్తోంది.

## ప్రాజెక్ట్ డైరెక్టర్ నిర్లక్ష్యమే భర్త ప్రాణాలు తీసింది

మొదటి పేజీ తరువాయి

చివరికి జూలై 9న పీడీని కలవడానికి ప్రయత్నించినా లోపలికి అనుమతించకపోవడంతో తీవ్ర మనోవేదనకు గురై తిరుగు ప్రయాణంలో లారీ ఢీకొని మరణించారని ఆమె ఆవేదనతో వివరించారు. తన భర్త మరణంతో కుటుంబం ఆర్థికంగా పూర్తిగా కుదేలైందని, ఇద్దరు పిల్లలు పోషణ, చదువులు కష్టమైందని మల్లేశ్వరి తెలిపారు. ఆయనకు ఐదు నెలలుగా జీతం రాలేదు. పిల్లల చదువు, జీవనాధారం కష్టంగా మారింది. ప్రభుత్వం మా కుటుంబాన్ని ఆదుకోవాలి.

ఆయనకు రావలసిన బకాయిలు, ఈపీఎఫ్, ఇతర ప్రయోజనాలు వెంటనే విడుదల చేయాలని ఆమె విజ్ఞప్తి చేశారు. సాధారణ ఉద్యోగి న్యాయం కోసం కార్యాలయ ద్వారం దాటలేక ప్రాణాలు కోల్పోవడం ప్రభుత్వ వ్యవస్థల వైఫల్యానికి నిదర్శనమని పలువురు మండిపడుతున్నారు. ఈ ఘటనపై జిల్లా ఉద్యోగ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ఒకవైపు ఉద్యోగులు అధికారి నిర్లక్ష్యమే కారణమని వాదిస్తుండగా, మరోవైపు అధికారులు ఆరోపణలను ఖండిస్తున్నారు. ఈ ఘటనలో వాస్తవం ఏదన్నది అధికారులు, ప్రజా ప్రతినిధులు సమగ్ర విచారణ జరిపితేనే బయటపడనుంది.

**ప్రాజెక్ట్ డైరెక్టర్ వివరణ :**

ఈ ఆరోపణలపై స్పందించిన జిల్లా ప్రాజెక్ట్ డైరెక్టర్ మాట్లాడుతూ, నా మీద వచ్చిన ఆరోపణలన్నీ అసత్యం. నేను ఎవరిపైనా వివక్ష చూపలేదు. కార్యాలయానికి వచ్చిన ప్రతి ఒక్కరికి సమాన గౌరవమే ఇస్తానని స్పష్టం చేశారు. ఇక జేఏసీ జిల్లా అధ్యక్షుడు చలపతి ఫోన్ ద్వారా మాట్లాడుతూ.., ప్రాజెక్ట్ డైరెక్టర్ మంచి అధికారి. ఆయనపై చేసిన ఆరోపణలు నిరాధారాలు. అయినప్పటికీ మృతుని కుటుంబానికి ప్రాజెక్ట్ డైరెక్టర్ సహాయం అందించేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు.

## మొంథా తుపాను

మొదటి పేజీ తరువాయి

కాకినాడ జిల్లాలో సముద్ర తీరం ఉన్న తుని, పిఠాపురం, కాకినాడ రూరల్, కాకినాడ అర్బన్ నియోజక వర్గాలతోపాటు తాళ్ళరేవు మండలంపైనా తుపాన్ ప్రభావం ఎక్కువగా ఉండబోతుందని వాతావరణ శాఖ అంచనా వేసింది. ఈ విషయంపై చర్చించారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ "తుపానుపై ప్రజలను అప్రమత్తం చేయండి. జిల్లావ్యాప్తంగా తీరం వెంబడి ఉన్న గ్రామాల ప్రజలను సురక్షితంగా ఉంచేందుకు తగిన చర్యలు తీసుకోండి. తుపాను షెల్టర్లలో ఆహారం, ఔషధాలు, పాలు లాంటివన్నీ సమకూర్చి ఉంచండి. వాతావరణ శాఖ హెచ్చరికలకు అనుగుణంగా అన్ని విభాగాలను సిద్ధం చేయాలని సూచించారు. రెవెన్యూ, వ్యవసాయ, నీటిపారుదల, పోలీస్, అగ్నిమాపక శాఖలతోపాటు డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ బృందాలను సిద్ధంగా ఉంచుకోవాలి. ఉప్పాడ సమీపంలో తీరం కోతకు గురయ్యే ప్రాంతంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలి. మత్స్యకారులను అప్రమత్తం చేయండి" అని స్పష్టం చేశారు.

ఏలేరు రిజర్వాయర్ పరిస్థితిపై ఆరా తీశారు. రిజర్వాయర్ పూర్తి సామర్థ్యానికి చేరువగా నీటి నిల్వలు పెరుగుతున్నాయని, నీటిని వదిలేటప్పుడు ప్రజలను అప్రమత్తం చేస్తామని జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ తెలిపారు. వరద ముంపు పరిస్థితి వస్తే నీటిపారుదల శాఖ అధికారులతో ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకోవాలని, పిఠాపురం, పెద్దాపురం నియోజక వర్గాల రైతులు, ప్రజలకి సమాచారం ఇవ్వాలని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సూచించారు.

మొంథా తుపాను ప్రభావం కాకినాడ జిల్లాపై ఉంటుందని తెలిసిన క్రమంలో కాకినాడ వెళ్ళేందుకు ఉప ముఖ్యమంత్రివర్యులు సిద్ధంకాగా, ఈ పరిస్థితుల్లో వద్దని సహాయక చర్యల సన్నద్ధతలో యంత్రాంగం నిమగ్నమై ఉంటుందని, ఇప్పుడు జిల్లా పర్యటన వద్దని జిల్లా కలెక్టర్ సున్నితంగా సూచించారు.

## 'మొంథా' వస్తోంది...

ప్రధానంగా ఈ నెల 28న సాయంత్రం కాకినాడ సమీపంలో 'మొంథా' తీవ్ర తుపానుగా మారి తీరం దాటుతుందని, ఆ సమయంలో గంటకు 90 నుంచి 110 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశం ఉన్నందున ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. శ్రీకాకుళం జిల్లా నుంచి తిరుపతి వరకూ దీని ప్రభావం ఉంటుందని... 80 నుంచి 100 మి.మీ. మేర భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, వరదల నుంచి ఎటువంటి ఆస్తి, ప్రాణ నష్టం వాటిల్లకుండా ఇప్పటి నుంచే సన్నాహక చర్యలు సమగ్రంగా చేపట్టాలని ఆదేశించారు. ప్రతీ జిల్లా కలెక్టర్ తుఫాన్ రక్షణ చర్యలకు ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేసుకుని... తగిన వనరులతో సన్నద్ధంగా ఉండాలని చెప్పారు. తీరప్రాంత ప్రజలకు తుఫానుపై అవగాహన కల్పించి వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలని సూచించారు. అవసరమైతే విద్యా సంస్థలకు సెలవు ప్రకటించాలని చెప్పారు. అన్ని ప్రధాన, మధ్య తరహా రిజర్వాయర్లలో నీటిమట్టాలను పర్యవేక్షించి నీటి విడుదల శాస్త్రీయంగా జరపాలన్నారు. రియల్ టైమ్‌లో వచ్చే సమాచారాన్ని తక్షణం ప్రభుత్వ యంత్రాంగంలోని కింది స్థాయి వరకు తీసుకువెళ్లాలని చెప్పారు. ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలను ముందుగానే సిద్ధం చేయాలని ఆదేశించారు. కాకినాడలో హాస్పిటల్ ఆన్ వీల్స్ సేవలను ప్రారంభించాలని సూచించారు. ఆర్ అండ్ బీ, విద్యుత్, నీటిపారుదల, మున్సిపల్, పంచాయతీరాజ్ శాఖలు అన్నీ అప్రమత్తంగా ఉండాలన్నారు. తాగునీరు, విద్యుత్ సరఫరా, మొబైల్ టవర్స్, సివిల్ సప్లైస్ వంటి అత్యవసర సేవలు నిరంతరం కొనసాగేలా చూడాలని నిర్దేశించారు. తుఫాన్ ప్రభావిత జిల్లాలకు ఇన్‌ఛార్జి అధికారులను నియమించి, తుఫాను నష్ట నివారణకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.



## లాలూ, రబ్రీ సర్కార్ వస్తే.. మళ్లీ ఆటవిక పాలనే


ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రచార సభలో అమిత్‌షా ప్రతిపక్ష కూటమిపై దుమ్మెత్తిపోశారు. ప్రతిపక్ష మహాఘట్బంధన్‌కు ఓటువేస్తే ఆటవిక పాలనను కొనితెచ్చుకున్నట్లేనని ఓటర్లను షా హెచ్చరించారు.

బీహార్‌లో ఎన్‌డిఎ సర్కారు అభివృద్ధి పథంలో నడిపించిందని, మళ్లీ అధికార కూటమినే గెలిపించాలని ఆయన కోరారు. రాష్ట్రంలో ఆటవిక పాలన కావాలో, అభివృద్ధి పాలన కావాలో మీరే తేల్చుకోవాలని అన్నారు. లాలూ, రబ్రీదేవీల సర్కారు వచ్చిందంటే.. దాంతోపాటు జంగిల్‌రాజ్ కూడా వస్తుందని వ్యాఖ్యానించారు. ఎన్డీయేని గెలిపిస్తే అభివృద్ధి చెందిన బీహార్‌ను చూస్తారని చెప్పారు. ఈ మహాఘట్బంధన్, లఠ్బంధన్‌లు రికార్డు స్థాయిలో అవినీతికి పాల్పడ్డాయని షా ఆరోపించారు. 'వాళ్లు బీహార్‌ను అభివృద్ధి చేస్తారా..?' అని ప్రశ్నించారు. నయాపైసా కూడా అవినీతికి పాల్పడని నరేంద్రమోడీ, తీశ్‌కుమార్‌లతోనే బీహార్ అభివృద్ధి సాధ్యమని చెప్పారు.

## మైనార్టీ యువతకు జర్మనీలో ఉద్యోగావకాశాలు

కరెన్సీ ప్రకారం రూ.2.60 లక్షల నుంచి రూ.2.70 లక్షలు) పొందొచ్చన్నారు. అదనపు పనికి అదనపు జీతం, ఇతర సౌకర్యాలు లభిస్తాయని తెలిపారు. వసతి, అనువాద, స్థానిక గుర్తింపు ఖర్చులు యజమాని భరిస్తారని వెల్లడించారు. జర్మనీలో ఉద్యోగాలు పొందేందుకు అర్హులైన అభ్యర్థులకు జర్మనీ భాషపై పట్టు సాధించేందుకు వీలుగా ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని ప్రభుత్వం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దాదాపు 12 నుంచి 14 వారాల పాటు శిక్షణ తరగతులను తాత్కాలికంగా రాజమహేంద్రవరంలో ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఇందుకు అయ్యే ఖర్చును అభ్యర్థులే భరించాల్సి ఉంటుందన్నారు. దరఖాస్తు, శిక్షణ కోసం ఫీజు రూ.1.15 లక్షలను మూడు వాయిదాల్లో చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. విమాన, వీసా ఛార్జీలు అభ్యర్థులే స్వయంగా చెల్లించాలన్నారు. ఈ ఉద్యోగాల కోసం వచ్చే నెల 2వ తేదీ నుంచి రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని తెలిపారు. ఇందుకు అవసరమైన ధ్రువీకరణ పత్రాలు సమర్పించాలని సూచించారు. ఆసక్తి గల అభ్యర్థులు 9988853335, 8712655686, 8790118349 నెంబర్లకు ఫోన్ చేసి మరిన్ని వివరాలు తెలుసుకోవచ్చని వెల్లడించారు.

## 12 వేల ప్రత్యేక రైళ్లు ఎక్కడున్నాయి?



అయితే ప్రయాణీకులకు సరిపడనన్ని రైళ్లు లేకపోవడంతో రైల్వే స్టేషన్లలో ప్రయాణీకులు తోసుకుంటునారు. రైళ్లన్నీ కిక్కిరిస్తున్నాయి. ఈ నేపథ్యంలో రైళ్ల రద్దీపై ప్రతిపక్షనేత రాహుల్‌గాంధీ మోడీ ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శించారు. ఎన్‌డిఎ ప్రభుత్వం పండుగల సందర్భంగా ప్రయాణీకుల కోసం 12 వేల ప్రత్యేక రైళ్లను ఏర్పాటు చేస్తామని హామీనిచ్చింది. ప్రజలకిచ్చిన ఆ హామీని నెరవేర్చరా? ఆ 12 వేల ప్రత్యేక రైళ్లు ఎక్కడున్నాయి అని మోడీ ప్రభుత్వాన్ని రాహుల్ ఈ సందర్భంగా ప్రశ్నించారు. ఇది పండుగల నెల. ఈ నెలలో దీపావళి, భారు దూజ్, ఛట్ పండుగలున్నాయి. బీహార్‌లో జరుపుకునే ఈ పండుగలు విశ్వాసం కంటే ఎక్కువ. వారి మట్టి పరిమళం కోసం, కుటుంబ సభ్యుల ప్రేమ కోసం, గ్రామం కోసం బీహారీలు తమ స్వరాష్ట్రానికి వస్తారు. ఇప్పుడు వారు స్వరాష్ట్రానికి రావాలనే కోరిక.. ఒక పోరాటంగా మారింది. బీహార్‌కి వెళ్లే రైళ్లు కిక్కిరిసిపోయాయి. టిక్కెట్లు పొందడం అసాధ్యం. ఇక ప్రయాణం అమానవీయంగా మారింది. చాలా రైళ్లు వాటి సామర్థ్యానికి మించి మోసుకెళుతున్నాయి. దాదాపు 200 శాతం పైగా సామర్థ్యంతో మోసుకెళు తున్నాయి. ప్రజలు తలుపుల్ని, పైకప్పుల్ని పట్టుకుని వేలాడుతూ ప్రయాణీస్తున్నారు అని రాహుల్ ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు. ప్రయాణీకుల ఇబ్బందులపై రాహుల్ ఎన్‌డిఎ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. ఈ ప్రజలు నిస్సహాయ ప్రయాణీకులు కాదని, ఎన్‌డిఎ మోసపూరిత విధానాలకు, ఉద్దేశాలకు సజీవ సాక్ష్యమని అన్నారు. పండుగల సందర్భంగా ఎన్‌డిఎ ప్రభుత్వం ఏర్పాటు చేస్తామన్న 12 వేల ప్రత్యేక రైళ్లు ఎక్కడ ఉన్నాయి? ప్రతి సంవత్సరం పరిస్థితులెందుకు దిగజారిపోతున్నాయి? బీహార్ ప్రజలు ప్రతి సంవత్సరం ఇలాంటి అవమానకరమైన పరిస్థితుల్లో ఇంటికి తిరిగి వచ్చేలా ఎందుకు నెట్టబడుతున్నారు? రాష్ట్రంలోనే ఉద్యోగం, గౌరవప్రదమైన జీవితం ఉంటే.. వారు వేల కిలోమీటర్ల దూరం తిరగాల్సిన అవసరం ఉండేది కాదు కదా. సురక్షితమై, గౌరవప్రదమైన ప్రయాణం ఒక హక్కు. అదేదో ఉపకారం కాదు అని రాహుల్ ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు.

కాగా, ఛట్ పండుగ సందర్భంగా ప్రత్యేక రైళ్లు ఏర్పాటు చేస్తామని చెప్పిన ఎన్‌డిఎ ప్రభుత్వ హామీపై ఆర్‌జెడి సుప్రీం లాలూ ప్రసాద్ యాదవ్ ఎన్‌డిఎ ప్రభుత్వంపై మండిపడ్డారు. అసలు దేశంలో నడుస్తున్నదే 13,198 రైళ్లు. వీటిలో ఛట్ పండుగ సందర్భంగా బీహార్‌కే 12 వేల రైళ్లు నడిపిస్తామని ఎన్‌డిఎ చెప్పిన హామీ.. అబద్ధపు హామీ అని లాలూ మండిపడ్డారు.

# దూసుకొస్తున్న తుపాను

**అమరావతి, ప్రజాభూమి ప్రధాన ప్రతినిధి :** ఆగ్నేయ బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడినట్లు అమరావతి వాతావరణ శాఖ ప్రకటించింది. ఇది క్రమంగా బలపడి ఆదివారం సాయంత్రానికి వాయుగుండంగాను సోమవారం నాటికి తుపానుగా మారే అవకాశం ఉందని వాతావరణ శాఖ సంచాలకులు స్టెల్లా తెలిపారు. దీని ప్రభావంతో 4 రోజుల పాటు రాష్ట్రంలోని తిరుపతి, నెల్లూరు, ప్రకాశం, బాపట్ల గుంటూరు, కృష్ణా జిల్లాలలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. తీర ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. లోతట్టు ప్రాంతాల వారిని సురక్షితంగా తరలించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వాతావరణ శాఖ అధికారులు వెల్లడించారు. ఈ అల్పపీడనం సోమవారం నాటికి తుపానుగా బలపడుతుందని, రేపు భారీ వర్షాలు, ఎల్లుండి అతిభారీ వర్షాలు ఉంటాయని అధికారులు తెలిపారు. సోమ, మంగళవారాల్లో అత్యంత భారీ వర్ష సూచన ఉంటుందని, తుపాను తీవ్రతను అంచనా వేసి ప్రభావిత జిల్లాలను అలెర్ట్ చేయాలని అధికారులు నిర్ణయించారు. అలానే ముందస్తు జాగ్రత్త చర్యలు పటిష్టంగా అమలు చేయాలని ఆదేశించారు. ఇంకా ప్రాణనష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలని, తుపాను సమాచారాన్ని ఎప్పటికప్పుడు ప్రజలకు తెలియజేయాలని చెప్పారు. ఏదైనా ఆపద వస్తే విపత్తుల నిర్వహణ సంస్థ కంట్రోల్ రూమ్ నంబర్లు 112, 1070, 18004250101 ఇచ్చారు.

**రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాలు:** అల్పపీడనం ప్రభావంతో రాష్ట్రంలో పలు ప్రాంతాల్లో ఎడతెరిపి లేకుండా వర్షాలు కురిశాయి. ఏలూరు జిల్లా కైకలూరు నియోజకవర్గ వ్యాప్తంగా 3 రోజులుగా భారీ వర్షాలు పడుతున్నాయి. దీంతో 4 మండలాల్లోని పలు గ్రామాలు జలమయమయ్యాయి. ఎగువ వరదతో కొల్లేరు రోజురోజుకీ ఉద్ధృతంగా మారుతుంది. పెద్దఎడ్లగాడి నుంచి పెనుమాకలంక వెళ్లే ప్రధాన రహదారిపై కొల్లేరు ప్రవహిస్తుండడంతో రాకపోకలకు ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. జాతీయ రహదారులపై నీరు నిలిచి వాహనదారులు ఇక్కట్లు పడుతున్నారు. కైకలూరు మండలం గోపవరం ఎంపీపీ పాఠశాల ప్రాంగణాన్ని వర్షపు నీరు ముంచెత్తింది. వరాహపట్నం, సీతనపల్లి ప్రధాన రహదారిపై మోకాళ్ల లోతు నీరు నిలిచింది.

దక్షిణ కాశీగా ప్రఖ్యాతి గావించిన కలిదిండిలోని స్వయంభు శ్రీ పాతాళ భోగేశ్వర స్వామి వారి దేవస్థానం జలమయమైంది. 4 రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు గర్భగుడిలోకి నీరు చేరింది. బాపట్ల జిల్లా భట్టిప్రోలులో ఎడతెరిపి లేకుండా వర్షానికి వితలేశ్వర నగర్, వెల్లటూరులో రోడ్లు జలమయమయ్యాయి. చుండూరు, కొల్లూరు, వేమూరు మండలాల్లో తేలికపాటి వర్షాలు కురుస్తున్నాయి. వేమూరు మండలం పరిధిలోని బూతుమల్లి, జంపని గ్రామాల్లో నీట మునిగిన వరి పంట పొలాలను ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు పరిశీలించారు. అధికారులను పంట నష్టం గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రకాశం జిల్లాలో 3 రోజుల నుంచి మోస్తరు నుంచి భారీ వర్షాలతో వాగులు పొంగుతున్నాయి. ఒంగోలు, టంగుటూరు, సింగరాయకొండ, కొత్తపట్నం మండలాల్లో భారీ వర్షం పడింది.ఒంగోలులో లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. మార్కాపురం డివిజన్‌లో పత్తి పంటకు తీవ్ర నష్టం కలిగింది. కనిగిరిలో వానకు సజ్జ పంట తడిసి మొలకలు వచ్చాయి. గిద్దలూరు మండలంలో సగిలేరు పొంగి రాకపోకలకు ఇబ్బంది కలిగింది. నాగులప్పలపాడు మండలంలో కొత్తకోట వాగు, బేస్తవారిపేట మండలంలో ఉప్పువాగు పొంగాయి. జిల్లా కలెక్టర్ సహాయక కార్యక్రమాలను పర్యవేక్షిస్తున్నారు. వాగులు ప్రవహించే ప్రాంతంలో పోలీసులు, రెవెన్యూ సిబ్బందిని కాపాలా ఉంచారు. కడప జిల్లా మైదుకూరులో కురిసిన భారీ వర్షానికి వాగు, వంకలు పొంగాయి. అనుకుంట వంకకు పెద్ద ఎత్తున నీరు చేరడంతో కాలువలు పొంగి కడప రోడ్డులోకి నీరు చేరింది. దీంతో వాహనదారులు ఇబ్బందులు పడ్డారు.

# బస్సు ప్రమాదంలో దుర్మరణం పాలైన టిడిపి కార్యకర్త గోళ్ల రమేష్ కుటుంబం

## యువనేత లోకేష్ చొరవతో కేవలం 6గంటల్లో ఇన్సూరెన్స్ సొమ్ము మంజూరు



అమరావతి ప్రజాభూమి ప్రతినిధి

కార్యకర్తలకు కష్టమొస్తే క్షణం ఆలోచించకుండా సాయమందించడం టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ నైజం. కర్నూలు జిల్లా చినటేకూరు వద్ద ఈరోజు ఉదయం జరిగిన బస్సు దుర్ఘటనలో నెల్లూరుజిల్లా చాకలి కొండకు చెందిన తెలుగుదేశం కార్యకర్త గోళ్ల రమేష్, అతని భార్య అనూష, వారి ఇద్దరు పిల్లలు కూడా దుర్మరణం పాలయ్యారు. పార్టీ యంత్రాంగం ఆస్ట్రేలియా పర్యటనలో ఉన్న లోకేష్ దృష్టికి ఈ విషయాన్నితీసుకెళ్లగా, తీవ్ర ఆవేదన చెందిన యువనేత లోకేష్ తక్షణమే వారి కుటుంబానికి వెంటనే సాయం అందేలా చూడాలని ఆదేశించారు. లోకేష్ ఆదేశాలు అందుకున్న వెంటనే పార్టీ కేంద్ర కార్యాలయం సిబ్బంది రంగంలోకి దిగి ఇన్సూరెన్స్ కంపెనీ అధికారులతో సంప్రదించారు. ఇన్సూరెన్స్ కంపెనీ అధికారులు కూడా మానవతా దృక్పథంతో వెనువెంటనే స్పందించారు. కేవలం ఆరుగంటల వ్యవధిలో క్లెయిమ్ లను ప్రాసెస్ చేసి పరిష్కరించారు. మృతులు గోళ్ల రమేష్, అనూషల కుటుంబసభ్యులకు చెరో 5లక్షల చొప్పున ఇన్సూరెన్స్ సొమ్ము మంజూరైంది. శని, ఆదివారాలు బ్యాంకు సెలవు దినాలు కావడంతో సోమవారం నాడు గోళ్ల రమేష్, అనూష కుటుంబాలకు ఇన్సూరెన్స్ సొమ్ము అందనుంది. యువనేత లోకేష్ చొరవతో తెలుగుదేశం పార్టీకి చెందిన కోటిమందికిపైగా కార్యకర్తలకు ఈ ఏడాది నుంచి రూ.5లక్షల ప్రమాదబీమా చేయించిన విషయం తెలిసిందే. కార్యకర్తల సంక్షేమ నిధి సారధిగా మంత్రి లోకేష్ బాధ్యతలు చేపట్టాక ఇప్పటివరకు రూ.135కోట్లు సాయం అందించారు.

# పకడ్బందీగా పదో తరగతి పరీక్షల ఏర్పాట్లు

## -పరిశీలించిన విద్యాశాఖ అసిస్టెంట్ కమిషనర్ లాజర్



పరీక్షా కేంద్రాలను పరిశీలిస్తున్న దృశ్యం

ప్రజాభూమి, హిందూపురం టౌన్

పదవ తరగతి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని చర్యలను తీసుకోవడం జరుగుతుందని పరీక్షల విభాగం అసిస్టెంట్ కమిషనర్ లాజర్ పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని పలు పరీక్షా కేంద్రాలను ఆయన డివైఈవో రెడ్డప్ప, ఎంఈఓ గంగప్పతో కలిసి పరిశీలించారు. పట్టణంలోని మహాత్మా గాంధీ మున్సిపల్ ఉన్నత పాఠశాల, అజీజియా, దీప్తి, చైతన్య నారాయణ, బాలయేసు, బాలికల ఉన్నత పాఠశాల, కొట్నూరు ఉన్నత పాఠశాల, ఓరియంటల్, ముస్తఫా స్కూల్, బసవన్నపల్లి ఉన్నత పాఠశాల, వేళాంగిణి మాత, నేతాజీ మున్సిపల్ ఉన్నత పాఠశాల తదితర పాఠశాలలను పరిశీలించారు. ఆయా పాఠశాలల్లో పరీక్ష నిర్వహణకు అవసరమైన ఫర్నిచర్, గాలి వెలుతురు, సదుపాయం తదితర అంశాలను ప్రత్యక్షంగా పర్యవేక్షించారు. ఫర్నీచర్ లేకుండా విద్యార్థులు కింద కూర్చొని రాయకుండా ఉండడానికి ఫర్నీచర్ ఉన్న పాఠశాలలను పరీక్షల కేంద్రం గా ఎంపిక చేసే అవకాశం ఉంటుందని ఆయన అభిప్రాయపడ్డారు. విద్యార్థులకు ఎలాంటి సమస్య రాకుండా అన్ని సౌకర్యాలు సమకూర్చడం జరుగుతుందని తెలిపారు.

# లారీ డ్రైవర్లకు ఫేస్ వాష్ చేయిస్తున్న ట్రాఫిక్ పోలీసులు



విజయవాడ ప్రజాభూమి ప్రతినిధి

రాత్రివేళ ప్రయాణాలు చేసే డ్రైవర్లకు అవగాహన, అప్రమత్తంగా ఉండాలని రామవరప్పాడు పోలీసులు సూచిస్తున్నారు.రామవరప్పాడు రింగ్ రోడ్ జంక్షన్ వద్ద హైవేలు , స్టేట్ హైవేలపై సిఐ యు. రామారావు పర్యవేక్షణలో ఎస్ఐ ఎస్.ఆదినారాయణ తన సిబ్బందితో కలిసి శుక్రవారం లారీలను తనిఖీ చేపట్టారు.ఈ సందర్భంగా సిఐ రామారావు మాట్లాడుతూ రాత్రి సమయంలో ప్రయాణించే డ్రైవర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. డ్రైవింగ్ సమయంలో నిద్రలేమి, అలసట వంటి కారణాలతో జరిగా ప్రమాదాలను నివారించేందుకు డ్రైవర్లను అప్రమత్తం చేస్తున్నారు. ముఖ్యంగా హైవే మార్గాలలో, ట్రక్కు డ్రైవర్లను అప్రమత్తం చేస్తున్నారు. రాత్రివేళ వాహనాలు నడిపేటప్పుడు వేగాన్ని నియంత్రించాలని, సీట్ బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని, మద్యం సేవించి డ్రైవింగ్ చేయరాదని హెచ్చరించారు. ప్రజల ప్రాణ రక్షణ కోసం పోలీసులు రాత్రి వేళల్లో పహార ముమ్మరం చేస్తున్నట్లు ఆయన తెలిపారు.అదేవిధంగా రాత్రి సమయంలో డ్రైవింగ్ చేస్తున్న డ్రైవర్లను ఆపి వారి మానసిక స్థితి, అలసటను గమనించి ఫేస్ వాష్ చేయించడం జరిగిందని తెలిపారు. భద్రత మీ చేతుల్లోనే ఉంది, ట్రాఫిక్ నిబంధనలు పాటించండి, సురక్షితంగా ఇంటికి చేరుకోండని పోలీసులు ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నారు.



# గుంతల రోడ్లపై ప్రయాణం జర భద్రం



విజయవాడ ప్రజాభూమి ప్రతినిధి

విజయవాడ నగరంలో గుంతల రోడ్లపై వాహనదారులు జాగ్రత్తగా ఉండాలని విజయవాడ సిటీ కమీషనర్ ఎస్వీ రాజ శేఖర్ బాబు ఆదేశించారు. భారీ వర్షాల కారణంగా రోడ్లు దెబ్బతినే అవకాశం ఉందని, ముఖ్యంగా ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని కమీషనర్ సూచించారు. రహదారి భద్రతా నిబంధనలను పాటించాలని, అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన నొక్కి చెప్పారు. విజయవాడ సిటీ లో వాతావరణ శాఖ జారీ చేసిన సూచనలు మేరకు మరో సైక్లోన్ ఏర్పడిన కారణంగా మరో మూడు రోజుల పాటు విస్తారంగా వర్షాలు కురుస్తాయని తెలిపారు.ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా వాళ్లు క్షేమంగా నివాస గృహాలకు వెళ్లాలనే ఉద్దేశంతో కొన్ని కార్యక్రమాలు చేయడం జరిగిందని తెలిపారు.ఎక్కడైతే లోతట్టుగా ఉండే రోడ్లు ఉంటాయో ఆ రోడ్లు జలమయం అవుతాయని తెలిపారు. ఆ రోడ్ల నుంచి వెళ్లకుండా కొన్ని వాహనాలను మెరుగైన రూట్లో నుంచి మళ్లిస్తున్నట్లు సూచిక బోర్డులను విజయవాడ ట్రాఫిక్ డిసిపి తిరుమలేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు నెలకొల్పుతున్నామని తెలిపారు. భారీ వర్షాల కారణంగా రోడ్లు జారే అవకాశం ఉంది, కాబట్టి డ్రైవర్లు చాలా జాగ్రత్తగా ఉండాలని సూచించారు. రహదారి భద్రతా నిబంధనలను పాటించాలని తెలిపారు.వాహనదారుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు.ఎప్పటికప్పుడు కంట్రోలింగ్ రూమ్ నుండి మానిటరింగ్ చేస్తూ అస్త్రం యాప్ ద్వారా అలర్ట్ చేస్తూ సూచించడం జరుగుతుందని తెలిపారు. ఫోర్ ట్రాఫిక్ పిఎస్ ఏరియాలో ఉన్నటువంటి బెంజ్ సర్కిల్ దాటిన తర్వాత టువార్డ్స్ ఆటోనగర్ వైపు వెళ్ళు రోడ్లో కొంచెం లోతట్టుగా ఉంటది గనుక ప్రజలు రాకపోకలు సమయంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు.



# ఏపీలో రవాణా శాఖ ప్రత్యేక డ్రైవ్

## ట్రావెల్స్ బస్సులపై 289 కేసులు



అమరావతి ప్రజాభూమి ప్రతినిధి

కర్నూలులో బస్సు ప్రమాదం దృష్ట్యా ఏపీలో రవాణా శాఖ శనివారం ప్రత్యేక డ్రైవ్ చేపట్టింది. రవాణా శాఖ కమిషనర్ ఆదేశాలతో రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రాంతాల్లో ప్రైవేటు వాహనాలపై విస్తృత తనిఖీలు చేశారు. నిబంధనలు ఉల్లంఘించిన ట్రావెల్ బస్సులపై 289 కేసులు నమోదు చేశారు. 18 ప్రైవేటు ట్రావెల్స్ బస్సులను సీజ్ చేసి రూ.7.08 లక్షల జరిమానాలు విధించారు.అత్యధికంగా ఏలూరులో 55 కేసులు నమోదు చేశారు. 3 ట్రావెల్స్ బస్సులు సీజ్ చేశారు. తూర్పుగోదావరి జిల్లాలో 17 కేసులు నమోదు చేసి.. 4 బస్సులు సీజ్ చేశారు. కోనసీమ జిల్లాలో 27, చిత్తూరు జిల్లాలో 22, కర్నూలు జిల్లాలో 12, విశాఖలో 7, నంద్యాలలో 4 కేసులు నమోదు చేశారు. సరైన ధ్రువపత్రాలు లేవని 8 బస్సులు, అత్యవసర ద్వారం లేదని 13 బస్సులపై కేసులు ఫైల్ చేశారు. అగ్నిమాపక పరికరాలు లేవని 103 బస్సులపై, ప్యాసింజర్ లిస్టు లేని కారణంగా 34 బస్సులపై, ఇతర ఉల్లంఘనలపై 127 కేసులు నమోదు చేశారు. ప్రత్యేక డ్రైవ్ రోజూ కొనసాగుతుందని అధికారులు తెలిపారు.

# సప్తగిరిలో ఘనంగా ఫ్రెషర్స్ డే వేడుకలు

ప్రజాభూమి, హిందూపురం టౌన్

పట్టణంలోని సప్తగిరి ఇన్స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్ మెంట్ కళాశాలలో మొదటి సంవత్సరం ఎంబీఏ, ఎంసీఏ విద్యార్థులకు సీనియర్ విద్యార్థులు ఫ్రెషర్స్ డే వేడుకలు నిర్వహించి, ఘనంగా ఆహ్వానం పలికారు. శనివారం కళాశాలలో కళాశాల ప్రిన్సిపాల్ నారాయణరెడ్డి అధ్యక్షతన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి విద్యార్థికి ప్రత్యేక స్థాయిలో నైపుణ్యత అవసరమన్నారు. విద్యార్థిగా, ఉద్యోగిగా రాణించాలంటే ప్రతి ఒక్కరిలో ప్రత్యేకత ఉండాలని, విద్యార్థులు తమ నైపుణ్యాలను మెరుగుపరుచుకుని రాణించాలని తెలిపారు. అలాగే విద్యార్థులు గ్రూప్ డిస్కషన్ లో పాల్గొన్నప్పుడు అవగాహన పెరుగుతుందని, కొలువు సాధించడానికి ఇది ఎంతో ఉపయోగపడుతుందన్నారు. అనంతరం బిజినెస్ ఈవెంట్స్ లో గెలుపొందిన వారికి బహుమతులు ప్రదానం చేశారు. విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో సప్తగిరి కళాశాల ఏఓ గంగిరెడ్డి, డిగ్రీ ప్రిన్సిపాల్ శ్రీనాథరెడ్డి, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ మంజునాథ్, విద్యార్థులు పాల్గొన్నారు.



బహుమతులు అందజేస్తున్న దృశ్యం



# మొబైల్ ఫోన్ల అక్రమ రవాణా తో తీవ్రప్రమాదం

అమరావతి ప్రజాభూమి ప్రతినిధి



కర్నూలు శివార్లలోని చిన్నటేకూరు సమీపంలో అగ్నిప్రమాదానికి గురైన వేమూరి కావేరి ట్రావెల్స్ బస్సు లగేజీ క్యాబిన్ లో తరలిస్తున్న వందల మొబైల్ ఫోన్లు పేలడం వల్లే ప్రమాద తీవ్రత పెరిగి, భారీ ప్రాణ నష్టానికి దారితీసిందని ఫోరెన్సిక్ బృందాలు ప్రాథమికంగా గుర్తించాయి. 'తొలుత బస్సు ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టగానే దాని ఆయిల్ ట్యాంక్ మూత ఊడిపడి అందులోని పెట్రోల్ కారడం మొదలైంది. అదే సమయంలో బస్సు కింది భాగంలో ద్విచక్రవాహనం ఇరుక్కుపోవడంతో, దాన్ని బస్సు కొంత దూరం ఈడ్చుకెళ్లింది. ఈ క్రమంలో నిప్పురవ్వలు చెలరేగడం, దానికి పెట్రోల్ తోడవడంతో మంటలు ప్రారంభమయ్యాయి.ఇవి తొలుత లగేజీ క్యాబిన్ కు అంటుకున్నాయి. అందులోనే 400కు పైగా మొబైల్ ఫోన్లతో కూడిన పార్సిల్ ఉండటంతో అధిక వేడికి ఆ ఫోన్ల బ్యాటరీలన్నీ ఒక్కసారిగా పేలాయి. ఆ మంటలు లగేజీ క్యాబిన్ పై భాగంలోని ప్రయాణికుల కంపార్ట్మెంట్ కు వ్యాపించాయి. దీంతో లగేజీ క్యాబిను సరిగ్గా పైన ఉండే సీట్లలో, బెర్తుల్లో ఉన్న వారికి తప్పించుకునే సమయం లేకుండా పోయింది. అందువల్లే బస్సు మొదటి భాగంలోని సీట్లు, బెర్తుల్లో ఉన్నవారే ఎక్కువగా ప్రాణాలు కోల్పోయారు అని ఘటనాస్థలాన్ని, దగ్ధమైన బస్సును పరిశీలించిన ఫోరెన్సిక్ బృందాలు గుర్తించాయి. లగేజీ క్యాబిన్ లోని బ్యాటరీలన్నీ ఒక్కసారిగా పేలడం వల్లే భారీ శబ్దం వచ్చింది. దీంతో డ్రైవర్ బస్సును నిలిపి అతని సీటు పక్కన ఉండే కిటికీ డోరు నుంచి దిగి వెనక వైపునకు వెళ్లి చూసి అక్కడి నుంచి పారిపోయాడు. అప్పటికే బస్సు దట్టమైన పొగ, మంటల్లో చిక్కుకుంది. బస్సు లోపల చిక్కుకున్న ప్రయాణికులు తప్పించుకునేందుకు యత్నించినా.. కుడివైపునున్న అత్యవసర ద్వారం తెరుచుకోకపోవడంతో వారి ప్రయత్నాలు ఫలించలేదు.ప్రయాణికుల వాహనాల్లో వారి వ్యక్తిగత లగేజీ తప్ప ఇతర సరకులేవీ రవాణా చేయకూడదు. కానీ ప్రైవేట్ ట్రావెల్స్ బస్సుల యాజమాన్యాలు ప్రయాణికుల వాహనాలను సరకు రవాణా కోసం వాడేస్తున్నాయి. వాటిని లగేజీ క్యాబిన్ లలో పెడుతున్నాయి. ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు వాటికి మంటలు అంటుకోవడంవల్ల ప్రమాద తీవ్రత పెరుగుతోంది. కర్నూలు ఘటనలో కూడా ప్రమాద తీవ్రత పెరగడానికి మొబైల్ ఫోన్ల పేలుడే కారణమని ప్రాథమికంగా తేలింది. సాధారణంగా మొబైల్ ఫోన్ల పై భాగాన్ని ప్లాస్టిక్ తో, బ్యాటరీలు లిథియంతో తయారు చేస్తారు. ప్లాస్టిక్ క్షణాల్లో అంటుకుంటుంది. లిథియం మంటల్లో చిక్కితే పేలిపోతుంది. అది తెలిసి కూడా ప్రయాణికుల వాహనాల్లో వీటిని రవాణా చేయడం ఇంత భారీ ప్రాణనష్టానికి ప్రధాన కారణమైంది.



# రక్తదానం ప్రాణదానం తో సమానం

## పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా రక్తదాన శిబిరంలో ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్

ప్రజాభూమి ప్రతినిధి,జగ్గయ్యపేట:




పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగాలయన్స్ క్లబ్ అఫ్ జగ్గయ్యపేట మరియు జగ్గయ్యపేట సర్కిల్ పోలీస్ వారి సంయుక్త ఆధ్వర్యములో శని వారం పట్టణంలోని ఉక్కు కళా మండపం లో రక్త దాన శిభిరం నిర్వహించటం జరిగింది. ముఖ్య అతిధిగా శాసన సభ్యు లు శ్రీరాం రాజగోపాల్ పాల్గొని మాట్లాడుతూ పోలీస్ అమరవీరుల దినోత్సవం సందర్భంగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. శాంతి భద్రతల పరిరక్షణ లో ప్రాణాలొడ్డి పోరాడిన పోలీస్ అమరుల సేవలను జాతి ఎన్నటికీ మరువదు అని పోలీస్ అమరవీరులకు ఇవే మా జోహార్లు అని కొనియాడారు. ఈరోజు 160 మంది రక్త దానం చేయటం చాలా సంతోషమని కొని యాడారు. ఈ కార్యక్రమములో ముందుగా ప్రత్యేక విశిష్ట అతిధి గా పాల్గొన్న నందిగామ ఏసీపీ తిలక్ మాట్లాడుతూ లయన్స్ క్లబ్ అఫ్ జగ్గయ్యపేట మరియు జగ్గయ్యపేట సర్కిల్ పోలీస్ వారు సంయుక్తముగా నిర్వహించిన రక్త దాన శిభిరం వలన ఎంతో మంది క్షతగాత్రులకు సహాయం పొందెందుకు ఎంతో ఉపయోగంఆని తెలియ చేసారు. ఈ కార్యక్రమములో ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, కౌన్సిల్ సభ్యులు పలువురు ప్రముఖులు జగ్గయ్యపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ పి వెంకటేశ్వర్లు, పట్టణ ఎస్ఐ జి రాజు, శంకర్ నాయక్, చిల్లకల్లు ఎస్సై సూర్య శ్రీనివాస్, పట్టణ ట్రాఫిక్ ఎస్ఐ శ్రీనివాస్ ,వత్సవాయి పెనుగంచిప్రోలు, SI లు పోలీస్ సిబ్బంది మరియు లయన్స్ ప్రతినిధులు కార్యదర్శి లయన్ ఖాసీం సైదా కోశాధికారి రవికుమార్, ఎస్. వి. వి. సత్యనారాయణ, నారాయణ రెడ్డి, మోహన్ బాబు, మహేష్, అమరనాథ్, ఎంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.




సమ్మె సన్నాహక సమావేశ దృశ్యం

# కార్మిక సమస్యల పరిష్కారం కోసమే సమ్మె

## -నవంబర్ 3 నుండి విధుల బహిష్కరణ

## -ఏఐటీయూసీ జిల్లా కార్యనిర్వహణ అధ్యక్షులు

ప్రజాభూమి, హిందూపురం టౌన్

మున్సిపల్ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసమే సమ్మెలోకి వెళుతున్నట్లు ఏఐటీయూసీ కార్య నిర్వహణ అధ్యక్షులు కనిశెట్టిపల్లి వినోద్ కుమార్ పేర్కొన్నారు. సమ్మె విషయమై చర్చించేందుకు శనివారం ఏఐటియూసి సర్వసభ్య సమావేశాన్ని యూనియన్ కార్యదర్శి సిద్ధగిరి సురేష్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా కనిశెట్టి పల్లి వినోద్ కుమార్, తాలూకా కార్యదర్శి మారుతి రెడ్డి మాట్లాడుతూ, మున్సిపల్ పారిశుద్ధ్య, ఇంజనీరింగ్ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని నవంబర్ 3వ తేదీ నుండి సమ్మె చేపడుతున్నట్లు తెలిపారు. ఇప్పటికే ఈ మేరకు మున్సిపల్ కమిషనర్ కు సమ్మె నోటీసు అందజేయడం జరిగిందన్నారు. ప్రజా ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర ప్రభుత్వం చర్చలు జరిపి కార్మికుల సమ్మెను విరమింప చేయాలని కోరారు. కార్మికుల సమస్యలు పరిష్కారం కాకపోతే సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు సమ్మె కొనసాగుతుందని చెప్పారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు ముత్యాలప్ప, కోశాధికారి ఈరప్ప, ఉపాధ్యక్షులు వెంకటేష్, బాలాజీ, వినోద్ సహాయ కార్యదర్శిలు మూర్తి, లక్ష్మీదేవి, లలితమ్మ, వనిత, కమలమ్మ, లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

# నాగలక్ష్మి అమ్మవారి ఆలయంలో వైభవంగా నాగుల చవితి వేడుకలు

ప్రజాభూమి ప్రతినిధి,జగ్గయ్యపేట:

గుల చవితి పురస్కరించుకుని జగ్గయ్యపేట పట్టణంలోని విద్యానగర్ లో వేంచేసియున్న శ్రీ నాగలక్ష్మి అమ్మవారి ప్రాంగణంలో ఉన్న పుట్ట లో పెద్ద సంఖ్యలో భక్తులు భక్తి శ్రద్ధలతో పాలు పోసి శ్రీ నాగలక్ష్మి అమ్మవారిని దర్శించుకోని తీర్థప్రసాదాలు స్వీకరించారు . ఈ కార్యక్రమంలో స్వయంభూ శ్రీ నాగలక్ష్మి అమ్మవారి దేవాలయం ఆలయ ప్రధాన అర్చకులు మార్తి సాంబశివమూర్తి శర్మ ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజలను అలంకారాలను నిర్వహించారు. ప్రైవేటు ఆలయ ఇంప్రూవ్ మెంట్ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లను చేశారు.





ప్రజాభూమి
ఏలూరు,పశ్చిమగోదావరి 4
మంగళవారం 14 ,అక్టోబర్ 2025

# ఘనంగా నాగుల చవితి వేడుకలు



**ప్రజా భూమి ప్రతినిధి – దెందులూరు**

నాగుల చవితి సందర్భంగా శనివారం మండల వ్యాప్తంగా మహిళలు నాగుల చవితి వేడుకలు ఘనంగా చేసుకున్నారు. నాగుల చవితిన పుట్టలో పాలు పోస్తే అష్టైశ్వర్యాలు చేకూరుతాయని భక్తులు విశ్వాసం. సౌభాగ్యానికి ,సంతాన ప్రాప్తికి సర్వ పూజ చేయడం అనాదిగా వస్తున్న సంప్రదాయం. మహిళలు మంగళకరంగా స్నానమాచరించి పుట్టలో పాలు పోసి నాగదేవతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉండ్రాజవరం గ్రామంలో నూతనంగా కనకదుర్గమ్మ అమ్మవారి ఆలయం వెనుక నిర్మించిన పుట్ట వద్ద మహిళలు ప్రత్యేక పూజలు గావించారు. తెల్లవారుజాము నుంచే పుట్టల వద్దకు వెళ్లి పాలు పోసి పుట్ట చుట్టూ పసుపు దారాలతో అల్లికలు వేసి కొత్త బట్టలు సమర్పించి నువ్వుల ముద్ద, చలివిడి ప్రసాదంగా అందించారు. నాగులకు పెట్టిన ప్రసాదాన్ని చిన్నపిల్లలకు బంధుమిత్రులకు పంచిపెట్టారు.

## పెదపాడు మండలంలో పంట పొలాల పరిశీలన



**ప్రజా భూమి ప్రతినిధి – పెదపాడు**

ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిదిలోని ఏరువాక కేంద్రం, ఏలూరు శాస్త్రవేత్త ఎన్. నాగేంద్రబాబు పెదపాడు మండలంలోని వసంతవాడ, రాజుపేట, పెదపాడు గ్రామాలలో మండల వ్యవసాయ అధికారి షేక్ ఇమామి ఖాసీం ఆధ్వర్యంలో వరి పంటలో సంక్లిప్త క్షేత్ర సందర్శన నిర్వహించడం జరిగింది. ప్రస్తుతం కురుస్తున్న అధిక వర్షాలకు స్వర్ణ రకం సాగుచేసిన పరిసరాలలో పంట పడిపోవడాన్ని గమనించి రైతులకు పలు సూచనలు తెలియజేశారు. ప్రస్తుతం వరి పంట పాలు పోసుకునే దశ నుండి గింజ గట్టిపడే దశలో ఉన్నది కావున, ఈ నేపథ్యంలో పెదపాడు మండల వరి రైతాంగం గింజ రంగు మారకుండా ఉండటానికి లీటరు నీటికి 1 గ్రా. కార్బెండజిమ్ లేదా 2 గ్రా. కార్బెండజిమ్ ం మాంకోజెబ్ లేదా 1 మీ.లీ ప్రోపికొనజోల్ మందును పిచికారి చేసుకోవాలని నాగేంద్రబాబు సూచించారు.గింజ తోడుకునే లేదా గట్టిపడే దశలో వెన్ను యొక్క బరువువల్ల మొక్కలు కణుపుల వద్ద విరిగి నేలకి ఒరిగినప్పిడు నష్ట నివారణకు పడిపోయిన చేలలో వీలైనంత తొందరగా నీటిని తీసివేసి దుబ్బులను లేపి నిలబెట్టి కట్టలుగా కట్టే రైతు నష్టాల బారిన పడకుండా నివారించుకోవాలన్నారు.గింజ గట్టిపడే దశలో రకాలు నీటమునిగితే గింజ మొలక వచ్చి నష్టం ఎక్కువగా ఉంటుంది. దీని నివారణకు 5% ఉప్పు ద్రావణాన్ని చేనుపై పిచికారీ చేసుకోవాలని సూచించారు. అధిక వర్షాలకు పడిపోని యం. టీ. యు 1318 వరి రకాన్ని సాగు చేసుకోవాలని రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పెదపాడు మండల రైతు సేవా కేంద్రం సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# వైసీపీకి ఎందుకు ఓటేసామో అనే ఆలోచన చేయండి

- పని చేసే కూటమి ప్రభుత్వాన్ని ఆశీర్వదించండి.
- రూ కోటి 50 లక్షలతో పాలకొల్లు- ఆచంట రహదారి నిర్మాణానికి శంకుస్థాపన చేసిన మంత్రి రామానాయుడు





**ప్రజాభూమి ప్రతినిధి – పాలకొల్లు**

వైసిపి ఐదేళ్ల పాలనలో అభివృద్ధి, సంక్షేమాన్ని పట్టించుకోలేదని అటువంటి వైసీపీకి జరిగిన ఓటు వేసిన ఇరవై ముప్పై శాతం ప్రజలు ఎందుకు వేసే మోననే ఆలోచన చేయాలని రాష్ట్ర జల వనరుల శాఖామంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు అన్నారు. పాలకొల్లులోని పదో వార్డు ఎస్సీ ప్రాంతంలో శనివారం రూ కోటి 50 లక్షలతో పాలకొల్లు- ఆచంట ప్రధాన సిమెంట్ రహదారి నిర్మాణ పనులకు కూటమి నాయకులతో కలిసి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి రామానాయుడు 10,11 ఎస్సీ వార్డు ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. ఈ రెండు వార్డుల్లో తాను ఎమ్మెల్యేగా గత టిడిపి ప్రభుత్వ హయాంలోనే అభివృద్ధి జరిగిందని, మళ్లీ నేడు కూటమి ప్రభుత్వంలో జరుగుతుందన్నారు. పాలకొల్లు పట్టణంలో దళిత వార్డుల్లో ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు 45 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టగా వైసిపి ప్రభుత్వం నిర్వీర్యం చేసిందన్నారు. రెండు వార్డులకు కలిపి 12 కోట్లతో పనులు చేశామన్నారు. ఒకనాడు దుర్వాసనతో మురికి కూపంగా ఆక్రమాలతో కనిపించే శంభుని చెరువుని అబ్దుల్ కలాం హెల్త్ పార్కుగా సుందరవనంగా నిర్మించామని, మరో 40 లక్షలతో పార్కును అభివృద్ధి చేశామని, పట్టణంలో 9, 12 వార్డుల్లో గల డంపింగ్ యార్డ్ సమస్యను శాశ్వతంగా తీర్చేలా పనులు జరుగుతున్నాయని చెప్పుకొచ్చారు. గత టిడిపి ప్రభుత్వంలో 3.50 కోట్లతో భవనాన్ని నిర్మిస్తే గత ప్రభుత్వంలో రూపాయి ఖర్చు పెట్టకు పోగా కనీసం రంగులు కూడా వేయలేదు అన్నారు. 14 కోట్లతో దమయపర్తి మురుగు కాలువ ప్రక్షాళన, 15 కోట్లతో మంచినీటి పథకం పనులు చేపట్టామన్నారు. గత టిడిపి ప్రభుత్వంలో టిడ్కో గృహాలను నిర్మిస్తే గత ప్రభుత్వం బ్యాంకులో తాకట్టు పెట్టి 5వేల కోట్లను పక్కదారికి మళ్ళించిందన్నారు. ముప్పై నలభై ఏళ్లు చెక్కుచెదరకుండా ఉండేలా పాలకొల్లు నుంచి పెను మదం వరకు ఆర్ అండ్ బి రహదారిని సిమెంట్ సిమెంట్ రోడ్ నిర్మాణం చేపడుతున్నట్లు చెప్పారు. ఇదొక్కటే కాదు పాలకొల్లు నియోజకవర్గాన్ని అభివృద్ధిలో మొదటి వరుసలో ఉంచాలనే ఉద్దేశంతోనే పెద్ద ఎత్తున అభివృద్ధికి నిధులు తీసుకువచ్చేందుకు కృషి చేస్తున్నానని, అందులో భాగంగానే పాలకొల్లు పట్టణాన్ని అభివృద్ధి దిశగా పరుగులు పెట్టిస్తున్నట్లు చెప్పారు. వైసిపి ఐదేళ్ల పాలనలో రూపాయి అభివృద్ధి నోచుకోలేదని అటువంట ప్పుడు ఆ పార్టీకి జరిగిన ఎన్నికల్లో ఏ విధంగా ఓటు వేశారో మీరే చెప్పాలన్నారు. ఇప్పటికైనా అబద్ధాలు అసత్య ప్రచారాలు చేసే మాయ మాటలను నమ్మకుండా పనిచేసే మంచి కూటమి ప్రభుత్వాన్ని, నాయకుడ్ని ఆశీర్వదించాలని మంత్రి రామానాయుడు కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కోడి విజయభాస్కర్, కూటమి నాయకులు పెచ్చెట్టి బాబు, గండేటి వెంకటేశ్వరరావు, ఉన్నమట్ల కబర్ధి, కొల్లి కొండ ప్రసాద్, తుల రామలింగేశ్వర రావు, జక్కంపూడి కుమార్,బత్తుల మేరీ నిర్మల కుమారి, బుగ్గే ఆనంద్ బుగ్గే బాబురావు బుగ్గే రవి 30 సత్యనారాయణ పీతల ఆనంద్ కుమార్ బత్తుల శ్యామ్ శివకుమార్ మీసాల రామచంద్ర రావు చీర సత్యనారాయణ గోనేటి గణేష్ కొల్లు ఉదయ పవన్ కుమార్ నడిపల్లి రామాంజనేయులు పొట్నూరి వెంకట రమేష్ సంగుల విజయలక్ష్మి ఎర్రంశెట్టి దుర్గాభవాని ప్రసాదుల లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో నాగుల చవితి పండుగ

**ప్రజాభూమి ప్రతినిధి – పాలకొల్లు**



పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లు పట్టణ పరిసర ప్రాంతాల్లో నాగుల చవితి పండుగను భక్తులు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. ఉదయాన్నే నాగేంద్రుని పుట్ట వద్దకు వెళ్లి పాలు, గుడ్లు, తెగలు, పుట్టలో వేసి, పూజలు నిర్వహించారు. పుట్టకు సమీపంలో యువకులు బాణసంచా కాల్చారు. కొందరు భక్తులు శివాలయాల్లోనూ, సుబ్రహ్మణ్యస్వామి దేవాలయాల్లో కూడా నాగుల చవితి వేడుకలు జరుపుకున్నారు.

## ప్రజల సమస్యలపై ఎమ్మెల్యే చిర్రి బాలరాజు తక్షణ స్పందన

### సంతోషం వ్యక్తం చేస్తున్న ప్రజలు





**ప్రజాభూమి – బుట్టాయగూడెం**

చూద్దాం....చేద్దాం.....ఆలోచిద్దాం.... అనే పాతకాలపు రాజకీయ నాయకుల ధోరణికి పోలవరం నియోజకవర్గంలో కాలం చెల్లింది. పోలవరం నియోజకవర్గం యువ ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ప్రజా సమస్యలపై తక్షణమే స్పందించి, సమస్యలను పరిష్కరిస్తూ, ప్రజాభిమానాన్ని పొందుతున్నారు. ఇటీవల బుట్టాయగూడెం పంచాయితీ అరుంధతి పేట, ఇప్పలపాడులలో ఎమ్మెల్యే చిర్రి బాలరాజు పర్యటించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు ఆయా నివాసిత ప్రాంతాలలో విద్యుత్తు లైన్లు చాలా క్రిందుగా ఉండటంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు.ప్రజల ఆవేదనకు వెంటనే స్పందించిన ఎమ్మెల్యే బాలరాజు, సంబంధిత విద్యుత్ శాఖ అధికారులతో సమస్యపై చర్చించి తక్షణ చర్యలకు ఆదేశించారు. అధికారులు ఆగమేఘాల మీద విద్యుత్ లైన్లను సరిచేయడం ద్వారా ప్రజల సమస్యను పరిష్కరించి, ప్రమాదాలను నివారించారు.స్థానిక ప్రజలు తమ సమస్య తక్షణమే పరిష్కరించబడినందుకు ఎమ్మెల్యే బాలరాజుకు కృతజ్ఞతలు తెలుపుతూ హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# మొబైల్ ఫోన్ల వాడకంతో పిల్లల్లో కంటి సమస్యలు

- చిన్నారులను స్మార్ట్ ఫోన్లకు దూరంగా ఉంచాల్సిన బాధ్యత తల్లిదండ్రులదే
- సానా సతీష్ బాబు ఫౌండేషన్ సేవలు అభినందనీయం
- ఏలూరు ఎంపీ పుట్ట మహేష్ కుమార్ యాదవ్




ప్రజాభూమి ఏలూరు జిల్లా ప్రతినిధి

కంప్యూటర్లు, స్మార్ట్ ఫోన్ల వాడకం పెరిగిన తర్వాత పిల్లలలో కంటి సమస్యలు పెరిగాయన్నారు ఎంపీ పుట్టా మహేష్ కుమార్. ఏలూరు నగరంలోని ఈదర సుబ్బమ్మదేవి ప్రభుత్వ పాఠశాలలో సానా సతీష్ బాబు ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగిన.. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటున్న విద్యార్థులకు ఉచితంగా కంటి వైద్య పరీక్షలు, కళ్ళజోళ్ళు పంపిణీ కార్యక్రమంలో ఎంపీ పుట్టా మహేష్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ.. చిన్నప్పటి నుంచే అందరూ కంటి పరీక్షలు చేయించుకోవాలన్నారు. విద్యార్థులకు ఉచితంగా కంటి వైద్య పరీక్షల నిర్వహించి సమస్యలు ఉన్నవారికి కళ్ళజోళ్ళు ఉచితంగా పంపిణీ చేపట్టిన సానా సతీష్ బాబు ఫౌండేషన్ కు అభినందనలు తెలుపుతున్నానన్నారు. డబ్బు, అధికారం ఉన్నప్పటికీ సేవా కార్యక్రమాలు చేయటం అందరివల్లా కాదు, దానికి ఎంతో పెద్ద మనసు ఉండాలన్నారు. ఈ పాఠశాలల్లోని పిల్లలంతా ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని కంటి పరీక్షలు చేయించుకోవాలని పిలుపునిచ్చారు. మొబైల్ ఫోన్ల వాడకంతో పిల్లల్లో కంటి సమస్యలు పెరుగుతున్నాయని, దీనిపై విద్యార్థులు వారి తల్లిదండ్రులు కూడా జాగ్రత్త వహించాలని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కోరారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారధి, ఏలూరు ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణ, విద్యా శాఖ అధికారులు పాల్గొన్నారు.

## మాయదారి మార్గం!

**ప్రజాభూమి ప్రతినిధి – ఆకివీడు**



ఆకివీడు నగర పంచాయతీ పరిధిలోని శాంతి నగర్కు వెళ్లే రహదారి అధ్వానంగా మారింది. గతంలో ఈ రహదారి ఇదే పరిస్థితిలో కొనసాగడంతో ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రహదారి నిర్మించుకున్నారు. అయితే ఇటీవల కురిసిన భారీ వర్షాలకు రహదారి యథాస్థితికి వచ్చింది. ఈ ప్రాంతం లో డ్రైనేజీ ఉన్నప్పటికీ మురుగునీరు బయటకు వెళ్లక పోవడంతో రహదారి అధ్వాన్న పరిస్థితికి చేరింది. పగటి పూటే ఏది గొయ్యో ఏది రహదారో తెలియని పరిస్థితి ఏర్పడింది. రాత్రి సమయాల్లో మరింత ప్రమాదకరంగా మారింది. అధికారులు వెంటనే స్పందించి రోడ్డు మరమ్మతులు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

## మరుగుజ్జుతనం ఉన్న వ్యక్తులు అన్ని రంగాల్లో సమాన అవకాశాలు పొందాలి

**అంతర్జాతీయ మరగుజ్జు అవగాహన దినోత్సవం సందర్భంగా అవగాహన కార్యక్రమం**



**ప్రజా భూమి ప్రతినిధి – దెందులూరు**

ఏలూరు దొండపాడు నందు గల ఉమా ఎడ్యుకేషన్ & టెక్నికల్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న జిల్లా దివ్యాంగుల పునరావాస కేంద్రం వారు శనివారం ప్రైమరీ హెల్త్ సెంటర్ పోతునూరు నందు అంతర్జాతీయ మరగుజ్జు అవగాహన దినోత్సవం సందర్భంగా అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డా. ప్రవీణ్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా డా. ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం అక్టోబర్ 25న ప్రపంచవ్యాప్తంగా "అంతర్జాతీయ మరగుజ్జు అవగాహన దినోత్సవాన్ని జరుపుకుంటామని తెలిపారు. ఈ దినోత్సవం యొక్క ముఖ్య ఉద్దేశం: చిన్నతనపు పెరుగుదల గురించి అవగాహన పెంచడం, మరగుజ్జుతనం ఉన్న వ్యక్తులను ఆదరించడం, వారిని ప్రోత్సహించడం మరియు సమాజంలో వారి పట్ల ఉన్న అపోహలను తొలగించడం. మరగుజ్జుతనం అనేది కేవలం ఒక వైద్యపరమైన పరిస్థితి మాత్రమే, అది అనారోగ్యం కాదని ప్రజలకు తెలియజేయాల్సిన అవసరం ఉందని" ఆయన వివరించారు. ఈ పరిస్థితి సాధారణంగా ఎముక పెరుగుదల రుగ్మత అయిన అకోండ్రోప్లాసియా వలన సంభవిస్తుందని తెలియజేశారు.అనంతరం సంస్థ కో-ఆర్డినేటర్ డి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ "మరగుజ్జు ఉద్యమకారుడు, ప్రముఖ అమెరికన్ నటుడు బిల్లీ బార్టీ పుట్టినరోజును గౌరవిస్తూ ఈ రోజును అంతర్జాతీయ మరగుజ్జు అవగాహన దినోత్సవంగా ఎంచుకున్నారని తెలిపారు. ఈ దినోత్సవం ద్వారా సమాజానికి ముఖ్యంగా తెలియజేయాల్సిన సందేశం ఏమిటంటే, మరగుజ్జుతనం ఉన్నవారు ఎత్తులో చిన్నగా ఉన్నప్పటికీ, వారి సామర్థ్యాలు, ఆశలు మరియు కలలు మాత్రం చాలా పెద్దవి. వారికి మన మద్దతు మరియు ప్రోత్సాహం ఎంతో అవసరం. మరగుజ్జుతనం ఉన్న వ్యక్తులు కూడా అన్ని రంగాలలో సమాన అవకాశాలు పొందాలని, వారిని వివక్ష లేకుండా ఆమోదించాలని" ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ అవగాహన కార్యక్రమంలో జిల్లా దివ్యాంగుల పునరావాస కేంద్రం సిబ్బంది, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది మరియు జీ.ఎన్.ఏమ్. నర్సింగ్ విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి



**ప్రజా భూమి ప్రతినిధి – దెందులూరు**

ప్రభుత్వ వ్యాయామ కళాశాలలో శనివారం జిల్లా మెడికల్ అండ్ హెల్త్ డిపార్ట్మెంట్ ద్వారా విద్యార్థులకు మెంటల్ హెల్త్ విషయంలో అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమమునకు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్ నతానియల్ అధ్యక్షత వహించగా డాక్టర్ హెన్నా కోమలి మరియు డాక్టర్స్ కే శ్రీనివాస్ , సోషల్ వర్కర్ తిరుపతి స్వామి విద్యార్థులకు చెడు వ్యసనాలకు బానిస కాకుండా ఒత్తిడికి గురికాకుండా మెంటల్ హెల్త్ ని ఎలా కాపాడుకోవాలో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వై పోలిరెడ్డి ,వైస్ ప్రిన్సిపల్ లెక్చరర్ ఈశ్వర్ మరియు అజయ్ బాబు పాల్గొన్నారు.

## ఘనంగా గ్రేట్ ఫుల్ గిఫ్ట్ సొసైటీ ప్రథమ వార్షికోత్సవం

**ప్రజాభూమి – ఏలూరు**



ఏలూరు జిల్లా,గ్రేట్ ఫుల్ గిఫ్ట్స్ సొసైటీ ప్రథమ వార్షికోత్సవ సందర్భంగా ఏలూరు జిల్లా స్థానిక తంగేళ్ల మూడి సెయింట్ విన్సెంట్ పాల్ చారిటీ ఆఫ్ సిస్టర్స్ (మానసిక దివ్యాంగుల ఆశ్రమం)లో సుమారు 75 మందికి సొసైటీ నిర్వాహకులు అల్పాహారం ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన పొలిమేర హరికృష్ణ మాట్లాడుతూ ఈ ఏడాది కాలంలో గ్రేట్ ఫుల్ గిఫ్ట్ సొసైటీ అధ్యక్ష , కార్యదర్శులు,సొంగ మధుసూదనరావు, యర్రా జయదాస్ సంఘ సభ్యులు వేయప్రాసలకోర్చి ఎన్నో ఒడిదుడుకులతో కార్యక్రమాలు నిర్వహించటం అభినందనీయమని, అలాగే నిర్వహిస్తున్న పలు సేవా కార్యక్రమాలను కొనియాడారు. భవిష్యత్తులో అన్ని వర్గాల వారికి అవసరమయ్యే మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ, సొసైటీ అభివృద్ధి పథంలో మరింతగా రాణించి ఉన్నత స్థితికి చేరాలని ఆశాభావం వ్యక్తం చేశారు. జరగబోయే కార్యక్రమాలలో కూడా ఏ అడ్డంకులు లేకుండా దైవాశీస్సులతో కొనసాగాలని అన్నారు. కార్యక్రమంలో ట్రెజరర్ ఫిర్యాల. పావని జ్యోతి మణి,చారిటీ సిస్టర్స్ తదితరులు పాల్గొన్నారు.


## అగ్ని ప్రమాదాలపై శిక్షణ

**ప్రజా భూమి ప్రతినిధి – దెందులూరు**



పీఎం శ్రీ పాఠశాలల విద్యార్థులకు భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ పెట్రోల్ శిక్షణ శిబిరం మూడో రోజునందు అగ్ని ప్రమాదాలు రకాలు, తప్పించుకొనే మార్గాలు, బాధితులు రక్షించు మార్గాలు, తక్షణమే తీసుకోదగిన రక్షణ చర్యలు, గాయపడ్డ వారిని తీసుకుపోవు స్ట్రక్చర్ తయారీ విధానము, టవర్ తయారీ విధానము మొదలు అంశాలపై రాష్ట్ర శిక్షణ అధికారులు డి, ప్రసాద్ మరియు ధనలక్ష్మి శిక్షణ ఇచ్చారు. జిల్లా సెక్రెటరీ భాస్కర్ కుమార్ అంతర్జాలంలో నమోదు చేయవలసిన పాఠశాల విద్యార్థులు మరియు స్కౌట్ కెప్టెన్ గైడ్ కెప్టెన్ గురించి ఉపాధ్యాయులకు ఆన్లైన్ శిక్షణ ఇచ్చి , పీఎం శ్రీ పాఠశాలలను భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ వెబ్సైట్ నందు నమోదు చేయించారు. మూడో రోజు కార్యక్రమంలో జిల్లా సెక్రెటరీ భాస్కర్ కుమార్ మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయులు శర్మ పర్యవేక్షణ చేశారు. పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది జి శ్రీనివాసరావు, వెంకటేశ్వరరావు, దుర్గారాణి, సౌజన్య పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో నాగుల చవితి పర్వదినం



**ప్రజాభూమిప్రతినిధి – బుట్టాయిగూడెం**

గ్రామీణ ప్రజలకు, రైతులకు ఆరాధ్య దైవం శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి పర్వదినం నాగుల చవితిని ప్రజలు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. కార్తీక మాసం, శుక్లపక్షం చవితి తిథి, శనివారం నాగుల చవితి సందర్భంగా భక్తులు పుట్టలో పాలు పోసి, శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. నివాస ప్రాంతాలకు సమీపంలోని పంట పొలాలు, అటవీ క్షేత్రాలలో పాముల పుట్టల వద్ద పూజలు నిర్వహించి, నువ్వులతో చేసిన చిమిలి, పాలు, కోడిగుడ్లు ప్రత్యేక ప్రసాదంగా నివేదించి నాగేంద్రుని పూజించారు. భక్తుల సందర్శనతో పలు దేవాలయాలు కిటకి టలాడాయి. గ్రామీణ ప్రాంతాలలో నాగుల చవితికి పర్వదినాలలో ఒక ప్రత్యేక స్థానం ఉండడం గమనార్హం.

# ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ను మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా కోపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ ఏజీఎం వెలిశెట్టి రమేష్



ప్రజాభూమి ప్రతినిధి.జగ్గంపేట.

జగ్గంపేట ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాకినాడ జిల్లా కో-ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ ఏజీఎం వెలిశెట్టి రమేష్ జగ్గంపేట శాసనసభ్యులు, తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి సభ్యులు జ్యోతుల నెహ్రూను మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం జగ్గంపేట ఎమ్మెల్యే నెహ్రూ ఏజీఎం రమేష్ తో మాట్లాడుతూ కాకినాడ జిల్లాలో ఉన్న ప్రాథమిక వ్యవసాయ పరపతి కేంద్రాల్లో నూతనంగా నియమితులైన త్రిసభ్య సభ్యుల కమిటీతో కలిసి సొసైటీల అభివృద్ధికి సహకరించి రైతులకు సకాలంలో రుణాలు అందించి రైతులను అన్ని విధాల ఆదుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, వెలిశెట్టి శ్రీను, వెలిశెట్టి బుజ్జి, జగ్గంపేట కో-ఆపరేటివ్ సొసైటీ సీఈవో పాలంశెట్టి అప్పలరాజు, పీలా మహేష్ తదితరులు పాల్గొన్నారు

# మామిడికుదురులో భూ రీ సర్వే



మామిడికుదురు, ప్రజా భూమి ప్రతినిధి.

భూ రీ సర్వే పనులు గ్రామంలో శరవేగంగా రెవెన్యూ అధికారులు చేపట్టారు. మామిడికుదురు గ్రామంలో వీఆర్ఓ ఆర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో సర్వేయర్లు సుప్రియ, వంశీ సాగర్ రైతుల భూ రీ సర్వే నిర్వహిస్తున్నారు. భూమికి సంబంధించిన పత్రాలు తీసుకుని భూ రీ సర్వే ఎటువంటి ఇబ్బందులు లేకుండా నిర్వహిస్తున్నారు. ఈ యొక్క భూ సర్వే వలన భవిష్యత్తులో ఎటువంటి ఇబ్బంది ఉండదని రైతులు భూమికి సంబంధించిన తగు పత్రాలు తీసుకొని భూరి సర్వే చేయించు కోవాల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నారు. ప్రతి రైతు ఈ సర్వే తప్పక చేయించు కోవాలని రెవెన్యూ అధికారులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## ఎల్ టి ఆర్ సమస్యలపై ఐటిడిఏ లో పిర్యాదుల స్వీకరణ

ప్రజాభూమి, వి.ఆర్.పురం.



చింతూరు డివిజన్లోని ఎల్ టి ఆర్ సమస్యలకు సంబంధించి సోమవారం నుండి ఐటిడీఏ కార్యాలయం నందు ఎల్ టి ఆర్ సెల్ ను నెలరోజుల వరకు ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఈ సెల్లో ఎల్ టి ఆర్ సమస్యలపై ఫిర్యాదులను స్వీకరించబడతాయని, చింతూరు ఐటీడీఏ పీవో శుభం నొఖ్వాల్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సెల్ నందు జె. విలెంటన్ బాబు, 9014677374, డిప్యూటీ తహశీల్దార్, ట్రైబల్ వెల్ఫేర్ కోర్టు, రంపచోడవరం వారిని ఐటిడిఏ చింతూరు పరిధిలో ఉన్న ఎల్ టి ఆర్ పిర్యాదుల స్వీకరించడానికి నెల రోజుల వరకు నియమించడం జరిగినదని, మరియు ప్రతి బుధవారం పి జి ఆర్ ఎస్ నందు ట్రైబల్ వెల్ఫేర్ కోర్టు రంపచోడవరం కు సంబంధించిన స్పెషల్ డిప్యూటీ కలెక్టరు వారు హాజరు అవటం జరుగుతుంది అని ప్రాజెక్టు అధికారి పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు అందరూ సద్వినియోగం చేసుకోవాలి అని తెలిపారు.

# 26వ తేదీన కాట్రావులపల్లిలో బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు ప్రవచన కార్యక్రమం



ప్రజాభూమి ప్రతినిధిజగ్గంపేట.

ఈనెల 26వ తేదీ ఆదివారం సాయంత్రం జగ్గంపేట మండలం కాట్రావులపల్లి గ్రామంలో అఖిలభారత అయ్యప్ప సేవా సంఘం ఆధ్వర్యంలో జరగనున్న బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు ప్రవచన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అర్చక పురోహిత విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మామిళ్ళపల్లి అయ్యప్ప కోరారు. ఈ సందర్భంగా కాట్రావులపల్లి గ్రామంలో నిర్వాహకులు శుక్రవారం ఏర్పాట్లను పరిశీలించారు.అనంతరం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ బ్రహ్మశ్రీ ఇంద్రగంటి సత్యం గురువు (కాశీ) ఆశీస్సులతో కాట్రావులపల్లి గ్రామంలోని హై స్కూల్ రోడ్లో ఏలేటి బొజ్జయ్య (లేటు) సన్నిధానం, చలివేంద్రం ఎదురుగా ఉన్న గ్రౌండ్లో చాగంటి కోటేశ్వరరావు ప్రవచన కార్యక్రమానికి భారీ స్థాయిలో 5000 మంది భక్తులు హాజరయ్యేందుకు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.కాట్రావులపల్లి పరిసర ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో వచ్చే భక్తుల రద్దీకి అనుగుణంగా పాసులు(ఉచితంగా) సమకూర్చడం జరిగిందన్నారు. పాస్ ఉన్నవారిని లోపలకి అనుమతించడం జరుగుతుందన్నారుఅయ్యప్ప భక్తులు , సాయి మాల ధారణ చేసిన భక్తులు శివ మాల ధారణ చేసిన భక్తులు, సాధారణ భక్తులు మహిళలు హాజరై చాగంటి కోటేశ్వరరావు ప్రవచనాలను భక్తిశ్రద్ధలతో తిలకించాలని కోరారు.కార్యక్రమంలో నిర్వాహకులు, గిడియాల సూరిబాబు, యడ్లపల్లి రమేష్, సముద్ర ఫ్లెక్స్ గణేష్ గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# భక్తి శ్రద్ధలతో నాగులచవితి

ప్రజాభూమి, వి.ఆర్.పురం



నాగులచవితి పండుగను శనివారం భక్తి శ్రద్ధలతో మండల ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ఈ నాగులచవితి పర్వదినం నీ పురస్కరించుకొని, భక్త జనులు వేకువజామున నిద్రలేచి పవిత్ర స్నానాలు ఆచరించి, కొత్త బట్టలు ధరించి ఇంటిళ్ల పాది, తమ సమీపంలోని అటవీ ప్రాంతాలకు వెళ్లి అక్కడ నాగేంద్రుని పుట్టల వద్ద శుభ్రంచేసి, పూజలు చేసి, నాగేంద్రునికి ఇష్టమైన చిమ్మిలి, పాలు, గుడ్లు తదితర వాటిని నైవేద్యంగా సమర్పించి మొక్కులు చెల్లించుకుని, టపాసులు కాల్చి నాగులచవితి పండుగను వైభవంగా నిర్వహించుకున్నారు. నాగుల చవితి అనేది హిందూ ధార్మిక సంప్రదాయంలో ఒక ముఖ్యమైన పండుగగా భావించబడుతుంది, ముఖ్యంగా రెండు తెలుగు రాష్ట్రాల్లో ఇది ఎంతో ఆరాధనీయమైన పర్వదినం, ఈ పండుగను కార్తీక మాసంలో శుక్ల పక్షం చవితి తిథి రోజున జరుపుకుంటారు. సర్ప దోషం లేకుండా ఉండటానికి నాగుల చవితి రోజు నాగ పూజ చేయాలని పూర్వం నుంచి వస్తున్న ఆచారం. అదేవిధంగా పూర్వం ప్రజలు పుట్టల వద్ద సర్పాల ముప్పుతో ఇబ్బందులు పడుతుండగా నాగ పూజ ద్వారా వారిని రక్షించేందుకు నాగ దేవతలు దీవించినట్లు చెబుతారు, ఈ పూజ చేయడం ద్వారా సర్ప దోషాలు తొలగుతాయని, నాగ దేవతా పూజ అనేది హిందూ ధార్మిక ఆచారంలో ఎంతో విశిష్టమైనదిగా భక్తులు భావిస్తుంటారు. సర్పాలను పూజించడం వల్ల సర్ప భయాలు తొలగుతాయని, పూర్వ జన్మ పాపాలు లేదా సర్పదోషాల కారణంగా జీవించడానికి నష్టాలు కలిగే అవకాశాలు ఉంటాయి కాబట్టి నాగ దేవతా పూజ ద్వారా సర్ప దోషం తొలగుతుందని భక్త జనులు విశ్వసిస్తుంటారు.

# ద్రాక్షారామ మాణిక్యంబ సమేత భీమేశ్వర స్వామి ఆలయంలో అపశృతి.

రామచంద్రపురం, ప్రజాభూమి ప్రతినిధి.



దక్షిణ కాశీగా విరాజిల్లుతున్న ద్రాక్షారామ శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో అపశృతి చోటుచేసుకుంది.కార్తీక మాసం పురస్కరించుకుని సెంట్రల్ ఆర్కియాలజీ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో ఆలయంలో పనిచేసే ద్రాక్షారామకు చెందిన దొంగ భీమన్న శనివారం ఆలయానికి ఉత్తరాన గల గార్డెన్ లో గడ్డి మిషన్ తో గడ్డిని కోస్తున్న క్రమంలో విద్యుత్ ప్రమాదానికి లోనై మృతి చెందాడు. దీంతో ఆలయ సిబ్బంది గుర్తించి ద్రాక్షారామ పోలీసులకు సమాచారం ఇవ్వగా హుటాహుటిన సంఘటనా స్థలానికి పోలీసులు చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రామచంద్రపురం ఏరియా ఆసుపత్రికి తరలించారు. ద్రాక్షారామ ఎస్ఐ ఎం .లక్ష్మణ్ ప్రాథమిక అంచనా కోసం సంఘటన స్థలాన్ని పరిశీలించారు

**సాంప్రోక్షణ అనంతరం యథావిధిగా భక్తులకు దర్శనం.**

ద్రాక్షారామం శ్రీ భీమేశ్వర స్వామి వారి ఆలయంలో గల ఉత్తర గార్డెన్ లో అనుకోకుండా జరిగిన దుర్ఘటనకు సంబంధించి ఆలయాన్ని తాత్కాలికంగా కొన్ని గంటల పాటు మూసివేశారు.మార్గవ వైదిక మార్గవ ఆగమాన్ని అనుసరించి సంఘటనకు ప్రాయశ్చిత్తంగా మహా సంప్రోక్షణ కార్యక్రమాలు చేపట్టి వేదపండితులచే నిర్వహించారు.అలాగే మధ్యాన్న స్వామి వారికి నివేదన అనంతరం 3గంటల నుండి దేవస్థానంలో శ్రీ మాణిక్యాంబ సమేత భీమేశ్వర స్వామి వారి దర్శనం యథావిధిగా కొనసాగించారు.ఈవిషయాన్ని దేవాలయ కార్యనిర్వాహణాధికారి అల్లు దుర్గాభవాని ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# సార్వా వరిపంటకు అపార నష్టం -కుదేలైన రైతన్న

## నియోజకవర్గంలో 2056 ఎకరాల్లో నేలనంటిన వరిచేలు.
## చేతికొచ్చే కొద్ది రోజుల్లోనే కరుణించని వరుణుడు.
## ప్రభుత్వం రైతులను ఆదుకోవాలి.



రామచంద్రపురం, ప్రజాభూమి ప్రతినిధి

రామచంద్రపురం నియోజకవర్గంలో ప్రస్తుతం కురుస్తున్న అకాల వర్షాలకు సార్వా రైతాంగం అపార నష్టాన్ని చవిచూడాల్సిన పరిస్థితి నెలకొనడంతో రైతాంగం కుదేలైన పరిస్థితి ఏర్పడింది. రామచంద్రపురం నియోజకవర్గంలో కాజులూరు, కె.గంగవరం, రామచంద్రపురం మండలాల్లో మొత్తం 53117 ఎకరాల్లో రైతులు వరి నాట్లు వేసారు.ఇందులో గత



ఐదురోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు శుక్రవారం నాటికి సుమారు 2056 ఎకరాల్లో వరిచేలు పడిపోయి నేలనంటాయి దీంతో కొద్దిరోజుల్లోనే చేతికొస్తాదని సంబర పడ్డ రైతుల ఆశలపై అకాల వర్షాల రూపంలో రైతులు ఆశలు అడిఆశలై రైతులుకుదేలై అయోమయంలో పడ్డారు.ఈసందర్భంగా వివిధ దశల్లో ఉన్న సార్వ వరి పంటకు తీసుకోవలసిన జాగ్రత్తలను రామచంద్రపురం వ్యవసాయ సహాయ సంచాలకులు బి .నాగ కుమార్ రైతులకు పలు సూచనలు, సలహాలు తెలియజేశారు. రామచంద్రాపురం నియోజకవర్గ పరిధిలో రామచంద్రాపురం మండలంలో 18450 ఎకరాల వరి పంట సాగు చేయగా దానిలో 660 ఎకరాలు వరి చేను అధిక వర్షాలకు పడి పోయి నేలనంటింది..కె. గంగవరం మండలంలో 15864 ఎకరాలలో వరి సాగు చేయగా ప్రస్తుతం కురుస్తున్న అధిక వర్షాలకు, గాలులకు 951 ఎకరాలలో వరి చేను పడి పోయింది.అలాగే కాజులూరు మండలంలో 18802 ఎకరాలలో వరి సాగు చేయగా 445 ఎకరాలలో వరిచేను అధిక వర్షాలకు పడిపోయి నేలనంటింది. వరి చేను పూత దశ నుంచి పాలు పోసుకునే దశలలో ఉన్న పరిస్థితిలోపిగులు పొట్ట , పూత దశలలో పైరు ఒకటి నుండి రెండు రోజుల కన్నా ఎక్కువ రోజులు నీట మునిగిన పూర్తిగా బయటకు రాకపోవడం, పుప్పాలలో నీరు చేరడం వలన ఫలదీకరణ శక్తి కోల్పోయి తాలు , రంగు మారిన గింజలు ఏర్పడి రైతు నష్టాన్ని చవిచూడాల్సిన పరిస్థితి నెలకొంది. అయితే ఇంతటితో వర్షాలు ఆగితే సరే కాని ఈనెల 26 నుంచి 29 వరకూ నాలుగు రోజులు పాటు మరో తుఫాను వెంటాడుతోందని వాతావరణ శాఖ అధికారులు ప్రకటించడం రైతుల్లో మరింత ఆందోళనకు గురవుతున్నారు.

## ఇలా నివారణ చర్యలు చేపట్టాలి: ఎంబిఏ నాగ కుమార్.
## వరి పంటకు పాలు పోసుకునే దశే కీలకం

వరి ఎంత ఏపుగా పెరిగినా ముఖ్యంగా వరిపంటకు పాలు పోసుకునే దశే కీలకంగా చెప్పవచ్చు ,ఈ దశలో రెండు నుంచి మూడు రోజుల కన్న ఎక్కువరోజులు నీట మునిగితే కంకి పూర్తిగా బయటకు రాకపోవడం, పుప్పాలలో నీరు చేరడం వలన ఫలదీకరణ శక్తి కోల్పోయి తాలు మరియు రంగు మారిన గింజలు ఏర్పడతాయని గింజ రంగు మారకుండా ఉండటానికి లీటరు నీటికి ఒక గ్రాము కార్బండిజం లేదా రెండు గ్రాములు కార్బండిజం + మాంకోజెబ్ లేదా 1 ఎంఎల్ ప్రో పికొనజోల్ పిచికారి చేయాలని రామచంద్రపురం ఏడిఎ నాగ కుమార్ రైతులకు సూచించారు.అలాగే గింజ గట్టి పడే దశ నుండి కోత దశలో చేను పడిపోకుండా ఉండి, నిద్రావస్థ కలిగిన రకాలలో నష్టం తక్కువగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు. నిద్రావస్థ లేని బిపిటి -5204 వంటి రకాలు నీట మునిగితే గింజ మొలక వచ్చి నష్టం ఎక్కువగా ఉంటుందని తెలిపారు. నిద్రావస్థ ఉన్న రకాలలో కూడా చేను పడిపోయి ఎక్కువ రోజులు నీట మునిగినట్లయితే గింజలలో నిద్రావస్థ తొలగి చేను పైనే మొలక వచ్చే అవకాశం ఉన్నదన్నారు. దీని నివారణకు 5శాతం ఉప్పు ద్రావణాలను చేనుపై పిచ్చికారి చేయాలని,గింజ తోడుకొని లేదా గట్టిపడే దశలో వెన్నుయొక్క బరువు వల్ల పిండి పదార్థం గింజలకు సరిగా చేరక గింజ బరువు తగ్గడం లేదా తాలు గింజలు ఏర్పడడం జరిగి తద్వారా దిగుబడి తగ్గే అవకాశం ఉన్నాదన్నారు. దీనితో పాటు పడిపోయిన చేల నుండి వచ్చే ధాన్యం రంగు మారి మిల్లింగ్ సమయంలో విరిగిపోయి, బియ్యం పై మచ్చ వచ్చే అవకాశం ఉన్నదని పేర్కొన్నారు. ప్రభుత్వం ఈవిషయంలో రైతులకు జరిగిన నష్టాన్ని ప్రత్యామ్నాయంగా భర్తీ చేయాల్సి అవసరం ఎంతైనా ఉంది.

# ఏఎస్‌డిఎస్ గిరిజన రైతులకు నిత్యవాస కిట్లు పంపిణీ



ప్రజాభూమి, వి.ఆర్.పురం

స్థానిక రేఖపల్లి ఏ ఎస్ డి ఎస్ సంస్థ డైరెక్టర్ వి గాంధీ బాబు ఆధ్వర్యంలో చిన్న మట్టపల్లి పంచాయితీ ప్రతిపాక గ్రామంలో వరదలవల్ల పంటలు నష్టపోయిన గిరిజన రైతులకు 130 కుటుంబాలకు 1000 రూపాయలు విలువ చేసే నిత్యసర సరుకుల కిట్లను శనివారం పంపిణీ చేశారు. ఈసందర్భంగా గ్రామ పెద్ద పైదా గంగరాజు మాట్లాడుతూ అకాలవర్షాల వల్ల పంటలు నష్టపోయిన గిరిజన రైతులకు నిత్యావసర సరుకుల అందించిన సంస్థ అధినేత పౌండర్ %c% డైరెక్టర్ గాంధీ బాబు కి కృతజ్ఞతలు తెలిపారు. గ్రామాన్ని పరిసరాల ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచాలని, ప్లాస్టిక్ అనేది ప్రాణ హానికరం కాబట్టి ప్లాస్టిక్ నివారించాలని క్లస్టర్ కోఆర్డినేటర్ ముఠలపల్లి పూజిత గ్రామస్తులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సోయం నాగమణి, యూత్ లీడర్ కృష్ణవేణి, గ్రామ పెద్దలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# కొవ్వూరు వారాహి అమ్మవారి ఆభరణాలు తనిఖీ

## జువెలరీ వెరిఫికేషన్ ఆఫీసర్ విళ్ళ పల్లంరాజు..

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ



కాకినాడ రూరల్ మండలం కొవ్వూరులోని వారాహిదేవి ఆలయంలో ఉన్న ఆభరణాలను శనివారం దేవాదాయ శాఖ ఉత్తరాంధ్ర ,ఉభయ గోదావరి, కృష్ణాజిల్లాల జువెలరీ వెరిఫికేషన్ ఆఫీసర్ విళ్ళ పళ్ళంరాజు శనివారం పరిశీలించారు. ఆలయ సింగిల్ ట్రస్టీ ఆర్ సౌజన్య అమ్మవారికి చెందిన ఆభరణాలను ఆయనకు అందజేశారు. బంగారం 4.3 గ్రాములు , వెండి 3.5 కేజీలు ఉన్నట్లు గుర్తించి వాటిని అధికారికంగా రిజిస్టర్ లో నమోదు చేశారు. ఈ ఆలయాన్ని దేవాదాయ శాఖ స్వాధీనం చేసుకోవడానికి ముందు ఓ ప్రైవేట్ వ్యక్తి ఈ ఆలయం నిర్వహించినప్పుడు భక్తులు ఇచ్చిన ఆభరణాలకు సంబంధించిన ఫోటోలు తమ వద్ద ఉన్నాయని జెవిఓ, సింగిల్ ట్రస్టీ తెలిపారు.జెవిఓ అభరణాల తయూకీశ వచ్చిన సందర్భంగా ఈ విషయాన్ని సిబ్బంది ప్రైవేట్ వ్యక్తికి తెలియజేయగా తన వద్ద ఎలాంటి వస్తువులు లేవని, తనకు భక్తులు ఇచ్చిన వస్తువులు వారే తీసుకువెళ్ళిపోయారని తెలిపినట్లు సిబ్బంది వెల్లడించారు.ఈ సందర్భంగా జెవిఓ మాట్లాడుతూ ఈ ఏడాది ఆగస్టు 15 కంటే ముందు ఎవరైనా ఆలయంలో అమ్మవారికి ఆభరణాలు ఇచ్చి ఉంటే వాటి వివరాలు తమకు ఇవ్వాలని సూచించారు. అప్పుడు మాత్రమే ఆభరణాలు దేవాదాయ శాఖ రికార్డులో నమోదయి అమ్మవారికి అలంకరించడం జరుగుతుంది అన్నారు. అనంతరం ఆయన ఆలయాన్ని పరిశీలించారు. ఆ సమయానికి అన్నదానంలో వందలాదిమంది భోజనాలు చేస్తున్నారు. వారితో మాట్లాడి ఇక్కడ పరిస్థితి ఎలా ఉన్నాయి అడిగి తెలుసుకున్నారు.నూతనంగా ఏర్పాటు చేసిన రోడ్లు,షెడ్లు,తాయిలెట్ల నిర్మాణం తో పాటు గతంలో మాదిరిగా బుధవారం ఆలయాన్ని మూసి వేయకుండా ప్రతిరోజు అర్చకుని ద్వారా అర్చనలు, అభిషేకాలు చేయించడం పై భక్తులు హర్షం వ్యక్తం చేశారు. దాతల సహకారం తీసుకుని ఈ ఆలయ అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని జెవిఓ పళ్లంరాజు తెలిపారు. సింగిల్ ట్రస్టీ సౌజన్య చేస్తున్న కృషిని ఆయన అభినందించారు.

# ముంపు ప్రాంతాల పరిశీలన



యు. కొత్తపల్లి ప్రజా భూమి

ఇటీవల కురుస్తున్న అకాల వర్షాల కారణంగా అమీనాబాద్ గ్రామం ముంపుకు గురవుతున్నడంతో శనివారం తూర్పుగోదావరి డెల్టా ప్రాజెక్ట్ చైర్మన్ మూరాల శెట్టి సునీల్ కుమార్, మత్స్యకార కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ వంకా కొండబాబు ముంపు ప్రాంతాన్ని పరిశీలించారు. అదేనాబాద్ పంచాయితీ పరిధిలో ఉన్న సాయి నగర్ కాలనీవాసులు ముంపుకు గురవుతుందని తెలపడంతో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు గ్రామంలో పర్యటించి తక్షణ నివారణ చర్యలు చేపట్టినట్లు తెలిపారు. వర్షపు నీరు నిల్వ ఉండకుండా ఉండేలా చూడాలని పంచాయితీ కార్యదర్శిని ఆదేశించారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నక్కా మాణికంఠ, ఇరిగేషన్ డిఈ సంతోష్ కుమార్, కార్యదర్శి చిట్టమ్మ, వీఆర్వో నాగలక్ష్మి, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు ఉదయ్ కిరణ్, తెలాస, జనసేన నాయకులు ఇశ్రాయిల్, తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# సమాజ సేవలో మరింత సమగ్రంగా ముందుకు సాగాలి

## ఫాస్టర్స్ ఫెలోషిప్ కార్యక్రమంలో పాల్గొన్నఎమ్మెల్యే వరుపుల

ప్రజాభూమి శంఖవరం

శంఖ వరం మండలం నెల్లిపూడి గ్రామంలో పాస్టర్స్ ఫెలోషిప్ కార్యక్రమం ఘనంగా జరిగింది.శంఖవరం మండలంలోని నెల్లిపూడి గ్రామంలో జరిగిన పాస్టర్స్ ఫెలోషిప్ కార్యక్రమంలో శాసన సభ్యురాలు వరుపుల సత్య ప్రభ రాజా ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాస్టర్స్ ఫెలోషిప్ నూతన కార్యవర్గ సభ్యులను అభినందిస్తూ, "దైవ కార్యక్రమాల కోసం ఏర్పడిన ఈ కొత్త ఫెలోషిప్ పాత ఫెలోషిప్ సభ్యుల అనుభవాలను స్ఫూర్తిగా తీసుకుని, సమాజ సేవలో మరింత సమగ్రంగా ముందుకు సాగాలి అని సూచించారు.మతసేవ



అంటే మనిషి సేవే అనీ పాస్టర్స్ సమాజంలో ఆధ్యాత్మిక విలువలను పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తున్నారు అని అన్నారు.ప్రభుత్వం ఎల్లప్పుడూ మానవ సేవకులైన పాస్టర్స్ కు అండగా ఉంటుంది అని ఆమె ఈ సందర్భంగా భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పలువురు పాస్టర్స్, గ్రామ ప్రజలు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# కాలువలో వ్యక్తి మృతదేహం

యు. కొత్తపల్లి ప్రజా భూమి



ఉప్పాడ హై స్కూల్ పక్కన ఉన్న ఎలక్ట్రికల్ షాప్ సమీపం వద్ద ఉన్న కాలవలో వ్యక్తి మృతి దేహం లభ్యమైన సంఘటన శనివారం చోటుచేసుకుంది స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం అమీనాబాద్ గ్రామానికి చెందిన దయలపల్లి ఆంధ్రయ్య (55) శుక్రవారం రాత్రి మద్యం సేవించి ఎలక్ట్రికల్ షాప్ పక్కన ఉన్న కాలువ వద్ద పడుకొని ఉండగా శనివారం ఉదయం ఉప్పాడ పంచాయితీ స్వీపర్లు ఆంధ్రయ్యను ఎంత లేపిన స్పందించకపోవడంతో స్వీపర్లు వెళ్లిపోయారని తెలిపారు కాసేపటి వ్యవధిలో ఆంధ్రయ్య కాలవలో పడి ఉన్నట్లు గుర్తించారు దీంతో ఆంధ్రయ్య ప్రమాదవశాత్తు మృతి చెందాడు లేక అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడ అని తెలియాల్సి ఉందని పలువురు తెలుపుతున్నారు. కారణాలు ఏదైనా ఉన్న చోటే పడి ఉన్న మృతదేహ సమాచారాన్ని పోలీసులకు తెలియదంతో ప్రమాదవశాత్తు మృతి చెందాడు ఇతర కారణాలు ఏమైనా ఉన్నాయా అనే కోణంలో పోలీసులు విచారణ జరుపుతున్నారు. దీనిపై కేసు నమోదు చేసి పూర్తి విచారణ చేపడతామని కొత్తపల్లి పోలీసులు తెలిపారు

ప్రజాభూమి
అనంతపురం,శ్రీసత్యసాయి జిల్లా 6
ఆదివారం 26, అక్టోబర్ 2025

# పాపంపేటలో ఒక్క ఇటుకను కూడా ఎవరూ కదలించలేరు

- ఇది పరిటాల సునీతమ్మ వైపు నుంచి చెబుతున్న మాట
- వదంతులు ఎవరూ నమ్మవద్దు.. మీ ఇంటి జోలికి ఎవరూ రాలేరు
- రాజకీయ నిరుద్యోగి ప్రకాష్ రెడ్డి పన్నుతున్న కుట్రలివి
- పాపంపేట భూ వివాదంపై.. ధర్మవరం టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ స్పందన
- వచ్చే బుధవారం పాపంపేట పెద్దలు, బాధితులతో సమావేశమవుతాం
- వివాదం అంతా 20ఎకరాల్లోనే.. 930ఎకరాలంటూ ఆందోళన రేపారన్న శ్రీరామ్
- పులి కడుపున పులే పుడుతుంది.. ప్రకాష్ రెడ్డి పాములా మారాడన్న శ్రీరామ్

ప్రజాభూమి, ధర్మవరం

పాపంపేటలో ఎవ్వరూ ఒక్క ఇటుక కూడా కదిలించలేరని.. ఇది ఎమ్మెల్యే పరిటాల సునీత వైపు నుంచి ఇస్తున్న మాట అంటూ ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. గత కొన్ని రోజులుగా పాపంపేటలో భూ వివాదంపై వస్తున్న ఆరోపణల మీద ఆయన తీవ్రంగా స్పందించారు. కళ్యాణదుర్గం రోడ్డులోని పాపంపేటలో ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. పాపంపేట భూ వివాదంపై ఆయన కూలంకశంగా వివరించారు. అసలు ఇక్కడ భూసమస్య గురించి తన వద్ద కూడా సరైన సమాచారం లేదని.. అధికారులతో రెండు రోజుల పాటు మాట్లాడి పూర్తి వివరాలు తెలుసుకున్నానన్నారు. వాస్తవంగా ఇక్కడ 930 ఎకరాల్లో భూ సమస్య అంటూ ప్రజల్ని భయాందోళనకు గురి చేశారన్నారు. కానీ వాస్తవంగా ఇక్కడ సమస్య ఉన్నది కేవలం 20ఎకరాల్లో మాత్రమేనన్నారు. అది కూడా కోర్టులో ఉందన్నారు. భూమి మాది అంటున్న వారు, బాధితులు ఇరు పక్షాల వారు కోర్టులో వాదనలు వినిపించారన్నారు. అయితే ఎన్నికల్లో ఓటమి తర్వాత రాజకీయ నిరుద్యోగిగా మారిన ప్రకాష్ రెడ్డి, అతని లాంటి మరికొందరు వైసీపీ నాయకులు ఈ వివాదాన్ని సృష్టించారన్నారు. ఇటీవల ప్రకాష్ రెడ్డిని ఇన్ ఛార్జిగా కూడా తొలగిస్తారన్న ప్రచారం జరుగుతోందని.. అందుకే లేని వివాదాన్ని సృష్టించి.. జగన్ రెడ్డి దృష్టిలో పడాలని చూస్తున్నారన్నారు. మొదట ఇది 930ఎకరాల కబ్జా అన్నారని.. 10వేలు ఇళ్లు కూలుస్తున్నారని.. 10వేల కోట్లు స్కాం అంటూ ప్రచారం చేశారన్నారు. ఆ తర్వాత 300ఎకరాలన్నారు.. మొన్న 160ఎకరాలంటూ ప్రచారం చేశారన్నారు. ఇప్పుడు కేవలం 20ఎకరాల కోసమే ఇదంతా జరుగుతోందని అసలు వ్యక్తులు చెప్పారన్నారు. తన అస్తిత్వాన్ని కాపాడుకునేందుకు ప్రకాష్ రెడ్డి ఇక్కడ భయాందోళనలు సృష్టించారన్నారు. పాపంపేటలో ఒక్క ఇంటి మీద చేయి పడినా.. అది మా ఇంటి మీద పడినట్టేనని.. వదంతులు ఎవరూ నమ్మవద్దని శ్రీరామ్ విజ్ఞప్తి చేశారు. మీ ఇంటి జోలికి ఎవరూ రాలేరని.. మీ మీద చెయి పడాలంటే.. అది మమ్మల్ని దాటి పోవాలన్నారు.

**అసలు కారకుడు ప్రకాష్ రెడ్డే :** మట్టి అంటించి పక్కన వారి పై వేయడంలో వైసీపీ వాళ్ళు దిట్ట అని.. అందులో భాగంగానే ప్రకాష్ రెడ్డి ఈ వివాదాన్ని తీసుకొచ్చారని శ్రీరామ్ అన్నారు. గతంలో విద్యారణ్యనగర్ లో జరిగిన వివాదం గురించి శ్రీరామ్ క్లారిటీ ఇచ్చారు. విద్యారణ్య నగర్ లో భూ సమస్య వచ్చిందని.. బాధితులంతా తన వద్దకు వస్తే.. 2కోట్లకు 4.20ఎకరాలు వచ్చేలా చూశామన్నారు. అయితే ఆరోజు కూడా ప్రకాష్ రెడ్డి ఇలానే అడ్డం పడ్డారన్నారు. పైగా తాను ఇందులో డబ్బు తీసుకున్నట్టు ప్రచారం చేశారన్నారు. ప్రకాష్ రెడ్డి ఎమ్మెల్యే అయ్యాక కొత్త వివాదాన్ని సృష్టించారన్నారు. ఇక్కడ బాధితులు ఆయన వద్దకు వెళ్తే.. భూమి నాకు రిజిస్టర్ చేయండి.. నేను చూసుకుంటా అని ప్రకాష్ రెడ్డి చెప్పిన మాట వాస్తవం కాదా అని నిలదీశారు. వారు బయట భూమి సెటిల్ చేసుకుంటామంటే.. కోర్టుకు వెళ్లమని ప్రోత్సహించారన్నారు. అక్కడ చివరకు ఇళ్లు కూల్చే వరకు వివాదాన్ని తీసుకెళ్లారన్నారు. ఇళ్ల కూల్చివేతను అడ్డుకునేందుకు తాము అన్ని రకాలుగా ప్రయత్నాలు చేశామన్నారు. అప్పుడు కలెక్టర్, ఆర్డీఓతో పాటు అందరి అధికారులతో మాట్లాడమన్నారు. కానీ కోర్టు ఆదేశాలు ఉండటంతో కొన్ని ఇళ్లు కూల్చేవేశారన్నారు. ప్రకాష్ రెడ్డి ఈ విషయంలో అందర్నీ తప్పుదోవ పట్టించారన్నారు. వివాదాన్ని సృష్టించేది ప్రకాష్ రెడ్డే.. ఆతర్వాత దాన్ని నేనే పరిష్కరిస్తానంటూ భ్రమ కల్పించేది ఆయనేనన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేశామన్నారు. ఇక్కడ కాలనీలకు నీరు ఇస్తున్నామని.. రోడ్లు వేయిస్తున్నామన్నారు. ఈ అభివృద్ధిని పక్కదోవ పట్టించడానికే ప్రకాష్ రెడ్డి ఇలాంటివి తెరపైకి తెస్తున్నారన్నారు....



### పులి కడుపున పులే పుడుతుంది : ప్రకాష్ రెడ్డి

అసలు ఈ వివాదం గురించి తమ కుటుంబానికి ఎలాంటి సంబంధం లేదని శ్రీరామ్ అన్నారు. ఇందులో తన పేరు లాగితే.. నేను ఇలా బయటకొచ్చి మాట్లాడుతానని.. అందుకే తన సోదరుడు సిద్ధార్థ మీద నిందలు వేశారన్నారు. సిద్ధార్థ స్థానికంగా ఉండరని.. ఎప్పుడైనా వచ్చినప్పుడు స్థానికులతో మాట్లాడి వెళ్తుంటారన్నారు. సిద్ధార్థపై నిందలు వేస్తే మాట్లాడరని ప్రకాష్ రెడ్డి ఇలాంటి ఆరోపణలు చేశారన్నారు. అసలు మొదటి నుంచి జిల్లాలో ప్రజల పక్షాన నిలబడేది, నిలబడుతున్నది పరిటాల కుటుంబమేనన్నారు. అప్పుడు.. ఇప్పుడు మేము ప్రజల పక్షాన ఉంటామని.. ప్రజలకు వ్యతిరేకంగా వస్తే... తన వాడైనా.. పరాయి వాడైనా తేడాలు ఉండవన్నారు. ప్రకాష్ రెడ్డి నన్ను పులి అంటున్నారని... ఎస్ పులి కడుపున పులే పుడుతుందన్నారు. కానీ నువ్వు పాములా మారి.. తన గుడ్లు తానే తిన్నట్టుగా... మీ నాయకుల సొమ్ము తిని, ఆస్తులు లాక్కున్నావ్ అన్నారు. ధర్మవరంలో నేను 50కోట్లు వసూళ్లు చేశానని అబద్ధాలు ప్రచారం చేస్తున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రకాష్ రెడ్డి చివరకు తల్లి, పిల్లలకు, భార్యకు కూడా అబద్ధాలు చెబుతాడన్నారు. ధర్మవరంలో వసూళ్లు చేసే వారందర్నీ ఇళ్లకు పంపించామన్నారు. పాపంపేటలో కొందరు వైసీపీ నాయకులు జాగ్రత్తగా ఉండాలని.. మిమ్మల్ని కూడా ప్రకాష్ రెడ్డి ముంచేస్తాడన్నారు.

**జగన్ కి ఎంత వాటాలు ఇచ్చావ్ :** పాపంపేట భూ వివాదంలో మంత్రి నారా లోకేష్ కు కూడా వాటాలు వెళ్లాయంటూ ప్రకాష్ రెడ్డి చెప్పడం హాస్యాస్పదంగా ఉందని శ్రీరామ్ అన్నారు. అందరూ నీలా మీ పార్టీలో లాగా ఉండరని శ్రీరామ్ చురకలంటించారు. మీ పార్టీలో జరిగినట్టు మా పార్టీలో జరుగుతుందనుకోవడం అవివేకమన్నారు. మా పార్టీలో తప్పు చేయరు.. చేయనివ్వరన్నారు. అమ్మడైరీలో వచ్చిన డబ్బులు, ఆలమూరులో భూ కబ్జా డబ్బులు జగన్ కు ఎంత షేర్ పంపావని నిలదీశారు. పాపంపేటకు వచ్చే తాగునీటి పైప్ లైన్ ఐదేళ్ల పాటు ఎందుకు ఆపావని.. ఇందులో గుడ్ విల్ నువ్వు ఎంత తీసుకున్నావో.. జగన్ కు ఎంత పంపావో చెప్పాలన్నారు. గత ఐదేళ్లలో ప్రభుత్వ వైన్ షాపుల్లో కర్ణాటక మద్యం అమ్మించావు.. ఇందులో జగన్ కు ఎంత షేర్ ఇచ్చావో చెప్పలన్నారు. ప్రకాష్ రెడ్డి తన రాజకీయ భవిష్యత్ ను కాపాడుకోవటానికే ఇలాంటివి చేస్తున్నాడన్నారు. ముత్యాలమ్మ ఆలయంలో అక్రమాల గురించి మాట్లాడారని.. దీని మీద విచారణ చేయాలని తామే కోరుతామని శ్రీరామ్ అన్నారు. టీడీపీ, వైసీపీ హయాంలో ఎంత ఆదాయం వచ్చిందనేది బయటకు చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. నాకు మీ ప్రభుత్వం గన్ మెన్లు ఇచ్చారని గొప్పగా చెప్పుకుంటున్నావని.. అసలు ఆ రోజు నాకు గన్ మెన్లను ఇచ్చింది... నా సేఫ్టీ కోసం కాదని.. నీ సేఫ్టీ కోసం అన్నారు. నిన్ను కాపాడుకునేందుకు నాకు గన్ మెన్ లు ఇచ్చారన్నారు. నిన్ను నువ్వు హీరోగా ఊహించుకుంటున్నావని.. బ్రహ్మానందం మంచి నటుడని.. ఆయనకు బాహుబలి బీజీఎంలు వేస్తే.. ప్రభాస్ కాలేడు కదా అంటూ ఎద్దేవా చేశారు. నువ్వు ఇళ్ల నిర్మాణాల్లో చేసిన అక్రమాలు త్వరలోనే బయటకొస్తాయని అందులో నిందితుడిగా ఉంటావన్నారు. దాన్ని కప్పిపుచ్చుకునేందుకు పాపంపేట వివాదాన్ని తీసుకొచ్చారన్నారు. ఈ వివాదంలో సుభాష్ రెడ్డి, శ్రీరాములు వైసీపీ వారేనని.. కనగానపల్లిలో ప్రకాష్ రెడ్డి అనుచరుడి సొంత బావమరిది శ్రీరాములు అన్నారు. జర్నలిజం అనే ఇంకులోకి రాజకీయాలు చేరితే కలుషితం అవుతుందని కొందరికి శ్రీరామ్ చురక లంటించారు. అనంతపురం జిల్లాలో చాలా మంది జర్నలిస్టులు నిజాయతీగా నిబద్ధతగా పని చేస్తున్నారన్నారు. అయితే పాపంపేట సమస్యను పెద్దది చేయడానికి కొందరు జర్నలిస్టులు ప్రకాష్ రెడ్డితో మాట్లాడారన్నారు. ఆఫీసుల్లో పంచాయతీలు పెట్టి.. మా పేర్లు చెప్పాలని ప్రోత్సహించారన్నారు. నిజమో, అబద్ధమో తెలియకుండా మాపై బురద వేయాలని చూస్తున్నారన్నారు. మేము వేసుకున్న తెల్ల చొక్కాల వెనుక ఎన్నో కష్టాలు, ఆటుపోట్లు ఉన్నాయన్నారు. ఊరకనే మరక వేసి మాపై నిందలు వేయాలని చూడవద్దన్నారు. పరిటాల శ్రీరామ్ అనే వ్యక్తి చివరకు క్యాన్సర్ కు మందు కనిపెట్టినా.. మురుకి నీరు తెచ్చారని ప్రచారం చేస్తారన్నారు....

### వచ్చే బుధవారం అంతా రండి.. సమస్య పరిష్కరిద్దాం

పాపంపేటలో కొందరు సృష్టించిన వివాదాన్ని చూసి ఎవరూ ఆందోళన చెందవద్దని శ్రీరామ్ అన్నారు. బుధవారం రోజు నన్ను రమ్మన్నా సరే.. మీరే మా ఇంటికి వచ్చినా సరే.. అందరం కలిసి సమస్య పరిష్కారం కోసం కృషి చేద్దామన్నారు. ఇందులో రాజకీయాలకు అతీతంగా బాధితులు, పాపంపేట పెద్దలంతా కలిసి ఒక నిర్ణయానికి రావాలన్నారు. కానీ రాజకీయాలు చేసే వారు మాత్రం రావద్దన్నారు. సమస్య కోర్టు పరిధిలో ఉంది కాబట్టి... దీనిపై ఎలా ముందుకు వెళ్లాలి.. అధికారులతో మరింత సమాచారం తీసుకుందామన్నారు. పాపంపేటలో ఏ ఒక్కరికీ అన్యాయం జరగనివ్వమని.. కూటమి ప్రభుత్వంలో ఎలాంటి అక్రమాలకు తావులేదని శ్రీరామ్ స్పష్టం చేశారు...

# ఆటో నగర్, సడ్లపల్లిలలో లోవోల్టేజీ సమస్య పరిష్కారం

-రెండు విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్లు ప్రారంభం



ప్రజాభూమి, హిందూపురం టౌన్

మున్సిపల్ పరిధిలోని ఆటోన గర్, సడ్లపల్లి ప్రాంతాల్లో నెలకొన్న లో వోల్టేజి సమస్య పరిష్కారం అయింది. గతం లో ఆయా ప్రాంతాల్లో అధికా రులు, ప్రజా ప్రతినిధులు పర్యటించిన సందర్భంలో స్థానికులు లోవోల్టేజ్ సమస్యను విన్నవించారు. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఆదేశాల మేరకు విద్యుత్ శాఖ అధికారులు ఆయా ప్రాంతాల్లోరూ.14 లక్షలతో 160 కేవీ సామర్థ్యం కలిగిన రెండు నూతన విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్లను ఏర్పాటు చేశారు. ఆయా ట్రాన్స్ ఫార్మర్ల ను శనివారం మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్ ప్రారం భించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆటో నగర్, సడ్లపల్లి ప్రాంతాల ప్రజలు విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ లేక పోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్న విషయాన్ని తమ దృష్టికి తీసుకొచ్చారు అన్నారు. ప్రజల ఇబ్బందులను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా విద్యుత్ అధికారులతో చర్చించి వెంటనే 160కేవీ సామర్థ్యం కలిగిన రెండు క్రొత్త విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్లను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. అనంతరం ఆటోనగర్ ప్రాంతాల్లో రహదారులు, కాలువల సమస్యపై ప్రజలు విన్నవించుకోగా పరిశీలించి త్వరలోనే రూ.92.5 కోట్ల విడుదల కానున్నాయని, ఆ నిధులతో వార్డులను అభివృద్ధి దిశకు తీసుకెళ్తామని తెలియజేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్ సునీత రెడ్డి, ఎలక్ట్రికల్ ఏఈ లక్ష్మీకాంత్, టీడీపీ నాయకులు వెంకటేశ్వర రెడ్డి, రామప్ప, వెంకట రమణ, నారాయణ, చంద్రశేఖర్ రెడ్డి, నారాయణప్ప, లింగారెడ్డి, ముస్తఫా, తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యతా ప్రమాణాలు పాటించాలి

-మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన ఏడి



ప్రజాభూమి, హిందూపురం టౌన్

రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రభుత్వ పాఠశాలల్లో అమలు చేస్తున్న మధ్యాహ్న భోజన పథకాన్ని పకడ్బందీగా అమలు చేయాలని విద్యాశాఖ ఏడి లాజర్ సూచించారు. శనివారం పట్టణం లోని అజీజియా మున్సిపల్ ఉర్దూ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని మండలవిద్యాశాఖ అధికారి గంగప్పతో కలిసి ఆయన పరిశీలించారు. విద్యార్థులతో మెనూ ప్రకారం భోజనాన్ని వడ్డిస్తున్నారా, నాణ్యతగా ఉంటుందా లేదా అన్న విషయాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిసంతృప్తి వ్యక్తం చేశారు. ఏజెన్సీ నిర్వాహకులు ఎట్టి పరిస్థితుల్లోనూ నిర్లక్ష్యంగా వ్యవహరించకుండా భోజన పథకాన్ని అత్యంత నాణ్యత ప్రమాణాలతో అమలు చేయాలన్నారు. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఏజెన్సీల రద్దుకు సిఫార్సు చేస్తామని ఆయన తెలిపారు. అనంతరం ప్రధానోపాధ్యాయురాలు సామ్రాజ్యంతో భోజన పథకం మెనూలో అమలు చేస్తున్న అంశాలు తదితర వాటిపై చర్చించారు. భోజనపథకం నిర్వహణ పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు.

# వైవిఆర్ ప్రాజెక్టు నీటితో చెరువులు నింపండి

ప్రాజెక్టు నీటిని కాలువల ద్వారా మళ్లించాలని రైతుల డిమాండ్



ప్రజాభూమి, ముదిగుబ్బ

ముదిగుబ్బ మండలంలోని ఏబిపల్లి తాండా సమీపంలో ఉన్న వైవిఆర్ ప్రాజెక్టు (యోగివేమన జలాశయం) నీటిని సమీప గ్రామాల చెరువులు, కుంటలు, చెక్‌డ్యాములకు మళ్లించాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. శనివారం టిడిపి క్లస్టర్ ఇంచార్జ్ తుమ్మల మనోహర్, వైవిఆర్ ప్రాజెక్టు చైర్మన్ గోడి జయప్రకాశ్ నాయుడులకు కొడవండ్లపల్లి రైతులు వినతి పత్రం అందజేశారు.

రైతుల ఆవేదన... “ఇటీవలి వర్షాలతో పైతట్టు ప్రాంతాల నుంచి నీరు వచ్చి ప్రాజెక్టు నిండింది. అయితే ఇరిగేషన్ శాఖ అధికారులు ముందుచూపు లేకుండా, ప్రాజెక్టు కింద ఉన్న సంఘాల సభ్యులకు సమాచారం ఇవ్వకుండానే హడావిడిగా గేట్లు ఎత్తి నీటిని వృథా చేశారు” అని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. “ఆ నీటిని కాలువల ద్వారా చెరువులు, కుంటల్లోకి మళ్లించి ఉంటే భూగర్భజలాలు పెరిగి, రాబోయే రబీ పంటలకు దోహదపడేదని” వారు అన్నారు. కాలువల ద్వారా నీరు వదలాలని డిమాండ్... టిడిపి నేతలు తుమ్మల మనోహర్, గోడి జయప్రకాశ్ నాయుడు మాట్లాడుతూ “రైతుల సమస్యలను నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్ దృష్టికి తీసుకెళ్తాం. రైతుల ప్రయోజనాన్ని దృష్టిలో ఉంచుకొని కాలువల ద్వారా చెరువులకు నీరు వదిలే చర్యలు తీసుకుంటాం” అని భరోసా ఇచ్చారు. “ముందస్తు ప్రణాళిక ఉంటే నీరు వృథా అయ్యేది కాదు”... “ప్రాజెక్టు అధికారులు, చెరువు సంఘాల సభ్యులతో ముందుగానే ప్రణాళిక వేసి ఉంటే నీటిని సమర్థంగా వినియోగించే అవకాశం ఉండేదని రైతులు పేర్కొన్నారు. చెరువులు నిండితే బోరు బావుల్లో నీరు పెరిగి వేసవిలో తాగు నీటి కొరత ఉండేది కాదు” అని అన్నారు. “మండలంలో వర్షాలు పడ్డా వాగులు, చెరువులు ఇంకా నిండలేదని ప్రాజెక్టు నీరైనా కాలువల ద్వారా వదిలి ఉంటే రైతులకు ఉపశమనం లభించేదని అధికారుల నిర్లక్ష్యంతో తాము తీవ్రంగా నిరాశ చెందామని” వ్యాఖ్యానించారు.

# సమాజాభివృద్ధిలో మహిళల పాత్ర కీలకం

-ఆర్థికాభివృద్ధి సాధించాలి - చట్టాలపై అవగాహన కల్పించుకోవాలి - అదనపు జిల్లా జడ్జి కంపల్లె శైలజ

ప్రజాభూమి, హిందూపురం టౌన్



సమాజాభివృద్ధిలో మహిళల పాత్ర ఎంతో కీలకమైందని అదనపు జిల్లా జడ్జి కంపల్లె శైలజ పేర్కొన్నారు. అంది వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ ముందుకెళ్లాలన్నారు. శనివారం పరిగి మండల కేంద్రంలో ని ఇండియన్ డిజైన్ గార్మెంట్ పరిశ్రమలు న్యాయ విజ్ఞాన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఒక సమాజం, కుటుంబం అన్ని విధాలా అభివృద్ధి చెందాలంటే అందులో మహిళల పాత్ర ఎంతో ప్రముఖంగా ఉం టుందన్నారు. మహిళలపై ఎంతో నమ్మకంతో పారిశ్రామికవేత్తలు విరివిగా అవకాశాలు కల్పిస్తున్నా రని, వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా అభివృద్ధి సాధించాలన్నారు. చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ, ఇతర వ్యక్తులు చెప్పే ఆకర్షణీయమైన మాటల పట్ల అప్రమత్తంగా మెలగాల న్నారు. అవసరమైన మేరకు మాత్రమే సాంకేతికతను ఉపయోగించుకోవాలని సూచించారు. ఒకవైపు ఆర్థికాభివృద్ధి సాధిస్తూ మరోవైపు కుటుంబాలను చక్కదిద్దుకొంటూ సమపాళ్లలో జీవన ప్రక్రియను సాగించాలన్నారు. ప్రతి మహిళ చట్టాలపై అవగాహన కల్పించుకుని తరచూ జరిగే సమావేశాల్లో వీటిపై చర్చించాలన్నారు. న్యాయవాదులు వివిధ చట్టాలపై మహిళలకు అవగాహన కల్పించారు. అనంతరం పరిశ్రమ నిర్వాహకులు మహిళల క్షేమం కోసం అమలు చేస్తున్న వివిధ రకాల పథకాలు, పరిశ్రమ నిర్వహణ తదితర అంశాలను వివరించారు. ఇందులో భాగంగా ప్రతియేటా తరహాలోనూ పరిశ్రమలో పనిచేసే మహిళల కుటుంబంలోని విద్యార్థులకు అందించే ఆర్థిక సహకారాన్ని 110 మంది విద్యార్థులకు రూ.9 లక్షలలో అదనపు జిల్లా జడ్జి చేతుల మీదుగా పంపిణీ చేయించారు. అనంతరం న్యాయమూర్తికి పరిశ్రమ లో తయారయ్యే ఉత్పత్తులు, ఎగుమతి, మార్కెటింగ్, నైపుణ్యత తదితర అంశాలపై తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డీజీఎం సురేష్, సీనియర్ మేనేజర్ శామ్యూల్, న్యాయవాదులు సుదర్శన్, కళావతి, సంతోషి కుమారి, నవేరా, లోక్ అదాలత్ సిబ్బంది హేమావతి, రాజు, పారా లీగల్ వాలంటీర్ చంద్రకాంత్ తదితరులు పాల్గొన్నారు.



# గలిబి పల్లిలో అంగన్వాడీ కేంద్రాన్ని తనిఖీ చేసిన ఎమ్మెల్యే పి.ఎస్.

ప్రజా భూమి,లేపాక్షి :



మండల పరిధిలోని గలిబి పల్లిలో శనివారం హిందూపురం శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ అధికారిక వ్యక్తిగత కార్యదర్శి వీరయ్య అంగన్వాడీ కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రంలో పిల్లలు ఎంతమంది ఉన్నారు తదితర విషయాలను ఆయన అడిగి తెలుసుకొన్నారు. ప్రభుత్వం నుండి విద్యార్థులకు రావాల్సినవి ఏవైనా పెండింగ్ ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. చిన్నారులకు ప్రీస్కూల్ చదువులను చక్కగా బోధించాలని సూచించారు. ప్రభుత్వం నుండి వస్తున్న పథకాలను చిన్నారులు, వారి తల్లిదండ్రులకు అందజేయాలన్నారు. అనంతరం గలిబి పల్లి లో నెలకొన్న సమస్యలను ప్రజలతో అడిగి తెలుసుకున్నారు. ప్రజా సమస్యలన్నింటినీ తీర్చడం కోసమే తాను గ్రామాలను సందర్శిస్తున్నాన్ని ప్రజలకు తెలిపారు. పలు సమస్యలను వీరయ్య దృష్టికి ప్రజలు తీసుకువచ్చారు. ప్రభుత్వ పథకాలను పిల్లల తల్లిదండ్రులకు తెలపాలని సూచించారు. కార్యక్రమంలో టిడిపి కన్వీనర్ అభిలాష్, మాజీ ఎంపీపీ ఆనంద్ కుమార్, సూర్య ప్రకాష్, సిటీ ఆంజనేయులు, సచివాలయ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.



**ప్రజా సమస్యల పరిష్కారానికి గ్రామాల పర్యటన :** లేపాక్షి మండల పరిధిలోని కొండూరు గ్రామంలో హిందూపురం ఎమ్మెల్యే బాలయ్య అధికారిక వ్యక్తిగత కార్యదర్శి వీరయ్య పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామంలోని సమస్యలను ప్రజలతో అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కొండూరు సర్పంచ్ సిద్ధార్థ, మాజీ సర్పంచ్ శివప్ప ,తదితరులు గ్రామ సమస్యలను ఎంఎల్ఏ పిఎస్ వీరయ్య దృష్టికి తీసుకువచ్చారు. పలు ప్రాంతాల్లో డ్రైనేజీల సమస్య ఉందని, కొన్ని రహదారి సమస్యలు ఉన్నాయని ఆయన దృష్టికి తీసుకువచ్చారు ప్రాంతాల్లో రహదారి సమస్యలు ఉన్నాయని ఆయన దృష్టికి తీసుకువచ్చారు. మండల పర్యటన పూర్తి అయిన తర్వాత ప్రజా సమస్యల పరిష్కారానికి నిధులు ఎంత అవసరమో ఆ విషయాన్ని ఎమ్మెల్యే బాలకృష్ణ ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి మంజూరు చేయించడం జరుగుతుందన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి ఎంఎల్ఏ బాలకృష్ణ కట్టుబడి ఉన్నట్లు వీరయ్య పేర్కొన్నారు. కార్యక్రమంలో పలువురు ఎన్డీఏ నేతలు పాల్గొన్నారు.

# డ్రిప్ పరికరాలతో అధిక దిగుబడులు.. ఏ.పి.డి సిరిగిరెడ్డి మురళి మోహన్ రెడ్డి

## -దరఖాస్తు చేసుకున్న ప్రతి రైతుకు డ్రిప్ పరికరాలు అందజేస్తాం

ప్రజాభూమి, వేముల



రైతు సోదరులు డ్రిప్‌హోపరికరాల ద్వారా అధిక దిగుబడులు సాధించవచ్చు అని ఏపి యం ఐ పి కడప ఏ.పి.డి సిరిగిరెడ్డి మురళి మోహన్ రెడ్డి అన్నారు.శనివారం ఉదయం పులివెందుల నియోజకవర్గం వేముల మండలం లో డ్రిప్ పరికరాలు అమర్చిన తోటలను ఏపి యం ఐ పి కడప ఏ.పి.డి సిరిగిరెడ్డి మురళి మోహన్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఏపి యం ఐ పి కడప ఏ.పి.డి సిరిగిరెడ్డి మురళి మోహన్ రెడ్డి మాట్లాడుతూ డ్రిప్ పరికరాలు అమర్చిన తోటలను సందర్శించారు,డ్రిప్ పరికరాలపై రైతులకు సలహాలు సూచనలు ఇచ్చారు.రాష్ట్ర ప్రభుత్వం రైతులకు డ్రిప్ పరికరలను అందిస్తుందని, ఇప్పటికే అన్ని గ్రామాల్లో డ్రిప్, స్పింక్లర్స్ ను అందిస్తున్నామన్నారు, దరఖాస్తు చేసుకున్నటు వంటి రైతులకు వెంటనే డ్రిప్ పరికరాలు అందిస్తామని, ప్రతి ఒక్కరు డ్రిప్ పరికరాలతో వ్యవసాయం చేయడం లాభదాయకం అని వారు అన్నారు,ఇరిగేషన్ అనేది రూట్ జోన్ ల్లో పంటలకు నీటిని, పోషకాలను అనువర్తించే సమర్ధవంతమైన విధానం డ్రిప్ పద్దతి అని,డ్రిప్ వాడకం వల్లనీటి నష్టాలను కనిష్టం చేయడం ద్వారా 50% వరకు సాగు నీటిని ఆదా చేస్తుంది అని, విద్యుత్ వినియోగాన్ని ఆదాచేయడం జరుగుతుంది అని,నాణ్యమైన అభివృద్ధితోపాటు దిగుబడిలో 30% కంటే ఎక్కువ పెరుగుదల వస్తుంది అని,పొలంలో తయారు చేయడం, ఇరిగేషన్, కలుపు తీయడం మరియు ఎరువుల దరఖాస్తు సమయంలో 70% వరకు లేబర్ ఛార్జీలను ఆదా చేయడం జరుగుతుంది అని,50% తగ్గించిన ఎరువులపై ఖర్చు మరియు ఎరువులను డ్రిప్ సిస్టమ్ ద్వారా సమర్ధవంతంగా వినియోగించుకోవచ్చు అని,డ్రిప్ ద్వారా నీటి పారుదల కొరకు సెలైన్ నీటిని ఉపయోగించే అవకాశం ఉంది అని,వాతావరణ తేమ తక్కువగా ఉండటం వల్ల చీడపీడల దాడి తక్కువగా ఉంటుంది అని,డ్రిప్ ఇరిగేషన్ అమలు చేయడం ద్వారా సాగు మొత్తం ఖర్చు 40% వరకు అధా అవుతుంది అని వారు అన్నారు, డ్రిప్ పద్దతిలో అరటి పంట లో అధిక దిగుబడి సాధించ వచ్చు అని, అరటిలో అధిక వర్షాల వలన సిగటోగ ఆకు మచ్చ తెగులు వస్తుందని సరైన యాజమాన్య పద్ధతులు పాటించి నివారించుకోవాలి అని తెలియజేశారు. సిగటోగ ఆకు మచ్చ తెగులు సోకిన ఆకులు శిలీంధ్ర ద్రావణి మందులు పిచికారి చేసిన తర్వాత మాత్రమే కత్తిరించి తీసివేయడం మంచిదన్నారు. ప్రారంభదశలో ఉన్నప్పుడు కార్బండిజమ్ మాంకోజెబ్ లేదా షాప్ మినరల్ ఆయిల్ వంటివి కలుపుకొని పంట ఆకులు తడిచే విధంగా పిచికారి చేయాలని సూచించారు అలాగే పలు అంశాలపై అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ తప్పకుండా రైతు బరోసా కేంద్రం వద్ద డ్రిప్ పరికరాల కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించరు.రైతులకు 10 ఎకరాల వరకు 90% సబ్సిడీ వస్తుంది అని, ఎస్సీ ఎస్టీ రైతులకు 5 ఎకరాల వరకు ఉచితం అని తెలిపారు.ఈ కార్యక్రమంలో వీరితో పాటు అధికారులు యం ఐ ఏ ఓ నాగేష్, కడప జిల్లా మేఘ కంపెనీ డి సి ఓ చల్లా సునీల్ కుమార్ వివిధ కంపెనీల ప్రతినిధులు, సిబ్బంది రైతులు ఉన్నారు.

# కర్నూలు బస్సు ప్రమాదంపై దిగ్భ్రాంతి

### చనిపోయిన వారికి కోటి రూపాయలు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలి

### దళిత్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షుడు డాక్టర్ కోలా ప్రసాద్

ప్రజాభూమి,పులివెందుల



కర్నూలు జిల్లాలో జరిగిన ఘోర బస్సు ప్రమాద ఘటన తనను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని, మరణించిన వారికి కోటి రూపాయలు ప్రభుత్వం ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని దళిత ఫెడరేషన్ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షుడు డాక్టర్ కోలా ప్రసాద్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన శనివారం విలేకరులతో మాట్లాడుతూ హైదరాబాద్ నుంచి బెంగళూరు వెళ్తున్న ప్రైవేట్ ట్రావెల్ బస్సు శుక్రవారం వేకువజామున కర్నూలు జిల్లాలోని చిన్నటేకూరు వద్ద ప్రమాదానికి గురై, అగ్నికీలల్లో చిక్కుకుపోవడం అత్యంత విషాదకర మన్నారు. ఈ దుర్ఘటనలో పలువురు ప్రయాణికు లు మరణించడం తీవ్రంగా కలచివేసిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ఈ భయంకరమైన ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబ సభ్యులకు దళిత్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షుడు డాక్టర్ కోలా ప్రసాద్ తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అలాగే, గాయపడి చికిత్స పొందుతున్న క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని, సాధారణ జీవితాన్ని తిరిగి ప్రారంభించాలని ఆయన ఆకాంక్షించారు. గాయపడిన వారికి 10 లక్షల రూపాయలు ఇవ్వాలన్నారు. క్షతగాత్రులకు ప్రభుత్వం సొంత ఖర్చులతో పూర్తి ఉచిత వైద్యం అందించాలన్నారు.

# నేటి నుంచి సబ్సిడీ బుడ్డశనగల రిజిస్ట్రేషన్ కార్యక్రమం

### పులివెందుల వ్యవసాయ డివిజన్ కు సబ్సిడీలో 4000 క్వింటాలు మంజూరు.

### సహాయ వ్యవసాయ సంచాలకులు ప్రభాకర్ రెడ్డి.

ప్రజాభూమి,పులివెందుల

2025 రబీ సీజన్ కు సంబంధించి పులివెందుల వ్యవసాయ డివిజన్లోని ఐదు మండలాలకు సబ్సిడీలో 4వేల క్వింటాళ్లు బుడ్డ శనగలు రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిందని సహాయ వ్యవసాయ సంచాలకులు ప్రభాకర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలియ జేశారు. లింగాల మండలం కు 1100 క్వింటాళ్లు, పులివెందుల మండలానికి 500 క్వింటాళ్లు, వేముల మండలానికి 1400 క్వింటాలు, అదేవిధం గా వేంపల్లి మండలానికి 1000 క్వింటాళ్లు మొత్తం గా 4000 క్వింటాలను సబ్సిడీకి కేటాయించడం జరిగిందన్నారు. దీనికి సంబంధించిన ఏర్పాట్లు చేయడం జరిగిందని, అదేవిధంగా నేటి నుంచి మూడు రోజులు పాటు అనగా మంగళవారం సాయంత్రం వరకు ఆయా మండలంలోని రైతు సేవా కేంద్రాలలో కావలసిన రైతులు రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సిందిగా వ్యవసాయ శాఖ ఏడి ప్రభాకర్ రెడ్డి తెలియజేశారు అదేవిధంగా ఒక కిలో రేటు సబ్సిడీ పోను 58.50 పైసలుగా నిర్ణయించడం జరిగింది ఒక రైతుకు గరిష్టంగా 100 కేజీలు సబ్సిడీలో ఇవ్వడం జరుగుతుందని కావాల్సిన రైతులు ఆయా రైతు సేవ కేంద్రాల సిబ్బందిని కలిసి బుడ్డ శనగలు రైతులు క్యూఆర్ కోడ్ ద్వారా ఆన్లైన్ నగదు చెల్లించి సబ్సిడీలో విత్తనాలు పొందవలసిం దిగా రైతులకు సూచించారు. మూడు రోజుల రిజిస్ట్రేషన్ కార్యక్రమం ముగిసిన తర్వాత వెంటనే రిజిస్ట్రేషన్ చేసుకున్న రైతులందరికీ స్థానికంగా రైతు సేవ కేంద్రాల ద్వారా విత్తన పంపిణీ కార్యక్ర మం నిర్వహిస్తామని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా పులివెందుల డివిజన్ లోని రైతులు అందరికీ వ్యవసాయ శాఖ ఏడి ప్రభాకర్ రెడ్డి తెలియజేశారు.

# శ్రీ చైతన్య హైస్కూల్ విద్యార్థులు క్రీడా రంగంలో ఘన విజయాలు

### - కరస్పాండెంట్. చక్రపాణి రెడ్డి

ప్రజాభూమి, వేంపల్లె

శ్రీ చైతన్య హైస్కూల్ పాఠశాల విద్యార్థులు ఎస్జిఎఫ్ (స్కూల్ గేమ్స్ ఫెడరేషన్) నిర్వహించిన క్రీడా పోటీలలో అద్భుత ప్రతిభను కనబరిచారు. కడప జిల్లాలో నిర్వహించిన ఎస్జిఎఫ్ అండర్%-%14 మరియు అండర్%-%17 బాస్కెట్ బాల్ సెలెక్షన్లలో శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులు జి.వి.చరణ్ మరియు ఎస్. భరద్వాజ్ రెడ్డి అంతర్ జిల్లా పోటీలకు ఎంపిక అయ్యారు. అలాగే ఎస్.మనోజ్, పి.వి. చరణ్ స్టాండ్బై జాబితాలో ఉన్నారు. అలాగే పులివెందులలో జరిగిన అథ్లెటిక్స్ డివిజనల్ స్థాయి పోటీలలో శ్రీ చైతన్య విద్యార్థులు వివిధ ఈవెంట్స్‌లో ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ ఈవెంట్లో జావెలిన్ త్రో, హైజంప్, లాంగ్ జంప్,100 మీ., 400 మీ., 800 మీ., 1500 మీ. పరుగుల మరియు డిస్కస్ త్రో పోటీలలో జిల్లా స్థాయి సెలెక్షన్ పొందిన విద్యార్థులు కే. గౌతమ్, జి. తేజవర్ధన్, ఎ. సంతోష్, వై. అరుణ్ కుమార్ రెడ్డి మరియు మైనావతి. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చక్రపాణి రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల రాష్ట్ర, జాతీయ స్థాయిలో కూడా ఇలాగే అద్భుత ఫలితాలు సాధించాలని తెలిపారు. విద్యార్థుల కృషి, పీఈటి మాస్టర్స్ మార్గదర్శకత మరియు ఉపాధ్యాయుల ప్రోత్సాహంతో సాధ్యమైందని తెలిపారు.



# ప్రతి ఒక్కరికి శుద్ధినీటిని అందించడమే ప్రభుత్వ లక్ష్యం

### మోటార్స్ స్విచ్ ఆన్ చేసిన మాజీ పట్టణ అధ్యక్షుడు

ప్రజాభూమి,పులివెందుల



ప్రతి ఒక్కరికి శుద్ధి నీటిని అందించడమే ప్రభుత్వ లక్ష్యమని, పులివెందుల టిడిపి మాజీ పట్టణ అధ్యక్షుడు, టిడిపి సీనియర్ నాయకుడుమద్దూరి వెంకటరామిరెడ్డి అన్నారు. శనివారం పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని భాకరాపురం రాముని గుడి సమీపంలో వాటర్ ప్లాంట్ కు మోటార్స్ స్విచ్ ఆన్ చేసి శుద్ధి నీటినివిడుదల చేశారు.ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యమే ప్రభుత్వ ధ్యేయమని, ప్రజలకు మంచి స్వచ్ఛమైన నీరునందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్మన్నారు. తక్కువ ధరకే ప్యూరిఫైడ్ నీళ్లు అందించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో కులశేఖర్ రెడ్డి, జగన్మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ

### -స్వచ్ఛందంగా విద్యార్థులు సంతకాలు చేస్తున్నారు

వైఎస్ఆర్సిపి యువజన విభాగం నాయకులు



ప్రజాభూమి,పులివెందుల మాజీ ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి ఆదేశాల మేరకు పులివెందుల టౌన్ లో ఉన్నటు వంటి ఇంటర్, డిగ్రీ, బీటెక్ కాలేజీల విద్యార్థులతో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైఎస్ఆర్సిపి పులివెందుల నియోజకవర్గ యువజ న విభాగం అధ్యక్షుడు విద్యార్థి విభాగం రాష్ట్ర కార్యదర్శి రామ్ లక్ష్మణ్ రెడ్డి, విద్యార్థి విభాగం జిల్లా కోశాధికారి రాఘవేంద్ర రెడ్డి ల ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం శనివారం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా విద్యార్థులు స్వచ్ఛందంగా సంతకాలు చేస్తున్నారన్నారు. వారి భవిష్యత్తు దృష్టిలో పెట్టుకొని వారంతట వారే వచ్చి సంతకాలు చేయడం జరుగుతుందని వారన్నారు.ఈ కార్యక్రమంలో యువజన విభాగం నాయకులు పాల్గొన్నారు.

# ఇడుపులపాయ గ్రామ సచివాలయంలో ప్రజలకు తప్పని తిప్పలు

ప్రజాభూమి, వేంపల్లె



వేంపల్లె మండలంలోని ఇడుపులపాయ గ్రామ సచివాలయంలో ఆ గ్రామ ప్రజలకు తిప్పలు తప్పడం లేదు. గత 10 రోజులుగా గ్రామ సచివాలయంలో ప్రింటింగ్ పేపర్ లు లేకపోవడం దురదృష్టకరంగా ఉంది. ప్రజలు సచివాలయానికి వెళ్లి అధికారులకు తమ సమస్యలు విన్నవించుకోవడానికి వస్తుంటారు. అనంతరం అధికారులు ప్రజలకు అవసరమైన దస్రాలను ప్రింటింగ్ తీసి ఇస్తుంటారు. కానీ ఇడుపులపాయ సచివాలయంలో 10 రోజులుగా ప్రింటింగ్ పేపర్ లు లేకపోవడంతో ప్రజలు తీవ్ర నిరాశతో వెనుదిరిగి వెళుతున్నారని ఇడుపులపాయ జనసేన పార్టీ నాయకులు పోతిరెడ్డి చలపతి పేర్కొన్నారు. ఈ సమస్యను పరిష్కరించే విధంగా ఆయన తన సొంత నిధులు వెచ్చించి ప్రింటింగ్ పేపర్ లు కొనుగోలు చేసి సచివాలయ ఉద్యోగులకు అందజేశారు.

# మొక్కల ప్రాముఖ్యత, ఆరోగ్యం పట్ల అవగాహన

ప్రజాభూమి, వేంపల్లె







ఆర్జీయూకేటీ ఆర్కే ర్యాలీలోని ఎన్ఎస్ఎస్ యూనిట్ 11, 13,14, 15 లు నాలుగవ రోజు కొండవాండ్ల పల్లి, కుమ్మరాంపల్లి, కుమారకాల్వ, తాళ్లపల్లి గ్రామాలలో ప్రత్యేక శిబిరాలను నిర్వహించారు. శనివారం గ్రామాలల్లో మొక్కలు నాటి వాటి యొక్క ప్రాముఖ్యతను, అదే విధంగా మహిళ ఆరోగ్యం పట్ల మరియు చదువు వంటి అంశాలపై ఆయా గ్రామాల ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రజలను చైతన్య వంతులు చేసే కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమలను ఎన్ఎస్ఎస్ యూనిట్ 11, 14,15 ఆఫీసర్లు గోవర్ధన్, తిరుపతిరెడ్డి, మరియు సుబ్బరాయుడు కొనసాగించారు. యూనిట్ 13 ను ప్రోగ్రాం ఆఫీసర్ రిజిస్టర్ ప్రొఫెసర్ అమరేంద్ర సూచనలు మేరకు దీప్తి, నదీష్, ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

# ఒంటిమిట్ట చెరువు శుభ్రత కార్యక్రమంలో స్వచ్ఛందంగా పాల్గొన్న బిజెపి నాయకులు

ప్రజాభూమి ఒంటిమిట్ట:



కడప జిల్లా ఒంటిమిట్ట మండల కేంద్రంలో ఇటీవల కురిసిన వర్షాల కారణంగా పైనుండి వంక ద్వారా నీరు చేరింది. ఈ సందర్భంగా చెరువు పరిసరాల్లో తూము వద్ద పేరుకుపోయిన చెత్తాచెదారం, కంపచెట్లు తొలగించేందుకు శనివారం నాడు స్వచ్ఛంద శ్రామదానం నిర్వహించారు. చెరువుపై ఆధారపడే మత్స్యకారులకు సంబంధించి ఇరిగేషన్ శాఖ అధికారులు చెరువు సంఘానికి సహకరించకపోయినా, చెరువు సంఘం అధ్యక్షుడు పాటూరు గంగిరెడ్డి ముందడుగు వేస్తూ బిజెపి మండల అధ్యక్షుడు రుద్రరాజు భాను ప్రకాష్ రాజుతో కలిసి స్థానిక ప్రజలను ప్రోత్సహించారు. అందరి సహకారంతో చెరువును శుభ్రం చేసుకునే కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షుడు బాలరాజు శివరాజు, చెరువు సంఘం సభ్యులు, బిజెపి కార్యకర్తలు, స్థానిక యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రభుత్వ మెడికల్ కాలేజీలను కాపాడుదాం

### - కడపలో కోటి సంతకాలతో ప్రజా గళం మార్మోగుతోంది



ప్రజాభూమి, తొండూరు

ప్రజాఉద్యమం వెనుక నిబద్ధత కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వా త, గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ కాలంలో నిర్మించిన ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేట్ చేయాలనే యత్నాలకు వ్యతిరే కంగా రాష్ట్రవ్యాప్తంగా నిరసన జ్వాలలు రగులుతున్నాయి. ఈ నేపథ్యంలో, వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి,కడప పార్లమెంట్ సభ్యులు వై ఎస్ అవినాష్ రెడ్డి పిలుపు మేరకు కడప జిల్లా వైఎస్సార్‌సీపీ ఉపాధ్యక్షుడు డి.వి. శశికాంత్ రెడ్డి, మాజీ హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ అంకిరెడ్డి సురేష్ రెడ్డి,మండల అధ్యక్షులు,ఎంపీటీసీ లు,సర్పంచ్ లు,వైస్సార్సీపీ సీనియర్ నాయకులు,కార్యకర్తలు కలిసి "కోటి సంతకాల సేకరణ కార్యక్రమం"లో పాల్గొన్నారు. వీరు మాట్లాడుతూ, ఈ సంతకాల ఉద్యమం యొక్క ప్రధాన ఉద్దేశ్యం ప్రభుత్వ వైద్య విద్యా వ్యవస్థను కాపాడడం , ప్రజలకు అందుబాటు వైద్య సేవలు నిరంతరం అందించేలా చేయడం అని తెలిపారు. కడప ప్రజలు ఈ ఉద్యమానికి అభూతపూర్వమైన స్పందన చూపారని, ఇది ప్రజా శక్తి ఎంత గొప్పదో మరోసారి నిరూపించిందని వారు పేర్కొన్నారు.

# వార్డ్ శానిటేషన్ సిబ్బంది సమస్యలు పరిష్కారానికి కృషి

### -ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి హామీ




ప్రజాభూమి పులివెందుల

పట్టణంలో వార్డ్ శానిటేషన్, పర్యావరణ శాఖలో పని చేస్తున్న సిబ్బంది శాసన మం డలి సభ్యులు భూమిరెడ్డి రామ గోపాల్ రెడ్డిని మర్యాద పూర్వ కం గా కలిసి తమ సేవా సంబంధిత సమస్యలను వివరిం చారు.ఈ సందర్భంగా సిబ్బంది ఉద్యోగ చార్ట్ స్పష్టత, ప్రమోషన్లలో ప్రాధాన్యత, క్రమబద్ధీక రణ, వంటి పలు అంశాలపై తమ అభ్యర్థనలను ఎమ్మెల్సీ కి తెలియజేశారు. వారి సమస్యలను సానుకూలంగా విని స్పందించిన ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి ఈ అంశాలను మున్సిపల్ పరిపాలన శాఖ మంత్రి డా. పొంగూరు నారాయణ దృష్టికి తీసుకెళ్లి, త్వరితగతిన పరిష్కార మార్గం చూపేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ముందుగా వార్డు శానిటేషన్ సిబ్బంది ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డికి పూల మొక్కను అందజేసి దుశ్శాలవాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఏపీడబ్ల్యూఈఎస్ అసోసియే షన్ ప్రతినిధులు, పలు వార్డ్ శానిటేషన్, పర్యావ రణ విభాగ సిబ్బంది పాల్గొన్నారు.

# పులివెందుల మున్సిపాలిటీకి గ్రాంటు రూ 2.96 కోట్లు

ప్రజాభూమి, పులివెందుల



పట్టణ అభివృద్ధి కోసం ప్రభుత్వం 15వ ఫైనాన్స్ కమిషన్ గ్రాంట్ రూ.2.96 కోట్లు మంజూరు చేసి నట్లు మున్సిపల్ కమిషనర్ రాముడు తెలిపారు. ఈ నిధులను శానిటేషన్, త్రాగునీరు, డ్రైనేజ్, విద్యుత్ దీపాలు తదితర మౌలిక వసతుల అభివృద్ధి పనులకు కౌన్సిల్ ఆమోదించిన తర్వాత ప్రభుత్వ అనుమతితో నిధులను వినియోగించనున్నట్లు వెల్లడించారు.

# శ్రీ మానసాదేవి విగ్రహ ప్రతిష్ట మహొత్సవం

ప్రజా భూమి ఒంటిమిట్ట:



సిద్ధవటం మండలం కడప చెన్నై జాతీయ రహదారి కనుమలోపల్లిలో వెలసిన శ్రీ మానసాదేవి విగ్రహ ప్రతిష్ట మహొత్సవం ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ ధర్మకర్త సింగళ్ళ లక్ష్మయ్య తెలిపారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించనున్నారు.అనంతరం విగ్రహ ప్రతిష్ట మహొత్సవం అంగరంగ వైభవంగా జరుగుతుందని భక్తులు విశేషంగా తరలి వచ్చి కార్యక్రమాన్ని తిలకించి అమ్మవారి కృపకు పాత్రులు కావాలని ఆయన కోరారు.మధ్యాహ్నం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు.

## మరమ్మ త్తులకు గురి అయిన వీధి దీపాలను మరమ్మతులు చేయించిన- కమిషనర్



ప్రజా భూమి ప్రతినిధి నాయుడుపేట టౌన్

భారీ వర్షాలు కురిసిన నేపథ్యంలో నాయుడుపేట పట్టణంలోని కొన్ని ప్రాంతాల్లో వీధిలైట్లు వెలకకపోవడం వల్ల ప్రజలు చాలా ఇబ్బంది పడడం జరిగింది మున్సిపల్



కమిషనర్ చొరవ తీసు కొని మరమ్మతులకు గురైన వీధి దీపాలను తన సిబ్బందితో మర మ్మతులను పూర్తిచేసి ప్రజలను చీకటిలో నుంచి వెలుగులోనికి తీసుకొచ్చినందుకు పట్టణ ప్రజలు ఎంతగానో సంతోషి స్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మరో నాలుగు రోజులు భారీ వర్షాలు కురుస్తాయని తెలియజేశారు. పట్టణ ప్రజలు, గ్రామ ప్రజలు అప్రమత్తగా ఉండాలని తెలిపారు. ప్రజలందరూ భారీ వర్షాలకు తగు జాగ్రత్త లు పాటించి ఆయా ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలను పురపాలక సంఘ సిబ్బందికి మరియు అధికారుల దృష్టికి తీసుకురావాలని ప్రజలకు కమిషనర్ సూచించారు.

## నాయుడుపేట సబ్ డివిజన్ ప్రాంతంలోని ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలి - డి.ఎస్.పి



ప్రజాభూమి ప్రతినిధి నాయుడుపేట టౌన్

తిరుపతి జిల్లా నాయుడుపేట డివిజన్ పరిధిలోని ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని డిఎస్పి ,చెంచు బాబు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రానున్న నాలుగు రోజు లపాటు భారీ వర్షాలు కృస్తాయని ఉన్నతాధికారుల తెలియజేశారు. అధికారుల సూచనలు ప్రతి ఒక్కరు పాటించి ముందస్తు జాగ్రత్త తీసుకోవాలని ప్రజలకు పిలుపునిచరూ గ్రామీణ ప్రాంతంలోని ప్రజలు వారి వారి పిల్లలను చెరువులు, నదుల వద్దకు వెళ్లలేకుండ తల్లిదండ్రుల పరివేక్షణ ఉంచాలనే తెలిపారు. భారీ వర్షాలకు ఎక్కడైనా విపత్కాల పరిస్థితులు నెలకుంటే ముందస్తుగా పోలీసులకు సమాచారం అందించాలని ప్రజలను కోరారు.

## మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా 28న ప్రజా ఉద్యమం

### వైస్సార్సీపీ కన్వీనర్ పలగాటి సంపత్ కుమార్ రెడ్డి పోస్టర్ ఆవిష్కరణ



ప్రజాభూమి ప్రతినిధి - కోట

తిరువతి జిల్లా కోట మండలం విద్యానగర్ లోని ఎన్.బి.కె. ఆర్ కళాభవన్ ప్రాంగణంలో కోట మం డలం వైస్సార్సీపీ కన్వీనర్ పలగాటి సంపత్ కు మార్ రెడ్డి ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరించారు. పలగాటి సంపత్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రైవేటు వ్యక్తులకు చంద్రబాబు నాయుడు అప్పనంగా కట్టబెట్టడాన్ని ప్రజలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారని అన్నారు. అక్టోబర్ 28న ఉదయం 9గంటలకు గూడూరులో టవర్ క్లాక్ నుండి ఆర్డీవో కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో వైస్సార్సీపీ నాయకులు కార్యకర్తలు అనుబంధం విభాగల సభ్యులు పాల్గొని కార్యక్రమం జయప్రదం చేయవలసిందిగా కోరుచున్నాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ రాజ్ విభాగం రాష్ట్ర కార్యదర్శి రాధాకృష్ణ రెడ్డి, వజ్జ రామచంద్రారెడ్డి, చిల్లకూరు సాయిప్రసాద్ రెడ్డి, శశిధర్ రెడ్డి పరంధం రెడ్డి, మండల జాయింట్ సెక్రటరీ పాముల.సురేంద్ర జరుగుమల్లి ఉపసర్పంచ్ కస్తూరయ్య యాదవ్, సర్వరెడ్డి.భక్త వత్సల రెడ్డి, రుద్రవరం సర్పంచ్ నన్నినెల.మస్తానయ్య, షైక్ భాష, షేక్.నాగూర్ భాష, స్టేట్ బీసీ సెల్ జాయింట్ సెక్రటరీ కనుపూరు జగదీష్, పరాందామయ్య,, మునికుమార్, ముచ్చకాల వెంకటకృష్ణయ్య, కొత్తపట్నం శంకరయ్య, ఆములూరు. నాగార్జున, వేనాటి సాయి కిషోర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు...

## స్త్రీనిధి 20వ సర్వసభ్య సమావేశం

**-వర్చువల్ గా స్త్రీనిధి ఆంధ్రప్రదేశ్ మేనేజింగ్ డైరెక్టర్ హరిప్రసాద్**
**-సంఘానికి రూ.8 లక్షలు రుణం ఇచ్చేలా నిర్ణయం**
**-రుణాలు తిరిగి చెల్లించే పద్దతిలో ఓ కొత్త యాప్**

ప్రజాభూమి ప్రతినిధి - తిరుపతి కలెక్టరేట్:

స్త్రీనిధి 20వ సర్వసభ్య సమావేశము వర్చువల్ గా శనివారం తిరుపతి డి ఆర్ డి ఏ కార్యాలయంలో నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి జిల్లాలోని మండల సమాఖ్య అధ్యక్షులు, మెప్మా పట్టణ సమాఖ్య అధ్యక్షులు హాజరయ్యారు. విజయవాడ నుండి వర్చువల్ గా జరిగిన ఈ సమావేశంలో స్త్రీనిధి ఆంధ్రప్రదేశ్ మేనేజింగ్ డైరెక్టర్ హరిప్రసాద్ రాష్ట్రం లోని అన్ని మండలాల అధ్యక్షులతో మాట్లాడారు. ఈ సమావేశంలో మహిళా సంఘాలకు అవసరమైన కొన్ని కీలక నిర్ణయాలు తీసుకున్నారు. అందులో ముఖ్యంగా ఇక పై సంఘానికి రూ.8 లక్షలు రుణం ఇచ్చేలా నిర్ణయం తీసుకున్నారు. అలాగే ఎన్ టి ఆర్ విద్యాలక్ష్మి, ఎన్ టి ఆర్ కల్యాణ లక్ష్మి పథకాలు అమలుకు జనరల్ బాడీ ఆమోదం పొందడం జరిగింది. అలాగే ఇకపై మహిళలు రుణాలు తిరిగి చెల్లించే పద్దతిలో ఓ కొత్త యాప్ ను తీసుకురావడం జరిగింది. ఈ యాప్ ద్వారా మహిళలు తమ సమయాన్ని, ఖర్చును ఆదా చేసుకుని తమ ఇంటి వద్ద నుండే లోన్ కట్టుకునే అవకాశం కల్పించడం జరిగింది. అలాగే ఇకపై మహిళలకు ఇచ్చే స్త్రీనిధి రుణాలు వినియోగం, పంపిణీ పై ఆడిట్, ఇన్స్పెక్షన్ టీమ్ ద్వారా వెరిఫ్యై చేయడం జరిగేలా చర్యలు తీసుకోవడం జరిగింది. 2024-25 సంవత్సరంలో వచ్చిన లాభాలు సభ్య సమాఖ్యలకు పంపిణీ చేయాలని నిర్ణయించడం జరిగింది. ఈ సమావేశం లో డి ఆర్ డి ఏ పిడి శోభన్ బాబు, స్త్రీనిధి ఏ జి ఎం హేమంత్ కుమార్, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు పి.ప్రేమలత, స్త్రీనిధి మేనేజర్లు వీరేష్, వనజ, అదిల్ బాషా, మురళీకృష్ణ, మల్లేశ్వరయ్య లు పాల్గొన్నారు.



## అక్రమ మద్యపాన నివారణ - ప్రజా భద్రత ప్రచార కార్యక్రమం

## గూడూరు ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్

ప్రజాభూమిఆర్సి ఇంచార్జ్ (జనార్ధన్) - గూడూరు





తిరుపతి జిల్లా గూడూరు పట్టణంలోని గౌడ వైన్స్ షాప్ నందు ప్రజలకు ఏపీ ఎక్సైజ్ సురక్ష యాప్ ఉపయోగించి మద్యం నాణ్యత గురించి తెలుసుకుని కొనుగోలు చేయాలనీ ప్రజలకు ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ మాటాడుతూ తాడేపల్లి ప్యాలెస్ లోనే కల్తీ మద్యం ఫార్ములా ఉందని అన్నారు. తమ అవినీతి, అక్రమాలను, పాపాలను ఎదుటి వారి పై నెట్టడంలో గత ప్రభుత్వం పి.హెచ్.డి చేసింది. గత ఐదేళ్లు లిక్కర్ మాఫియా నడిపి రూ.3500 కోట్లు దోచుకున్న విషయాన్ని ప్రజల దృష్టి మళ్లించడానికి గత ప్రభుత్వం కుట్రలకు ప్లాన్ చేస్తుంది. అందులో భాగంగానే చిత్తూరు జిల్లా ములకల చెరువు, ఇబ్రహీంపట్నం నకిలీ మద్యం అంశం తీసుకొచ్చింధి. కూటమి ప్రభుత్వం ప్రతిష్టను దెబ్బతీయాలని ఉద్దేశ్యంతోనే కుట్ర పూరితంగా కల్తీ మద్యం ఫార్ములా ను తాడేపల్లి ప్యాలెస్ లో తయారు చేశారు. జోగి రమేశ్ అనుచరుడు సురేష్ మొలకల చెరువు, కల్తీ మద్యం తయారి కేంద్రం ఆచూకి ఎక్సైజ్ అధికారులకు ఫోన్ చేసి చెప్పాడు? మీ కుట్రను కూటమి ప్రభుత్వానికి ఆపాదించేందుకు ప్రయత్నించారు. గత ప్రభుత్వంలో మద్యం తయారీ కంపెనీలన్నింటినీ జగన్ గుప్పిట్లో పెట్టుకొని జే బ్రాండ్లు మాత్రమే తయారు చేశారు. దీని ద్వారా రాష్ట్రంలో 30వేల మంది ప్రాణాలు కొల్పోయారు. 30లక్షల మంది అనారోగ్యపాలైయ్యారు. గత ఐదేళ్లు సరఫరా చేసి జే బ్రాండ్లలో విషపూరిత పదార్థాలు ఉన్నట్లు చెన్నై, బెంగళూరు, అమెరికా ల్యాబ్లు స్పష్టం చేశాయి. ముడుపుల సొమ్ముతో మనీ లాండరింగ్ ద్వారా దుబాయ్ వంటి దేశాల్లో వ్యాపారాలు, భూములు కొనుగోలు చేసినట్లు ఫోరెన్సిక్ విశ్లేషణలో బయటపడిన వైసీపీ నేతల బండారం. వైఎస్ సునీల్ రెడ్డి, వైఎస్ అనిల్ రెడ్డి 2013లో ఆఫ్రికాలోని కామెరూన్ లో రెడ్డీస్ గ్లోబల్ ఇండస్ట్రీస్ పేరుతో కల్తీ మద్యం వ్యాపారం చేశారు. కల్తీ మద్యం జరిగిందని అక్కడ స్వయంగా అక్కడ మంత్రి ఆ కంపెనీని సీజ్ చేశారు. సునీల్ రెడ్డి, అనిల్ రెడ్డి లు మీ బినామీలు కాదా? అని అన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు పోలీసులు తయారీ కేంద్రాల పై దాడులు నిర్వహించి బాధ్యుల పై చర్యలు తీసుకున్నారు. ఇప్పటికే పలువురిని అరెస్టు చేశారు. ఇలాంటి చట్ట విరుద్ధ చర్యల పై ప్రభుత్వం కఠిన వైఖరిని అవలంబిస్తోంది. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు కల్తీ మద్యం కేసులో ఆరోపణలు ఎదుర్కొంటు, ఎన్నికల సమయంలో వైసీపీ నుండి టీడీపీలోకి చేరిన దాసరి పల్లి జయచంద్ర రెడ్డి, కట్టా.సురేంద్ర నాయుడులను వెంటనే పార్టీ నుండి సస్పెండ్ చేసి తగిన విచారణ చేపట్టాలని నిర్ణయించడం జరిగింది. జయచంద్రా రెడ్డి పై పోలీసు కేసు నమోదు చేయడం కూడా జరిగింది. ఇది ప్రభుత్వ, పార్టీ నిబద్ధతకు నిదర్శనం. కల్తీ మద్యంలోని వాస్తవాలను బయటకు తీసేందుకు నలుగురు ఐపీఎస్ లతో కూడిన సిట్ ఏర్పాటు చేయడం జరిగింది. కల్తీ మద్యం గుర్తించేందుకు ఏపీ ఎక్సైజ్ సురక్ష అనే యాప్ అందుబాటులోకి తీసుకురావడం జరుగుతోంది. దీని ద్వారా రాష్ట్రంలో జరిగే కల్తీ మద్యానికి చెక్ పెట్టడం జరుగుతోంది. గతంలో విజయవాడలో వైసీపీ నాయకుడు మల్లాది విష్ణుకు చెందిన బార్ లో కల్తీ మద్యం తాగి 6గురు చనిపోతే అదే మల్లాది విష్ణుకు 2019 అసెంబ్లీ ఎన్నికల్లో వైసీపీ టికెట్ ఇచ్చింది జగన్ రెడ్డి కాదా? పార్టీ నుంచి ఎందుకు సస్పెండ్ చేయలేదు? మీకు మద్యం మాఫియాలో భాగస్వాములు కాబట్టే కదా..? మీ పాలనలో జంగారెడ్డి గూడెంలోనే కల్తీ నాటుసారా తాగి 27 మంది పేదల ప్రాణాలు పోతే కనీసం పోస్టుమార్టమైనా చేయలేదు. విచారణ జరపకుండా కేసును తప్పుదారి పట్టించారు. వైసీపీ హయాంలో మద్యం రేట్లు పెంచడం వల్ల మద్యానికి బానిసైన వ్యక్తులు శానిటైజర్ తాగి 48మంది చనిపోయారు. సొంత బ్రాండ్లను ప్రమోట్ చేసి జాతీయ, అంతర్జాతీయ బ్రాండ్లను స్టేట్ లో లేకుండా చేశారు. గత ప్రభుత్వంలో 3 లక్షల బెల్ట్ షాపులు నడిచాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత బెల్ట్ షాప్ లకు చెక్ పెట్టాము. బెల్ట్ షాప్ నడిపిన వారికి 5 లక్షల జరిమానా విధించి కఠిన చర్యలు తీసుకుంటున్నాం. విశాకపట్నం, కాకినాడ, గుంటూరు, కర్నూలు, చిత్తూరులో నూతన పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసి పరీక్షించి కల్తీ మద్యంను నివారిస్తున్నాం అని అన్నారు.

## పులితివారిపల్లి బ్రిడ్జిని పరిశీలించిన ఎమ్మెల్యే పులివర్తి నాని ..!







ప్రజా భూమి ప్రతినిధి, చంద్రగిరి:

చంద్రగిరి మండల పరిధిలోని ఐతేపల్లి -రంగంపేట రోడ్డు మార్గంలోని పులితివారిపల్లి బ్రిడ్జిని ఎమ్మెల్యే పులివర్తి నాని శనివారం పరిశీలించారు.గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు ఉధృతంగా ప్రవహిస్తున్న స్వర్ణముఖి నది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పులివర్తి నాని మాట్లాడుతూ గత కొన్నేళ్లుగా ఐతే పల్లి- రంగంపేట రోడ్డులోని పులితివారిపల్లి బ్రిడ్జిని అధికారుల దృష్టికి తీసుకెళ్లిన గత పాలకులు మరమ్మ తులు చేపట్టలే. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సుమారువెంటనే రూ" 14.60 కోట్ల రూపాయలతో నూతన బ్రిడ్జి ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరు కొరకు రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించడం జరిగిందని తెలిపారు. 2025 సంవత్సరంలో నిర్వ హించిన అసెంబ్లీ సమావేశాలలో చంద్రగిరి నియోజ కవర్గంలోని శిథిలావ స్తుకు చేరుకున్న బ్రిడ్జిలను స్థానంలో నూతన బ్రిడ్జిలో ఏర్పాటుకు నిధులు మంజూరు చేయాలని రోడ్లు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డిని కోరినట్లు తెలిపారు. ఎమ్మెల్యే విజ్ఞప్తికి సానుకూలంగా స్పందించిన మంత్రి త్వరలోనే నిధులు మంజూరు అయ్యేవిధంగా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. రానున్న 24 గంటల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో పులితివారిపల్లి బ్రిడ్జి వద్ద జెసిబి ద్వారా పూడికను తీస్తున్న అధికారులు. భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా చర్యలు చేపట్టాలనిఎమ్మెల్యే అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు,కూటమి ప్రభుత్వం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అల్లైడ్ హెల్త్ సైన్సెస్ కు కృత్రిమ మేధస్సు జోడింపుతో ఉత్తమ ఫలితాలు..!



ప్రజా భూమి ప్రతినిధి,చంద్రగిరి:

అల్లైడ్ హెల్త్ సైన్సెస్ రంగానికి కృత్రిమ మేధస్సు జోడింపుతో ఉత్తమ ఫలితాలు సాధించవచ్చునని మోహన్ బాబు విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సర్ ఆచార్య నాగరాజు రామారావు అన్నారు.చంద్రగిరి మండలం రంగంపేట సమీపంలోని మోహన్ బాబు విశ్వవిద్యాలయంలో శుక్రవారం అలైడ్ హెల్త్ సైన్సెస్ అంతర్జాతీయ సదస్సు 2025 నిర్వహించారు.ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కృత్రిమ మేధస్సు వైద్య సేవల రూపాన్ని వేగంగా మార్చుతుందని అన్నారు. ఆరోగ్య సమాచారం మరియు పరిపాలనా రంగాల్లో కూడా ఏఐ ప్రాముఖ్యత వహిస్తోంది. ప్రిడిక్టివ్ అనలిటిక్స్ ద్వారా ఆరోగ్య ధోరణులను అంచనా వేసి,వనరుల వినియోగాన్ని మెరుగుపరచవచ్చునని పేర్కొన్నారు.గల్ఫ్ మెడికల్ యూనివర్సిటీ,అజ్మాన్,యుఏఇకి చెందిన డాక్టర్



ప్రవీణ్ కుమార్ కన్డకుర్తి మాట్లాడుతూ పెరుగుతున్న సాంకేతిక యుగంలో కుత్రిమ మేద పాత్ర ఎంతో కీలకంగా మారుతున్నట్లు చెప్పారు.రేడియోగ్రఫీ,ఫిజియోథెరపీ,మెడికల్ ల్యాబొరేటరీ సైన్స్, ఆక్యుపేషనల్ థెరపీ వంటి విభాగాల్లో ఏఐ ఆధారిత పద్ధతులు ఖచ్చితత్వాన్ని, సామర్థ్యాన్ని,మరియు రోగుల ఫలితాలను మెరుగుపరుస్తున్నా యన్నారు. వర్జీనియా కామన్వెల్త్ యూనివర్సిటీ, రిచ్మండ్, వర్జీనియా,యుఎస్ఏ నుంచి వచ్చిన డాక్టర్ ప్రవీణ్ భూపతి మాట్లాడుతూ వైద్య చిత్రాల విశ్లేషణలో, కృత్రిమ మేధస్సు ఆధారిత సాఫ్ట్వేర్లు ఎక్స్-రేలు,సీటీ స్కాన్లు, ఎంఆర్ఐ చిత్రాలలోని అసాధారణతలను గుర్తించి రేడియాలజిస్టులకు సహాయపడతాయని వివరించారు. ట్యూమర్లు, ఫ్రాక్చర్లు వంటి సమస్యలను ముందుగానే గుర్తించడం ద్వారా త్వరిత నిర్ధారణ సాధ్యమవుతుంది. ల్యాబొరేటరీ మెడిసిన్లో,ఏఐ ఆటోమేటెడ్ విశ్లేషణ వ్యవస్థలను ఉపయోగించి పరీక్షల ఫలితాలను అంచనా వేయడంలో మరియు వ్యాధి ప్రమాదాలను గుర్తించడంలో కీలక పాత్ర పోషిస్తోంది. తమిళనాడులోని సవీయా యూనివర్సిటీ ప్రొఫెసర్ డాక్టర్ ప్రతాప్ సుగంధిరబాబు మాట్లాడుతూ పునరావాస రంగాల్లో, సెన్సార్లు, రోబోటిక్ పరికరాలు,మరియు మోషన్ ట్రాకింగ్ టెక్నాలజీల సహాయంతో ఏఐ రోగుల పునరుద్ధరణను విశ్లేషించి వ్యక్తిగత థెరపీ ప్రణాళికలను రూపొందిస్తుందని తెలియజేసారు. జిప్మర్ క్యాంపస్, పుదుచ్చేరి, ఇండియా డాక్టర్ జె. మోహనకృష్ణన్, ఎం.పి.టి మాట్లాడుతూ ఫిజియో థెరపిస్టులు మరియు ఆక్యుపేషనల్ థెరపిస్టులు రోగుల పురోగతిని ఆధారంగా చికిత్సలను సవరించగలరని చెప్పారు.స్పీచ్ థెరపీలో కూడా ఏఐ ఆధారిత యాప్లు మాట్లాడే లోపాలు ఉన్న రోగులకు అనుకూలమైన వ్యాయామాలను అందిస్తున్నాయన్నారు.యంబియు రిజిస్ట్రార్ డాక్టర్ సారధి మాట్లాడుతూ వర్చువల్ అసిస్టెంట్లు మరియు చాట్బాట్లు రోగులకు అపాయింట్మెంట్లు, ఫాలో-అప్లు, మరియు ఆరోగ్య అవగాహనలో సహాయం చేస్తాయని తెలిపారు. అయితే, డేటా గోప్యత, ఆల్గోరిథమ్ పాక్షికత, మరియు వృత్తిపరమైన బాధ్యత వంటి నైతిక సమస్యలు ఇంకా సవాళ్లుగా ఉన్నాయి.కాబట్టి ఆరోగ్య నిపుణులు మరియు టెక్నాలజీ అభివృద్ధికర్తలు కలిసి, రోగి కేంద్రితంగా మరియు పారదర్శకంగా వ్యవస్థలను అభివృద్ధి చేయాలి. మొత్తం మీద, కృత్రిమ మేధస్సు అల్లైడ్ హెల్త్ సైన్సెస్లో మానవ నైపుణ్యాన్ని పెంపొందించి, ఆరోగ్య సంరక్షణను మరింత సమర్థవంతం చేస్తోందని వక్తలు వివరించారు.ఈ కార్యక్రమంలో మోహన్ బాబు విశ్వవిద్యాలయం డీన్ జగదీషన్ అలగేసన్, హెచ్.ఓ.డి. మనాస్ చక్రవర్తి, విద్యార్థులు, తదితలు పాల్గొన్నారు.



# రిలీవ్ కానీ టీచర్ల స్థానంలో విద్యా వాలంటీర్లను నియమించాలి

## - ఎంటీఏ నాయకులు డా.చేమూరు మస్తాన్ మాదిగ, పెంచలయ్య, చలపతి

ప్రజాభూమి ప్రతినిధి - చిట్టమూరు

రిలీవ్ కానీ టీచర్ల స్థానంలో విద్యా వాలంటీర్లను నియమించాలని మహాజన టీచర్స్ అసోసియేషన్ (ఎంటిఎ) రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చేమూరు మస్తాన్ మాదిగ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి పెంచలయ్య, తిరుపతి జిల్లా అధ్యక్షులు జడ చలపతి రాష్ట్ర ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేసారు. శుక్రవారం మంగళగిరి పాఠశాల విద్యా కమిషనర్ కార్యాలయంలో వారు ఎంటిఎ సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయ సమస్యల గూర్చి సుధీర్ఘంగా చర్చించారు. అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ... పలు సూచనలు ఇచ్చారు. ఇన్ సర్వీస్ బిఎడ్ చదివే ఎస్.సి., ఎస్.టి., ఉపాధ్యాయులు ముందుగానే డి.ఎడ్ చదివి ఉన్నందున వారి ఇన్ సర్వీస్ బిఎడ్ కోర్సును ఒక సంవత్సరానికే కుదించేలా ప్రభుత్వానికి లేఖరాయాలని జిల్లా విద్యాశాఖకు సూచించారు. తద్వారా పాఠశాలలో ఒక సంవత్సరంపాటు ఉపాధ్యాయుడు లేని లోటు తీరడమేగాక ప్రభుత్వానికి ఒక సంవత్సరంపాటు



ఆర్థికంగా భారం తగ్గుతుందన్నారు. ఇన్ సర్వీస్ బి.ఎడ్ చదివే ఎస్.టి., ఎస్.టి., ఉపాధ్యాయులు ఎంట్రన్స్ రాసిర్యాంక్ వచ్చిన తరువాత కూడా కొంతమంది అనుమతికై ధరఖాస్తు చేసియున్నందున వారికీ ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పెద్ద మనసుతో అనుమతిని ఇచ్చి వారి ఉన్నతికి సహకరించగలరని మనవిచేసారు. 2025 బదిలీలలో బదిలీ అర్హత పొంది రిలీవర్ లేక ఇబ్బందులు పడుతున్న వారి స్థానంలో మిగులుగా వున్న క్లస్టర్ టీచర్లను గానీ లేకపోతే విద్యా వాలంటీర్ ని గాని నియమించి బదిలీకాని టీచర్లను రిలీవ్ చేయవలసినదిగా కోరారు. డి.ఎస్.సి-2025 ఉపాధ్యాయులతో పాటుగా ఇన్ సర్వీస్ ఉపాధ్యాయుల యొక్క అన్నిరకాల శెలవులను అప్డేట్ లేదా ఎడిట్ చేయుట కొరకు ఎస్.ఆర్. (సేవా పుస్తకం) ప్రకారం సంబంధిత డి.డి.ఓ. లాగిన్ నందు అవకాశం కల్పించి ఉపాధ్యాయులు తమ యొక్క సెలవులను ఉపయోగించుకొనుటలో ఎదురవుతున్న సమస్యలను తొలగించాలని విజ్ఞప్తి చేసారు. ప్రతినెల పాఠశాలకు సరఫరా చేయు ఎం.డి. ఎం. బియ్యం, రాగిపిండి, బెల్లం, శానిటరీ సామగ్రి క్లస్టర్ కాప్లెక్సు పాఠశాలకుకాకుండా నేరుగా సంబంధిత పాఠశాలకు చేరవేసి ఉపాధ్యాయులకు సహాయపడగలరని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం, విద్యాశాఖ, ఉపాధ్యాయ విభాగాలకు ఉమ్మడిగా ఎంతో మేలు చేకూరేలా మహాజన టీచర్స్ అసోసియేషన్ రూపొందించిన ఈ విజ్ఞాపనాలను పరిగణలోకి తీసుకొని సమీక్షించి సాధ్యాసాధ్యాలు పరిశీలించి తగు ఆదేశాలు జారీ చేసి విద్యారంగ పురోభివృద్ధికి తోడ్పడగలరని వారు విశ్వాసం వ్యక్తం చేసారు. ఈ సమావేశంలో పూలే టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర నాయకులు వెంకటరత్నం పాల్గొన్నారు.

# మొంథా తుఫానును తేలికగా తీసుకోకుండా అప్రమత్తంగా ఉండాలి

- మొంథా తుఫాను ప్రభావంతో జిల్లాలో రానున్న ఐదు రోజుల్లో భారీ నుండి అతి భారీ వర్షాలు కురవనున్నాయి
- నియోజకవర్గ,మండల స్థాయి ప్రత్యేక అధికారులు వారికి కేటాయించిన ప్రాంతాలో తప్పనిసరిగా ఉండాలి
- ముంపుకు గురయ్యే ప్రాంతాలను ముందుగా గుర్తించి పునరావాస కేంద్రాలను ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలి
- ప్రజలెవ్వరూ కుంటలు, కొలనులు, చెరువులు, నదులు వద్ద ఈత కొట్టేందుకు, చేపలు పట్టేందుకు వెళ్ళరాదు
- తిరుపతి కలెక్టరేట్ కంట్రోల్ రూమ్ నంబర్: 0877-2236007 ను సంప్రదించాలి
- జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్

ప్రజాభూమి ప్రతినిధి - తిరుపతి కలెక్టరేట్:

మొంథా తుఫాను ప్రభావంతో జిల్లాలో రానున్న ఐదు రోజుల్లో భారీ నుండి అతి భారీ వర్షాలు కురవనున్న నేపథ్యంలో ప్రజలు అత్యంత జాగ్రత్త వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ తెలిపారు. శనివారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా అధికారులతో తుఫాను సందర్భంగా తీసుకోవలసిన చర్యలపై సమావేశం నిర్వహించి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ "మొంథా" తుఫానును తేలికగా తీసుకోరాదని, ఈ నెల 27,28,29 తేదీలలో ఇది మరింత తీవ్ర ప్రభావాన్ని చూపుతుందని వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో అందరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రత్యేకించి మండల, నియోజకవర్గ ప్రత్యేక అధికారులు వారికి కేటాయించిన కేంద్రాలలో తప్పనిసరిగా ఉంటూ తుఫాను సందర్భంగా ఎప్పటికప్పుడు తలెత్తే పరిస్థితులపై ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. పోలీసు, రెవెన్యు, అగ్నిమాపక శాఖ, ఇరిగేషన్, పంచాయతీ రాజ్, ఆర్ అండ్ బి తదితర అనుబంధ శాఖలు సమన్వయము చేసుకుంటూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. కాలువలులో చెత్త చెదారం అడ్డుపడి నీరు నిలిచిపోకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఏ పి ఎస్ డి సి ఎల్ కు సంబంధించి విద్యుత్ స్థంబాలు, తదితర పరికరాలను ముందుగానే సమకూర్చుకొని, విద్యుత్ అంతరాయాలు లేకుండా చూడాలన్నారు. ఆ శాఖకు సంబందించిన సిబ్బంది







అందరు వారి వారి ప్రాంతాలలో ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలన్నారు. క్షేత్ర స్థాయిలో సిబ్బందిని నియమించుకొని ఎప్పటికప్పుడు మేజర్ ప్రాజెక్ట్స్, మైనర్ ప్రాజెక్ట్స్, కెనాల్స్ ను తరచుగా నీటి మట్టాలను పరిశీలిస్తూ తదనుగుణంగా చర్యలు తీసుకోవాలని ఇరిగేషన్ శాఖ ఎస్ఈ కి సూచించారు. జిల్లాలో వర్షాల కారణంగా నీట మునిగే పంటలను గుర్తించి ముందస్తు చర్యలు తీసుకునేలా వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. వర్షాల సందర్భంగా పిడుగుపాటుకు గురి కాకుండా ఉండేందుకు పశువులు, గొర్రెలు, మేకలు తదితర జీవాలును మేతకు తీసుకెళ్ళకుండా రైతులను, ప్రజలను అప్రమత్తం చేయాల్సిందిగా పశు సంవర్ధక శాఖ అధికారిని ఆదేశించారు. మత్స్యశాఖ అధికారులు తీరప్రాంతాల్లోని మత్స్యకారులు తుఫాను సమయంలో వేటకు వెళ్ళకుండా, ప్రమాదాలకు గురిఅవ్వకుండా మత్స్యకారులకు ముందస్తుగా హెచ్చరికలు జారీ చేయాలన్నారు. ప్రమాద ఘటనలు సకాలంలో తెలియజేసేందుకు సిగ్నల్ అంతరాయం కలగకుండా సెల్ టవర్ల వద్ద జనరేటర్లను ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఆర్ డబ్ల్యుఎస్ అధికారులు వర్షాభావ ప్రాంతాలలో సురక్షిత నీటిని అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. సచివాలయ సిబ్బంది ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా డిపిఓ, డిఎల్డిఓ లను ఆదేశించారు. వర్షాల కారణంగా వైద్యాధికారులు వారు వారు పని చేస్తున్న కేంద్రాలలో తప్పనిసరిగా ఉండాలని, కేంద్రాలలో సరిపడా మందులను ముందుగా సిద్దం చేసుకోవాలని జిల్లా వైద్యాధికారిని ఆదేశించారు. పోలీసు రెవెన్యు సిబ్బంది సమన్వయము చేసుకొని నదీ పరివాహక ప్రాంతాల వద్ద ప్రజలు, యువకులు, పిల్లలు వెళ్ళకుండా అప్రమత్తం చేస్తూ గ్రామాలలో టాం టాం వేయించాలన్నారు. ప్రజలకు అవసరమయ్యే నిత్యావసర సరుకులను కూడా ముందస్తుగానే సమకూర్చుకొని ఉంచుకోవాలన్నారు. జిల్లా ఎస్.పి సుబ్బారాయుడు మాట్లాడుతూ "మొంథా" తుఫానును ఎదుర్కొనేందుకు అన్ని సహాయక చర్యలు తీసుకోవడంలో భాగంగా, జిల్లాలోని ఆర్ డిఓ లు, తహసీల్దార్ లు, ఇతర లైన్ డిపార్టుమెంట్లు సమన్వయము చేసుకోవాలన్నారు. అలాగే ముందస్తుగా జేసిబిలు, క్రేన్ లు, రేడియం స్టిక్కర్ జాకెట్స్, రైన్ కోట్స్ లను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ఈ జూమ్ కాన్ఫరెన్స్ లో డి ఆర్ ఓ నరసింహులు, ఆర్ డి ఓ లు, తహసీల్దార్ లు, మున్సిపల్ కమీషనర్ లు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాన మంత్రి అవాస్ యోజన పథకం కింద గృహ నిర్మూలన చర్యల సమావేశం -ఎంపిడివో ఉమ మహేశ్వరావు



ప్రజాభూమి ప్రతినిధి - చిట్టమూరు

చిట్టమూరు మండలం లో ఇల్లు లేని వారికి గృహ వసతి కల్పించే ఉదేశ్యం తో దరిద్ర రేఖ కు దిగువ ఉన్న నిరుపేదలకు గుర్తెంచి, గృహము మంజూరు కొరకు ప్రధాన మంత్రి అవాస్ యోజన పథకం క్రింద అవాస్ సాఫ్ట్వేర్ లో పేర్లు నమోదు ప్రక్రియ ను ప్రారంభించుటకు తగిన సూచనలు సంబంధిత పంచాయతీ వారి సర్వేయర్ లకు మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఉమ మహేశ్వరావు అధ్యక్షతన సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. పై సమావేశమునకు తిరుపతి జిల్లా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ, జిల్లా అధికారి మరియు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మరియు డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మరియు మండల ఇంచార్జ్ పాల్గొన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన గడువు లోపల అన్నీ పంచాయితీ లకు నియమింపబడిన సర్వేయర్లు వారి వారి లక్ష్యాలను నవంబర్ 5 లోపల నమోదు చేయుటకు ప్రభుత్వం నియమించిన డిప్యూటీ మండల అభివృద్ధి అధికారి ఆధ్వర్యంలో పంచాయతీ వారీగా సూచనలు చేయడం జరిగింది.

## చిట్టత్తూరు గ్రామంలో భక్తిశ్రద్ధలతో నాగదేవతలకు పూజలు

ప్రజా భూమి ప్రతినిధి రామచంద్రాపురం

రామచంద్రపురం మండలం లోని గ్రామాలలో మహిళలు శనివారం నాగల చవితి సందర్భంగా భక్తిశ్రద్ధలతో నాగదేవతలకు ప్రత్యేక పూజలు చేశారు. దీపావళి పండుగ





నుంచి వచ్చే ఐదవ రోజు చవితి రోజు నాగల చవితి పండుగ చేయడం పురాణ ఆనవాయితీ, ప్రతి ఒక్క మహిళ తమ సౌభాగ్యం, కుటుంబ క్షేమం, వంశాభివృద్ధి కోసం భక్తిశ్రద్ధలతో త్రిమూర్తులలో ఒకరైన మహావిష్ణువుకి వాసుకి దేవతక, శివుడి మెడలో నాగేంద్ర దేవుడుగా, నాగదేవతంలో విశిష్టమైన శ్రీ సుబ్రహ్మణ్యస్వామి రూపమైన రోజుగా నాగల చవితిరోజున మహిళలు శ్రేష్టంగా పాలు విశేషుగంధ ద్రవ్యాలతో పూజలు చేసి పండ్లు పరమాన్నాలు నైవేద్యంగా సమర్పించి మొక్కులు తీర్చుకుంటారు . సికె పల్లి పంచాయతీ గ్రామంలో మహిళలు గ్రామదేవత నాగాలమ్మ తల్లికి, శ్రీ మహావిష్ణు స్వరూపమైన రావి చెట్టుకి గ్రామ ప్రజల శ్రేయస్సు కొరకు, కుటుంబాల శ్రేయస్సు కొరకు ఉదయం నుంచే ఉపవాసంతో భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం అందరికీ తీర్థప్రసాదాలు అందజేశారు.

## బాలకృష్ణాపురం చెరువు కట్ట తెగేందుకు సిద్ధం

ప్రజా భూమి ప్రతినిధి - ఏర్పేడు

తిరుపతి జిల్లా ఏర్పేడు మండలంలోని ఆమందురు గ్రామ పంచాయతీ బాలకృష్ణపురం చెరువు రైల్వే ట్రాక్ సమీపంలో కట్ట బలహీనంగా ఉంది. పశు





వులు ట్రాక్టర్లు చెరువు కట్టను ఒకే ప్రదేశంలో ఎక్కి దిగుతూ ఉండటం వల్ల చెరువు కట్ట బలహీనంగా మారింది. అధికారులు చెరువు కట్ట పరిశీలించి పటిష్టతకు కృషి చేయాల్సి ఉంది. రానున్న తుఫాన్ నేపథ్యంలో ఖచ్చితంగా చెరువు కట్టను బలపరచకపోతే చెరువు కట్ట తెగటంతో పాటు రైలు రోడ్డుకు ప్రమాదం ఏర్పడే అవకాశం ఉంది అని గ్రామ ప్రజలు అంటున్నారు...

## స్వర్ణముఖి నదిలో ముమ్మర గాలింపు చర్యలు కొనసాగింపు



ప్రజాభూమి ప్రతినిధి - తిరుచానూరు

తిరుచానూరు వేదాంతపురం సమీపంలోని స్వర్ణముఖి నదిలో నిన్న చోటు చేసుకున్న దుర్ఘటనలో సహాయక చర్యలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. ఈ ఘటనలో మృతి చెందిన చిన్నారుల మూడు మృతదేహాలను ఇప్పటికే గుర్తించడం జరిగింది. జిల్లా ఎస్పి సుబ్బరాయుడు ఐపీఎస్, చంద్రగిరి ఎమ్మెల్యే నాని సంఘటనా స్థలంలో స్వయంగా పర్యవేక్షిస్తూ సహాయక చర్యలను పటిష్ఠంగా కొనసాగించేందుకు నిరంతర మార్గదర్శకాలు ఇస్తున్నారు. జిల్లా ఎస్పీ స్వయంగా రక్షణ చర్యలను సమీక్షిస్తూ ప్రతి చిన్న అవకాశం వదలకుండా గాలింపు చర్యలను నిరంతరాయంగా కొనసాగించాలని సూచించారు. ఆయన ఆదేశాల మేరకు పోలీస్ సిబ్బంది, ఎన్డీఆర్ఎఫ్ సిబ్బంది, ఫైర్ సర్వీస్ బృందాలు కలిసి రాత్రి అంతా గాలింపు చర్యలను చేపట్టాయి. డ్రోన్ల సాయంతో నది పరిసర ప్రాంతాలను విస్తృతంగా పరిశీలిస్తూ మిగిలిన బాధితుల అన్వేషణ పనులు వేగంగా సాగుతున్నాయి. జిల్లా ఎస్పీ ఘటన పై తీవ్ర విచారం వ్యక్తం చేస్తూ బాధిత కుటుంబాలకు పూర్తి సహాయాన్ని అందిస్తామని తెలిపారు...

## పశువుల షెడ్డులో గోవులను సందర్శించిన ఆలయ ఛైర్మన్ పద్మనాభ రాజు

నాగలాపురం ప్రజా భూమి ప్రతినిధి:

నాగలాపురం నాగలాపురం మండలం సురుటుపల్లిలో వెలసిన శ్రీ సర్వ మంగళ సమేత స్వామి శ్రీ పల్లి కొండేశ్వర స్వామి దేవస్థానం నందు గల పశువుల షెడ్డులోని గోవులను ఆలయ ఛైర్మన్ పద్మనాభ రాజు ట్రస్ట్ బోర్డు సభ్యులు శ్రీనివాసులు నాయుడుతో కలిసి సందర్శించారు. షెడ్డులోని 53 గోవుల సంరక్షణపై ఆలయ సిబ్బంది ఆరా తీశారు. పశువులకు కావలసిన మేత, తాగునీటి వసతి, నీడ వసతి తదితర అంశాలపై సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. పశువుల పెంపకానికి సంబంధించి ఏవైనా సౌకర్యాలు కల్పించాలన్న తన గుర్తిని తేవాలని ఛైర్మన్ పద్మనాభ రాజు ఆలయ సిబ్బందిని ఆదేశించారు.



## ప్రజా సమస్యలు పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తా

### -పార్టీలకు అతీతంగా ప్రజల నుండి అర్జీలు స్వీకరించిన ఎమ్మెల్యే పులివర్తి నాని

ప్రజా భూమి ప్రతినిధి,తిరుపతి రూరల్

తిరుపతి రూరల్ మండలంలోని రఘునాథ రిసార్ట్స్ లోని చంద్రగిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శనివారం ఎమ్మెల్యే పులివర్తి నాని ప్రజా దర్బార్ నిర్వహించారు. ఆరు మండలాల





నుంచి వచ్చిన ప్రజలు నుండి అర్జీలు స్వీకరించి.....ఎదుర్కొంటున్న సమస్యను విన్న ఎమ్మెల్యే .ప్రజల నుంచి వినతి పత్రాలను స్వీకరిస్తూ ఆయా మండలాలకు సంబంధించిన అధికారులకు అందజేస్తా అని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాని మాట్లాడుతూ ప్రతి సోమవారం జిల్లా కలెక్టర్, తహసిల్దార్ కార్యాలయలలో ప్రజా వేదిక నిర్వహిస్తున్నారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి అర్జీలు స్వీకరించిన వారి సమస్యను విన్న ఎమ్మెల్యే . సాధ్యమైనంత త్వరగా సమస్యలను పరిష్కరిస్తా అని తెలిపిన ఎమ్మెల్యే .ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని అన్ని మండలాల కూటమి పార్టీల నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## నీట మునిగిన వరి పొలాలను సందర్శించిన వ్యవసాయ అధికారులు

నాగలాపురం ప్రజా భూమి ప్రతినిధి : నాగలాపురం



నాగలాపురం మండలం కృష్ణాపురం, వెంబాకం, నాగలాపురం, కొట్టకాడు గ్రామాలలో గత వారం రోజులుగా ఎడతెరపి లేని వర్షాలు కురిసాయి. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలతో నీట ముని గిన వరి పొలాలను సత్యవేడు డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు సుబ్రహ్మణ్యం క్షేత్రస్థాయి పరిశీలన చేశారు. ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన కేంద్రం తిరుపతి శాస్త్రవేత్తలు నీట మునిగిన వరి పంటకు తీసుకోవలసిన జాగ్రత్తలను రైతులకు వివరించారు. తిరుపతి నుండి డా. కే. దేవికి, ప్రధాన శాస్త్రవేత్త (కీటక విభాగం), డా. టి. యం. హేమలత, (సీనియర్ శాస్త్రవేత్త (తెగుళ్ళ విభాగం), డా. టి. భాగవత ప్రియ, శాస్త్రవేత్త (సేద్య విభాగం) వచ్చారు.నీట మునిగిన వరి పంట లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి రైతులకు వివరించారు.పిలకలు పట్టే దశ లో నీరు బయటకు తీసిన వెంటనే ఎకరాకు 20 కిలోల యూరియాతో 20 కిలోల మ్యూరేట్ ఆఫ్ పొటాష్ కలిపి పై పాటుగా వేయడం వలన పంట త్వరగా పుంజుకుంటుందని, నష్టం చాలా వరకు తగ్గుతుందని తెలిపారు. ఈ వాతావరణం లో ఆశించే తెగుళ్ళ నివారణకు లీటరు నీటికి ఒక గ్రాము కర్బేండజిమ్ లేదా రెండు గ్రాముల కార్బెండజింతో మన్కోజెబ్ కలిపి పిచికారి చేయాలన్నారు. డ్రోన్లను ఉపయోగించడం వలన తక్కువ సమయం లో ఎక్కువ విస్తీర్ణం లో పిచికారి చేసే అవకాశం ఉందని రైతులకు వివరించారు.

## విద్యుత్ తీగలతో చెలగాటం వ్యక్తి మృతి

ప్రజాభూమి ప్రతినిధి - తిరుచానూరు



తిరుచానూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని తనపల్లె ప్రాంతంలో విషాదకర ఘటన చోటు చేసుకుంది. స్థానిక ఇండియన్ పెట్రోల్ బంక్ సమీపంలో ఓ వ్యక్తి విద్యుత్ తీగలను పట్టుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. సమాచారం అందుకున్న తిరుచానూరు పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. మృతుడి వద్ద ఎలాంటి గుర్తింపు ఆధారాలు లభించకపోవడంతో సుమారు 42 ఏళ్ల వయసున్న గుర్తు తెలియని వ్యక్తిగా పోలీసులు గుర్తించారు. మృతదేహాన్ని అనంతర పరిశీలన నిమిత్తం తిరుపతి రుయా ఆసుపత్రి మార్చురీకి తరలించారు. మృతుడి వివరాలు ఆత్మహత్యకు గల కారణాలు తెలుసుకునే ప్రయత్నం జరుగుతోందని తిరుచానూరు పోలీసులు తెలిపారు....

# మొంథా తుఫాను కారణంగా పిజిఆర్ఎస్ రద్దు

### -జిల్లా వ్యాప్తంగా సోమవారం నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం రద్దు

### -జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్

ప్రజాభూమి ప్రతినిధి - తిరుపతి కలెక్టరేట్:

మొంథా తుఫాను కారణంగా జిల్లా వ్యాప్తంగా సోమవారం నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం (పిజిఆర్ఎస్) రద్దు పరచడం జరిగిందని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్ ఒక ప్రకటనలో తెలిపారు. అన్ని జిల్లా, డివిజన్, మండల స్థాయి అధికారులు "మొంథా" తుఫాను కారణంగా సహాయకచర్యలలో ఉన్నందువలన ప్రజలెవ్వరికీ ఇబ్బంది కలగకుండా ఉండేందుకు గాను సోమవారం నాటి ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని జిల్లా వ్యాప్తంగా రద్దు చేశామన్నారు. ఈ అంశాన్ని ప్రజలందరూ గమనించి జిల్లా, రెవెన్యు, మండల కేంద్రాలకు వెళ్లరాదని ఆయన ఆ ప్రకటనలో తెలిపారు.

ప్రజాభూమి

తిరుపతి,చిత్తూరు 10

ఆదివారం 26, అక్టోబర్ 2025

# కల్తీ మద్యం వ్యవహారం పై వైసీపీ తప్పుడు ప్రచారాలు

## ఇంకనైనా మానుకోండి లేకపోతే ఖబర్దార్ - ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి

ప్రజా భూమి ప్రతినిధి – శ్రీకాళహస్తి టౌన్

కల్తీ మద్యం వ్యవహారం పై వైసీపీ చేస్తున్న చిల్లర రాజకీయాలను శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డిపత్రికా ప్రకటనలో ఖండించారు. ఆయన మాట్లాడుతూ..రాష్ట్రంలో కల్తీ మద్యం పై ప్రతిపక్షం చేస్తున్న పచ్చి అబద్ధాలు, చిల్లర ఆరోపణలు చూస్తుంటే గత ఐదేళ్లుగా ప్రజల ప్రాణాలతో ఎలా చెలగాటమాడారో వారికి ఎంత మాత్రం పశ్చాత్తాపం లేదని అర్థమవుతుందని దుయ్యబట్టారు. రాష్ట్రంలో కల్తీ మద్యం మాఫియాకు మూల కారణం దానిని వ్యవస్థీకృతం చేసి పెంచి పోషించింది మరెవరో కాదు.. గత వైఎస్సార్సీపీ ప్రభుత్వమే! ఇవాళ నిజాలు బయటపడుతుంటే వారి సోషల్ మీడియా రౌడీ గ్యాంగ్ ద్వారా తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కల్తీ మద్యం వైసీపీ ప్రభుత్వం నుంచి వారసత్వ సంపదగా వచ్చింది. ఓ వైపు గంజాయ్, మరో వైపు కల్తీ మద్యంతో రాష్ట్రాన్ని ఛిన్నాభిన్నం చేశారు. కల్తీ మద్యాన్ని చట్టబద్ధం చేసి మరీ గత పాలకులు నేర సామ్రాజ్యం సృష్టించారన్నారు. వైఎస్సార్సీపీ నాయకులు మద్యం పై చేస్తున్న ప్రతి విమర్శ నిజాలను తారుమారు చేసే ప్రయత్నమే తప్ప మరొకటి కాదన్నారు. గత ఐదేళ్ల పాటు మద్యం అమ్మకాలను ప్రభుత్వ భాగస్వామ్యం కింద ఉంచి నాసిరకం బ్రాండ్లను కల్తీకి దగ్గరగా ఉన్న మద్యాన్ని ప్రజలకు బలవంతంగా అంటగట్టి వేల కోట్లు దోచుకున్నది గత ప్రభుత్వ పెద్దలేనని విమర్శించారు. మద్యం మాఫియాకు వ్యవస్థాగత పునాది వేసిన మీకు నిజాయితీగా పని చేసే కూటమి ప్రభుత్వం పై విమర్శ చేసే అర్హత లేదన్నారు. మీ హాయంలో జంగారెడ్డిగూడెంలో కల్తీ మద్యం వల్ల 27 మందికి పైగా చనిపోతే వాటిని సహజ మరణాలుగా చెప్పించిన దుర్మార్గపు ప్రభుత్వం మీది? ఇవాళ విచారణకు స్పెషల్ టాస్క్ ఫోర్స్ వేస్తే గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నది ఎవరికి? నిజాలు బయటపడతాయనే భయంతో అబద్ధాల ప్రచారం చేస్తున్నది మీరే కదా అని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయూడు రాష్ట్ర చరిత్రలో ఏ ప్రభుత్వం చేయనంత పారదర్శకంగా కల్తీ కేసు బయటపడిన తక్షణమే నిందితులెవరైనా సరే..వారు సొంత పార్టీకి చెందిన వారైనా ఉపేక్షించకుండా పార్టీ నుంచి సస్పెండ్ చేసి కఠిన చర్యలకు ఆదేశించించారు. అదే కదా మా నైతికత! మీరు ఏం చేశారు? మీ ప్రభుత్వ పెద్దలే లిక్కర్ స్కామ్‌లో రూ. వేల కోట్లు దోచుకుంటే కనీసం విచారణ కూడా జరపలేదన్నారు. ఇప్పుడు టీడీపీ నేతలు దొరికితే బురద జల్లి, మీ ఐదేళ్ల పాపాలను కప్పిపుచ్చే ప్రయత్నం చేస్తున్నారన్నారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని అత్యాధునిక సాంకేతికతతో మద్యం నాణ్యతను వినియోగదారులే తెలుసుకునేలా ఏపీ ఎక్సైజ్ సురక్షా యాప్ ను తీసుకొచ్చింది మా ప్రభుత్వమేనన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు స్వయంగా జీరో టాలరెన్స్ విధానం ప్రకటించి సిట్ బృందాలను రంగంలోకి దించారు. ప్రజలకు రక్షణ కల్పించే చర్యలు తీసుకుంటే దాని పై విమర్శలు చేయడమే మీ చిల్లర రాజకీయానికి నిదర్శనం అన్నారు. మద్యం వ్యాపారాన్ని ఏకఛత్రాధిపత్యం కింద ఉంచి ప్రభుత్వ ఆదాయాన్ని దోచుకొని మీ సొంత బ్రాండ్లను బలవంతంగా అమ్మి రాష్ట్ర ఖజానాకు గండి కొట్టింది ఎవరు? వేల కోట్ల నష్టం ప్రభుత్వానికి వస్తే ఆ డబ్బు ఎవరి జేబుల్లోకి పోయింది? ప్రజాధనాన్ని దోచుకున్న చరిత్ర మాకు లేదని ఆ చరిత్ర వైకాపాకే సొంతమన్నారు. మీ ఐదేళ్ల అవినీతి పునాదుల పై కల్తీ మద్యం వ్యాపారం పెరిగిపోయింది. దానిని ఇప్పుడు కూకటివేళ్లతో పెకిలించి వేస్తున్నామన్నారు. కూటమి ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత వైసీపీ 5 ఏళ్లలో అక్రమంగా దోచుకున్న లిక్కర్ ముడుపుల సంగతి బయటపడుతుందని భయంతో జగన్ రెడ్డి జోగి రమేష్ తో కలిసి కూటమీ ప్రభుత్వం కూడా కల్తీ మద్యం తయారు చేసిందని ప్రజలు చర్చించుకునే విధంగా చేయాలని



మాస్టర్ ప్లాన్ వేశారన్నారు. జోగి రమేష్ ప్రధాన అనుచరుడు అద్దేపల్లి.జనార్ధన్ రావుతో కలిసి ములకల చెరువులో కల్తీ మద్యం వ్యాపారం చేస్తూ పెద్దిరెడ్డి కుటుంబ కోవర్ట్ జయచంద్ర రెడ్డితో కలిసి మాస్టర్ ప్లాన్ వేసి కల్తీ మద్యం తయారు చేసీ ఎక్సేంజ్ శాఖ నిర్వహించిన దాడిలో పట్టుబడ్డారన్నారు. కూటమి ప్రభుత్వం జై చంద్రారెడ్డిని వెంటనే పార్టీని సస్పెండ్ చేసింది. జగన్ రెడ్డి డ్రైవర్ సుబ్రహ్మణ్యంను హత్య చేసిన అనంత బాబును పార్టీ నుండి సస్పెండ్ చేయకుండా ఎమ్మెల్సీగా కొనసాగించి హంతకులకు కొమ్ము కాశారు. టిడిపి తప్పు చేసిన జై చంద్రారెడ్డిని పార్టీ నుండి సస్పెండ్ చేసి జైలుకు పంపిందని వైసీపీకి టిడిపికి నక్కకు నాగలోకానికి ఉన్నంత తేడా ఉ ందన్నారు. అద్దేపల్లి.జనార్ధన్ రావు స్వయంగా జోగి రమేష్ కుట్రలను వివరించారు. తొలుత అక్రమ మద్యం తయారు చేసి కూటమి ప్రభుత్వానికి చెడ్డ పేరు తీసుకురావాలని ప్లాన్ చెప్పి దొరికిన తర్వాత పట్టించుకోకపోవడంతో అద్దేపల్లి గుట్టు విప్పారని తెలిపారు. ఇప్పుడు జోగి రమేష్ నేనొక యోగిని అనే విధంగా మీడియా ముందుకు వచ్చి అక్రమ అరెస్టులంటూ సింపతి డ్రామాలను క్రియేట్ చేస్తున్నారు. నాకు మద్యం వ్యాపారం వెన్నతో పెట్టిన విద్య అంటూ చెబుతూనే నేను నిజాయితీ పరున్ని నా పైన పెట్టినవి అక్రమ కేసులు అంటున్నారన్నారు. అడ్డంగా దొరికిపోయాక మీడియా ముందుకు వచ్చి పతివ్రత కబుర్లు చెప్తే ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు. పతివ్రత పరమాన్నం వండితే తెల్లారి దాక చల్లార లేదంట అట్లా ఉంది జోగి రమేష్ మీడియాకు చెప్పే కదలంటూ ఎద్దేవా చేశారు. అధికారంలో ఉన్నప్పుడు చేసిన భౌతిక దాడులు స్వయంగా ఒప్పుకున్న మద్యం వ్యాపారాలు అద్దేపల్లి.జనార్ధన్ రావుతో కుదుర్చుకున్న ఒప్పందాలు అన్ని కుట్ర కోణాలు ప్రజలకు తెలిశాక కూడా ఇంకా పతివ్రత లాగా మీడియా ముందు మాట్లాడితే ప్రజలు తెలుసుకోలేనంత పిచ్చివాళ్లు కాదన్నారు. వైఎస్సార్సీపీ నాయకులకు వారి సోషల్ మీడియా విభాగానికి మేము చెప్పేది ఒక్కటే గత ఐదేళ్లలో మీరు చేసిన అక్రమాలు, దోపిడీ, ప్రజా జీవితాలతో ఆడిన ఆటలు ఒక్కొక్కటిగా బయటపడుతున్నాయన్నారు. ప్రజల దృష్టిని మళ్లించడానికి మీరు చేస్తున్న ఈ చిల్లర ఆరోపణలు, తప్పుడు ప్రచారాలు ఇక పై చెల్లవు. కూటమి ప్రభుత్వం ప్రజారోగ్యానికి పారదర్శక పాలనకు కట్టుబడి పని చేస్తుందన్నారు. మీరు మీ పాత చరిత్రను గుర్తు తెచ్చుకుని పద్ధతి మార్చుకోకపోతేబ్బట్టం తన పని తాను చేసుకుపోతుంది. నోటి దురుసు, అబద్ధాల ప్రచారం మానుకోకపోతే ప్రజలు ప్రజా క్షేత్రంలో దేహశుద్ధి చేస్తారు అని అన్నారు...

# మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవు - ఓజిలి ఎస్సై కుర్ర శ్రీకాంత్

ప్రజా భూమి ప్రతినిధి ఓజిలి:–



మద్యంసేవించివాహనాలునడుపుతున్న వారి వల్లనే ఎక్కువ శాతంరోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయనిమద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని ఓజిలి ఎస్సై కె శ్రీకాంత్ హెచ్చరించారు. ఓజిలి మండలం పోలీస్ స్టేషన్ పరిధిలో మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడిన ఐదు మందికి జరిమానా విధించినట్లు ఓజిలి ఎస్ఐ కె.శ్రీకాంత్ వెల్లడించారు.పట్టుబడిన వారిలో ఒక్కొక్కరికి పదివేల రూపాయలు చొప్పున మొత్తంగా 50వేల రూపాయలను నాయుడుపేట న్యాయస్థానం న్యాయమూర్తి జరిమానా విధించినట్లు ఎస్ఐ తెలియజేశారు. జరిమానా విధించబడిన వారిలో మరలా మద్యం సేవించి వాహనాలు నడిపి పట్టుబడితే జైలు శిక్ష విధించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటో, లారీ , బైకులు, బస్సులు బాధ్యతాయుతంగా వాహనాలు నడుపుతూ ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చాలని సూచించారు. ఖాకీ చొక్కా విధిగా ధరించడంతో పాటు లైసెన్స్ కలిగి ఉండాలని, వాహనానికి ఇన్సూరెన్స్ చేయించుకోవాలని సూచించారు. ముఖ్యంగా పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకొని ప్రమాదాలకు కారణం కావద్దని ఆయన డ్రైవర్లకు సూచించారు. డ్రైవర్లు ప్రయాణికులతో సత్ప్రవర్తనతో మెలుగాలని, ప్రమాదాల నివారణకు సహకరిస్తూ ప్రమాదరహిత ఓజిలి మండలం గా తీర్చిదిద్దాలని ఆయన కోరారు. ట్రాఫిక్ నిబంధనల పట్ల అవగాహన కలిగి ఉండాలని, రోడ్ల మీద ఎక్కడ పడితే అక్కడ వాహనాలు నిలపవద్దని సూచించారు. వాహన దారులు మద్యం సేవించి వాహనాలు నడిపి ప్రమాదాల బారిన పడకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించిన ఎస్ఐ.ఓజిలి మండల పరిధిలో మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటామని వాహనాలకు సంబంధించిన అన్ని ధ్రువీకరణ పత్రాలు ఉండాలని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, ఫోర్ వీల్ వాహనదారులు సీటు బెల్టు తప్పనిసరిగా పెట్టుకోవాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

# ఎంప్లాయ్మెంట్ ఎక్స్చేంజ్ సిడాప్ ఆధ్వర్యంలో మెగా జాబు మేళ

## -ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి

ప్రజాభూమి ప్రతినిధి – శ్రీకాళహస్తి టౌన్

తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి నియోజకవర్గం ఆదేశాల మేరకు విక్రమ్ డిగ్రీ కళాశాల శ్రీకాళహస్తి నందు జాబ్ మేళా నిర్వహించడం జరిగినది. ముఖ్య అతిధులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి, జాబ్ మేళాను ఉద్దేశించి మాట్లాడుతూ.. మన ముఖ్యమంత్రి 20 లక్షలు ఉద్యోగాలలో భాగంగా జాబ్ మేళా నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని తెలియజేశారు. ఈ జాబ్ మేళాలో సెలెక్ట్ అయిన వారికి 13000/– నుంచి 20000/– వరకు కనీస వేతన సదుపాయం కలదు అని తెలియజేశారు. ఉద్యోగంలో సెలెక్ట్ కాని వారికి త్వరలో నైపుణ్యాభివృద్ధి సంస్థ ద్వారా శ్రీకాళహస్తి నియోజకవర్గంలో ఎస్.వి.ఏ గవర్నమెంట్ డిగ్రీ కళాశాల, స్కిల్ హబ్ ఏర్పాటు చేశామని అందులో ఉచిత శిక్షణ ఇచ్చి ఉపాధి అవకాశాలు కల్పించడం నిరంతరం జరుగుతున్నది. ఈ సందర్భంగా బొజ్జల సుధీర్ రెడ్డి, స్థానిక శాసనసభ్యులు మాట్లాడుతూ.. జాబ్ మేళాకు హాజరైన యువతీ యువకులును ఉద్దేశించి ఈ జాబ్ మేళాకు 15 కంపెనీలు హాజరవుతున్నాయని కావున మీకు







నచ్చిన కంపెనీలో ఇంటర్వ్యూకి హాజరై ఉపాధి అవకాశాలు అందిపుచ్చుకోవాలని తెలియజేశారు. శ్రీకాళహస్తిలో స్కిట్ కళాశాల నందు రాబోయే సంవత్సరం లోపల స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ని ప్రారంభిస్తామని తెలియజేశారు. శ్రీకాళహస్తి నియోజకవర్గంలో ప్రతి 90 రోజులకు ఒకసారి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ ద్వారా నిరుద్యోగ యువత కోసం ఒక జాబ్ మేళా నిర్వహించడం జరుగుతుంది తెలియజేశారు. జనవరి–2026 తేదీన శ్రీకాళహస్తి నియోజకవర్గంలో శ్రీకాళహస్తి పరిసర ప్రాంతాలలో ఉన్న కంపెనీలతో మెగా జాబ్ మేళా నిర్వహించబడుతుందని ఎమ్మెల్యే తెలియజేశారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా డాక్టర్. జి చంద్రశేఖర్, డైరెక్టర్, విక్రమ్ గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ వారు మాట్లాడుతూ..చదువుకొని ఖాళీగా ఉన్నటువంటి వారికి అలాగే ఫైనల్ ఇయర్ చదువుతున్నటువంటి వారికి ఇలాంటి జాబ్ మేళా జరగడం వల్ల ఉద్యోగ అవకాశాలు పొంది ఆర్థికంగా సాంఘికంగా వారి కుటుంబానికి అండగా ఉంటూ వారు ఎదుగుదలకి చాలా మంచిగా దోహదపడతారని తెలియజేశారు. జాబ్ మేళాకు హాజరైన యువతీ యువకులకు ఆల్ ది బెస్ట్ తెలియజేశారు. ఆర్.లోకనాథం, డిఎస్డివో, అప్సుడీసీ మాట్లాడుతూ..జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగం కల్పించే దిశగా జాబ్ మేళా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం సాయంత్రం ఐదు గంటల వరకు జరుగుతుందని ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ మెగా జాబ్ మేళాకి 15 బహుళ జాతీయ కంపెనీలు మెగా జాబ్ మేళాకు హాజరు అవ్వగా 312 మంది హాజరవుగా, 163 మంది వివిధ కంపెనీలకు ఉద్యోగ అర్హత పొందడం జరిగినది అలాగే 37 మంది ఇంటర్వ్యూకు షార్ట్ లిస్ట్ అవడం జరిగినది. ఈ కార్యక్రమంలో వి.పట్టాభి, ప్రిన్సిపాల్, విక్రమ్ డిగ్రీ కళాశాల, శ్రీకాళహస్తి, ఆర్.లోకనాథం,జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి, తిరుపతి జిల్లా, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చెంచయ్య నాయుడు, స్థానిక టిడిపి ప్రజా ప్రతినిధులు, నాయకులు. విక్రమ్ డిగ్రీ కళాశాల సిబ్బంది.ఏపీ ఎస్ ఎస్.డి.సి తిరుపతి జిల్లా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు...

# ఘనంగా నాగుల చవితి వేడుకలు

## -పెద్ద ఎత్తున పాల్గొన్న భక్తులు

ప్రజాభూమిప్రతినిధి – గుడూరు



తిరుపతి జిల్లా గూడూరు పట్టణంలో నాగుల చవితి పర్వదినం శనివారం ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచే భక్తులు నాగదేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించి పాలు, పూజా సామగ్రి సమర్పించారు. ఆలయాలు నాగపట్టీలు భక్తులతో నిండిపోయాయి. ముఖ్యంగా గూడూరు మండలంలోని నేట్టూరు శ్రీకామాక్షి సమేత చంద్రమౌళీశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. భక్తులు కుటుంబ సమేతంగా హాజరై నాగదేవతల కటాక్షం కోసం ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ పరిసరాల్లో భక్తి నినాదాలతో గూడూరు పట్టణం మారుమోగింది. సాంప్రదాయంగా పాలు పోసి నాగదేవతలకు పూజలు చేసిన భక్తుల ఉత్సాహం విశేషంగా కనిపించింది...

# డిజిటల్ ఇండియా కార్పొరేషన్ ద్వార ఉద్యోగ్ ఆధార్ రిజిస్ట్రేషన్

ప్రజాభూమి ప్రతినిధి – ఏర్పేడు




తిరుపతి జిల్లా ఏర్పేడు మండలంలోని ఉద్యోగ్ ఆధార్ రిజిస్ట్రేషన్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ మీటింగ్ కి 65 మంది సభ్యులు ఈ మీటింగ్ కి హాజరు అయ్యారు. 50 మందికి ఉద్యోగా ఆధార్ రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్స్ తీసుకుని అప్డేట్ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఐపోస్, జయత, హరికృష్ణ, అనిల్, ఏపీఎం, సీసీలు హాజరు అయ్యారు...

# కోలా దంపతులకు సన్మానం చేసిన కోలా అభిమానులు

ప్రజాభూమి ప్రతినిధి – శ్రీకాళహస్తి టౌన్





తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి వాయు లింగేశ్వర స్వామి ధర్మకర్తల మండలి సభ్యురాలుగా ప్రమాణం చేసిన భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా ఆనంద్ సతీమణి కోలా విశాలాక్షి దంపతులకు శ్రీకాళహస్తి పట్టణంలోని హోటల్ నందు శ్రీకాళహస్తి బిజెపి యువ నాయకులు మరియు అభిమానులచే ఘన సన్మానం చేసి జ్ఞాపికను అందజేసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు, బిజెపి యువ నాయకులు, మహిళా మోర్చ సభ్యులు, చందు, రవి, తులసి, చోట కుమార్, అయ్యప్ప, అభిమానులు తదితరులు పాల్గొన్నారు...

# వేదాంతపురం స్వర్ణముఖి నదిలో గల్లంతైన నలుగురు విద్యార్థులు మృతి ..!

ప్రజా భూమి ప్రతినిధి, చంద్రగిరి:




చంద్రగిరి నియోజకవర్గ పరిధిలోని వేదాంతపురం దగ్గర స్వర్ణముఖి నదిలో గల్లంతయిన నలుగురు విద్యార్థులు మృతి. సాయంత్రం లభించిన బాలు మృతదేహం. శనివారంలభ్యమైన ప్రకాష్ , తేజు, మునిచంద్రల మృతదేహాలు. శోకసంద్రంలో వేదాంతపురం పంచాయతీ, అగ్రహారం గ్రామస్తులు. వేదాంతపురం పంచాయతీకి నిశ్శబ్దం ఆవరించింది.ప్రతి ఇల్లు కన్నీరుతో నిండిపోయింది. స్వర్ణముఖి నది ఒడ్డున వినిపించేది ఇప్పుడు రోదనలే.శుక్రవారం వరకు నవ్వుకుంటూ,



ఆటలాడుతూ, కలలు కంటున్న ఆ నలుగురు విద్యార్థులు,ఇవాళ మృతదేహాలుగా ఇంటి ముందుకొచ్చారని ఎవరు ఊహించారు? మొదట లభించిన బాలు. వెలుగు లేని కళ్లతో నిశ్శబ్దంగా పడుకున్నాడు. శనివారం లభ్యమైన ప్రకాష్ , కన్నుల్లో ఎన్నో స్వప్నాలు, జీవితంలో ఎన్నో ఆశలు, కానీ నది ఆ ప్రవాహం ఆ కలల్ని కూడా తీసుకెళ్లిపోయింది. ఇంకా చదువు పూర్తవ్వాల్సి ఉంది. ఇంకా బ్రతుకు మొదలవ్వాల్సి ఉంది.అయినా నీటిలో మునిగిపోయిన ఆ ఒక క్షణం.అతని భవిష్యత్తంతా చీకటిలో మిగిల్చింది.

మునిచంద్రా : ఇంట్లో ఎదురు చూసే తల్లిదండ్రుల కళ్లలోఇంకా నువ్వు పాఠశాల నుంచి వస్తావనే నమ్మకం ఉంది .కానీ తిరిగి వచ్చినది.

పేట్టికే : ఒక గ్రామం –ఒక పంచాయతీ. ఒక ప్రాంతం. ఇలా శోకసంద్రంలో మునిగిపోవడం ఎంత బాధాకరం : కానీ ఆ నది కృప చూపలేదు. మన ఊరు, మన నదులు, మన ప్రవాహాలు మనకే తెలిసినా. జీవితం ఒక్కసారి తప్పిపోతే తిరిగి రాదు.ఈ ఘటన అందరికీ గుండె పగిలేలా చేసింది. తల్లిదండ్రుల కన్నీళ్ళకు మాటలు సరిపోవు. అగ్రహారం గ్రామం నేడు అంతా ఒకే గుండెతో ఏడుస్తోంది. ఆ అమాయక ప్రాణాలకు ఆత్మకు శాంతి కలగాలనికోరుకుంటున్న గ్రామస్తులు.

# పాఠశాలలను ఆకస్మిక తనిఖీ చేసిన ఎంఈఓ రవి

ప్రజాభూమి ప్రతినిధి – తిరుపతి కలెక్టరేట్:



సత్యవేడు మండలంలో సీతారాంపేట, చెన్నేరి ప్రాథమిక పాఠశాలలను మండల విద్యాశాఖ అధికారి రవి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగ ఎంఈఓ రవి మొదటగా చెన్నేరి ప్రాథమిక పాఠశాలను సందర్శించారు. పాఠశాల ఆవరణంలో కొత్తగా నిర్మిస్తున్న నూతన తరగతి భవనాన్ని పర్యవేక్షించారు. ఈ సందర్భంగ విద్యాశాఖ అధికారి రవి, కాంట్రాక్ట్ ధరనితో మాట్లాడి పని జాప్యం చేయొద్దు అన్నారు. విద్యార్థులతో మాట్లాడి సీతారాంపేట ప్రాథమిక పాఠశాలకు చేరుకున్నారు. ఈ పాఠశాలలో విద్యార్థులలో ఆంగ్ల భాష నైపుణ్యాన్ని పరిశీలించారు. పాఠశాలలో మధ్యాహన బోజనాలను పరిశీలించడం జరిగినది. పాఠశాలలో నిర్మిస్తున్న తరగతి భవనాన్ని పరిశీలించి త్వరితగతిని పూర్తి చేయాలని సూచించారు.

# ఎమ్మెల్సీ సిపాయి సుబ్రహ్మణ్యంను కలిసిన టౌన్ యూత్ ప్రెసిడెంట్

ప్రజాభూమి ప్రతినిధి – శ్రీకాళహస్తి టౌన్



రష్ హాస్పిటల్ అధినేత ఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి సుబ్రమణ్యంని వైయస్ఆర్సీపీ టౌన్ యూత్ ప్రెసిడెంట్ మల్లెంబాకం మునికృష్ణారెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి దుశ్శాలవతో సత్కరించి ఆయన ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి సుబ్రమణ్యం మాట్లాడుతూ.. యువకులంతా ఉత్సాహంతో నియోజకవర్గంలో వైఎస్ఆర్సిపి పార్టీ నిర్వహించే మెడికల్ కళాశాలలను కూటమి ప్రభుత్వం పి.పి.పి విధానంతో ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాలు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న మెడికల్ కళాశాల ప్రైవేటీకరం ద్వారా పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు అన్యాయం జరుగుతుందన్నారు. ఈ.పి.పి.పి విధానాన్ని రద్దు పరచాలని పేర్కొన్నారు ప్రజా ఉద్యమంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలన్నారు అలాగే వైఎస్ఆర్సిపి పార్టీ నియోజవర్గంలోని అత్యధిక ఓటు బ్యాంకు కలిగిన వన్నె కుల క్షత్రియులను గుర్తించి నామినేట్ పదవులను ఇచ్చిందన్నారు. ఈ కూటమి ప్రభుత్వం వన్నె కుల క్షత్రియులను వాడుకొని నామినేట్ పదవులు ఇవ్వకుండా మోసం చేసిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గపు వైఎస్ఆర్సిపి న్యాయ సలహాదారుడు సున్నపు.లక్ష్మీపతి రెడ్డి, మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మధు రెడ్డి, సుధాకర్ రెడ్డి, సురేష్ రెడ్డి, జగదీశ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు...

# కోటి సంతకాల సేకరణ - ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి





ప్రజాభూమి ప్రతినిధి – నెల్లూరు టౌన్

నెల్లూరు వి.ఆర్.సి సెంటర్ లో ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షులు యస్ధాని ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు నగర నియోజకవర్గ ఇన్చార్జ్ ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, నెల్లూరు నగర నియోజకవర్గ పరిశీలకులు చిల్లకూరు సుధీర్ రెడ్డి, హాజరై కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు నిరసనగా గవర్నర్ అందించబోయే పత్రుల మీద పలువురు సంతకాలు చేసి తమ నిరసన తెలియజేశారు. పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ..ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను ప్రజలు నిరసిస్తున్నప్పటికీ కూటమి ప్రభుత్వం ఏమాత్రం లెక్క చేయకుండా ఏకపక్షంగా ముందుకు పోవడం దుర్మార్గం అన్నారు. చంద్రబాబు నాయుడు మెడికల్ కళాశాలలను తన పార్టీకి చెందిన ఎమ్మెల్యేలు, మంత్రులకు ఎకరా 100 రూపాయలకు చొప్పున అప్పనంగా కట్టబెడుతూ ప్రభుత్వ సొమ్మును దోచిపెడుతున్నారని మండిపడ్డారు. మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను అడ్డుకునే దిశగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎన్నో రకాలుగా పోరాడుతుందన్నారు. మెడికల్ కళాశాలల ప్రైవేటుకరణను అడ్డుకునే దిశగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి, ప్రజా ఉద్యమం చేపట్టేందుకు నిర్ణయించారని తెలిపారు. అందులో భాగంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని చేపట్టి కోటి మంది సంతకాలు చేసిన పత్రులను గవర్నర్ కి అందించి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని ఉపసంహరించుకునేలా పోరాటం సాగించనున్నమని తెలిపారు. నెల్లూరు నగర నియోజకవర్గంలో ఈ కార్యక్రమాన్ని ప్రతి డివిజన్ లతో పాటు నగరంలోని ప్రధాన కూడళ్ళు విఆర్సి, గాంధీ బొమ్మ, ఆత్మకూరు బస్టాండ్ ప్రాంతాలలో కూడా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ ఉద్యమంలో ప్రజలు ప్రతి ఒక్కరిని ఏకం చేసి మెడికల్ కళాశాలలు ప్రైవేటీకరణ చేయడం వల్ల జరిగే నష్టాలను వివరించి ప్రజల చేత సంతకాలు చేయించడం జరుగుతుందన్నారు. నెల్లూరు విఆర్సి సెంటర్ లో యువజన విభాగం నాయకులు యస్ధాని ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రజల కూడా స్వచ్ఛందంగా ముందుకొచ్చి కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో భాగస్వాములు అవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. మెడికల్ కళాశాలలు ప్రైవేటీకరిస్తే దాని వల్ల ప్రజలకు ఎలాంటి నష్టం చేకూరుతుందన్న విషయాన్ని ప్రజలు అర్థం చేసుకుంటున్నారని అన్నారు. రాబోయే 20 రోజులు పాటు ఈ కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని వైఎస్ఆర్సిపి విజయవంతంగా నిర్వహించనుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి రాష్ట్ర కార్యదర్శి పెర్నాటి.కోటేశ్వర రెడ్డి, కార్పొరేటర్లు మరియు జిల్లా ప్రధాన కార్యదర్శి వేలూరు. ఉమా మహేష్, జిల్లా ఉపాధ్యక్షులు మజ్జిగ.జయ కృష్ణారెడ్డి, కరీముల్లా, నీలి రాఘవ రావు, మైనార్టీ భాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు హంజా హుస్సేని జిల్లా యాక్టివిటీ కార్యదర్శి జహీద్, 11 డివిజన్ ఇన్ చార్జ్ మహేష్ యాదవ్, వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు...

# తెలుగుదేశం పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి





ప్రజాభూమి ప్రతినిధి – ఏర్పేడు

తిరుపతి జిల్లా ఏర్పేడు మండల కేంద్రమైలో నూతన తెలుగుదేశం పార్టీ కార్యాలయాన్ని శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..మండల స్థాయి లోని సమస్యలను ఈ కార్యాలయంలోనే పార్టీ అధ్యక్షుడు పేరం. నాగరాజు నాయుడు సమక్షంలో చర్చించి సంబంధిత శాఖ అధికారులతో కలిసి పరిష్కరించుకోవాలన్నారు. మండల స్థాయిలో కార్యాలయం ప్రారంభించడం అభినందనీయమని మండల పార్టీ అధ్యక్షుడు పేరం.నాగరాజు అభినందించారు. తాను నియోజకవర్గ అభివృద్ధి పై దశలవారీగా దృష్టి పెట్టానని స్కిట్ కళాశాలను తిరిగి ప్రారంభించడానికి డ్రైనేజిల్లో సిల్ట్ తొలగింపుకు స్వర్ణముఖి నది ప్రక్షాళనకు రోడ్ల నిర్మాణానికి డ్రైనేజీ నిర్వహణకు అధిక ప్రాధాన్యత ఇచ్చానని తెలిపారు. ఈ కొత్త పార్టీ కార్యాలయానికి నెలలో ఒక రోజు కచ్చితంగా వస్తానని నాయకులు, కార్యకర్తల సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు. వచ్చే జనవరి నుంచి టిడిపి బూత్ కమిటీలతో వారి నివాసాలకు వెళ్లి యోగక్షేమాలు తెలుసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమానికి ఏర్పేడు నుండే శ్రీకారం చుడతామన్నారు. రైతులకు యూరియా కొరత విషయాన్ని పార్టీ అధిష్టానం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. నాయకులు సూచించే పనులు చేయని అధికారులను బదిలీ చేయిస్తామన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి కుల మతాల అతీతంగా ఇంటి స్థలాలు ఇప్పిస్తామని హామీ ఇచ్చారు. మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు నందమూరి తారకరామారావు, దివంగత మంత్రి బొజ్జల గోపాలకృష్ణా రెడ్డి విగ్రహాలు ఏర్పాటు చేస్తామన్నారు. ఈ విగ్రహాలను టిడిపి సీనియర్ నాయకులు నైనార్ పున్నారావు సౌజన్యంతో ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు రెడ్డివారి గురవారెడ్డి, నైనారు పున్నారావు, శివ శంకర్ రెడ్డి, ధనుంజయ నాయుడు, మోహన్ నాయుడు, చెంచయ్య నాయుడు, చలికం.పాపిరెడ్డి, సింగిల్ విండో అధ్యక్షులు మోహన్ రెడ్డి, డైరెక్టర్ కృష్ణవేణి, మండల తెలుగు యువత అధ్యక్షుడు హేమాక్షి, రాచ్చేటి.సుబ్రహ్మణ్యం, కిరణ్ కుమార్, నారాయణ, మునస్వామి నాయుడు, పలువురు మాజీ ఎంపిటీసీలు, సర్పంచ్ గురునాథం, చిన్నా రెడ్డి, తదితరులు పాల్గొన్నారు...

# ఎర్పేడులో టిడిపి కార్యాలయానికి శ్రీకారం

- పార్టీ బలపాటానికి కేంద్రంగా నిలవాలి - ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి
- ప్రతి నెలలో ఒక రోజు పార్టీ కార్యకర్తల సమస్యల పరిష్కారానికి హామీ





ప్రజాభూమి ప్రతినిధి – ఏర్పేడు :

ఎర్పేడు మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన తెలుగుదేశం పార్టీ కార్యాలయాన్ని శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలస్థాయి సమస్యలను స్థానిక టిడిపి నాయకులతో కలిసి చర్చించి, సంబంధిత శాఖ అధికారులతో సమన్వయం చేసుకుంటూ పరిష్కరించడానికి ఈ కార్యాలయం వేదికగా ఉపయోగపడుతుందని తెలిపారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి మాట్లాడారు మండల స్థాయిలో పార్టీకి శాశ్వత కార్యాలయం ఉండడం చాలా అవసరం. ఇప్పుడు ఏర్పేడు నుండే ఆ కార్యక్రమానికి శ్రీకారం చుడుతున్నాం. నియోజకవర్గ అభివృద్ధిపై దశలవారీగా కృషి చేస్తున్నాను. స్కిట్ కళాశాల పునరుద్ధరణ, డ్రైనేజీల్లో సిల్ట్ తొలగింపు, స్వర్ణముఖి నది ప్రక్షాళన, రోడ్ల నిర్మాణం, డ్రైనేజీ నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నాను అని తెలిపారు ప్రతి నెలలో ఒకరోజు కార్యాలయానికి వచ్చి స్థానిక నాయకులు, కార్యకర్తల సమస్యలు తెలుసుకుంటానని సుధీర్ రెడ్డి చెప్పారు. వచ్చే జనవరి నుంచి బూత్ కమిటీలను సందర్శించి ప్రతి కార్యకర్తను వారి ఇంటి వద్ద కలుసుకుంటానని హామీ ఇచ్చారు. రైతులకు యూరియా కొరత సమస్యను పార్టీ అధిష్టానం దృష్టికి తీసుకెళ్లి త్వరగా పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. నాయకులు సూచించిన అభివృద్ధి పనులు చేయని అధికారులను బదిలీ చేయించేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. కుల, మత భేదాలు లేకుండా అర్హులైన వారందరికీ ఇంటి స్థలాలు ఇప్పించేందుకు కట్టుబడి ఉన్నామని తెలిపారు. ఎన్టీఆర్, బొజ్జల గోపాలకృష్ణా విగ్రహాలు ఏర్పాటు. మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు నందమూరి తారకరామారావు, దివంగత మంత్రి బొజ్జల గోపాలకృష్ణా విగ్రహాలను త్వరలో ఏర్పాటు చేస్తామని, ఈ విగ్రహాలను పార్టీ సీనియర్ నాయకుడు నైనార్ పున్నారావు సౌజన్యంతో నిర్మిస్తామని సుధీర్ రెడ్డి తెలిపారు ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు పేరం నాగరాజు, రెడ్డివారి గురవారెడ్డి, నైనారు పున్నారావు, శివశంకర్ రెడ్డి, ధనుంజయ నాయుడు, మోహన్ నాయుడు, చెంచయ్య నాయుడు, చలికం పాపిరెడ్డి, సింగిల్ విండో అధ్యక్షుడు మోహన్ రెడ్డి, డైరెక్టర్ కృష్ణవేణి, మండల తెలుగు యువత అధ్యక్షుడు హేమాక్షి, రాచ్చేటి సుబ్రహ్మణ్యం, కిరణ్ కుమార్, నారాయణ, మునస్వామి నాయుడు, మాజీ ఎంపిటీసీలు, సర్పంచ్ గురునాథం, చిన్నా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# చంద్రగిరిలోభారతీయ జనతా పార్టీ మండల కార్యవర్గ సమావేశం..!



ప్రజా భూమి ప్రతినిధి, చంద్రగిరి:

చంద్రగిరి బైపాస్ రోడ్డు లోని ఢిల్లీ హోటల్ లో శనివారం మధ్యాహ్నం 3:30 గంటల కు మండల అధ్యక్షులు కాకిమాను మునిరాజ ఆధ్వర్యంలో ఆత్మ నిర్భర్ భారత్ లో భాగంగా చంద్రగిరి మండల కార్యవర్గం సమావేశం నిర్వహించడం జరిగింది, ఈ సమావేశం లో స్వదేశీ ఉత్పత్తులను ప్రోత్సహించాలని, స్వదేశీ ఉత్పత్తులు మరియు వాడకం ద్వారా దేశ ఆర్థిక స్థితి అభివృద్ధి చెందుతుందని మరియు ఇంటింటా స్వదేశీ – ప్రతి ఇంటా స్వదేశీ నినాదం తో డ్వాక్రా మహిళా సంఘాలతోను మరియు వ్యాపారస్థులతోను స్వదేశీ ఉత్పత్తులను ప్రోత్సహించాలని చెప్పడం జరిగినది. ఈ సమావేశానికి ముఖ్య అతిధులుగా పార్టీ మాజీ జిల్లా అధ్యక్షులు సుబ్రహ్మణ్యం యాదవ్ , మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి కడివేటి వెంకటముని ,మునిగంగిరెడ్డి , దొరస్వామి, టి ఏ ప్రసాద్, మురళిరెడ్డి, ప్రశాంతి, పుష్పాలత, పురుషోత్తంరెడ్డి, మోహనరాజులు, శేఖర్, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు. ఈ సమావేశం చివరి భాగంలో అందరితో స్వదేశీ ప్రతిజ్ఞ చేయించడం జరిగినది.

# ప్రతి రైతు యూరియా కార్డులు పొందాలి

**–వాకాడు మండల బిజెపి ఉపాధ్యక్షులు కందుకూరి విశ్వనాథ్**
**–బిజెపి వైస ప్రెసిడెంట్ ఆపరేటివ్ పురుషోత్తం రెడ్డి ఆధ్వర్యంలో రైతులకు యూరియా కార్డులు పంపిణీ**



ప్రజాభూమి ప్రతినిధి – వాకాడు

తిరుపతి జిల్లా వాకాడు మండలం జెమిని కొత్తపాలెం సచివాలయ కార్యాలయంలో శనివారం వాకాడు మండల బిజెపి ఉపాధ్యక్షులు కందుకూరి విశ్వనాథ్ రైతులకు యూరియా కార్డులు పంపిణీ చేశారు. కందుకూరు విశ్వనాథ్ మాట్లాడుతూ..తిరుపతి జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు పాపా రెడ్డి పురుషోత్తం రెడ్డి ఆధ్వర్యంలో రైతులకు యూరియా కార్డులు పంపిణీ చేశామని అన్నారు. రైతులు ప్రయోజనార్థం కొరకు కూటమి ప్రభుత్వం వ్యవసాయ శాఖ ద్వారా పంపిణీ చేస్తున్న కార్డులను ప్రతి రైతులు కార్డులను పొందాలని విజ్ఞప్తి చేసారు. యూరియా వ్యవసాయ శాఖ ద్వారా పొందాలంటే అధికారులు ద్వారా కార్డులు పొందవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో రైతులతో పాటు వ్యవసాయ శాఖ సహాయకులు సురేష్ బాబు, తదితరులు పాల్గొన్నారు...

# స్వర్ణముఖి నదిలో నలుగురు యువకుల మృతి చెందడం బాధాకరం -ఐరాల లోకేష్ రెడ్డి



ప్రజాభూమి ప్రతినిధి – తిరుపతి రూరల్

తిరుపతి రూరల్ వేదాంతపురం వద్ద ఉన్న స్వర్ణ ముఖి నదిలో ఈతకని వెళ్ళిన నలుగురు యువకులు మృతి చెందడం పట్ల చంద్రగిరి కాంగ్రెస్ ఇన్చార్జ్ ఐరాల లోకేష్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి విచారం వ్యక్తం చేశారు. వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. మృతి చెందిన వారి కుటుంబాలు దిగువ మధ్య తరగతి వారు కావడం వారి కుటుంబాల్లో ఊహించని దుర్ఘటన జరగడం వారికి తీరని లోటని ఆయన అన్నారు. చనిపోయిన యువకుల కుటుంబాలకు ప్రభుత్వం స్పందించి వెంటనే ఒక్కొక్కరికి 10 లక్షల రూపాయలు ఆర్థిక సహాయం,వారి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని ఆదుకోవాలని ఐరాల లోకేష్ రెడ్డి కోరారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు...

# మెంథా తుఫాను దృష్ట్యా మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**- దొరవారిసత్రం ఎస్సై అజయ్ కుమార్**



ప్రజాభూమిప్రతినిధి(సురేష్) – దొరవారిసత్రం

దొరవారిసత్రం మండలంలోని ప్రజలు కొద్ది రోజుల నుండి కురుస్తున్న భారీ వర్షాల కారణంగా, ముఖ్యంగా ముంచుకొస్తున్న మెంథా తుఫాను దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై అజయ్ కుమార్ కోరారు. మండల పరిధిలోని కాళాంగి నది పరిసర గ్రామ ప్రజలు చేపల వేటకు, సరదాగా ఈత కొట్టడానికి ఎట్టి పరిస్థితుల్లో వెళ్లకుండా జాగ్రత్తగా ఉండాలని ఆయన ఉద్ఘాటించారు. ఇదివరకే తాసిల్దార్ శైలాకుమారి గ్రామాలలో రెవెన్యూ సిబ్బంది ద్వారా దండోరా వేయించడం జరిగిందని అంతేకాకుండా సోషల్ మీడియా ద్వారా మీడియా సముఖంగా కూడా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మండల అధికారులు తెలియజేస్తూ ఉన్నామని ఆయన తెలిపారు. పూలతోట సమీపంలో ఉన్న కన్నా కాలువ దగ్గర కూడా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని,అంతేకాకుండా తీర ప్రాంత గ్రామాలైన మీజూరు, ఏలికాడు, కారికాడు ప్రాంతాలలో తుఫాను దృష్ట్యా అధికారులు సూచనలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన తెలియజేశారు. మండల పరిధిలో ప్రతి గ్రామంలో చిన్నపిల్లలను, బడి ఈడు పిల్లలను నీటి గుంటల దగ్గరికి వెళ్ళనివ్వకుండా తల్లిదండ్రులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన ఈ సందర్భంగా సూచించారు. భారీ వర్షాల కారణంగా ప్రతి గ్రామంలో చెరువులు నీటి గుంటలు నిండుగా నీటితో ఉన్నాయి ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకొని అప్రమత్తంగా ఉండాలని కోరారు. మెంథా తుఫాను దృష్ట్యా భారీ వర్షాలు కురిసే సమయంలో అత్యవసరమైతే తప్ప ఇళ్లను వదిలి బయటకు రావద్దని అన్నారు. ఎప్పటికప్పుడు రెవెన్యూ, పోలీస్ అధికారులు సూచనలు పాటిస్తూ ప్రజలు ధైర్యంగా తుఫాను ఎదుర్కొందామని మండల అధికారులు ఎల్లప్పుడూ మీకు అండగా ఉంటారని ఆయన ఈ సందర్భంగా ప్రజలకు మీడియా ద్వారా ధైర్యం చెప్పారు.

# నాగలాపురం బీసీ కాలనీలో ఒంటరి మహిళ హత్య...?

**బంగారు నగల కోసం ఆశపడి హత్య చేసి ఉంటారని అనుమానం**



నాగలాపురం ప్రజా భూమి ప్రతినిధి: నాగలాపురం

నాగలాపురం మేజర్ పంచాయతీ పరిధిలోని బీసీ కాలనీలో శనివారం వేకువజామున ఒంటరి మహిళ ముని లక్ష్మి (55) మరణించింది. పోలీసులు తొలుత ముని లక్ష్మి మరణాన్ని అనుమానాస్పద మృతిగా భావించారు. పుత్తూరు డిఎస్పి రవికుమార్, సిఐ రవీంద్ర సంఘటన స్థలానికి చేరుకుని మృతి పై ఆరా తీశారు. మృతురాలు ఇంటిలో మంచంపై , ఇల్లంతా మిరపపొడి చల్లి ఉండడం, మృతురాలు గొంతుపై కమిలిన గాయం ఉండడంతో పోలీసులకు అనుమానం కలిగింది. తీరా విచారించగా మృతురాలు ఓ బంగారు చైను, ఉంగరం ధరించి ఉన్నట్లు తేలింది. శుక్రవారం రాత్రి ఓ మహిళ మరో పురుషుడు ఆ ఇంటికి వచ్చినట్లు స్థానికులు పోలీసులకు తెలిపారు. వచ్చినవారు మృతురాలకు బంధువులై ఉంటారని స్థానికులు పట్టించుకోలేదు. ఉదయం తలుపులు తెరిచి ఉండడం పై అనుమానాలు రావడంతో స్థానికులు పోలీసులకు సమాచారం అనంతరం పుత్తూరు డిఎస్పి, పుత్తూరు రూరల్ సీఐ, తిరుపతి నుండి క్లూస్ టీం, డాగ్ స్క్వాడ్ వచ్చి తనిఖీలు నిర్వహించారు. మృతురాలు వద్ద ఉన్న బంగారు చైను, ఉంగరం కనిపించకపోవడంతో వచ్చిన వ్యక్తులు నగలకు ఆశపడి హత్య చేశారా అన్న అనుమానాలు పోలీసులకు కలుగుతుంది. పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. మృతురాలు ముని లక్ష్మి శవాన్ని సత్తి వేడు ప్రభుత్వ ఆసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించినట్లు ఎస్ఐ సునీల్ తెలిపారు.

## అక్టోబర్ 28 రాజమహేంద్రవరం మోడల్ కెరీర్ సెంటర్లో జాబ్ మేళా
## -నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు
## -జిల్లా ఉపాధి అధికారి హరీష్ చంద్ర ప్రసాద్

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం




తూర్పు గోదావరి జిల్లా ఉపాధి కార్యాలయం ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు రాజమండ్రి అర్బన్ నియోజకవర్గంలోని మోడల్ కెరీర్ సెంటర్ ప్రాంగణంలో అక్టోబర్ 28 వ తేదీ (మంగళవారం) ఉదయం 10 గంటలకు జాబ్ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి అధికారి కె. హరీష్ చంద్ర ప్రసాద్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేళాలో మెడప్లస్ వేర్‌హౌస్, నవతా, పేటియం సంస్థలలోని పలు ఖాళీలకు ఇంటర్వ్యూలు నిర్వహించ బడనున్నాయని తెలిపారు. 10వ తరగతి నుండి డిగ్రీ పూర్తిచేసిన, అనుభవం ఉన్న లేదా ఆశక్తి గల 19 నుండి 35 సంవత్సరాల వయస్సు గల అభ్యర్థులు ఈ ఉద్యోగాలకు అర్హులని వివరించారు. ఎంపికైన వారికి తక్షణమే ఉద్యోగ అవకాశాలు కల్పిస్తా మని చెప్పారు. ఆసక్తి గల అభ్యర్థులు ముందుగా https://tinyurl.com/jf1may 25 లింక్ ద్వారా తమ పూర్తి వివరాలతో రిజిస్టర్ అయి, రెజ్యూమే, ఆధార్, సంబంధిత సర్టిఫికెట్ల జిరాక్స్ కాపీలతో సిద్ధంగా మేళాకు హాజరుకావాలని సూచించారు. మరిన్ని వివరాలకు 9533221189 నంబర్‌ను సంప్రదించవచ్చని జిల్లా ఉపాధి అధికారి హరీష్ చంద్ర ప్రసాద్ తెలిపారు.

## దేశ రక్షణలో స్కౌట్ పాత్ర కీలకం
### లీడర్ ట్రైనీ (స్కౌట్ అండ్ కబ్స్) డాక్టర్ బి.వి.ప్రసాదరావు.

ప్రజభూమి కొత్తపేట ప్రతినిధి.



రావులపాలెం - దేశ రక్షణలో భారత్ స్కౌట్ అండ్ గైడ్స్ పాత్ర కీలకమని లీడర్ ట్రైనీ (స్కౌట్ అండ్ కబ్స్) డాక్టర్ బి.వి.ప్రసాదరావు పేర్కొన్నారు. రావులపాలెం బాలుర ఉన్నత



పాఠశాలలో తూర్పుగోదావరి, కాకినాడ, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జిల్లాల పరిధిలోని స్కౌట్ మాస్టర్స్ ట్రైనింగ్ సెంటర్‌లో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రసాదరావు మాట్లాడుతూ బేడెన్‌పాల్ స్థాపించిన స్కౌట్ అండ్ గైడ్స్ వ్యవస్థ రెండవ ప్రపంచ యుద్ధంలో కీలకపాత్ర పోషించిందన్నారు. స్కౌట్ అండ్ గైడ్స్‌ను పాఠశాలల్లో అమలు చేయడం వలన విద్యార్థుల్లో దేశ భక్తి, క్రమశిక్షణ అలవడుతుందన్నారు. ప్రస్తుత సమాజంలో స్కౌట్ అండ్ గైడ్స్‌ను పాఠశాలల్లో అమలు చేయడం ఎంతో అవసరమన్నారు. ఒకప్పుడు తూర్పుగోదావరి జిల్లా రాష్ట్రంలోనే మొదటి స్థానంలో ఉండేదని, తిరిగి ఇప్పుడు పూర్వ వైభవం వస్తుందన్నారు. స్కౌట్ అండ్ గైడ్స్‌ను పీఎంశ్రీ పాఠశాలల్లో పకడ్బందీగా అమలు చేస్తున్న జిల్లా విద్యాశాఖాధికారి డాక్టర్ షేక్ సలీం బాషా, ఏపీసీ జి.మమ్మీ, క్యాంప్ కోఆర్డినేటర్ పి.రాంబాబులను ఆయన అభినందించారు. స్కౌట్ మాస్టర్స్‌నుద్దేశించి ది భారత్ స్కౌట్ అండ్ గైడ్స్ జిల్లా కార్యదర్శి పి.రాంబాబు, లీడర్ ఆఫ్ ది క్యాంప్స్ బి.శివనాగిరెడ్డి, డీఎల్ నారాయణ, డిస్ట్రిక్ట్ ఆర్గనైజింగ్ కమిషనర్ జేఎన్ఎస్ గోపాలకృష్ణ, తూర్పుగోదావరి జిల్లా సెక్రటరీ రాజ్‌కుమార్, స్కౌట్ డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ కట్టా కృష్ణప్రసాద్ తదితరులు మాట్లాడారు. టెంట్లు వేయడం, తాళ్లతో ముడులు వేయడంపై శిక్షణ ఇవ్వడంతో పాటుగా స్కౌట్ ఫోక్ సాంగ్స్‌ను నేర్పించారు. ఈ సందర్భంగా లీడర్ ట్రైనీ డాక్టర్ బీఎన్ ప్రసాదరావును స్కౌట్ మాస్టర్స్ దుశ్శాలువాతో ఘనంగా సత్కరించారు. స్కౌట్ మాస్టర్స్ ట్రైనింగ్ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ అడల్ట్ రీసోర్స్ పర్సన్ వీఎన్‌కే గుప్తా, క్యాంప్ స్టాఫ్ ఎస్ఆర్‌వీ బ్రహ్మేశ్వరరావు, జి.సుబ్బరాజు, వై.నాగేశ్వరరావు, షేక్ అజారుద్దీన్, ప్రసాదరావు, బీహెచ్‌వీ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## గొల్లపాలెం- కుయ్యేరు రహదారి విషయం సిఎం దృష్టికి
### దుబాయ్ లో సిఎం చంద్రబాబుని కలిసి వినతిపత్రం అందజేసిన నాగేంద్ర. సానుకూలంగా స్పందించారని నాగేంద్ర వెల్లడి.

కాజులూరు, ప్రజాభూమి ప్రతినిధి



గొల్లపాలెం- కుయ్యేరు రోడ్డుకు సంబంధించిన సమస్యపై బందనపూడి సర్పంచ్ దేగల తిరుమలవేణి సత్యనారాయణ తనయుడు ఎన్నారై నాగేంద్ర రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును కలిసి ఒక వినతిపత్రం అందజేసినట్లు పేర్కొన్నారు. ఈ మేరకు నాగేంద్ర శనివారం విషయాన్ని ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. గత వైసిపి ప్రభుత్వ హయాంలో నిర్మాణం తలపెట్టిన గొల్లపాలెం- కుయ్యేరు రహదారి నేటికీ నేటికీ కార్యరూపం దాల్చకపోవడంతో దుబాయ్ పర్యటనకు వచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దృష్టికి నాగేంద్ర ఈ రహదారి విషయం తీసుకువెళ్లినట్లు పేర్కొన్నారు. ఈ రహదారి విషయంలో నేను సైతం అంటూ స్వయంగా ముందడుగు వేసి ఏకంగా ఆంధ్రప్రదేశ్ కు చెందిన డాక్టర్ బి.ఆర్ కోనసీమ జిల్లా రామచంద్రపురం నియోజకవర్గం కాజులూరు మండల సమస్యను ముఖ్యమంత్రి చంద్రబాబు మూడు రోజుల దుబాయ్ పర్యటన సందర్భంగా, సిఎం రమేష్ సహకారంతో హోటల్‌లో సీఎం చంద్రబాబుని కలిసే అవకాశం తనకు దక్కిందని పేర్కొన్నారు. ఆ సందర్భంగా, రహదారి పనులు ఇంకా పూర్తి కాకపోవడం, నిధుల కొరత, ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, అలాగే గత వైఎస్ఆర్సిపి ప్రభుత్వ నిర్లక్ష్యం వంటి అంశాలను వివరంగా చంద్రబాబుకి వివరించినట్లు నాగేంద్ర పేర్కొన్నారు. దీంతో సానుకూలంగా స్పందించినట్లు నాగేంద్ర పేర్కొన్నారు. సీఎం చంద్రబాబుకి శుక్రవారం సాయంత్రం జరిగిన మీట్ లో ఒక వినతిపత్రం సైతం అందించానని ఆయన తెలియజేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆ సమస్యపై సానుకూలంగా స్పందించి, విషయాన్ని గుర్తించారని నాగేంద్ర ఈసందర్భంగా పేర్కొన్నారు. ఈ సమావేశంలో తన వెంట వెంట కాజులూరు, గొల్లపాలెం ,ప్రాంతాల నుండి ఆకుల నాయుడు , నామా సుబ్బారావు , గుబ్బల యశ్వంత్ లు పాల్గొని వారు సైతం వినతిపత్రాలు సిఎం చంద్రబాబుకు అందజేసారని నాగేంద్ర ఈసందర్భంగా పేర్కొన్నారు. దీంతో విషయం తెలిసిన బంధనపూడి గ్రామ ప్రజలు కాజులూరు మండల ప్రజలతో పాటు రామచంద్రపురం నియోజకవర్గంలో నాగేంద్ర అభిమానులు పలువురు ఈసందర్భంగా అభినందించారు.

## ప్రాథమిక రంగానికి అనుబంధ పరిశ్రమలకు ప్రోత్సాహం
### క్లస్టర్ అభివృద్ధి, పారిశ్రామిక రాయితీలపై దృష్టి- కలెక్టర్ కీర్తి చేకూరి సూచనలు

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం




జిల్లాలో ప్రాథమిక రంగానికి అనుబంధ పరిశ్రమలను స్థాపించే దిశగా అధికారులు ఔత్సాహికులను చురుకుగా ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి సూచించారు. వ్యవసాయ, ఉద్యానవన శాఖలు పోస్ట్ హార్వెస్టింగ్ యూనిట్లు, పశుసంవర్ధక శాఖ డైరీ మరియు పాల ఉత్పత్తుల పరిశ్రమలు, మత్స్య శాఖ చేపల సీడ్స్, ఫీడ్ ఉత్పత్తి యూనిట్ల స్థాపనకు ప్రోత్సాహక చర్యలు తీసుకోవాలని ఆమె అన్నారు. శనివారం ఉదయం బొమ్మూరు కలెక్టరేట్‌లో జిల్లా పరిశ్రమల%-%ఎగుమతుల ప్రోత్సాహక కమిటీ సమావేశం కలెక్టర్ కీర్తి చేకూరి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ కీర్తి చేకూరి మాట్లాడుతూ, క్లస్టర్ అభివృద్ధి కార్యక్రమం కింద రంగంపేట మండలం వడిసలేరు గ్రామంలో రూ.15 కోట్ల అంచనాతో ఫర్నిచర్ క్లస్టర్ ఏర్పాటు చేయడానికి అనుమతులు మంజూరు చేసి ప్రోత్సాహం అందిస్తున్నామని తెలిపారు. అలాగే, రాజానగరం మండలం కలవచర్లలోని ఎంఎస్ఎంఈ పార్కులో గ్రాఫైట్ మరియు బంకమట్టితో క్రూసిబుల్స్ తయారీ పరిశ్రమతో పాటు సిరామిక్ క్లస్టర్ ఏర్పాటు కోసం అవసరమైన భూమిని ఏపీఐఐసీ ద్వారా కేటాయించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రధానమంత్రి ఉపాధి కల్పన కార్యక్రమం ( పిఎంఈజీపి) కింద 2024%-%25 సంవత్సరంలో రూ.15.67 కోట్ల మార్జిన్ మనీతో 372 యూనిట్లు, 2025%-%26 సంవత్సరంలో రూ.13.60 కోట్ల మార్జిన్ మనీతో 287 యూనిట్లు గ్రౌండ్ అయ్యాయని కలెక్టర్ తెలిపారు. బ్యాంకర్ల వద్ద పెండింగులో ఉన్న లోన్ దరఖాస్తులను త్వరితగతిన మంజూరు చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. గత ఆగస్టు నెల నుంచి జిల్లాలో వివిధ పారిశ్రామిక విధానాల కింద వచ్చిన 16 క్లైములకు సంబంధించిన రూ.16.53 కోట్ల రాయితీలను స్క్రూటినీ మరియు వెరిఫికేషన్ కమిటీ ఆమోదించిందని తెలిపారు. సింగిల్ డెస్క్ పోర్టల్ ద్వారా గత జూలై నుండి అక్టోబర్ వరకు వివిధ శాఖల పరిధిలో 3,246 దరఖాస్తులు రాగా, వాటిలో 3,174 దరఖాస్తులు ఆమోదించగా, 71 దరఖాస్తులు పెండింగ్‌లో, ఒక దరఖాస్తు తిరస్కరించబడినట్టు తెలిపారు. పెండింగులో ఉన్న దరఖాస్తులను నిర్ణీత ఎస్ ఎల్ ఎ కాల వ్యవధిలోనే పరిష్కరించేలా అధికారులు చర్యలు చేపట్టాలని ఆమె సూచించారు. రాజమహేంద్రవరం అల్యూమినియం వర్కర్స్ కాలనీలో అల్యూమినియం సర్కిల్స్ మరియు పాత్రల తయారీ కోసం గోదావరి రోలింగ్స్ అసోసియేషన్ క్లస్టర్ ఏర్పాటు చేసుకోవటానికి కమిటీ అనుమతి మంజూరు చేసినట్లు తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల అధికారి వి. రామన్, ఏపీ ఇఐసి డిప్యూటీ జోనల్ మేనేజర్ బి. పద్మజాదేవి, పీడీ%-%డిఆర్డిఏ ఎన్.వి.ఎస్.ఎస్. మూర్తి, జిల్లా పంచాయతీ అధికారి శాంతామణి మరియు ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## కొవ్వూరు వారాహి అమ్మవారి ఆభరణాలు తనిఖీ
### జువెలరీ వెరిఫికేషన్ ఆఫీసర్ విళ్ళ పల్లంరాజు..

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ



కాకినాడ రూరల్ మండలం కొవ్వూరులోని వారాహిదేవి ఆలయంలో ఉన్న ఆభరణాలను శనివారం దేవాదాయ శాఖ ఉత్తరాంధ్ర ,ఉభయ గోదావరి, కృష్ణాజిల్లాల జువెలరీ వెరిఫికేషన్ ఆఫీసర్ విళ్ళ పళ్ళంరాజు శనివారం పరిశీలించారు. ఆలయ సింగిల్ ట్రస్టీ ఆర్ సౌజన్య అమ్మవారికి చెందిన ఆభరణాలను ఆయనకు అందజేశారు. బంగారం 4.3 గ్రాములు , వెండి 3.5 కేజీలు ఉన్నట్లు గుర్తించి వాటిని అధికారికంగా రిజిస్టర్ లో నమోదు చేశారు. ఈ ఆలయాన్ని దేవాదాయ శాఖ స్వాధీనం చేసుకోవడానికి ముందు ఓ ప్రైవేట్ వ్యక్తి ఈ ఆలయం నిర్వహించినప్పుడు భక్తులు ఇచ్చిన ఆభరణాలకు సంబంధించిన ఫోటోలు తమ వద్ద ఉన్నాయని జేవివో, సింగిల్ ట్రస్టీ తెలిపారు. జెవిఓ ఆభరణాల తముఖీకి వచ్చిన సందర్భంగా ఈ విషయాన్ని సిబ్బంది ప్రైవేట్ వ్యక్తికి తెలియజేయగా తన వద్ద ఎలాంటి వస్తువులు లేవని, తనకు భక్తులు ఇచ్చిన వస్తువులు వారే తీసుకువెళ్లిపోయారని తెలిపినట్లు సిబ్బంది వెల్లడించారు. ఈ సందర్భంగా జెవిఓ మాట్లాడుతూ ఈ ఏడాది ఆగస్టు 15 కంటే ముందు ఎవరైనా ఆలయంలో అమ్మవారికి ఆభరణాలు ఇచ్చి ఉంటే వాటి వివరాలు తమకు ఇవ్వాలని సూచించారు. అప్పుడు మాత్రమే ఆభరణాలు దేవాదాయ శాఖ రికార్డులో నమోదయి అమ్మవారికి అలంకరించడం జరుగుతుంది అన్నారు. అనంతరం ఆయన ఆలయాన్ని పరిశీలించారు. ఆ సమయానికి అన్నదానంలో వందలాదిమంది భోజనాలు చేస్తున్నారు. వారితో మాట్లాడి ఇక్కడ పరిస్థితి ఎలా ఉన్నాయి అడిగి తెలుసుకున్నారు. నూతనంగా ఏర్పాటు చేసిన రోడ్లు,షెడ్లు,తాయిలెట్ల నిర్మాణం తో పాటు గతంలో మాదిరిగా బుధవారం ఆలయాన్ని మూసి వేయకుండా ప్రతిరోజు అర్చకుని ద్వారా అర్చనలు, అభిషేకాలు చేయించడం పై భక్తులు హర్షం వ్యక్తం చేశారు. దాతల సహకారం తీసుకుని ఈ ఆలయ అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని జెవిఓ పల్లంరాజు తెలిపారు. సింగిల్ ట్రస్టీ సౌజన్య చేస్తున్న కృషిని ఆయన అభినందించారు.

## ఏలేరు ప్రాజెక్టులో నీరు పుష్కలంగా ఉంది మాజీ ఎమ్మెల్యే వర్మ

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం




కాకినాడ జిల్లా పిఠాపురం పట్టణంలో రాజుగారు కోటలో తెలుగుదేశం పార్టీ ఆఫీసు నందు పత్రికా సమావేశంలో వర్మ మాట్లాడుతూ ఏలూరు ప్రాజెక్టులో నీరు పుష్కలంగా ఉందని పాత కాలంలో అమలులో ఉన్న ఫ్లడ్ వాటర్ విధానం పెద్దాపురం, పిఠాపురం వాటర్ మళ్ళింపు విధానం వల్ల నీరు త ్ ్ ం ్ గా బయటకు వెళ్లి



వ్యవసాయ భూములు మరియు నివాస ప్రాంతాలు సురక్షితంగా ఉండేవి. కానీ ప్రస్తుతం ఆ పద్ధతి నిలిచిపోయిన కారణంగా, వరద నీరు నిలిచి పంటలు నాశనమవుతున్నాయి. గ్రామాల మధ్య రహదారులు దెబ్బతింటున్నాయి. అందువల్ల పాత పద్ధతిలో ఉన్న ఫ్లడ్ వాటర్ మళ్లింపు విధానం పునరుద్ధరించి, మళ్లీ అమలులోకి తేవాలని గౌరవ కలెక్టర్ ని కోరడం జరిగింది. చాలా ఏళ్ల నుండి వరద నీరును 2/3 పిఠాపురంనకు, 1/3 పెద్దాపురంకు మళ్ళించేవారు. అప్పుడు 2014-19 లో తిరిగి వాటర్ మళ్ళింపు విధానం అమలుపరచడం జరిగింది. మరియు ఈ పద్ధతి 2019-24 వైసిపి మధ్య సమయంలో భ్రష్టుపట్టించారు. వరద నీరు మొత్తం అంతా పిఠాపురం మళ్ళించడం ద్వారా పీఠాపురం రైతాంగం పూర్తిగా దెబ్బతింటుంది. ఎస్. తిమ్మాపురం నుండి కాంద్రకోట డబ్బకాలువలో నుండి పెద్దాపురం ఏరులోకి వరద నీరు మళ్ళించాలి, జగ్గంపేట నుండి దుస్సాం కండి నుండి ఖండికాలువ ద్వారా పెద్దాపురం ఏరులోకి వరద నీరు మళ్ళించాలి మరియు ఎస్.తిమ్మాపురం నుండి ఎర్రకాలువ ద్వారా గొర్రిఖండిలోకి మళ్ళిస్తున్నారు. 2014లో అమలుపరిచిన విధానానే ప్రస్తుతం వరద నీరు 2/3 పిఠాపురంనకు, 1/3 పెద్దాపురంకు మళ్ళించి ఉపయోగించవలెను. ఈ పద్ధతి అమలు పరచకపోవడం వలన వరద అంతా పిఠాపురం ఆయుకట్టు మీద పడి సుమారు 60వేలు ఎకరాలు పంటలు నష్టపోతున్నారు. అందువల్ల పై విధానాన్ని ఎస్. తిమ్మాపురం దగ్గర నుంచి 1/3 వరద నీరు పెద్దాపురంకి అధికారుల భాధ్యతతో మళ్ళించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతో నాగులచవితి పూజలు

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం



కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గం పిఠాపురంలో నాగులచవితి పండుగను శనివారం భక్తి శ్రద్ధలతో పూజలు ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. నాగులచవితి పర్వదినం పురస్కరించుకొని, భక్త జనులు వెకువజామున నిద్రలేచి పవిత్ర స్నానాలు ఆచరించి, కొత్త బట్టలు ధరించి ఇంటిళ్ల పాది, తమ సమీపంలోని ప్రాంతాలకు వెళ్లి అక్కడ నాగేంద్రుని పుట్టల వద్ద శుభ్రంచేసి, పూజలు చేసి, నాగేంద్రునికి ఇష్టమైన చిమ్మి, పాలు, గుడ్లు తదితర వాటిని నైవేద్యంగా సమర్పించి మొక్కులు చెల్లించుకునీ, టపాసులు కాల్చి నాగులచవితి పండుగను వైభవంగా నిర్వహించుకున్నారు. నాగుల చవితి అనేది హిందూ ధార్మిక సంప్రదాయంలో ఒక ముఖ్యమైన పండుగగా భావించబడుతుంది ఈ పండుగను కార్తీక మాసంలో శుక్ల పక్షం చవితి తిథి రోజున జరుపుకుంటారు. ఈ నేపథ్యంలో సర్ప దోషం లేకుండా ఉండటానికి నాగుల చవితి రోజు ,పూజ చేయడం ద్వారా సర్ప దోషాలు తొలగుతాయని, నాగ దేవతా పూజ అనేది హిందూ ధార్మిక ఆచారంలో ఎంతో విశిష్టమైనదిగా భక్తులు భావిస్తుంటారు. సర్పాలను పూజించడం వల్ల సర్ప దోషాలు తొలగుతాయని, పూర్వ జన్మ పాపాలు లేదా సర్పదోషాల కారణంగా జీవించడానికి నష్టాలు కలిగే అవకాశాలు ఉంటాయి కాబట్టి నాగ దేవతా పూజ ద్వారా సర్ప దోషం తొలగుతుందని భక్త జనులు విశ్వసిస్తుంటారు

## తుఫాన్ ప్రభావంతో ప్రజలు అప్రమత్తం గా ఉండాలి
### కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్

అమలాపురం,ప్రజా భూమి ప్రతినిధి.



భారత వాతావరణ శాఖ హెచ్చరికల మేరకు ఈనెల 27, 28, 29 తేదీలలో కోన సీమ జిల్లాలో తుఫాన్ ప్రభావం ఉంటుందని అదేవిధంగా స్థానికంగా తీరాన్ని దాటే అవకాశాలు కూడా ఉన్నాయని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ తెలిపారు. శనివారం కలెక్టరేట్ నుండి మండల స్థాయి వరకు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి తుఫాన్ ప్రభావ హెచ్చ రికలు తుఫాన్ ను ఎదు ర్కొనే సన్నద్ధత చర్యలపై జిల్లా స్థాయి నుండి మండల స్థాయి వరకు అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ భారత వాతావరణ శాఖ సూచనల మేరకు సముద్ర తీరం వెంబడి ఉన్న ప్రజా నీకం అప్రమత్తంగా కావా లని సూచించారు. జిల్లా వాసులు అత్యవసరం అయితే తప్ప మిగిలిన అన్ని ప్రయాణాలను రద్దు చేసుకోవాలని ఆయన సూచించారు. అనవసరం గా తుఫాన్ హెచ్చరికలు మూలంగా ఎవరు సంచ రించరాదని, ఈ మూడు రోజులపాటు భారీ వర్షాలు కురవడంతోపాటుగా ఈదురు గాలులు వేగంగా వీచే అవకాశం ఉందని తెలి పారు. కార్తీక మాసం సంద ర్భంగా భక్తులు నది స్నా నాలు దైవదర్శనాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. జిల్లా కేంద్రం అమలాపురంలో 24 %ఇ% 7 అన్ని శాఖల అధికారులతో కంట్రోల్ రూమ్ నెంబర్ 08856బి 293104 ఏర్పాటు చేయడం జరిగిందని తు ఫాన్ ప్రభావంతో ఎవరికైనా ఇబ్బందులు ఎదురైతే వెంటనే సంప్రదించి తగు పరిష్కార మార్గాలు పొం దాలన్నారు. అదేవిధంగా తుఫాన్ హెచ్చరికలపై విస్తృత ప్రచారం గ్రామా లలో టామ్ టామ్ రెండు రోజులు పాటు నిర్వహించి తీర ప్రాంత ఆవాసాలలోని ప్రజలను అప్రమత్తం చేయా లన్నారు. ఆర్డీవోలు తాసిల్దార్లు సముద్ర తీరం వెంబడి ఉన్న తుఫాన్ పునరావాస కేంద్రాలను సిద్ధం ఆదేశించారు. సముద్ర తీర ప్రాంతం వెంబడి ఉన్న ఆవాసాలను ఇప్పటికే మ్యాపింగ్ చేయడం జరిగిం దని ఆ ప్రకారం స్థానికంగా ఉన్న తుఫాన్ పునరావస్ కేంద్రాలకు మ్యాపింగ్ చేయాలన్నారు. తీర ప్రాంత పూరి గుడి సెలలో నివసి స్తున్న వారి వివరాలను కూడా సేకరించాలన్నారు. వీఆర్వో పంచాయతీ కార్య దర్శులను పునరావస్ కేంద్రాల నిర్వహణకు ఇన్చా ర్జిలుగా నియమించాలన్నా రు. పారిశుద్ధ్య ఏర్పాట్లు పంచాయతీరాజ్ శాఖ చేపట్టాలన్నారు. 90 కిలోమీటర్ల మేర తీర ప్రాంతం వెంబడి మూడు కిలోమీటర్ల కు ఒకరు చొప్పు న ఇన్చార్జులను నియమి స్తూ తుఫాన్ హెచ్చరికలకు అనుగుణంగా ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు తీర ప్రాంత సమస్యలను ఇన్చార్జులు మెరైన్ పోలీ సులకు తెలపాలన్నారు. ఈనెల 27 నాటికి నిత్యవస రాలన్నీ తీర ప్రాంత గ్రామా లకు ఐదు రోజుల పాటు అవసరాలు మేరకు అందిం చాలన్నారు. మత్స్యకారు లు ఎవరు సముద్రంపై వేటకు వెళ్ళరాదన్నారు సముద్రంపై వేటలో ఉన్న వారిని వెంటనే తిరిగి రప్పించాలన్నారు. లైఫ్ జాకెట్లు సిద్ధం చేయాల న్నారు రానున్న రెండు వారాలలో ప్రసవ తేదీలు ఉన్న 428 మంది గర్భిణీ స్త్రీలను గుర్తించడం జరిగిం దని వీరిని సమీపంలోని పీహెచ్సీ సిహెచ్ బర్త్ వె యిటింగ్ హాలుకు వెంటనే తరలించాలని వైద్యాధికా రుల ఆదేశించారు. ఆర్డబ్ల్యు ఎస్ ఇంజనీర్లు సి పి డబ్ల్యు ఎస్ పథకాల వద్ద విద్యు త్తుకు ప్రత్యామ్నా యంగా జనరేటర్లు సిద్ధం చేసుకొని నిరంతరాయంగా త్రాగు నీరు సరఫరా చేయాల న్నారు. ఆర్ అండ్ బి ఇంజనీర్లు పవర్ జెసిబి లు క్రేన్స్ సిద్ధపరచుకోవాల న్నారు. అగ్నిమాపక శాఖ విపత్తు నిర్వహణ చర్యల పట్ల అప్రమత్తంగా ఉండాల న్నారు. లోతట్టు ప్రాంతాల లో ప్రజలను ఎప్పటికప్పు డు అప్రమత్తం చేయాలని సూచించారు. అదేవిధంగా హెచ్చరికలకు అనుగుణం గా పాఠశాలలకు తాత్కా లిక సెలవులను ఇవ్వాల న్నారు.

## మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణను రద్దు చేయాలి



యు.కొత్తపల్లి ప్రజా భూమి

కూటమి ప్రభుత్వం మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణకు తీసుకొస్తున్న సందర్భంగా ప్రైవేటీకరణను రద్దు చేయాలని వైసీపీ మండల అధ్యక్షుడు ఆనాల సుదర్శన్ ఆధ్వర్యంలో శనివారం ఉప్పాడ రింగ్ రోడ్డు వద్ద ధర్నా మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణను రద్దు చేయాలని పోస్టల్ను ఆవిష్కరించారు. వైసీపీ పిఠాపురం నియోజకవర్గ ఇన్చార్జ్, మాజీ ఎంపీ వంగా గీత ఆదేశాల మేరకు పోస్టల్ ను ఆవిష్కరించడం జరిగిందని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు, ఎంపీటీసీలు తదితరులు భారీ స్థాయిలో పాల్గొన్నారు

## జనసేన పార్టీ నాయకులు గంట విజయ్ కుమార్ ఆర్థిక సహాయం

యు కొత్తపల్లి, ప్రజా భూమి

ఉప్పాడ జనసేన పార్టీ నాయకులు మత్స్యకార నాయకులైనటువంటి గంటా విజయ్ కుమార్ ఈ మధ్య కాలంలో అనారోగ్యంతో మరణించిన ఉప్పాడ గ్రామానికి చెందిన మల్లె సుబ్బారావు వయసు 52 తండ్రి పెంటయ్య ఇతను కు ముగ్గురు పిల్లలు ఈ మధ్య కాలంలో పెరల్సోకు వచ్చి మరణించారని ఆ కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశామని జీవీకే తెలియజేశారు. జనసేన పార్టీ ఆదేశాల మేరకు ఈ సహాయం అందజేసినట్లు ఆయన తెలియజేశారు అదే విధంగా ఆ కుటుంబానికి జనసేన పార్టీ పరంగా అన్ని విధాలుగా ఆదుకుంటామని ఆయన తెలిపారు. ఎవరైనా కష్టకాలంలో ఉంటే వారందరికీ మా టీం అండగా ఉంటానని ఆయన తెలిపారు. ఈ పరామర్శ కార్యక్రమంలో పెద్దలు ఉమ్మడి జగన్నాథం. నక్క సతీష్.నక్క ఈశ్వరరావు. ఓసిపిల్లి జగన్నాథ. వంకా పెంటయ్య. అన్నవరం తదితరులు ఉన్నారు.



Printed and Published and owned by A.RAMAMOHANREDDY,Printed at Mohaneeswar Publications, D.No. 59-2-1,Ashoknagar 1st lane.Mogalrajpuram,Vijayawada-520008,Krishna district, Andhra Pradesh and Published from D.NO. 59-2-1,Ashoknagar1st lane,Mogalrajpuram,Vijayawada-520008,Krishna district, Andhra Pradesh, Editor :A.RAMAMOHANREDDY, RNI NO. APTEL/2011/41440, Phone No. Cell : 9502116677

## రూ 258 కోట్లతో 350 మైనర్ ఇరిగేషన్ చెరువులు పనులకు
# రాష్ట్ర ప్రభుత్వం నుండి గ్రీన్ సిగ్నల్ రాగానే యుద్ధ ప్రాతిపదికన పనులకు శ్రీకారం చుట్టాలి

- జిల్లాలో 1513 చెరువులు పటిష్టతపై క్షేత్రస్థాయిలో పరిశీలించి పూర్తిస్థాయి నివేదిక సమర్పించాలి
- ముందస్తుగా అవసరం అనుకున్న చోట ఇసుక బస్తాలు తగ్గినన్ని నిల్వలు పెట్టుకోవాలి
- కలెక్టర్ కె.వెట్రిసెల్వి





**ప్రజాభూమిప్రతినిధి-ఏలూరు జిల్లా**

కలెక్టరేట్ లోని జిల్లా కలెక్టర్ ఛాంబర్లో శనివారం జిల్లా నీటిపారుదల శాఖ అధికారులతో జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. జిల్లాలో రూ 258 కోట్ల రూపాయలతో 350 మైనర్ ఇరిగేషన్ చెరువులు మరమ్మత్తులు, పునరుద్ధరణ, పునర్నిమాణం (అర్.ఆర్.ఆర్) పనులకు సంబంధించి ప్రతిపాదనలు రాష్ట్ర ప్రభుత్వం నుండి అనుమతులు రాగానే యుద్ధ ప్రాతిపదికన పనులు చేపట్టటంపై సంబంధిత అధికారులతో సుదీర్ఘంగా జిల్లా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ, జిల్లాలో 350 చెరువులకు మరమ్మత్తులు, పునరుద్ధరణ, పునర్నిర్మాణాలు పనులు చేపట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పించిన ప్రతిపాదనలకు అనుమతులు రాగానే యుద్ధప్రాతిపదికన పనులు చేపట్టుట కు ముందస్తుగా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని అన్నారు. కురుస్తున్న అధిక వర్షాలను దృష్టిలో పెట్టుకుని జిల్లాలో 1513 చెరువులు పటిష్టతపై క్షేత్రస్థాయిలో పరిశీలించి పూర్తిస్థాయిలో నివేదికను సమర్పించాలని ఆదేశించారు. పరిస్థితిని ఏప్పటికప్పుడు పరిస్థితిని గమనిస్తూ క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ పరిస్థితిని అధ్యయనం చేసుకోవాలన్నారు. చెరువుగట్లు పరిస్థితిని ఒకటికి నాలుగు సార్లు పరిశీలించి, పటిష్టతకు అన్ని చర్యలు చేపట్టాలన్నారు. ముందస్తుగా అవసరం అనుకున్న చోట ఇసుక బస్తాలు తగ్గినన్ని నిల్వలు పెట్టుకోవాలని, ఇటువంటి విషయాల్లో అలసత్వం, నిర్లక్ష్యం వహించకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అధికారులకు జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో ఇరిగేషన్ డిప్యూటీ సూపర్డెంటు ధనంజయ, డిఇలు పి.గనిరాజు, ధర్మజ్యోతి, అర్జునరావు, సహాయక ఇంజనీర్లు పాల్గొన్నారు.

## ఘనంగా పోలవరం తాసిల్దార్ సాయిరాజ్ జన్మదిన వేడుకలు



**ప్రజాభూమి ప్రతినిధి-పోలవరం**

పోలవరం మండలం తాసిల్దార్ సాయిరాజు పుట్టినరోజు వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. డిప్యూటీ తహసిల్దార్ కంభంపాటి శ్రీనివాస్ , కార్యాలయం సిబ్బంది సమక్షంలోతహసిల్దార్ సాయి రాజు బర్త్ డే కేకును కట్ చేసి తమ పుట్టినరోజు ను జరుపుకున్నారు. కార్యాలయంలో పనిచేసే ప్రతి ఒక్కరూ ఆత్మీయులతో సమానమని వారి మధ్యలో పుట్టినరోజు వేడుకలు జరుపుకోవడం తనకు ఎంతో ఆనందాన్నిచ్చిందని తహసిల్దార్ తన ఆనందాన్ని వ్యక్తపరిచారు. ఉద్యోగి విధి నిర్వహణలో సింహభాగం సహొూద్యోగులతోనే గడపాలని ఉద్యోగస్తులకు సహోద్యోగులతో మంచి అనుబంధం ఆత్మీయతలు కలిగి ఉంటారని అటువంటి వారందరూ కుటుంబ సభ్యులుతో సమానమమే అని వారి మధ్యలో పుట్టినరోజు జరుపుకోవడం ఎంతో ఆనందాన్ని ఇచ్చిందని తహసిల్దార్ అన్నారు. విధి నిర్వహణలో ఎంతో నిబద్ధత ఉండి తోటి ఉద్యోగుల పట్ల, క్రింద సాయి ఉద్యోగుల పట్ల స్నేహభావంతో ఉండే తాసిల్దార్ జన్మదిన వేడుకలను కార్యాలయం సిబ్బంది ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ తహసిల్దార్ కంభంపాటి శ్రీనివాస్ , ఆర్ ఐ భీమరాజు, వీఆర్వోలు బి వినయ్ కుమార్, ఆకాష్, గాంధీ, పులి బాపిరాజు, కొండ్రు రామారావు, వీఆర్ఏలు, కార్యాలయం సిబ్బంది, ఇతర శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు తహసిల్దార్ సాయిరాజు కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.

## పారిజాత గిరి ప్రదక్షిణలు చేసిన భక్తులు



**ప్రజాభూమి ప్రతినిధి-జంగారెడ్డిగూడెం**

కార్తీక మాసం తొలి శనివారం జంగారెడ్డిగూడెం పారిజాత గిరి ఆలయం వద్ద వేలాదిగా భక్తులు గిరి ప్రదక్షిణకు తరలివచ్చారు అయ్యప్ప స్వాములు భక్తులు కాలినడకన కొండపైకి చేరుకుని స్వామివారిని దర్శించుకున్నారు చిన్నాయగూడెం భజన మండలి ఆధ్వర్యంలో సీతారాముల కళ్యాణోత్సవం చేపట్టారు ఆలయానికి సుమారు రూ రెండు లక్షల ఆదాయం సమకూరినట్లు ఈవో కలగర శ్రీనివాస్ తెలిపారు కార్తీక మాసం మొదలవడంతో భక్తులు భారీ చేరుకోవడం వల్ల ఆలయ ప్రదర్శన చేసుకుని చేసుకున్నారు ఆలయం చుట్టు భక్తులు కనపడడంతో ఆలయం కనుల విందుగా కనబడిందని పలువురు అన్నారు ఈ ఆలయానికి ఎక్కడెక్కడ నుంచి భక్తులు రావడానికి ఆసక్తి చూపుతున్నారని ఆలయ అర్చకులు తెలిపారు.

## అల్పపీడన ప్రభావంతో ప్రజలంతా జాగ్రత్తగా ఉండాలి -ఆర్డిఓ దాసిరాజు

**ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు**

బంగాళాఖాతంలో అల్పపీడనం తుపానుగా బలపడనున్న నేపథ్యంలో ఆర్డిఓ దాసిరాజు సమీక్ష నిర్వహించారు. బంగాళాఖాతంలో అల్పపీడనం సోమవారంకు తుపానుగా బలపడనుండటంతో నర్సాపురం నియోజకవర్గ ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని ఆర్డీవో దాసిరాజు అన్నారు. అల్పపీడనం నైరుతి,పశ్చిమ-మధ్య బంగాళాఖాతంలో సోమవారంకు తుపానుగా బలపడుతుందని తెలిపిన ఎండీ ప్రఖర్ జైన్ తెలిపినందున రాష్ట్రానికి రేపు భారీ, ఎల్లుండి అతిభారీ, సోమ,మంగళవారాల్లో అత్యంత భారీ వర్ష సూచన ప్రకారం ఆయన అన్నారు నర్సాపురం నియోజవర్గంలో తుపాను తీవ్రతను అంచనా వేసి ప్రభావిత ప్రాంతాలను అలెర్ట్ చేసే విధంగా చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు. ముందస్తు జాగ్రత్త చర్యలు పటిష్టంగా అమలు చేయాలని ఆర్డిఓ దాసిరాజు ఆదేశాలు జారీ చేశారు. ఎటువంటి ప్రాణ నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలి ఆర్డీవో దాసిరాజు తెలిపారు.

తుపాను సమాచారాన్ని ఎప్పటికప్పుడు అధికారులకు, ప్రజలకు తెలియజేయాలి. శిధిలావస్థలో ఉన్న ఇళ్ళల్లో ఉండే వారిని గుర్తించి ముందుగానే సురక్షిత ప్రాంతాలకు తరలించాలని అధికారులకు తెలిపారు. బలమైన ఈదురుగాలుల వీచేప్పుడు చెట్లు, హోర్డింగ్స్ వద్ద ఉండకండి అని ఆర్డిఓ దాసిరాజు ప్రజలకు విజ్ఞప్తి చేశారు .భారీవర్షాలు కురుస్తున్నపుడు వీలైనంత వరకు ప్రజలు ఇంట్లోనే సురక్షితంగా ఉండాలని ఆర్డీవో దాసిరాజు అన్నారు.

# జాతీయ రహదారిపై ప్రైవేటు ట్రావెల్ బస్సులను తనిఖీలు

**55 బస్సులపై కేసులు, నమోదు, వాటిలో మూడు బస్సులను సీజ్ చేసిన జిల్లా రోడ్డు రవాణా శాఖ అధికారి కరీముల్లా**






**ప్రజాభూమిప్రతినిధి-పెదపాడు**

కర్నూలు జిల్లా జాతీయ రహదారిపై జరిగిన విషాద ఘటనపై అప్రమత్తమైన రోడ్డు రవాణా శాఖ అధికారులు శుక్రవారం రాత్రి ఏలూరు జాతీయ రహదారికి ఆనుకుని ఉన్న కలపర్రు టోల్గేట్ వద్ద ముమ్మర తనిఖీలు చేశారు. ఈ తనిఖీల నేపథ్యంలో 55 బస్సులపై వివిధ కారణాలతో కేసులు నమోదు చేయగా, వాటిలో మూడు బస్సులను సీజ్ చేయడం జరిగింది. ఈ 55 బస్సులపై నమోదు చేసిన కేసులకు సంబంధించి సుమారు2లక్షల50 వేల రూపాయలు పెనాలిటీలు రూపంలో వసూలు చేసినట్లు డిటిసి కరీముల్లా తెలిపారు. ఈ సందర్భంగా కరీముల్లా మాట్లాడుతూ కేవలం కర్నూల్ లేకుండానే ప్రతినిత్యం నిఘా సిబ్బంది తమ విధులను నిర్వహిస్తూ ఉంటారని 2025 సంవత్సరాలకు గాను ఇప్పటి వరకు 946 కేసులు నమోదు చేసినట్లు59 లక్షల రూపాయల ఆదాయాన్ని పెనాల్టీలు రూపంలో వసూలు చేసినట్లు డిటిసి కరిముల్లా తెలిపారు.

## భక్తిశ్రద్ధలతో నాగుల చవితి సందర్భంగా ప్రత్యేక పూజలు



**ప్రజా భూమి ప్రతినిధి-పోలవరం**

నాగుల చవితి సందర్భంగా పోలవరం మండలంలో శనివారం ఉదయం నుండి భక్తులు భక్తిశ్రద్ధలతో నాగుల పుట్ట వద్ద వెళ్లి నాగేంద్రునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. నాగుల చవితి సందర్భంగా నాగుల చవితి సందర్భంగా పిల్లాపాపలతో పొలాలు, గట్లు, పుట్టల వద్ద సందడి నెలకొంది. నాగేంద్రుడికి ఇష్టమైన పాలు, గుడ్లు, చలిమిడి వడపప్పు, చిమిలి, అరటి పళ్ళు నైవేద్యంగా సమర్పించి కుటుంబ సభ్యులతో కలిసి నాగేంద్ర వారికి పూజా కార్యక్రమాలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. తన ఇష్ట దైవమైన నాగేంద్రుని సమక్షంలో టపాసులు పేల్చి, తమ దోషాలు తొలగిపోవాలని వేడుకున్నారు.

## మంతా తుఫాన్ కారణంగా ఏలేరు ప్రాజెక్టు నుండి ప్రస్తుతం విడుదల చేస్తున్నా...
# మూడువేల క్యూసెక్కుల కన్నా నీరు అదనంగా రిలీజ్ చేసే అవకాశం ఉంది

- ఇరిగేషన్ అధికారులు, మండల ప్రత్యేక అధికారులు, తహశీల్దార్లు మరింత అప్రమత్తంగా ఉండాలి..
- ఆస్తి, ప్రాణ నష్టం జరగకుండా ఎలాంటి పరిస్థితి నైనా అధికారులు ఎదుర్కొనేందుకు సంసిద్ధంగా ఉండాలి.
- కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి



**ప్రజా భూమి ప్రతినిధి-కాకినాడ**

కాకినాడ జిల్లాలో ఈ నెల 26 నుంచి 29వ తేదీ వరకు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ఏలేరు జలాశయానికి ఇన్ ఫ్లో పెరిగితే ఏలేరు ప్రాజెక్టు నుండి మూడు వేల క్యూసెక్కుల నుంచి పదివేల క్యూసెక్కుల నీటిని విడుదల చేసే అవకాశం ఉన్నందున ఏ విధమైన ఆస్తి, ప్రాణ నష్టం కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి ఇరిగేషన్ అధికారులు, మండల ప్రత్యేక అధికారులు, తహశీల్దార్లు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. శనివారం మండల ప్రత్యేక అధికారులు, ఇరిగేషన్ అధికారులు, జిల్లా అధికారులు, తహసీల్దార్లు తదితరులతో జిల్లా కలెక్టర్ షణ్మోహన్ టెలికాన్ఫరెన్స్ నిర్వహించి అధికారులను అప్రమత్తం చేశారు. ఈ సందర్భంగా కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ ఏలేరు ప్రాజెక్టు ఎగువ ప్రాంతాల నుంచి ఎక్కువ మొత్తంలో నీరు చేరుతుండడంతో ప్రాజెక్టు నుంచి ఐదు వేల క్యూసెక్కుల నుంచి పది వేల క్యూసెక్కుల నీరు విడుదల చేసే అవకాశం ఉన్న నేపథ్యంలో అధికారులంతా అప్రమత్తంగా ఉండాలన్నారు. జిల్లాలో ముఖ్యంగా ఏలేరు, సుద్దవాగు ప్రభావిత మండలాల్లో తాహసిల్దార్లు మరింత ఆప్రమత్తంగా ఉండాలన్నారు. పిఠాపురం, యూ.కొత్త పల్లి, మండలాల్లో తహసిల్దార్లు వీఆర్వోలు తమ హెడ్ క్వార్టర్ లోని ఉండి ఎటువంటి సంఘటన జరిగిన వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు . ఎక్కడా ఏ చిన్న ఇబ్బంది జరగకుండా పకడ్బందీగా చర్యలు తీసుకోవాలన్నారు. ముంపు ప్రభావిత ప్రాంతాల్లోని ప్రజలను పునరావస కేంద్రాలకు తరలించాలన్నారు. అవసరమైన చోట రిలీఫ్ కేంద్రాలు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. కూలిపోయేందుకు అవకాశం ఉన్న ఇండ్లలో ఉంటున్న ప్రజలను తక్షణం ఖాళీ చేయించాలని వారికి ఇబ్బందులు రాకుండా ఉండేలా పునరావాసా కేంద్రాన్ని తక్షణం అందుబాటులోకి తేవాలనన్నారు. బోట్లు అవసరమైనట్లయితే ముందస్తుగా ఏర్పాటు చేయాలని మత్య శాఖ అధికారులను ఆదేశించారు. రానున్న నాలుగు రోజులు మరింత అప్రమత్తంగా ఉండాలన్నారు. చెరువులు కాలువలు పొంగి పొర్లే అవకాశాలున్న చోట మరింత అప్రమత్తంగా ఉండాలన్నారు. బలహీనంగా ఉన్న గట్లను ముందే గుర్తించి అవసరమైన ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. బలహీనంగా ఉన్న గట్లు తెగిపోయేందుకు అవకాశం ఉన్న చెరువులు, కుంటలకు తక్షణ రక్షణ చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ముంపు ప్రాంత పరిధిలో గర్భిణీలు, బాలింతలు, వృద్ధులు, పిల్లలను ముందుగానే ఆసుపత్రులకు తరలించడం తోపాటు ముంపు గ్రామాల ప్రజలను రిలీఫ్ కేంద్రాలకు తరలించాలని ఆయన ఆదేశించారు. ముంపు ప్రభావిత ప్రాంతాల్లో తాగునీటికి ఇబ్బంది లేకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసిన నేపథ్యంలో ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ముఖ్యంగా వర్షాల నేపథ్యంలో ఇళ్లలోకి నీరు వచ్చే ప్రాంతాలను గుర్తించడంతో పాటు విద్యుత్ సరఫరా విషయంలో తగు జాగ్రత్తలు తీసకోవాలన్నారు.

ఇవే కాకుండా గ్రామాలు, పట్టణాలలోని మంచి నీటి ట్యాంకులు కలుషితం కాకుండా తగు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఎక్కడైనా కాలువలు అడ్డంకులు ఏర్పడినట్లయితే వెంటనే వాటిని తీసివేసి శుభ్రం చేయాలని ఆయన ఆదేశించారు. గ్రామాలలోకి నీరు ప్రవహించకుండా ముందుగానే పొలాల్లోకి నీటిని మళ్లించే విధంగా గండ్లు కొట్టాలని ఆయన సూచించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రజలు ఇబ్బంది పడకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

# జిల్లాలో ఈ-పంట, ఈ- కెవైసి నూరుశాతం పూర్తి చేయాలి

- ఆయిల్ పామ్ సాగు విస్తరణ లక్ష్యాలను సాధించాలి
- మామిడి పంటలో వ్యాధుల నివారణపై రైతులకు అవగాహన కలిగించాలి...
- వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులతో జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి వీడియో కాన్ఫరెన్స్.

**ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా**

జిల్లాలో ఈ-పంట, ఈ- కెవైసి నమోదు నూరు శాతం పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్ నుండి ఈ-పంట,ఈ- కెవైసి, ఈ- క్రాప్ బుకింగ్, ఉద్యానవన శాఖల లక్ష్యాలపై వ్యవసాయ ఉద్యానవన శాఖ అధికారులు, సిబ్బందితో కలెక్టర్ టెలి కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ, ఈ పంట ఈ కేవైసీ నమోదులో జిల్లాను ప్రధమ స్థానంలో నిలిపేలా అధికారులు పనిచేయాలన్నారు. మరికొద్ది రోజుల్లో ఖరీఫ్ ధాన్యం కొనుగోలు ప్రక్రియ ప్రారంభం కానున్న దృష్ట్యా ఈ క్రాప్ బుకింగ్ పనులను కూడా వేగవంతం చేయాలని కలెక్టర్ అధికారులు ఆదేశించారు. సాగు సమయంలో ఎరువులు, సబ్సిడీ పై విత్తనాలు పొందాలన్నా, రైతులు ధాన్యం అమ్మే సమయంలోనూ, తుఫాను, వరదలు వంటి ప్రకృతి వైపరీత్యాల సమయంలో రైతులు భీమా, పరిహారం పొందాలంటే ఈ-పంట, ఈ- కెవైసి, ఈ క్రాపింగ్ నమోదై ఉండాలన్నారు. కావున గ్రామ స్థాయిలోని



వ్యవసాయ శాఖ సిబ్బంది రైతులకు ఈ-పంట, ఈ- కెవైసి లపై అవగాహన కలిగించి నూరు శాతం ఈ-పంట, ఈ- కెవైసి ఈ క్రాపింగ్ పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రస్తుత వర్షాకాలం దృష్ట్యా రైతులకు టార్పాలిన్లు అందుబాటులో ఉంచేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఆయిల్ పామ్ సాగు విస్తరణ లక్ష్యాలను ఉద్యానవన అధికారులు నిర్దేశించి సమయంలో సాధించాలన్నారు. మామిడి పంటలో వ్యాధులు ప్రభలకుండా తీసుకునే చర్యలపై రైతులకు అవగాహన కార్యక్రమాలను ఇప్పటినుండే ప్రారంభించాలన్నారు. వ్యవసాయ, అనుబంధ రంగాలలో ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటుకు అదేవిధంగా కోకో ప్రాసెసింగ్ యూనిట్లపై ప్రభుత్వం అందించే ప్రోత్సాహకాలను రైతులకు తెలియజేసి, వారు దరఖాస్తుచేసుకునేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. క్లస్టర్ డెవలప్మెంట్ ప్రోగ్రాం కింద చేపట్టిన యూనిట్లో రౌండింగ్ అయ్యేలా చూడాలన్నారు. జిల్లా వ్యవసాయాధికారి హబీబ్ భాషా, ఉద్యానవన శాఖ డిడి షాజా నాయక్, మైక్రో ఇరిగేషన్ పీడీ రామ్మోహన్, వ్యవసాయ శాఖ ఏడి లు, మండల వ్యవసాయ, ఉద్యానవన శాఖాధికారులు, ప్రభృతులు పాల్గొన్నారు.

## తెలుగు విశ్వవిద్యాలయ విసికి
# రాకా సాంస్కృతిక సంస్థ అభినందనలు

**ప్రజా భూమి ప్రతినిధి-రాజమహేంద్రవరం**



రాష్ట్ర విభజన తర్వాత శ్రీ పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం తొలి ఉపకులపతిగా బాధ్యతలు చేపట్టిన ఆచార్య డి. మునిరత్నం నాయుడును రాకా సాంస్కృతిక సంస్థ అభినందనలు తెల్పింది. సంస్థ కార్యదర్శి, ఎపి నాటక అకాడమీ డైరెక్టర్ జివి రమణ, రాకా కోశాధికారి సూరపురెడ్డి తాతారావు శుక్రవారం ఉదయం బొమ్మూరులోని విశ్వవిద్యాలయంలో ఆచార్య మునిరత్నం నాయుడుని కలుసుకుని అభినందనలు తెలిపారు. దుశ్శాలువతో సత్కరించి, ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం స్మారక సంచిక, జ్ఞాపిక అందజేసారు. తెలుగు విశ్వవిద్యాలయంపై ఆశలు అడుగంటిన సమయంలో ఆచార్య మునిరత్నం నాయుడు విసిగా బాధ్యతలు చేపట్టడంతో పూర్వ వైభవం వస్తుందన్న నమ్మకం కల్గిందని జివి రమణ పేర్కొన్నారు. తప్పకుండ మీ హయాంలో తెలుగు విశ్వవిద్యాలయం గత వైభవాన్ని సంతరించు కుంటుందని భావిస్తున్నామని ఆశాభావం వ్యక్తంచేసారు. ధవళేశ్వరంలో నెలకొల్పిన గానగంధర్వ ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం నిలువెత్తు విగ్రహాన్ని సందర్శించాలని ఆహ్వానించారు. దీనికి విసి ఆచార్య మునిరత్నం నాయుడు సానుకూలంగా స్పందించారు. అలాగే దాతలను, ప్రముఖులను కలుసుకుని విశ్వవిద్యా లయానికి పూర్వ వైభవం తీసుకురావాలని చూస్తున్నామని, ఇందుకు అందరూ సహకరించాలని కోరారు.

ప్రజాభూమి

జనరల్ 14

ఆదివారం 26, అక్టోబర్ 2025

# డిసెంబర్ నాటికి సముద్రపు కోత నిరోధక గోడ పనులు పూర్తి

- కలెక్టర్ చదలవాడ నాగరాణి
- నరసాపురం ప్రజాభూమి ప్రతినిధి
- నిర్మల సీతారామన్ దత్తత గ్రామంలో రూ.13.5 కోట్ల సిఎస్ఆర్ నిధులతో రక్షణ కట్ట నిర్మాణం





**నరసాపురం (పి.ఎం.లంక)**

తీవ్ర వర్షం, ఈదురు గాలులు కొనసాగుతున్నా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి స్వయంగా పెద్దమానవానిలంక గ్రామానికి వెళ్లి సముద్రపు కోత నిరోధక కట్ట పనులను పరిశీలించారు. ఈ ప్రాంతం కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ దత్తత గ్రామం కావడంతో కలెక్టర్ ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారు. క్లిష్ట వాతావరణ పరిస్థితుల్లో కూడా అక్కడకు వెళ్లడం ద్వారా కలెక్టర్ ప్రజల పట్ల తన అంకిత భావాన్ని ప్రదర్శించారు. నిరంతర వర్షం కురుస్తున్న నేపథ్యంలో, కలెక్టర్ బురద నేలమీద నడుస్తూ పనుల పురోగతిని స్వయంగా పరిశీలించారు. రూ.13.5 కోట్ల సిఎస్ఆర్ నిధులతో ఒక కిలోమీటర్ పరిధిలో చేపట్టిన సముద్రపు కోత నిరోధక కట్టను డిసెంబర్ 2025 నాటికి పూర్తి చేయాలని ఆమె అధికారులకు ఆదేశించారు. "పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి. ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా వెంటనే జిల్లా యంత్రాంగం దృష్టికి తీసుకురావాలి," చదలవాడ అన్నారు. పనుల నాణ్యత, దృఢతపై ఇరిగేషన్ శాఖ అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. అననుకూల వాతావరణ పరిస్థితులను లెక్కచేయకుండా తీరప్రాంత ప్రజల భద్రత కోసం తానే స్వయంగా వెళ్ళటం ద్వారా కలెక్టర్ చదలవాడ నాగరాణి ప్రజలలో విశ్వాసాన్ని కలిగించారు. ఈ చర్య జిల్లాలో ప్రజల భద్రత పట్ల కలెక్టర్‌కు ఉన్న నిబద్ధతకు ప్రతీకగా నిలిచింది.

**పనుల పురోగతిపై సమీక్ష**

మొత్తం ఒక కిలోమీటర్ కాగా ఇప్పటివరకు సుమారు 400 మీటర్ల పరిధిలో పనులు కొనసాగుతున్నాయి. వీటిలో 60 మీటర్లలో జియో ట్యూబ్ ఏర్పాటు, 200 మీటర్లలో జి యో వాల్ నిర్మాణం పూర్తయిందని అధికారు లు వివరించారు. ఈ వేగం అలాగే కొనసాగించాలని, నిర్ణయించిన గడువులోనే పూర్తి చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. "ఈ కట్ట నిర్మాణం తీరప్రాంత ప్రజలకు భద్రత కల్పించే రక్షణ గోడలా మారాలి," అని అన్నారు.

**ప్రజల భద్రతపై సూచనలు**

కలెక్టర్ సముద్ర తీర ప్రాంతాన్ని పరిశీలించి, ప్రస్తుతం బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర వాయుగుండం కారణంగా ఎగిసి పడుతున్న సముద్రపు అలలు, ఇతర పరిస్థితులను గమనించారు. ఈ సమయంలో మత్స్యకారులు వేటకు వెళ్లరాదని, ఇప్పటికే సముద్రంలో ఉన్న వారు వెంటనే ఒడ్డుకు చేరుకోవాలని సూచించారు. "మత్స్యకారులు, తీరప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. వర్షాలు కొనసాగుతున్నందున జాగ్రత్తలు తప్పనిసరి," అని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో నరసాపురం ఆర్డీవో దాసిరాజు, ఇరిగేషన్ శాఖ ఈఈ సత్యనారాయణ, అగ్నిమాపక శాఖ అధికారి బి. శ్రీనివాసరావు, ఇంచార్జ్ తహసిల్దార్ ఎన్.ఎస్.ఎస్. వి. ప్రసాద్, గుత్తేదారులు, అధికారులు పాల్గొన్నారు.

## అత్యంత భక్తిశ్రద్ధలతో బిక్షలు ఏర్పాటు అభినందనీయం



**ప్రజాభూమి-కామవరపుకోట**

మాలధారణ చేసిన స్వాములకు మండలం పాటు(41రోజులు) అత్యంత భక్తి శ్రద్ధలతో బిక్షలను ఏర్పాటుచేయటం అభినందనీయమని తాడిచర్ల సర్పంచ్ పసుమర్తి పార్థసారథి అన్నారు. కామవరపుకోట శ్రీ భద్రకాళి సహిత వీరభద్ర స్వామి వారి ఆలయంలో శ్రీ వీరభద్ర అన్నదాన కమిటీ ఆధ్వర్యంలో జరుగుతున్న భిక్షా కార్యక్రమాలు శనివారం నాటికి 23వ రోజుకు చేరుకున్నాయి. 23వ రోజు బిక్షలను గొల్లగూడెం పీఠం స్వాములు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ బిక్షా కార్యక్రమంలో పాల్గొన్న తాడిచర్ల సర్పంచ్ పార్థసారథి మాట్లాడుతూ మాల ధారణ చేసిన స్వాములు నియమ, నిష్ఠలతో పూజలు చేసి స్వామి అనుగ్రహాన్ని పొందవలెనని అన్నారు. అన్నదాన కమిటీలో సభ్యుడిగా ఉండటం సంతోషకరంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో అన్నదాన కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## దెందులూరు డిప్యూటీ ఎంపీడీవోగా ఆశీర్వాదం




**ప్రజా భూమిప్రతినిధి-దెందులూరు**

దెందులూరు మండల పరిషత్ కార్యాలయం డిప్యూటీ ఎంపీడీవోగా బి, ఆశీర్వాదం శనివారం బాధ్యతలు చేపట్టారు. ఈయన రంపచోడవరం డివిజన్లో పంచాయతీరాజ్ శాఖలో సీనియర్ అసిస్టెంట్ గా పని చేస్తూ పదోన్నతి పై దెందులూరు వచ్చారు. ఈ సందర్భంగా ఆయన ఎంపీడీవో భీమరాజును కలిసి పుష్పగుచ్చం అందజేశారు. అన్ని శాఖలను కలుపుకొని అభివృద్ధి పనులు ముందుకు సాగేలా కృషి చేస్తామన్నారు.

## రవాణా శాఖ అధికారులు జిల్లా వ్యాప్తంగా ట్రావెల్ బస్సులు తనిఖీలు

- ఏలూరు జిల్లాలో అత్యధికంగా 55 కేసులు నమోదు
- ఏపీలో రవాణా శాఖ ప్రత్యేక డ్రైవ్.. ట్రావెల్స్ బస్సులపై 289 మొత్తం కేసులు





**ప్రజా భూమిప్రతినిధి-ఏలూరు జిల్లా**

కర్నూలులో బస్సు ప్రమాదం దృష్ట్యా ఏపీలో రవాణా శాఖ ప్రత్యేక డ్రైవ్ రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేక డ్రైవ్ చేపట్టారు.రవాణా శాఖ కమిషనర్ ఆదేశాలతో రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రాంతాల్లో ప్రైవేటు వాహనాలపై విస్తృత తనిఖీలు నిర్వహించారు. అందులో భాగంగా నిబంధనలు ఉల్లంఘించిన ట్రావెల్ బస్సులపై రాష్ట్ర వ్యాప్తంగా 289 కేసులు నమోదు చేశారు. 18 ప్రైవేటు ట్రావెల్స్ బస్సులను సీజ్ చేసి రూ.7.08 లక్షల జరిమానాలు విధించారు. ఏలూరు జిల్లాలో ట్రావెల్ బస్సుల తనిఖీ అధికారులు నిర్వహించారు. జిల్లావ్యాప్తంగా అత్యధిక కేసులు నమోదయ్యాయి. ట్రావెల్ బస్సుల పై అధికారులు 55 కేసులు నమోదు చేశారు. 3 ట్రావెల్స్ బస్సులు సీజ్ చేశారు. తూర్పు గోదావరి జిల్లాలో 17 కేసులు నమోదు చేసి.. 4 బస్సులు సీజ్ చేశారు. కోనసీమ జిల్లాలో 27, చిత్తూరు జిల్లాలో 22, కర్నూలు జిల్లాలో 12, విశాఖలో 7, నంద్యాలలో 4 కేసులు నమోదు చేశారు. సరైన ధ్రువపత్రాలు లేవని 8 బస్సులు, అత్యవసర ద్వారం లేదని 13 బస్సులపై కేసులు ఫైల్ చేశారు. అగ్నిమాపక పరికరాలు లేవని 103 బస్సులపై, ప్యాసింజర్ లిస్టు లేని కారణంగా 34 బస్సులపై, ఇతర ఉల్లంఘనలపై 127 కేసులు నమోదు చేశారు. ముందత్తుగా ప్రమాదాలు నివారించేందుకు ఆర్టీవో అధికారులు ప్రత్యేక డ్రైవ్ రోజూ కొనసాగుతుందని ఏలూరు ఆర్టీవో అధికారులు తెలిపారు.

## స్లీపర్ కోచ్ బస్సుల అనుమతులు రద్దు చేయాలి



**ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు**

ఏపీలో స్లీపర్ కోచ్ బస్సుల అనుమతులను రద్దు చేయాలని పలువురు కోరుతున్నారు. స్లీపర్ కోచ్ బస్సులు పడుకుని నిద్రించేందుకు అనువుగా ఉన్నప్పటికీ అవి ప్రాణాంతకంగా మారుతున్నాయని అంటున్నారు. ఎటువంటి చిన్నపాటి రోడ్డు ప్రమాదం జరిగిన బయట ఏమి జరుగుతుందో తెలియని పరిస్థితి నెలకొందని పలువురు అంటున్నారు. కర్నూల్ సమీపంలో జరిగిన స్లీపర్ కోచ్ బస్సు ప్రమాదంలో 19 మంది సజీవ దహనానికి కారణం ఇదేనని అంటున్నారు. ప్రమాదాలు జరిగినప్పుడు బస్సులో నుండి ఎవరో కొందరు తప్ప 90% మంది బయటికి రాలేని పరిస్థితి నెలకొంది అని అంటున్నారు. ఈ తరుణంలో ఇలాంటి బస్సుల అనుమతులను రద్దు చేయాలని డిమాండ్ పెరుగుతుంది. సీట్లతో కూడిన బస్సులు అయితే ప్రమాదాలు జరిగినప్పుడు కనీసం బయటకు చూసి తప్పించుకునే ప్రయత్నాలు చేసి బయటపడతారని చెబుతున్నారు. అలాగే ప్రతి బస్సులో ఎమర్జెన్సీ డోర్లు కూడా పెంచాలని కోరుతున్నారు. దూర ప్రాంత ప్రయాణాలు కూడా సీట్లతో కూడిన బస్సులను మాత్రమే అనుమతించాలని కోరుతున్నారు.

## జగన్ వైజాగ్‌లో కోటి నష్ట పరిహారం ఇచ్చారు

### ఏపీ లిడ్ క్యాప్ మాజీ రాష్ట్ర డైరెక్టర్ సందీప్ సొంగ



**ప్రజాభూమి ప్రతినిధి-దెందులూరు**

వైజాగ్ పాలిమర్స్ ఫ్యాక్టరీలో ఘోర ప్రమాదం జరిగి మృత్యువాత గురైతే అదే రోజు కోటి రూపాయలు ఒక కుటుంబానికి సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి నష్టపరిహారం అందజేశారని ఏపీ లిడ్ క్యాప్ రాష్ట్ర మాజీ డైరెక్టర్ వైఎస్ఆర్సిపి నేత సందీప్ సొంగ అన్నారు. శనివారం దెందులూరు లో ఆయన విలేకరులతో మాట్లాడారు. కర్నూల్లో జరిగిన ఘోర బస్సు ప్రమాదం నేపథ్యంలో కూటమి ముఖ్యమంత్రి రెండు లక్షల రూపాయలు నష్టపరిహారం ప్రకటించడం తీవ్ర అభ్యంతరకరమన్నారు. ఒక్కో కుటుంబానికి కోటి రూపాయలు నష్టపరిహారం ప్రతి కుటుంబానికి ఒక ఉద్యోగం ఐదు ఎకరాల పొలం నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రతి లగ్జరీ బస్సులో ఎమర్జెన్సీ డోర్ ఎలక్ట్రానిక్ కాకుండా మాన్యువల్‌ది పెట్టాలన్నారు ఆపరేటర్లకు నెల సమయం ఇవ్వాలన్నారు. బస్సు పర్మిట్ రెన్యువల్ సమయంలో ఆపరేటర్లు డోర్ మార్చినట్లు అప్లోడ్ చేయాలని చెప్పేలా తక్షణమే ఆదేశాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. బాధిత కుటుంబాలు బంధువులు స్వచ్ఛంద సంస్థలు రాష్ట్ర ప్రజల నుంచి తీవ్ర అసంతృప్తి వ్యతిరేకత రాక ముందే కూటమి ప్రభుత్వం ప్రతి కుటుంబానికి కోటి రూపాయలు ప్రభుత్వ ఉద్యోగం పొలం వెంటనే ఇవ్వాలని సందీప్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.

## పేపర్ బోర్డుపై చర్యలు తీసుకోవాలంటూ పేట తాసిల్దార్‌కి వినతి



**ప్రజాభూమి ప్రతినిధి-జీలుగుమిల్లి**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట పట్టణంలో ఉన్న శ్రీ లక్ష్మీ పేపర్ బోర్డు నుండి విడుదలయ్యే రసాయనిక కెమికల్ వ్యర్థాలు నీరు తూము చెరువు లో కలవడం ద్వారా పశువులు, చేపలు మృత్యువాత చెందుతున్నాయని జీలుగుమిల్లి రైతులు అశ్వారావుపేట తాసిల్దార్ వారికి ఫిర్యాదు చేశారు. రసాయనికి నీరు వల్ల ఏర్పడే విషయాలను గ్రామస్తులు ఫిర్యాదు చేశారు. రసాయనక కెమికల్ నీరు పంట పొలాల్లోకి కలపడం ద్వారా వ్యవసాయంలో నష్టాల బారిన పడుతున్నామని రైతులు వాపోతున్నారు. పేపర్ బోర్డు యాజమాన్యంపై తగు చర్యలు తీసుకోవాలని తాసిల్దార్ ఫిర్యాదు చేశారు. దీనిపై చర్యలు తీసుకోవడానికి ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చినట్లు చెప్పారు.

## పట్టిసీమ ఆలయానికి పెరిగిన భక్తుల తాకిడి

**ప్రజా భూమి ప్రతినిధి-పోలవరం**



పోలవరం మండలంలో పట్టిసీమ గోదావరి మధ్యలో కొలువై ఉన్న శ్రీ భద్రకాళి సమేత వీరేశ్వర స్వామి ఆలయానికి సందర్భంగా మొదటి శనివారం భక్తులు తాకిడి పెరిగింది. ఆలయంలో పరమశివుడికి ప్రత్యేక పూజలు హెూమాలు నిర్వహించారు. శనివారం ఉదయం పోలవ రం పరిసర గ్రామాల నుండి భక్తులు పట్టిసీమ ఆలయానికి చేరుకుని ఆలయ ప్రాంగణంలో దీపారాధన పూజలు నిర్వహించారు, ఆలయానికి వచ్చే భక్తులకు ఏ విధంగా ఇబ్బందులు లేకుండా ఆలయ అధికారులు ఏర్పాటు చేశారు. గోదావరి నది మధ్యలో కొలువైయున్న పట్టిసీమ శివ క్షేత్రానికి వెళ్లే భక్తులు సురక్షితంగా లాంచీ ప్రయాణం చేసేందుకు పెర్రి కాంట్రాక్టర్ అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకున్నారు.రేపు కార్తీక మాసంలో వచ్చే మొదటి సోమవారం కావడంతో భక్తుల తాకిడి పెరిగే అవకాశం ఉన్నందున అవసరమైనంత పోలీస్ బందోబస్తు ఏర్పాటుచేసి భక్తులు సురక్షితంగా లాంచి పై రాకపోకలు సాగించేందుకు, ఆలయం వద్ద ప్రశాం తంగా స్వామివారిని దర్శించుకునేందుకు అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు ఎస్ఐ పవన్ కుమార్ తెలిపారు.

## ఆరోగ్యంపై అవగాహన పెరగాలి

- ఎంపీ పుట్టా మహేష్ కుమార్.
- ప్రతి ఒక్కరికీ ఆరోగ్య పరీక్షలు తప్పనిసరి.
- ఏలూరు ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలకు కృషి.
- స్థిరమైన ప్రభుత్వం ఉంటేనే అన్ని రంగాల్లో అభివృద్ధి.



**ప్రజాభూమిప్రతినిధి-ఏలూరు జిల్లా**

ఆరోగ్యమే మహాభాగ్యం అని, పిల్లలు, పెద్దల్లో కూడా ఆరోగ్యంపై అవగాహన పెంచుకోవాలని కోరారు ఎంపీ పుట్టా మహేష్ కుమార్. అను హాస్పిటల్స్ సహకారంతో ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రిలో ఏర్పాటుచేసిన ఉచిత కార్డియాలజీ, యూరాలజీ వైద్య సేవలను ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణతో కలిసి ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ప్రారంభించారు. ఎంపీ మాట్లాడుతూ... ఆరోగ్య సమస్యలున్న ప్రతి ఒక్కరూ ఈ ఉచిత వైద్య సేవలను ఉపయోగించుకోవాలి, ఆరోగ్యంపై అవగాహన ఏర్పరచుకోవాలని కోరారు.

ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రిలో మరింత మెరుగైన సేవలకు, ఆసుపత్రి అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. స్థిరమైన ప్రభుత్వం ఉంటేనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమౌతుందని ప్రతి ఒక్కరూ గుర్తుపెట్టుకోవాలని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ప్రజలను కోరారు.

## జీలుగుమిల్లిలో ఆయుధ డిపో ఎట్టి పరిస్థితుల్లో నెలకొల్పుతాం!

### బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు వెంకట్ లక్ష్మి



**ప్రజాభూమిప్రతినిధి-జీలుగుమిల్లి**

కేంద్ర ప్రభుత్వం చేపట్టిన నేవీ ఆయుధ డిపో జీలుగుమిల్లి మండలం లో ఎట్టి పరిస్థితుల్లోనూ నెలకొల్పుతామని రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యురాలు బి వెంకటలక్ష్మి అన్నారు. రాష్ట్ర నాయకత్వం, జిల్లా నాయకత్వం ఆధ్వర్యంలో ఏజెన్సీ ప్రాంతాల పర్యటనలో భాగంగా జీలుగుమిల్లిలో ఆమె విలేకరుల సమావేశంలో మాట్లాడారు.ఇటీవల జీలుగుమిల్లిలో నేవీ ఆయుధ డిపో నిర్మాణం కోసం సర్వే నిర్వహిస్తున్నామన్నారు. కొన్ని శక్తులు అడ్డుపడి నేవీ డిపోకు ఆటంకం కలిగిస్తున్నారని, మోడీ చేపట్టన ఏ ఒక్క కార్యక్రమం కూడా ఇప్పటివరకు లేదని ఆమె అన్నారు. ఐదు డిపో ఏర్పాటు చేయడం వల్ల ఉద్యోగ అవకాశాలు, ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుందని ఆమె అన్నారు.

## పట్టించుకోని ప్రభుత్వ అధికారులు!

# పడిపోయే బ్రిడ్జి వద్ద ఇసుక తవ్వకాలు!



**ప్రజాభూమిప్రతినిధి-కామవరపుకోట**

కళ్ళచెరువు నుండి ఆచన్న గూడెం వెళ్లే దారిలో కల్వర్టు పూర్తిగా కుంగిపోయింది. ప్రభుత్వాలు మారినా పట్టించుకోకపోవడం పై సర్వత్ర విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. సందిట్లో సడేమియా అంటూ స్థానికులు కలవర్టు వద్ద దగ్గర ఉన్న ఇసుకను రేయింబగళ్లు తోలేస్తున్నారు. అటువైపు అధికారిగాను కన్నెత్తి చూడకపోవడం అనుమానాలకు త్రావిస్తోంది. ఒక ప్రక్కన ప్రభుత్వం ఉచిత ఇసుక అంటూ ఎవరిని ఏమి మాట్లాడడానికి వీలు లేకుండా పోయింది. దీంతో ఇస్కాసురులు కుంగిపోయిన కలవర్టు ప్రాంతం నుండే ఇసుక అక్రమ తోలకాల్ సాగిస్తాడంతో అటుగా ఇటుగా ఉన్న పిల్లర్ ఏ రోజునైనా పడిపోయే ప్రమాదం ఉంది. దీంతో కామవరపుకోట మండలంలోని పలు గ్రామాలకు చెందిన రైతులు, వ్యాపారస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి నెలకొంది. లింగపాలెం మండలం నుండి నిత్యం కామవరపుకోట మండలానికి వచ్చే వారికి ఇదే దగ్గర రోడ్డు. పోలాసిగూడ నుండి అనునిత్యం కామవరపుకోటకు రాకపోకలు సాగించాలన్న ఇదే రోడ్డు. ఉన్న ఈ కాస్తంత రోడ్డు కూడా పోతే తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి నెలకొందని వాపోతున్నారు. ఈ వంతెన నిర్మాణం చేపట్టాలని అనేక విజ్ఞప్తులు, ఫిర్యాదులు చేసిన నేటి వరకు మోక్షం లేకపోవడం ఈ ప్రాంతపు ప్రజలు చేసుకున్న దౌర్భాగ్యం.

**"ఇసుక అక్రమ తోలకాలు పై ఎమ్మార్వో వివరణ "**

కలవర్టు వద్ద అనిత్యం ఇసుక అక్రమ రవాణా జరుగుతుందని ఫిర్యాదులు అందాయని వాటిపైన స్థానిక వీఆర్వోకు సమాచారం అందించామని కామవరపుకోట తాసిల్దార్ ఎలీజా చెప్పారు. ఎవరైనా తోలకాలు చేపట్టినట్లయితే కామవరపుకోట తాసిల్దార్ కు తెలియజేయాలని కోరారు. వారిపై తక్షణ చర్యలు తీసుకుంటామని అన్నారు.

ప్రజాభూమి

జనరల్

ఆదివారం, అక్టోబరు 26, 2025



# గ్రామీణాభివృద్ధి మా ధ్యేయం : సత్యకుమార్ యాదవ్

# స్వతంత్రం తర్వాత పత్యాపురం తండాకు తొలి రహదారి

–మంత్రి చేతులమీదుగా ప్రారంభం

గ్రామీణాభివృద్ధికి బాటలు వేస్తున్న మంత్రి సత్యకుమార్ యాదవ్

జాభూమి, ధర్మవరం



ధర్మవరం నియోజకవర్గం బత్తలపల్లి మండలంలోని డి. చెర్లోపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో పత్యాపురం గ్రామం నుండి పత్యాపురం తండా వరకు నిర్మించిన కొత్త బిటి రోడ్డును ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్యా శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ,.... స్వతంత్రం వచ్చినప్పటినుండి రహదారి లేక ఇబ్బందులు పడుతున్న పత్యాపురం గ్రామం మరియు పత్యాపురం తండా ప్రజల అవసరాల నిమిత్తం ఈ బిటి రహదారి నిర్మించి, ప్రజల వినియోగానికి అందించడం నాకు ఆనందంగా ఉంది. ఈ రహదారి మొత్తం పొడవు 1060 మీటర్లు ఉండగా, రూ.85 లక్షల అంచనా వ్యయంతో పంచాయతీరాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్మాణం పూర్తి చేయబడింది.

పత్యాపురం గ్రామం నుండి పత్యాపురం తండా వరకు ఈ బిటి రహదారి చాలా కాలంగా గ్రామ ప్రజల ఆకాంక్షగా ఉండేది. ఇప్పుడు ఈ రహదారి నిర్మాణం పూర్తి కావడంతో తండా ప్రాంత ప్రజలకు రాకపోకలు సులభతరం అవుతాయి. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కోసం మా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ప్రతి గ్రామానికీ నాణ్యమైన మౌలిక వసతులు అందించేందుకు కట్టుబడి ఉంది, అని మంత్రి తెలిపారు. అదేవిధంగా గ్రామీణాభివృద్ధి అనేది మా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం యొక్క ప్రాధాన్యత. ధర్మవరం నియోజకవర్గంలో ప్రతి గ్రామం అభివృద్ధి దిశగా ముందుకు సాగేందుకు పంచాయతీరాజ్ శాఖ, స్థానిక ప్రజా ప్రతినిధులు మరియు అధికారులు సమన్వయంతో కృషి చేస్తున్నారు. ప్రజలకు ఉపయోగకరమైన రహదారులు, తాగునీరు, విద్యుత్, ఆరోగ్య సదుపాయాలు అందించడం మా ప్రధాన ధ్యేయం, అని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో ఆర్డీవో మహేష్, సర్పంచు రమాదేవి, బిజెపి బత్తలపల్లి మండల అధ్యక్షులు భాస్కర్, టిడిపి బత్తలపల్లి మండల కన్వీనర్ నారాయణరెడ్డి, డి. చెర్లోపల్లి నారాయణ స్వామి, ఉప సర్పంచ్ సత్యం, మాజీ సర్పంచ్ చంద్రశేఖర్, మేడ సారి అశోక్, కూటమి నాయకులు కూటమి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పురపాలక సంఘంలో ప్రజా ఫిర్యాదులు స్వీకరిస్తాం

-మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున



మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున

ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం పురపాలక సంఘ కార్యాలయంలో ఇకపై ప్రతి సోమవారం ప్రజా ఫిర్యాదులను స్వీకరిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున శనివారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజా ఫిర్యాదులను తహసిల్దార్ కార్యాలయంలో అన్ని విభాగాల అధికారులు అందు బాటులో ఉండి స్వీకరించేవారని, అయితే ప్రభుత్వ ఆదేశాల మేరకు పురపాలక శాఖకు సంబంధించి ఇకపై ప్రతి సోమవారం మున్సిపల్ కార్యాలయ ఆవరణంలోని పాత మీసేవ భవనంలో పిజిఆర్ఎస్ ప్రజా ఫిర్యాదులను స్వీకరిస్తామన్నారు. దీనిని పట్టణ ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మున్సిపల్ పరిధిలోని వార్డుల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను లిఖితపూర్వకంగా అందజేస్తే వాటిని పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని కమిషనర్ వివరించారు.

## విద్యార్థులు పోటీతత్వాన్ని అలవర్చుకోవాలి

-పరీక్షల విభాగం అసిస్టెంట్ కమిషనర్ లాజర్




పోటీల్లో విజేతగా నిలిచిన విద్యార్థులు

ప్రజాభూమి, హిందూపురం టౌన్

విద్యార్థులు విద్యార్థి దశ నుంచే పోటీ తత్వాన్ని అలవర్చుకొని ముందుకు సాగితే ఏ పరీక్షల్లోనైనా విజేతగా నిలుస్తారని పరీక్షల విభాగం అసిస్టెంట్ కమిషనర్ లాజర్ పేర్కొన్నారు. భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు విద్యాశాఖ ఆధ్వర్యంలో వ్యాసరచన, వక్తృత్వ, క్విజ్ పోటీలను పట్టణంలోని అజీజియా మున్సిపల్ ఉర్దూ ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. వక్తృత్వ పోటీలలో ప్రథమ స్థానంలో ముదిరెడ్డిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని సౌమ్య, ద్వితీయ స్థానంలో ఇదే పాఠశాలకు చెందిన బాల చంద్ర, తృతీయ స్థానంలో కేజీబీవీ పాఠశాలకు చెందిన షరీఫా నిలిచారు. వ్యాసరచన పోటీలలో ఎంజీఎం పాఠశాలకు చెందిన ఐశ్వర్య ప్రథమ స్థానంలో నిలవగా ద్వితీయ స్థానంలో పాఠశాలకు చెందిన సుఫియా బాను నిలిచింది. తృతీయ స్థానంలో ముద్దిరెడ్డిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని ప్రణీత నిలిచింది. అదే విధంగా క్విజ్ పోటీలో ప్రథమ స్థానంలో ముద్దిరెడ్డిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జట్టు, ద్వితీయ స్థానంలో పాఠశాల జట్టు, తృతీయ స్థానంలో ప్రభుత్వ బాలికల పాఠశాల జట్టు నిలిచినట్లు మండల విద్యాశాఖ అధికారి గంగప్ప తెలిపారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఎంఈఓ తో పాటు పరీక్షల విభాగం అసిస్టెంట్ కమిషనర్ లాజర్, పాఠశాల హెచ్ఎం సామ్రాజ్యం లు అభినందించారు. ఎంపికైన విద్యార్థులు ఈ నెల 29వ తేదీన ఎంజీఎం పాఠశాలలో నియోజకవర్గస్థాయి పోటీలలో పాల్గొంటున్నట్లు పేర్కొన్నారు. అందులో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు జిల్లా స్థాయికి ఎంపిక చేయడం జరుగుతుందని ఎంఈఓ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పారిశ్రామిక వాడ అభివృద్ధికి పారిశ్రామికవేత్తలు సహకరించాలి

-శ్రమదానంలో పాల్గొన్న పారిశ్రామికవేత్తలు

ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం మండల పరిధి లోని ఎన్టీఆర్ పారిశ్రామికవాడ అభివృద్ధికి పారిశ్రామిక పారిశ్రామి కవేత్తలు సహకరించాలని పారిశ్రామికవేత్తల సంఘం చైర్మ న్ మూర్తి కోరారు. ప్రభు త్వం నూతనంగా చేపట్టిన "ఏపీఐఐసీ ఇండస్ట్రీ పార్టనర్షిప్ డ్రైవ్" కార్యక్ర మంలో భాగంగా శనివారం పారి శ్రామిక వాడలోని అన్ని వీధులలో పరిసరాలను శుభ్రం చేయడం, పిచ్చి మొ క్కలను తొలగిం చడం, మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టడం నిర్వహించారు. అదే విధంగా వీధిలైట్లకు మర మ్మత్తులు చేయించి ప్రారంభించారు.

దీనికి తోడు పారిశ్రామికవాడలో గుంతలు పడిన రహ దారులపై సర్వే చేసి త్వరలో నూతనంగా రహదారులు ఏర్పాటు చేసేందుకు కూడా చర్యలు తీసుకుంటామని ఏపీఐఐసీ అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా ఏపీఐఐసీ అధికారి ఈశ్వర్ మాట్లా డుతూ, త్వరలో పారిశ్రామిక వాడలో గుంతలను పూడ్చి నూతన రోడ్లు వేయడం జరుగుతుందన్నారు. దీనిపై ఇప్పటికే ప్రతిపాదనలు సిద్ధం చేసి ఉన్నతాధికారులకు పంపడం జరి గిందన్నారు. త్వరలో పారిశ్రామిక వాడకు నూతన వెలుగులను తీసుకువస్తామన్నారు. ఈ కార్య క్రమంలో ప్రముఖ పారిశ్రామికవేత్త ఏపీ శ్రీనివాసరావు, ఏపీఐఐసీ సిబ్బంది శంకర్, అరుణ్, తూ మకుంట పారిశ్రామిక వాడ కార్మిక సంఘం అధ్యక్షులు రవికుమార్, బాబు పాల్గొన్నారు.



## ధర్మవరం ఎన్డీఏ కార్యాలయంలో మోకాళ్ల నొప్పి రోగుల శస్త్రచికిత్సలకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

చెక్కులు పంపిణీ చేసిన మంత్రి సత్యకుమార్ యాదవ్

ప్రజాభూమి,ధర్మవరం



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి, ధర్మవరం ఎమ్మెల్యే సత్యకుమార్ యాదవ్ ఆధ్వర్యంలో శనివారం ధర్మవరం ఎన్డీఏ కార్యాలయంలో రెండు ముఖ్యమైన సామాజిక సేవా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. మొదటగా, ధర్మవరం ప్రాంతానికి చెందిన మోకాళ్ల నొప్పులతో బాధపడుతున్న 25 మంది రోగులను సంస్కృతి సేవా సమితి ఆధ్వర్యంలో మోకాళ్ల శస్త్రచికిత్స కోసం బెంగళూరులోని వైదేహి హాస్పిటల్‌కు ప్రత్యేక బస్సు ద్వారా పంపించారు. ఈ సందర్భంగా మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ.. రోగులకు శస్త్రచికిత్స ఖర్చులు సహా అన్ని వైద్య సదుపాయాలను సంస్కృతి సేవా సమితి ట్రస్ట్ పూర్తిగా భరిస్తుంది. ప్రజలకు ఉచిత వైద్య సహాయం అందించడంలో సంస్కృతి సేవా సంస్థ ఎల్లప్పుడూ అండగా ఉంటుంది. సేవ చేయడం ద్వారానే మనిషి జీవితానికి నిజమైన సార్థకత లభిస్తుంది. అవసరంలో ఉన్న వారికి చేయూత అందించడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమం మోకాళ్ల నొప్పులతో ఇబ్బందులు పడుతున్న కుటుంబాలకు కొత్త ఆశను కలిగిస్తుందని, రోగులు త్వరగా కోలుకుని ఆరోగ్యవంతమైన జీవితం వైపు అడుగులు వేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. తరువాత అదే వేదికపై మంత్రి సత్య కుమార్ యాదవ్, ధర్మవరం నియోజకవర్గానికి చెందిన 56 మంది లబ్ధిదారులకు రూ.61.55 లక్షల విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,... పేదలు, మధ్యతరగతి ప్రజలు అనారోగ్యం బారిన పడినప్పుడు వారిపై భారంగా మారుతున్న వైద్య ఖర్చులను మేము గమనిస్తున్నాం. అందుకే ప్రధానమంత్రి, ముఖ్యమంత్రి సహాయనిధి మరియు ఎల్ఓసిల ద్వారా వైద్య సహాయాన్ని అందిస్తున్నాం. ఇప్పటికే రూ.6.47 కోట్లకు పైగా ఆర్థిక సహాయం అందించాం. ప్రభుత్వానికి ప్రజల ఆరోగ్యం అత్యంత ప్రాధాన్యమైనది. కూటమి ప్రభుత్వంలో ప్రజా ఆరోగ్యమే ప్రథమ లక్ష్యం అని పేర్కొన్నారు. ఈ ఈ కార్యక్రమాల్లో వైదేహి హాస్పిటల్ డాక్టర్ లోకేష్ భరణి, శ్రేయాస్, సుచేంద్ర, నర్సింగ్ స్టాఫ్ సంకేష్, ఎన్డీఏ కూటమి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.








మూడు చక్రాల సైకిళ్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

## సూర్య ఫౌండేషన్ సేవా కార్యక్రమాలు ప్రశంసనీయం

-మూడు చక్రాల సైకిళ్లు, చేతి కర్రల పంపిణీ

ప్రజాభూమి, హిందూపురం టౌన్

ప్రజల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకొని సూర్య ఫౌండేషన్ చేపడుతున్న సేవా కార్యక్రమాలు ప్రశంసనీయమని వక్తలు పేర్కొన్నారు. హిందూపురం రూరల్ మండలం పారిశ్రామిక వాడలో ఉన్న సూర్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం గోళ్లాపురంలో వికలాంగులకు మూడు చక్రాల సైకిళ్లు, చేతి కర్రల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హిందూపురం పురపాలక సంఘ చైర్మన్ డిఈ రమేష్ కుమార్ పాల్గొని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సూర్య ఫౌండేషన్ చైర్మన్ జె.పీ. సాబ్, సూర్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో వికలాంగులకు, వృద్ధులకు అవసరమైన నాలుగు మూడు చక్రాల సైకిళ్లు, 10 మందికి చేతి కర్రలు అందించడం అభినందనీయమన్నారు. సూర్య ఫౌండేషన్ దేశ అభివృద్ధి, సనాతన సంస్కృతిని కాపాడే దిశగా చేస్తున్న సేవా కార్యక్రమాలు ఎంతో గొప్ప ఉన్నారు. యువతలో దేశభక్తి, సేవాభావం, మానవతా విలువలను పెంపొందించడంలో సంస్థ కీలక పాత్ర పోషిస్తోందన్నారు. జె.పీ. సాబ్ జీవితం సేవకు ఒక ఆదర్శం. వారి ప్రేరణతో అనేకమంది యువకులు సమాజ సేవలో పాల్గొంటున్నారని తెలిపారు. సమాజ సేవ, మానవతా విలువలు, సనాతన సంస్కృతి ప్రాచుర్యానికి ఒక స్ఫూర్తిదాయక ఉదాహరణగా నిలిచిందన్నారు. ఈ కార్యక్రమంలో కె.ఎల్. అదినారాయణప్ప, వైసీపీ నాయకులు తిప్పే రుద్రయ్య, పంచాయతీ కార్యదర్శి సతీష్, ప్రధానోపాధ్యాయులు గంగాధరప్ప, చౌళూరు సర్పంచ్ నంజప్ప, శివాలయ చైర్మన్ చంద్రశేఖర్, హెచ్. నరసింలు, శ్రీరాములు, రంగధామప్ప, బాబు, లక్ష్మీపతి, సూర్య ఫౌండేషన్ ఇన్‌చార్జ్ శశాంక్, వేణుగోపాల్, వెంకటేశ్, సురే ష్ తదిత రులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ రమేష్ కుమార్




## విద్యార్థులకు నైపుణ్య శిక్షణ తరగతుల అవగాహన

ప్రజాభూమి, లింగాల

మండలం లోని ఇప్పట్ల గ్రామం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకులం పాఠశాల విద్యార్థులకు ప్రత్యక్షంగా బోధించిన అనుభవాలతో ఉత్తమ అభ్యసనను అందించవచ్చునని పాఠశాల ప్రిన్సిపాల్ శివకేశవమ్మ మరియు ప్రసాద్ రెడ్డి లు పేర్కొన్నారు.

ఈ నెల 25వ తేదీ సమగ్ర శిక్ష లెర్నెట్ స్కిల్స్ వారి సహకారంతో పాఠశాల విద్యార్థులను ఇప్పట్ల గ్రామ సచివాలయంకు తీసుకువెళ్లి అక్కడ ఆధార్ అప్డేటింగ్ మరియు రేషన్ కార్డ్ ఎంట్రీ కంప్యూటర్ పై అవగాహన నైపుణ్య శిక్షణ తరగతులను స్పష్టంగా తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు విద్యతో పాటు వృత్తి, విద్య పైన అవగాహన కల్పించేందుకు ఇండస్ట్రియల్ ఫీల్డ్ ట్రిప్పుకు తీసుకెళ్లినట్టు తెలిపారు. విద్యార్థులు పాఠ్య పుస్తకాలతో పాటు ప్రత్యక్ష అనుభవాల ద్వారా బోధన చేయడం ఉత్తమ ఫలితాలను ఇస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐటి ఒకేషనల్ ఉపాధ్యాయురాలు బి.పార్వతి




తదితరులు పాల్గొన్నారు.

## జేసీ ప్రభాకర్ రెడ్డి పైన చర్యలు తీసుకోండి

జిల్లా ఎస్పీని కోరిన రిజర్వేషన్ల పరిరక్షణ సమితి వ్యవస్థాపకులు డా.పోతుల నాగరాజు



ప్రజాభూమి, అనంతపురము ప్రతినిధి

పోలీస్ శాఖకు అవమానకర రీతిలో, పోలీసులు సిబ్బందిలో ఆత్మవిశ్వాసం దెబ్బతినేలా మాట్లాడిన తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి పైన శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని, తద్వారా పోలీసు అధికారులు, సిబ్బందిలో ఆత్మవిశ్వాసం దెబ్బ తినకుండా, వారు నిజాయితీగా పనిచేసేలా చూడాలని అనంతపురం జిల్లా ఎస్పీని రిజర్వేషన్ల పరిరక్షణ సమితి (ఆర్ పి ఎస్) వ్యవస్థాపకులు డా.పోతుల నాగరాజు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆయన శనివారం జిల్లా పోలీస్ కార్యాలయంలో రాత మూలకంగా వినతి పత్రాన్ని సమర్పించారు. జిల్లాలొ శాంతిభద్రతలు కాపాడే విద్యుక్త ధర్మాన్ని పోలీస్ యంత్రాంగం ఎంతో బాధ్యతతో నిర్వహిస్తూ, ప్రజలకు రక్షణ కల్పించి వారి ప్రాణాలను సైతం కాపాడే బాధ్యతను నిరంతరం తమ విధులలో కనబరుస్తున్నారని పేర్కొన్నారు. అయితే, గత కొన్ని నెలలుగా తాడిపత్రిలో జరుగుతున్న పలు సంఘటనలు, పరిణామాలు పోలీసుల ఆత్మ స్థైర్యం దెబ్బతినే విధంగా, అక్కడ ఉన్న ప్రజాప్రతినిధులు వ్యవహరిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇలాంటి సంఘటనలు జరగకుండా ప్రజలకు జవాబుదారీగా ఉండ వలసిన వారే శాంతిభద్రతలకు విఘాతం కల్పించి ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారన్నారు. చివరికి పోలీస్ అధికారులను కూడా ఇష్టం వచ్చినట్లుగా మాట్లాడుతూ, వారి ఆత్మాభిమానం దెబ్బతినే విధంగా అక్కడ ప్రజాప్రతినిధులుగా చెలామణి అవుతున్న నాయకులు వ్యవహరిస్తున్నారని ఆక్షేపించారు. ఇలాంటి సంఘటనలు చాలా ప్రమాదకరం... కనుక, పోలీస్ విధులకు అంతరాయం కల్పించి, వారినే వ్యక్తి గతంగాను, డిపార్ట్మెంట్ గౌరవానికి భంగం వాటిల్లేలా వ్యవహరిస్తున్న తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి మీద చర్యలు తీసుకొని, సామాన్య ప్రజలకు పోలీస్ డిపార్ట్మెంట్ పైన ఒక నమ్మకం, గౌరవం కలిగేలా, కింద స్థాయి అధికారులు నిజాయితీగాను, నిష్పక్షపాతంగాను, ధైర్యంగా విధులు నిర్వహించడానికి జిల్లా స్థాయి అధికారిగా అక్కడ సమస్యకు కారణం అయినా వారు ఎంతటి వారైనా కఠిన చర్యలు తీసుకోవాలని డా.పోతుల నాగరాజు విజ్ఞప్తి చేశారు.

# ప్రజాభూమి

జనరల్ 16

ఆదివారం , 26 అక్టోబర్, 2025


## కాకినాడ జి జి హెచ్ సెక్యూరిటీ గార్డ్స్ నూతన కమిటీ ఎన్నిక సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు తాటిపాక మధు



ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ

ఆంధ్రప్రదేశ్ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ %డ% సెక్యూరిటీ గార్డ్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ అనుబంధ సంఘం కాకినాడ 8వ. మహాసభ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రి లో మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ కార్యాలయంలో శుక్రవారం మధ్యాహ్నం 2 గంటలకు కె.వి రామయ్య అధ్యక్షతన జరిగింది. ఈ మహాసభకు ముఖ్య అతిథులుగా సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తాటిపాక మధు, ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్, ఏపీ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర డిప్యూటీ జనరల్ సెక్రెటరీ బి స్వామి బాబు, కాకినాడ బ్రాంచ్ అధ్యక్షులు కే మోహన్ రావు లు హాజరయ్యారు. ఈ మహా మహాసభ లో వారు మాట్లాడుతూ కార్తికేయ సెక్యూరిటీ గాడ్స్ సర్వీసెస్ కాంట్రాక్టర్ 138 జీవో ప్రకారంగా సెక్యూరిటీ గార్డ్స్ కు జీతాలు మంజూరు చేయాలని, జీవో ప్రకారంగా 16,800 మంజూరు చేయాలని వారన్నారు. మహాసభ అనంతరం నూతన కమిటీ ఎన్నిక జరిగింది. యూనియన్ గౌర అధ్యక్షులుగా తోకల ప్రసాద్, అధ్యక్షులు కె.వి.రామయ్య, వైస్ ప్రెసిడెంట్ ఎం.రాజేంద్ర రావు (జాన్ బాబు) ఉపాధ్యక్షుల పితాని రమణమ్మ,కోనాడ శ్రీవల్లి,షేక్‌మీరాభి, ప్రధాన కార్యదర్శి నేకూరిఅనిల్ కుమార్, ఆర్గనైజింగ్ కార్యదర్శి నాయుడు అప్పారావు, కార్యదర్శిలు కేసనకుర్తి వెంకటేష్,ఆవల లోవ కుమారి, కోశాధికారి దేగల మధు. 23 మంది ని సమితిని ఎన్నుకోవడం జరిగింది.

## మంతా తుఫాన్ వాతావరణ శాఖ హెచ్చరిక ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలి..

**అధికార యంత్రాంగం సూచించిన విధంగా ప్రజలు జాగ్రత్తలు పాటించాలి**
**ఎమర్జెన్సీ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశాం.**
**క్రింది ఫోన్ నెంబర్లకు అత్యవసర పరిస్థితుల్లో కాల్ చేయండి..**
**చింతూరు ఐటిడిఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ సబ్ కలెక్టర్**



ప్రజాభూమి ప్రతినిధి చింతూరు

రాబోయే మంతా తుఫాన్ గురించి ప్రజలకు హెచ్చరికలు మరియు జాగ్రత్త సూచనలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సమీపిస్తున్న మంతా తుఫాన్ నేపథ్యంలో రాష్ట్ర విపత్తు నిర్వహణ శాఖ, డివిజన్ పాలనా యంత్రాంగం మరియు సంబంధిత విభాగాలు పూర్తి అప్రమత్తతతో ఉన్నాయి. తాజా వాతావరణ నివేదికల ప్రకారం, ఈ మంతా తుఫాన్ వచ్చే రెండు రోజులలో తీర ప్రాంతాలను తాకే అవకాశం ఉంది. ముఖ్యంగా అల్లూరి సీతారామరాజు జిల్లా మంతా తుఫాన్ ప్రభావానికి లోనయ్యే అవకాశం ఉంది.

**ముఖ్య సూచనలు** తీరప్రాంత ప్రజలు అధికారులు ఇచ్చే సూచనలను తప్పనిసరిగా పాటించాలి. అవసరమైతే సురక్షిత ప్రదేశాలకు తరలించేందుకు సిద్ధంగా ఉండాలి. రెవెన్యూ శాఖ, పంచాయతీ రాజ్ శాఖ, విద్యుత్ శాఖ, అగ్నిమాపక శాఖ, వైద్య శాఖ, పోలీస్ విభాగాలు అన్ని అత్యవసర పరిస్థితుల కోసం సిద్ధంగా ఉన్నాయి. ప్రజలు అత్యవసర పరిస్థితుల్లో సబ్ కలెక్టర్ కంట్రోల్ రూమ్: 9490026397 / 8121729228 (చింతూర్ సబ్ కలెక్టర్ ఆఫీసు కంట్రోల్ రూమ్) నంబర్‌కు ఫోన్ చేయవచ్చు.తుఫాన్ సమయంలో విద్యుత్ తీగలు, చెట్లు లేదా కూలిన భవనాల దగ్గరికి వెళ్లకండి.రాత్రి సమయాల్లో ప్రయాణాలు నివారించండి మరియు ఇళ్లలో సురక్షితంగా ఉండండి.విద్యార్థులు, వృద్ధులు, గర్భిణీలు వంటి సున్నిత వర్గాలకు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలి.వర్షపాతం ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో నదులు, చెరువులు, వాగులు దాటకండి.మంతా తుఫాన్ సమయంలో ఎవరు కూడా చేపల వేటకు వెళ్లరాదు.తూఫాన్ సమయంలో ఎవరు కూడా రోడ్ బ్లాక్ పాయింట్ లను దాటవద్దు. అధికారుల చర్యలు:ప్రతి మండలంలో తహశీల్దార్, ఎస్ ఐ ఎంపిడిఓ, గ్రామ సచివాలయ సిబ్బంది సమన్వయంగా పనిచేస్తున్నారు. రెవెన్యూ, పంచాయతీ రాజ్ , పోలీస్, వైద్య, విద్యుత్, సచివాలయం సిబ్బంది మంతా తుఫాన్ నియంత్రణ చర్యల్లో పాల్గొంటున్నారు. మంతా తుఫాన్ సమయంలో ఏదైనా అత్యవసరం అయినచో మండల తహశీల్దార్/ మండల ప్రజా పరిషత్ డెవలప్మెంట్ ఆఫీసర్/ స్టేషన్ హౌస్ మాస్టర్ ను సంప్రదించవచ్చు అని ప్రాజెక్టు అధికారి ఐటిడిఏ చింతూరు వారు పేర్కొన్నారు. ప్రజలకు విజ్ఞప్తి.ప్రజలు ఆందోళన చెందకుండా, అధికారుల సూచనలను పాటించాలి. అసత్య వార్తలు లేదా సోషల్ మీడియాలో వస్తున్న రూమర్లను నమ్మవద్దు. అధికారిక సమాచారం కోసం జిల్లా కలెక్టర్ కార్యాలయం లేదా స్థానిక అధికారుల ప్రకటనలను మాత్రమే నమ్మాలి.

అదేవిధంగా ఆంధ్రా ప్రదేశ్ వాతావరణ శాఖ విడుదల చేసిన హెచ్చరికల ప్రకారం, రానున్న మంతా తుఫాన్ ప్రభావం దృష్ట్యా భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున, పర్యాటకుల భద్రత నిమిత్తం వి.ఆర్ పురం మండలం లో గల పొచవరం ఫెర్రీ పాయింట్ వద్ద పర్యాటక బోటు సర్వీసులను తాత్కాలికంగా నిలిపివేయాలని ఆదేశాలు జారీ చేశారు కావున పర్యాటకులు, బోటు యాజమాన్యం మరియు బోటు సిబ్బంది మరియు స్థానిక ప్రజల గమనించగలరు, అలాగే పోలీస్, రెవెన్యూ, ఇరిగేషన్ మరియు టూరిజం శాఖల అధికారులకు ఈ ఆదేశాలను కఠినంగా అమలు చేయాలని, ఎటువంటి అనధికార బోటు ప్రయాణాలను అనుమతించరాదని సూచించబడింది.చింతూర్ డివిజన్ నందు మండల హెడ్ క్వార్టర్స్ టోల్ ఫ్రీ నంబర్స్: ఎ ) కూనవరం కంట్రోల్ రూమ్: 9652814712బి ) వీఆర్ పురం కంట్రోల్ రూమ్: 8008100892సి ) చింతూరు కంట్రోల్ రూమ్: 9492527695డి ) ఏటపక కంట్రోల్ రూమ్: 8332085268

## చాగంటికోటేశ్వర్రావు ప్రవచనం మందా తుఫానుకారణంగా వాయిదా



ప్రజాభూమి ప్రతినిధి.జగ్గంపేట.

26.10.2026 ఆదివారంన జరగాల్సిన చాగంటి కోటేశ్వరరావు గారి ప్రవచన కార్యక్రమం మందా తుఫాన్ కారణం గా రద్దు చేయబడినది. రాష్ట్రంలో రెడ్ అలెర్ట్ వల్ల ఆయన రాష్ట్ర గవర్నమెంట్ క్యాబినెట్ హోదాలో ఉన్నారు, కాబట్టి జనసమీకరణ చేయకూడదు కావున ప్రభుత్వం ప్రకటించిన 144 సెక్షన్ అమలులో ఉన్న కారణం గా ఈ కార్యక్రమం వాయిదా వేయడం జరిగింది. కావున రేపటి ప్రవచన కార్యక్రమం నిలిపి వేయడమైనదని స్వయముగా గురువుగారు ప్రకటించడం జరిగింది.దయచేసి గమనించగలరు ప్రోగ్రాం నిలిపి వేయడమైనదని తెలియజేయడానికి కార్యక్రమ నిర్వహాలుగా బాధపడుతున్నాము

## బస్సు ప్రమాద మృతుల కుటుంబాలకు సంతాపం రాష్ట్ర అంగన్వాడీ డ్వాక్రా సా ఆ సె మెండి కమల



అమలాపురం, ప్రజాభూమి ప్రతినిధి

కర్నూలు శివారు చిన్నటేకూరు సమీపంలో బస్సు అగ్ని ప్రమాదంలో మృతుల కుటుంబాలకు సంతాపాన్ని రాష్ట్ర అంగన్వాడీ డ్వాక్రా సాధికార ఆర్గనైజింగ్ సెక్రటరీ,మదర్ థెరీసా మహిళ వాకర్స్ హెల్త్ క్లబ్ అధ్యక్షురాలు,డొక్కా సీతమ్మ అవార్డు గ్రహీత సేవా శిరోమణి మెండి కమల వ్యక్తం చేసారు.ఈ సంఘటన పత్రికలో చదివి ఆమె దిగ్భ్రాంతి చెందినట్టు తెలిపారు. ప్రైవేట్ ట్రావెల్ బస్సు ఘోర అగ్ని ప్రమాదంలో మరణించిన కుటుంబా లకు కమల సానుభూతి వ్యక్తం చేశారు. గాయపడిన వారు త్వరలో కోలుకోవాలని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు.మృతుల కుటుంబాలను గాయపడిన వారిని ప్రభుత్వం ఆదుకుంటుం దని ఆమె తెలిపారు. ఆమె వెంట విచ్చేసిన జిల్లా సైక్లింగ్ హెల్త్ క్లబ్ అధ్యక్షులు సాహితీవేత్త సీనియర్ తెలుగు లెక్చరర్ నల్లా నరసింహామూర్తి , దాకే స్వరూప రాణి, అత్తిలి ప్రసన్న,మెండి మున్నీ సంతాపం తెలిపారు.

## పట్టణ పేదలకు గృహాల నిర్మాణం అభివృద్ధి పట్ల కూటమి ప్రభుత్వ కట్టుబాటు కలిగి ఉంది

**ప్రజల అభ్యున్నతే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం.ఎమ్మెల్సీ సోము వీర్రాజు**



ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గృహనిర్మాణ సంస్థ (ఏపీ ఎస్ హెచ్ సి ఎల్ ) ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన పిఎంఏవై గ్రామీణ 2.0 పథకం అమలు చర్యలపై శాసనమండలి సభ్యులు సోము వీర్రాజు స్థానిక ఎమ్మెల్సీ క్యాంపు కార్యాలయంలో హౌసింగ్ అధికారులతో శనివారం సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో రాజమహేంద్రవరం హౌసింగ్ విభాగ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జి. రాజ్‌కుమార్, వర్క్ ఇన్‌స్పెక్టర్ జి. శ్రీనివాసు తదితర అధికారులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో పట్టణ పేదలకు గృహాలను నిర్మించాలన్న సంకల్పంతో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సారథ్యంలోని కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని శాసన మండలి సభ్యులు సోము వీర్రాజు తెలిపారు. ప్రజల అభ్యున్నతే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ప్రతి శాఖ ప్రజల సంక్షేమ దిశగా కట్టుబడి పనిచేయాలని ఆయన సూచించారు.పట్టణ ప్రాంతంలో గృహనిర్మాణానికి అందిస్తున్న ?2,50,000 ఆర్థిక సహాయం మాదిరిగానే గ్రామీణ ప్రాంతాల్లో కూడా అదే స్థాయిలో సహాయం అందించే అంశాన్ని పరిశీలించి గృహనిర్మాణ శాఖ మంత్రి, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లాలని ఆయన అధికారులకు సూచించారు. ఇదే విషయం నేరుగా తాను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకుని వెళ్ళడం జరుగుతుందని తెలియ చేశారు.రాష్ట్రవ్యాప్తంగా పేదలకు సొంత ఇల్లు కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన ఆవాస ప్లస్ 2024 (అవాస్ ం 2024) యాప్ ద్వారా అర్హులైన లబ్ధిదారుల గుర్తింపు ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని హౌసింగ్ అధికారులను ఎమ్మెల్సీ ఆదేశించారు.

## ప్రత్తిపాడు ప్రాంతమంతా ఆధ్యాత్మికంగా సామ్యజకంగా మరింత అభివృద్ధి చెందాలి..

**- ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ రాజా**



ప్రజా భూమి ప్రతినిధి ప్రత్తిపాడు

మండల కేంద్రమైన ప్రత్తిపాడు లో నూతనంగా నిర్మించిన ఆర్.సి.ఎం చర్చ్ ను ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా శనివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో విశాఖపట్నం ఆర్ సి ఎం చర్చ్ బిషప్ ఉడుమల బాలశౌరెడ్డి ప్రత్తిపాడు విచారణకర్త రెవ. ఫాదర్ చిన్నప్ప స్థానిక దైవజనులు, చర్చ్ సభ్యులు, గ్రామ పెద్దలు, భక్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆర్ సి ఎం చర్చ్ ఆవరణలో దైవజనులు ప్రత్యేక ప్రార్థనలు, ఆశీర్వచనాలు నిర్వహించగా, అనంతరం ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా చర్చ్ కొత్త విభాగాన్ని ప్రారంభించారు. ఎమ్మెల్యే సత్యప్రభ రాజా మాట్లాడుతూ, ప్రత్తిపాడు ప్రాంతం ఆధ్యాత్మికంగా, సామాజికంగా మరింత అభివృద్ధి చెందాలని ఆమె ఆకాంక్షించారు..చర్చ్‌లు, దేవాలయాలు, మసీదులు ప్రజలలో ప్రేమ, శాంతి, సహనాన్ని పెంపొందిస్తాయి అన్నారు.

## పార్టీ లో పనిచేసే వారికే మంచి గుర్తింపు

**వైసీపీ కో ఆర్డినేటర్ ముద్రగడ గిరి బాబు**

ప్రజా భూమి కిర్లంపూడి

వైసీపీ పార్టీలో కష్టపడి పనిచేసే వారిని పార్టీ గుర్తించి పదవులు ఇచ్చి సముచిత స్థానం కల్పిస్తుందని ప్రత్తిపాడు నియోజకవర్గ వైసీపీ కో ఆర్డినేటర్ ముద్రగడ గిరి బాబు అన్నారు.వైసీపీ రాష్ట్ర అంగన్వాడి వర్కింగ్ ప్రెసిడెంట్ గా నియమితులైన మాజీ ఎమ్మెల్సీ అంగూరి లక్ష్మీ శివకుమారి వైసిపి కోఆర్డినేటర్ ముద్రగడగిరి బాబును మర్యాద పూర్వకంగా శనివారం కలిశారు.గిరి బాబు మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్సీ అంగూరి లక్ష్మీ శివకుమారి పార్టీకి చేసిన సేవలు గుర్తించి పార్టీలో సముచిత స్థానం కల్పించిందన్నారు.

## అభివృద్ధి దిశగా మరో అడుగు బుర్రిలంకలో సిమెంట్ రోడ్ ప్రారంభం

**ప్రభుత్వ ప్రాధాన్యం గ్రామీణ రహదారుల మెరుగుదల**
**మంత్రి కందుల దుర్గేష్- ఎమ్మెల్యే గోరంట్ల**



ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం

కడియం మండలం బుర్రిలంక గ్రామంలో రూ.205 లక్షల వ్యయంతో ఎం.జి.ఎన్.ఆర్.ఈ.జి.ఎస్ మండల పరిషత్ నిధుల ద్వారా మంజూరు చేయించిన బుర్రిలంక కాలువగట్టు నుండి ఏటి గట్టు వరకు సిమెంట్ రోడ్డును రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక మరియు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్, రాజమహేంద్రవరం రూరల్ శాసనసభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి శనివారం ప్రారంభించారు.మంత్రి దుర్గేష్ మాట్లాడుతూ, ఈ రహదారి నిర్మాణం గ్రామీణ ప్రజలకు, ముఖ్యంగా నర్సరీ రైతులకు ఎంతో మేలు చేస్తుందని అన్నారు. శాసనసభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి చొరవతో పాటు సంబంధిత అధికారుల కృషి వల్ల ఈ పనులు విజయవంతమయ్యాయని తెలిపారు.

గత జిల్లా కలెక్టర్ ప్రశాంతి ప్రోత్సాహానికి మంత్రి ప్రశంచారు.ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ, "నాటి జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి గారి కృషి, సమన్వయ దృక్పథం, అభివృద్ధి పట్ల చూపిన చొరవ వల్లనే ఈ రహదారి పనులు వేగవంతమయ్యాయి" అని ప్రశంసించారు. ఆమె పాలనలో గ్రామీణ రహదారి అభివృద్ధి, ఉపాధి హామీ పథకాలు సమర్థవంతంగా అమలయ్యాయని తెలిపారు. గ్రామాల అభివృద్ధి పట్ల ఆమె చూపిన కట్టుబాటు ఈ రోజు కూడా స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. జిల్లా పరిపాలనలో పారదర్శకత, ప్రజాప్రయోజనాలు ప్రాధాన్యం కల్పించిన ప్రశాంతి గారి సేవలను మంత్రి స్మరించారు.

రాజమహేంద్రవరం రూరల్ శాసనసభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి మాట్లాడుతూ, ఈ రహదారి నిర్మాణం స్థానిక ప్రజలకు ఎంతో మేలు చేస్తుందని తెలిపారు. గోదావరి పుష్కరాలు నాటికి కడియం మండలాన్ని పూర్తిస్థాయి "నో వర్క్ మండలం"గా తీర్చిదిద్దే లక్ష్యంతో అభివృద్ధి పనులు వేగవంతం చేస్తున్నామని అన్నారు.

అభివృద్ధి పనులు కొనసాగుతూనే ఉండేలా సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకుని రహదారులు, కాలువలు, డ్రైనేజ్ మరియు ఇతర మౌలిక వసతుల పనులు పూర్తిచేయాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మారిశెట్టి పద్మ, ఎంపీపీ వెలుగుబంటి ప్రసాద్, ఏఎంసి వైస్ చైర్మన్ బోడపాటి గోపి, ఏపీఐఐసీ డైరెక్టర్ మార్గాని సత్యనారాయణ, టిడిపి రాష్ట్ర వైద్య విభాగ ప్రధాన కార్యదర్శిడాక్టర్ గోరంట్ల రవి రామ్ కిరణ్, సొసైటీ అధ్యక్షులు గట్టి నరసయ్య,రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి చెల్లబోయిన శ్రీనివాస్, ఉపసర్పంచ్ పాతంశెట్టి రాంజీ,మండల కూటమి ప్రజా ప్రతినిధులు,పార్టీల అధ్యక్షులు వెలుగుబంటి నాని, ముద్రగడ జమ్మి, బొరుసు సుబ్రమణ్యం, కూటమి నాయకులు గట్టి సుబ్బారావు, నాగిరెడ్డి రామకృష్ణ, పంతం గణపతి, మార్గాని ఏడుకొండలు, ఆదిమూలం సాయిబాబా, మల్లు శివ, బండి నాగమణి, ఎంపీడీవో రమేష్, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## మంతా తుఫాను తీవ్రతను బట్టి తూర్పుగోదావరి జిల్లాలో ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలి...

**ముంపు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి - కలెక్టర్ కీర్తి చేకూరి**

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం




మంతా తుఫాను తీవ్రతను బట్టి తూర్పుగోదావరి జిల్లాలోముంపు ప్రభావిత ప్రాంతాల్లో నివసించే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తూర్పు గోదావరి జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి శనివారం సాయంత్రం ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.కార్తిక మాసంలో భక్తులు నదీతీర ప్రాంతాల్లో పుణ్యస్నానాలు ఆచరించే అవకాశం ఉన్న నేపథ్యంలో, రెవెన్యూ, పోలీసు మరియు సంబంధిత సమన్వయ శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో వ్యక్తిగత బాధ్యతతో వ్యవహరించాలని కలెక్టర్ ఆదేశించారు.జిల్లా వ్యాప్తంగా జిల్లా, డివిజన్, మండల స్థాయిల్లో కంట్రోల్ రూమ్‌లను ఏర్పాటు చేసి 24%ఇ%7 సిబ్బందిని అందుబాటులో ఉంచామని ఆమె తెలిపారు. ఎటువంటి విపత్తు లేదా అత్యవసర పరిస్థితులు ఎదురైన వెంటనే సంబంధిత కంట్రోల్ రూమ్‌లకు సమాచారం అందించాలని ప్రజలను కోరారు. రాష్ట్ర ముఖ్యమంత్రి, జిల్లాలో ప్రాణ నష్టం లేదా ఆస్తి నష్టం జరగకుండా అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌కు ఆదేశాలు జారీ చేసినట్లు కలెక్టర్ పేర్కొన్నారు.

**రైతుల పట్ల సూచన** జిల్లాలో కొనసాగుతున్న వర్షపాతం దృష్ట్యా రైతులు పంట కోతలు తాత్కాలికంగా నిలిపివేయాలని, వాతావరణ పరిస్థితులు సాధారణ స్థితికి చేరిన తర్వాత మాత్రమే కోతలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. వరి మరియు ఇతర పంటలు తడవడం లేదా నేలలో మునిగిపోవడం వంటి ప్రమాదాలు ఉండే అవకాశం ఉన్నందున ప్రస్తుతం కోతలు చేపట్టకూడదని సూచించారు. అలాగే వ్యవసాయ అధికారులు అందిస్తున్న సూచనలను పరిగణనలోకి తీసుకుని, పంటలను రక్షించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని రైతులకు కలెక్టర్ సూచించారు. పొలాల్లో నీరు నిల్వ ఉండే పరిస్థితుల్లో తగిన రక్షణ చర్యలు తీసుకోవాలని, ప్రతి గ్రామంలో రైతులకు అవగాహన కల్పించాలని వ్యవసాయ శాఖ అధికారులను ఆమె ఆదేశించారు.

రివైజ్డ్ జిల్లా , డివిజన్ మండల కేంద్రాల కంట్రోల్ రూమ్ ల ఫోన్ నంబర్లు

తూర్పు గోదావరి జిల్లా కంట్రోల్ రూమ్: 0883%-2944455

రాజమహేంద్రవరం డివిజన్

ఆర్డీఓ కార్యాలయం, రాజమహేంద్రవరం 0883%-2442344రాజమహేంద్రవరం అర్బన్ 0883%-2940695,రాజమహేంద్రవరం రూరల్ 9849903860,కడియం 6301523482,రాజానగరం 9494546001,రంగంపేట 9393931667, కోరుకొండ 9154474851,అనపర9441386920,బిక్కవోలు 9849903913, సీతానగరం 9177096888,గోకవరం 9491385060

**కొవ్వూరు డివిజన్** ఆర్డీఓ కార్యాలయం, కొవ్వూరు 7995367797, కొవ్వూరు 9866778416, చాగల్లు 9441293856,తాళ్లపూడి 7993636666,పెరవలి08819%-232179,ఉండ్రాజవరం 9491041474,నల్లజర్ల9491041451,దేవరపలి 9705818045, గోపాలపురం 7569856778,

## భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**నగరపాలక సంస్థ పరిధిలో ప్రత్యేక కంట్రోల్ రూమ్ 9494060060 ఏర్పాటు**
**రాజమండ్రి నగర్ పాలక సంస్థ కమిషనర్ రాహుల్ మీనా**

ప్రజా ప్రతినిధి రాజమహేంద్రవరం



మంతా తుఫాన్ హెచ్చరికల నేపథ్యంలో ఈనెల 26 నుండి 29 వరకు అధిక వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున, ప్రజల భద్రతార్థం నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయబడినట్లు కమిషనర్ రాహుల్ మీనా శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. నగర ప్రజలు అప్రమత్తంగా ఉండి, అవసరం లేని సందర్భంలో ఇళ్ల బయటకు వెళ్లకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. వర్షాల కారణంగా చెట్లు పడిపోవడం, ఏదైనా అత్యవసర పరిస్థితులు ఎదురైనప్పుడు వెంటనే కంట్రోల్ రూమ్ నెంబర్ 9494060060 కు సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. అలాగే తుఫాన్ హెచ్చరికల నేపథ్యంలో నదిలో కార్తీక స్నానాలు చేయడం సురక్షితం కాదని.. నది పొంగిపొర్లడం, ప్రవాహం ఎక్కువగా ఉండటం వంటి ప్రమాదాలు ఉంటాయన్నారు. ఈ పరిస్థితుల్లో నదిలో స్నానాలు చేయడం ప్రమాదకరం కావున భక్తులు సురక్షితమైన ప్రత్యామ్నాయాల కోసం చూడటం మంచిదని సూచించారు.

## ఐతపూడి రేషన్ డీలర్ పడాల అకస్మిక మృతి

కాజులూరు, ప్రజాభూమి ప్రతినిధి.



కాజులూరు మండలం రేషన్ డీలర్స్ యూనియన్ అధ్యక్షులు ,ఐతపూడి రేషన్ డీలర్ పడాల సత్యనారాయణ అకస్మికంగా మృతి చెందినారు.ఈమేరకు శనివారం ఆయన కాకినాడలో గుండె పోటుతో మృతి చెందారు.మృతుడు సత్యనారాయణ గత 30 సంవత్సరాలు పైబడి ఐతపూడి గ్రామ రేషన్ డీలర్ గా కొనసాగుతూ సుదీర్ఘ కాలం పాటు కాజులూరు మండల రేషన్ డీలర్లు అధ్యక్షులు గా కొనసాగుతున్నారు.ఈయనకు భార్య,ఒక కుమారుడు, కుమార్తె ఉన్నారు. శుక్రవారం మృతుడు సత్యనారాయణ భార్యకు కంటి ఆపరేషన్ చేయించగా సత్యనారాయణ కాకినాడలోనే ఉండగా అకస్మాత్తుగా గుండెపోటు రావడంతో హూటాహూటీన ఆసుపత్రికి తరలించారు.అప్పటికే సత్యనారాయణ తుదిశ్వాస విడిచినట్లు డాక్టర్లు ధృవీకరించారు .సత్యన్నారాయణ మృతితో ఐతపూడి గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.దీంతో ఆయన మృతికి మండల రేషన్ డీలర్లు సంతాపం వ్యక్తం చేసి ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## బండార్లంకలో చేపట్టిన చెత్త సేకరణ దీక్షలు విరమణ

అమలాపురం ప్రజాభూమి ప్రతినిధి




అమలాపురం రూరల్ మండలం బండారు లంక గ్రామంలో చెత్త సేకరణ సమస్యపై గ్రామ వార్డ్ సభ్యులు, గ్రామ ప్రతినిధులు, గ్రామస్థులు గత కొన్ని రోజులుగా చేపట్టిన రిలే నిరాహార దీక్షల నేపథ్యంలో వస్తున్న, ఆరోపణలపై జిల్లా కలెక్టర్ ఆర్. మహేష్ కుమార్ స్పందించారు.జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు బండారు లంక గ్రామాన్ని డిపిఓ శాంత లక్ష్మీ డి ఎల్ డి వో వేణు గోపాల్ సందర్శించి, దీక్షలో పాల్గొన్న గ్రామ ప్రతినిధులు ప్రజలతో సమగ్ర చర్చలు జరిపి దీక్ష విరమింప చేయడం జరిగిందని డిపిఓ శాంత లక్ష్మీ తెలిపారు. గ్రామ ప్రజలు వ్యక్తపరిచిన సమస్యలను శ్రద్ధగా విని, తగిన చర్యలు తీసుకుం టామని హామీ ఇచ్చామ న్నారు. అధికారుల హామీతో సంతృప్తి చెందిన గ్రామ ప్రజలు,వార్డ్ సభ్యులు తమ రిలే నిరాహార దీక్షను విరమించారన్నారు.

## మోడరన్ హ్యుమానిటీ క్లబ్ 21వ యూనిట్ చైర్మన్ గా విద్యానిధి నాయుడు

రామచంద్రపురం, ప్రజాభూమి ప్రతినిధి.



రామచంద్రపురం మోడరన్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ లయన్ జి.వి.రావు యూనివర్సల్ సింగిల్ ఫ్యామిలీ భావనతో త్వరలో ప్రారంభించనున్న మోడరన్ హ్యుమానిటీ క్లబ్ ఆవిష్కరణకి వడివడిగా అడుగులు పడుతున్నాయి. ఈ ప్రక్రియలో భాగంగా జి. వి. రావు శనివారం విద్యానిధి విద్యాసంస్థల అధినేత ఎ. బి. నాయుడుని అమలాపురంలో మర్యాదపూర్వకంగా కలిసారు. మోడరన్ హ్యుమానిటీ క్లబ్ కి సంబందించిన ప్రతిపాదనను నాయుడుకు, రావు తెలియజేసారు. హ్యుమానిటీ క్లబ్ యూనిట్స్ చైర్మన్ గా ఆయనను జి. వి. రావు సాదరంగా ఆహ్వానించారు..రావు ప్రతిపాదనను నాయుడు ఆసక్తిగా ఆలకించారు. అనంతరం నాయుడు సానుకూలంగా స్పందించి తాను రెండు యూనిట్ల భాధ్యత తీసుకోవటానికి సంసిద్ధత వ్యక్తం చేసినట్లు జి. వి. రావు పేర్కొన్నారు. అలాగే నాయుడు ఆధ్వర్యంలో 60మంది సభ్యులు కూడా సభ్యత్వం తీసుకొనడానికి సుముఖత చూపారని రావు తెలిపారు..ఈ కార్యక్రమాన్ని దశలవారీగా మరింత విస్తృతం చేస్తూ ప్రణాళికబద్దంగా ముందుకు అడుగులు వేస్తున్నట్లు జి. వి. రావు పేర్కొన్నారు. "ఆకలి లేని సమాజం" అనే ఆశయ సాధనతో తాను తలపెట్టిన ఈ కార్యక్రమాన్ని అందరూ స్వాగతించి మద్దతుగా నిలుస్తారని జివి రావు ఈ సందర్భంగా ఆశాభావం వ్యక్తం చేశారు.

## జొన్నాడ ఫ్లైఓవర్ పనులు వేగవంతం చేయాలని కలెక్టర్ ఆదేశం

అమలాపురం ప్రజా భూమి ప్రతినిధి



జొన్నాడ ఫ్లైఓవర్ నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసి వాహనదారుల సౌకర్యార్థం అందుబాటులోకి తేవాలని జిల్లా కలెక్టర్ ఆర్. మహేష్ కుమార్ జాతీయ రహదారుల అధికారులు, గుత్తేదారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ కార్యాలయంలో ఆయన జాతీయ రహదారుల శాఖ అధికారులు, సృష్టి సంస్థ గుత్తేదారులతో ఫ్లైఓవర్, సర్వీస్ రోడ్ల నిర్మాణ పురోగతిపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూవంతెన నిర్మాణ పనులు ప్రారంభించి ఏడున్నర సంవత్సరం దాటింది అని ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు అని కలెక్టర్ అన్నారు. కాబట్టి అన్ని పనులను త్వరితగతిన పూర్తి చేయాలి అని ఫ్లై ఓవర్ గుత్తేదారులకు సూచించారు .కాంట్రాక్టర్ తెలిపిన ప్రకారం, ఫ్లైఓవర్ ఫిల్లింగ్ కోసం సరైన మట్టి లభించక ఆలస్యం జరిగినట్లు తెలిపారు. ప్రస్తుతం విశాఖపట్నం ఎన్టీపీసీ నుంచి ఫ్లై యాష్ సేకరణకు ఒప్పందం కుదిరిందని, సుమారు లక్ష మెట్రిక్ టన్నులు ఫ్లై యాష్‌ను త్వరలో ఉపయోగించి ఫిల్లింగ్ పనులు ప్రారంభించనున్నట్లు గుత్తేదారులు తెలిపారు. కలెక్టర్ ఆదేశాల మేరకు అన్ని నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ పనులు వేగవంతం చేస్తామన్నారుస్ట్రక్చర్లు, సర్వీస్ రోడ్లు, రిటైనింగ్ వాల్‌లు నిర్దేశిత గడువులో పూర్తి చేయాలి అని కలెక్టర్ వా రిని ఆదేశించారు మడికీ వద్ద సర్వీస్ రోడ్లకు లైటింగ్ సదుపాయం కల్పించాలి అని కలెక్టర్ కోరారురావులపాలెం జంక్షన్ వద్ద కొత్త ఫ్లైఓవర్ ప్రతిపాదనలను భూసేకరణతోపాటు మార్గదర్శకాలను రూపొందించాలి అని అధికారులను కలెక్టర్ కోరారురాత్రివేళలలో వాహనదారులకు ఇబ్బందులు రాకుండా సౌరశక్తి లైటింగ్ వ్యవస్థలు ఏర్పాటు చేయా ల న్నారు జంక్షన్‌ల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి భద్రతా పర్యవేక్షణను పెంచాలని కలెక్టర్ సూచించారు .మానవ వనరులు, యంత్రాంగాన్ని పెంచి ఫ్లైఓవర్ పనులను నిర్ణీత కాలవ్యవధిలో పూర్తి చేయాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో జాతీయ రహదారుల పీడీ బి. కృష్ణమూర్తి, సృష్టి సంస్థ ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## మంత తుఫాన్ పట్ల అప్రమత్తంగా ఉండాలి రామచంద్రపురం ఆర్డీవో అఖిల



రామచంద్రపురం, ప్రజాభూమి ప్రతినిధి.

ప్రకృతి వైపరీత్యాలరీత్యా రానున్న మంత తుఫాను పట్ల రామచంద్రపురం డివిజన్ పరిధిలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రామచంద్రపురం ఆర్డీవో దేవరకొండ అఖిల పేర్కొన్నారు. ఈమేరకు శనివారం ఆమె ఒక ప్రకటనలో తెలియజేసారు భారత వాతావరణ శాఖ హెచ్చరికల మేరకు ఈనెల 27, 28, 29 తేదీలలో కోనసీమ జిల్లాలో తుఫాను ప్రభావం ఉంటుందని అదేవిధంగా స్థానికంగా తీరాన్ని దాటి అవకాశాలు కూడా ఉన్నాయని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ పేర్కొన్నారు. శనివారం కలెక్టరేట్ నుండి మండల స్థాయి వరకు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి తుఫాను ప్రభావం హెచ్చరికలు తుఫాను ఎదుర్కొనే సన్నద్దత చర్యలపై జిల్లా స్థాయి నుండి మండల స్థాయి వరకు అధికారులతో సమీక్షించారు. రామచంద్రపురం డివిజన్ లో భారీ వర్షాలు,తుఫాను కారణంగా జిల్లా కలెక్టరు ఆదేశాలు మేరకు రామచంద్రపురం డివిజన్ పరిధిలోని అన్నీ మండలముల లోని 24 గంటలు అప్రమత్తంగా ఉండు నిమిత్తం 23.వతేది నుండి 30.వతేది వరకు కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని ఆర్డీవో అఖిల తెలియజేశారు. తుఫాను ప్రభావంతో ఎవరికైనా ఇబ్బందులు ఎదురైతే వెంటనే సంప్రదించి పరిష్కార మార్గాలు పొందాలన్నారు. రామచంద్రపురం రెవెన్యూ డివిజనల్ కార్యాలయంలో, కంట్రోల్ రూమ్ ఫోను నెంబరు (08857 – 245166).తెలియచేసి సహాయం పోందిన వచ్చునని పేర్కొన్నారు.

## ఏలేశ్వరం లో అత్యంత భక్తి శ్రద్దలతో నాగుల చవితి పూజలు నిర్వహించిన భక్తులు...

ప్రజా భూమి ప్రతినిధి
ఏలేశ్వరం



ఏలేశ్వరం మండలం లో నాగుల చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని, భక్తులంతా అత్యంత భక్తి శ్రద్ధలతో నాగుల చవితి పాముల పుట్టలకు పూజ భక్తులు శనివారం నిర్వహించుకున్నారు . కార్తీక మాసంలో నాలుగో రోజున వచ్చే పర్వదినం నాగుల చతుర్థి. అయితే శనివారం నాగపూజకు ఉదయం 10:30 వరకు శుభ సమయము అని పండితులు తెలిపారు . నాగులను పూజిస్తే కుజ దోషం, కళత్ర దోషం, కాలసర్ప దోషం వంటి దోషాలు తొలగిపోతాయని పెద్దల నుండి వస్తున్న ఆచారము. అంతేకాక సంతానం లేని వారు, వివాహం ఆలస్యం అవుతున్న వారు పుట్టలో పాలు పోసి నాగపూజ చేసిన తర్వాత పుట్ట చుట్టూ ఐదు సార్లు ప్రదక్షిణ చేస్తే వాళ్ళ కోరికలు నెరవేరుతాయి అని పండితుల వివరణ తో ఏలేశ్వరం మండలం లోని భక్తులు ఉదయాన్నే లేచి, తలార స్నానం చేసి, తంగేడు పూల పత్రి, చలివిడి, పాలు, గుడ్లు, చిమ్మిడి, తాటి బుర్ర గుంజు తదితర పూజా సామాగ్రిని తయారు చేసుకుని వివిధ ప్రాంతలలోని చేలలోను కొండల్లోనే ఉన్న పుట్ట ల దగ్గరికి కుటుంబ సమేతంగా బయలుదేరి వెళ్లి, నాగ పూజలు జరిపించి తమ మొక్కులు చెల్లించుకున్నారు. సాంకేతికత ఎంత అభివృద్ధి చెందినప్పటికీ, సనాతన ధర్మంలో భాగమైన చెట్లను, పుట్టలను , విష సర్పాలను,జంతువులను సైతం పూజించాలి అనే హిందూ ధర్మాన్ని ఎప్పటికీ పాటిస్తూ ఉండడం హిందువు భక్తులకు విధేయతమే.

## పాదగాయక్షేత్రాన్ని సందర్శించిన అడిషనల్ ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ రిజిస్ట్రేషన్ & స్టాంప్స్, విజయవాడ శ్రీ వి.రవికుమార్ దంపతులు...

ప్రజా భూమి ప్రతినిధి
పిఠాపురం



కాకినాడ జిల్లా పిఠాపురం మా పుణ్యక్షేత్రమైన పాత గయ క్షేత్రాన్ని దర్శించిన అడిషనల్ ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ రిజిస్ట్రేషన్ %ద% స్టాంప్స్, విజయ ంవాడ వి.రవికుమార్ దంపతులు, పాత గేయ క్షేత్రంఆలయ అసిస్టెంట్ కమీషనర్ ఈవో కాట్నం జగన్మోహన్ శ్రీనివాస్ వారిని సాదరంగా ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. పదవ శక్తి పీఠం శ్రీ పురుహూతికా అమ్మవారిని, శ్రీ కుక్కుటేశ్వర స్వామివారిని, శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారిని, శ్రీ దత్తాత్రేయ స్వామివారిని దర్శించుకొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పండితులు పాద గయా క్షేత్ర విశిష్టతను వారికి వివరించారు. అనంతరం ఈవో వారిని శ్రీ స్వామివారి శేషవస్త్రములతో సత్కరించి, చిత్రపటాలు, ప్రసాదములను అందజేశారు. ఈ కార్యక్రమంలో పిఠాపురం ఇంచార్జి సబ్–రిజిస్ట్రార్ ఎం.ఎస్.ఆర్.ఎస్.స్వామి, రామచంద్రపురం సబ్– రిజిస్ట్రార్ తోట శ్రీనివాస్, ఆలయ పండితులు వింజమూరి సుబ్రహ్మణ్య శర్మ, అల్లంరాజు చంద్రమౌళి, అర్చకులు, దేవస్థానం సూపరింటెండెంట్ బొల్లం వీరభద్రరావు, రెడ్నం ప్రసాద్, టెంపుల్ ఇన్స్పెక్టర్ కొప్పిశెట్టి దత్తాత్రేయ, సిబ్బంది పాల్గొన్నారు.

## అన్నప్రసాద ట్రస్ట్ కు పలువురు విరాళాలు

అయినవిల్లి , ప్రజా భూమి ప్రతినిధి




ప్రసిద్ధి చెందిన అయినవిల్లి విఘ్నేశ్వర స్వామి వారి ఆలయంలో జరుగుతున్న నిత్య అన్నప్రసాద ట్రస్ట్ కు పలువురు శనివారం విరాళాలు అందజేసినట్లు ఆలయ ఈవో ముదునూరి సత్యనారాయణ రాజు తెలిపారు. రాజమండ్రికి చెందిన దార్లంక గంగాధర రావు రాజేశ్వరి దేవి దంపతులు స్వామి వారిని దర్శించుకుని విఘ్నేశ్వర అన్నప్రసాద ట్రస్ట్ కు రూ. 25,111 లువిరాళంగను, అదేవిధంగా అమలాపురంకు చెందిన పట్టపగలు సాయి రామ్ తారకేశ్వరి వారి కుటుంబ సభ్యులు విఘ్నేశ్వర స్వామి వారిని దర్శించుకుని విఘ్నేశ్వర అన్నప్రసాద ట్రస్ట్ కు రూ. 10,116 లు విరాళంగాసమర్పించినట్లు ఆలయ సహాయ కమిషనర్ సత్యనారాయణ రాజు పేర్కొన్నారు. విరాళాలు ఇచ్చిన భక్తులకు ఆలయ ప్రధాన అర్చకులు ఆశీర్వచనం అందజేసి శేష వస్త్రములతో సత్కరించి శ్రీ స్వామి వారి చిత్రపటం అందజేసారు.




## పిర్యాదు చేసిన 24 గంటల్లోనే ఆచూకీ లభ్యం

ప్రజా ప్రతినిధి, తాళ్లపూడి



తాళ్లపూడి మండలం అన్నదేవరపేట గ్రామానికి చెందిన జిడ్ల సుబ్రహ్మణ్యం అనే వ్యక్తి తన కుమార్తె ఇంటినుండి వెళ్ళిపోయిందని పోలీస్ లకు పిర్యాదు చేసిన 24 గంటల్లోపు తాళ్లపూడి పోలీసులు ఆచూకీ కనుగొన్న వైనమిది. సుబ్రహ్మణ్యం కుమార్తె చదువు మానివేసి ఇంటి దగ్గరే ఉంటూ పనులు చేసుకుంటుండగా, తల్లి దండ్రులు ఖాళీగా ఉంటున్నావని మందలించడంతో ఆమె ఇంటి నుండి పారి పోయింది. ఈ మేరకు తాళ్లపూడి పోలీస్ స్టేషన్ లో మిస్సింగ్ కంప్లైంట్ ఇవ్వగా తాళ్లపూడి పోలీస్ లు కంప్లైంట్ ఇచ్చిన 24 గంటల లోపు అమ్మాయి ఆచూకీ కనుగొన్నారు. బంధువులు ఇంటి వద్ద ఉన్న ఆమె ను తీసుకు వచ్చి వాళ్ళ తల్లిదండ్రులకు అప్పగించారు. ఈ కేసులో తాళ్లపూడి ఎస్సై టి.రామకృష్ణ, ట్రైనీ ఎస్సై ఆదిత్య శ్రీనివాస్, ఎస్.బి కానిస్టేబుల్ రాజు యాదవ్ హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాసు మరియు సిబ్బంది పనిచేశారు.

## మతం కాదు మనిషికి మానవత్వం ఉండాలి

ప్రజా భూమి ప్రతినిధి, తాళ్లపూడి



మతం కాదు మానవత్వం ప్రతి మనిషికి అవసరం అంటూ తాళ్లపూడి మండలం తుపాకులగూడెం గ్రామానికి చెందిన డా. బిషప్ గెడ్డం విలియమ్స్ అనేక సేవ కార్యక్రమాలు ను ఇఫ్రాహిం ట్రస్ట్ ద్వారా చేపడుతూ, పేద ప్రజల కు విద్య, వైద్య సేవలు అందించాలన్న సంకల్పంతో పని చేస్తున్నారు. ఈ నేపథ్యం లో ఆయన పుట్టిన రోజును ఘనంగా నిర్వహించేందుకు ట్రస్ట్ సభ్యులు అద్వర్యం లో సన్నాహాలు చేస్తూన్నారు. కొవ్వూరు శాసన శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు హాజరవుతారని తెలిపారు. ఇప్పటికే కొవ్వూరు నియోజకవర్గం లో ఎమ్మెల్యే ముప్పిడి చేతులు మీదుగా ప్రభుత్వాస్పత్రికి సహకారం అందించారు. జన్మ దినోత్సవం సందర్భం గా స్వంత మండలం తాళ్లపూడి లో కళాశాల అభివృద్ధికి, అన్నదేవర పేట ఆస్పత్రికి ఏ.సి., పేదలకు దుప్పట్లు, ఇతర సహాయాలు చేపడుతున్నట్లు ట్రస్ట్ సభ్యులు వెల్లడించారు. ముఖ్యముగా స్వగ్రామం లో త్రాగునీటి వసతి, వృద్ధాశ్రమం, ఆస్పత్రి వంటి సదుపాయాలు కల్పించాలని భావిస్తున్నట్లు వెల్లడించారు. ఈ నేపథ్యం లో విలియమ్స్ బంధువులు మిత్రులు ముందస్తు గా జన్మదినోత్సవ శుభాకాంక్షలు తేలుపుతూ, ఆయన సేవ లు మరిన్ని చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ మెంబెర్ కె.లక్ష్మీ, జనసేన నాయకులు సీతల్, డా. మనీష్ బాబు, గెడ్డం మధు బాబు, ఎయిర్ లైన్స్ ఉద్యోగి గెడ్డం రాహుల్, బంగార్రాజు, పాపారావు, పురుషోత్తం, సుధీర్ జన్మ దిన శుభాకాంక్షలు తెలిపారు.

## సమాజంపై విద్యార్థులకు ఓపెన్ హౌస్ ప్రోగ్రాం

ప్రజాభూమి ప్రతినిధి
తాళ్లపూడి



పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా శనివారం తాళ్లపూడి పోలీస్ స్టేషన్ నందు స్టూడెంట్స్ తో ఓపెన్ హౌస్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో వేగేశ్వరపురం కళాశాల విద్యార్థులు పాల్గోన్నారు. ఎస్సై టి.రామకృష్ణ విద్యార్థినిలకు సమాజం లో నెలకొన్న పరిస్థితులు తెలియ చేస్తూ, తీసుకోవాల్సిన జాగ్రత్తలు వారికి వివరించారు.

## ముంపుకు గురైన పొలాలను పరిశీలించిన వ్యవసాయ శాస్త్రవేత్తలు




రామచంద్రపురం, ప్రజాభూమి ప్రతినిధి.

వర్షాలు కారణంగా ముంపుకు గురైన పంట పొలాలను మార్టేరు శాస్త్రవేత్తలు బృందం వెంకటయ్యపాలెంలో పర్యటించి పరిశీలించింది. ఈమేరకు శనివారం రామచంద్రపురం మండలం వెంకటాయపాలెం గ్రామంలో ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం, ఏరువాక కేంద్రం, అమలాపురం, కోఆర్డినేటర్ డా. ఎమ్. నందకిషోర్, ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం, మార్టేరు శాస్త్రవేత్తలు డా. బి. సహదేవరెడ్డి, డా. ఎ ఆనంద కుమార్, డా. పి.వి రమేష్ బాబు, రామచంద్రపురం సబ్ డివిజన్ లో రామచంద్రపురం మండలంలో వెంకటాయపాలెం గ్రామాలలో పరిశీలించారు .ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పడిపోయిన వరిచేలను సహాయ వ్యవసాయ సంచాకులు బి .నాగకుమార్ తో , మండల వ్యవసాయ అధికారీ టివిఆర్ మణిదీప్ , గ్రామ సర్పంచ్ యల్లమిల్లి సతీష్ కుమారి , గ్రామ కూటమి ప్రభుత్వం నాయకులు పాల్గొన్నారు. ఈసందర్భంగా శాస్త్రవేత్తలు మాట్లాడుతూ స్వర్ణ రకం పాలు పోసుకుని గింజ గట్టిపడే దశలో నేలకొరగడం జరిగినది. శాస్త్రవేత్తలు పంట త్వరగా కోలుకోని, నష్టాన్ని తగ్గించు కొవడానికి పలు సలహాలు సూచనలు చేసారు. ఈ క్షేత్ర పరిశీలనలో రైతులు , గ్రామ వ్యవసాయ సహాయకులు పాల్గోన్నారు .

## భారత రైల్వే జెడ్ ఆర్ యు సి సి పునర్నిర్మాణ బోర్డునెంబర్ గా కాకినాడ కి చెందిన ఎన్ వి ఎల్ శేఖర్ నియమకం

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ




భారత రైల్వే బోర్డు జోనల్ రైల్వే వినియోగదారుల సంప్రదింపుల కమిటీ జెడ్ ఆర్ యు సి సి ) పునర్నిర్మాణ మెంబర్ గా కాకినాడ పట్టణం, ప్రతాప్ నగర్ కు చెందిన ఎన్.వి.ఎల్ శేఖర్ ను నియమిస్తూ రైల్వ శాఖ ఉత్తర్వులు జారీచేసింది. ఈ మేరకు శనివారం ఒక ప్రకటన విడుదల చేసింది.రైల్వే బోర్డు జోనల్ రైల్వే వినియోగదారుల సంప్రదింపుల కమిటీ ( జెడ్ ఆర్ యు సి సి ) పునర్నిర్మాణ మెంబర్ గా ఈయన రెండు సంవత్సరాలు జోనల్ రైల్వే యూజర్స్ కన్సల్టెంట్ కమిటీ మెంబర్ గా ఉంటారని తెలిపింది. ఈయన రైల్వేలకు సంబంధించిన ఎటువంటి లాభదాయక నియామకం కలిగి లేదని, ఉదాహరణకు క్యాటరింగ్ వెండింగ్ కాంట్రాక్టర్, అవుట్ ఏజెన్సీ కాంట్రాక్టర్ రైల్ ట్రావెలర్స్ సర్వీస్ ఏజెంట్, హ్యాండ్లింగ్ కాంట్రాక్టర్, ఇంజనీరింగ్ కాంట్రాక్టర్ రాష్ట్ర కేంద్ర ప్రభుత్వ ఉద్యోగి కాదు. ఇతర రైల్వే వినియోగదారుల సంప్రదింపుల కమిటీలో సభ్యుడు కాదని తెలిపింది.

## వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ వ్యవస్థాపకులు కల్వకుంట్ల చంద్ర శేఖర్ గుప్తా చిరస్మరణీయుడు

### వర్ధంతి సందర్భంగా నివాళులర్పించిన డిస్టిక్ ప్రోగ్రాం ఆఫీసర్, ఆర్యవైశ్య డైరెక్టర్ కొత్త కొండబాబు.

ప్రజాభూమి ప్రతినిధి.జగ్గంపేట.



ప్రముఖ స్వాతంత్ర సమరయోధులు, వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ వ్యవస్థాపకులు కల్వకుంట్ల చంద్రశేఖర్ గుప్తా వర్ధంతి సందర్భంగా శనివారం వాసవియన్ 210 డిస్ట్రిక్ట్ పోగ్రామ్ ఆఫీసర్, రాష్ట్ర ఆర్యవైశ్య డెవలప్మెంట్ ఆఫీసర్ కొత్త వెంకటేశ్వరరావు (కొండబాబు) జగ్గంపేటలో వారికార్యాలయంలో గుప్తా చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కొత్త కొండబాబు మాట్లాడుతూ, స్వతంత్ర సమరయోధుడిగా స్వతంత్ర ఉద్యమంలో గుప్తా భారతదేశానికి అనేక సేవలు అందించారని అదేవిధంగా వాసవి క్లబ్ స్థాపించి వాసవి క్లబ్ లు చేసే సేవా కార్యక్రమాలకు కేసి గుప్తా స్ఫూర్తి ప్రదాత అని, ఆయన ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు.

## కమిషన్ పెంచకపోతే షాపులు మూసేస్తాం కోనసీమ మద్యం వ్యాపారుల అల్టిమేటం

అయినవిల్లి , ప్రజా భూమి ప్రతినిధి :

పడుతున్న కష్టానికి పైసలు మిగలడం లేదు. 20% కమిషన్ ఇస్తామని చెప్పి ప్రభుత్వం నిలువునా మోసం చేసింది. వ్యాపారులందరూ నష్టాల బాట పెట్టాం. మమ్ములను ప్రభుత్వం ఆదుకోకపోతే 15 రోజుల్లో షాపులు మూసేస్తామంటూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ వైన్ షాపులు అసోసియేషన్ హెచ్చరించింది. అమలాపురం మిడ్ టౌన్ లో శనివారం జరిగిన సమావేశంలో సుమారు 1500 మంది వ్యాపారులు హాజరయ్యారు. 2024 – 2026 మద్యం పాటదారులైన మాకు ప్రభుత్వం గెజిట్లో ఇచ్చిన ప్రకారం 20% కమిషన్ ఇవ్వాల్సిందిగా ఇప్పటికే పలుమార్లు కోరామన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం ఇస్తున్న 13.5% కమిషన్ మాకు సరిపోవడం లేదు. అలాగే గజిట్లో లేని పర్మిట్ రూముల కోసం వసూలు చేస్తున్న రూ. 7.5 లక్షలు వాయిదాల పద్ధతిలో చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలి. 15 రోజుల లోపు మా న్యాయమైన డిమాండ్లను పరిష్కరించకపోతే జిల్లా వ్యాప్తంగా ఉన్న మద్యం షాపులను మూసివేయడానికి సిద్ధంగా ఉన్నామని వారు హెచ్చరించారు. కోనసీమ లిక్కర్ అండ్ వైన్ డీలర్ అసోసియేషన్ తరపున ఉన్నతాధికారుల వినతి అందించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో తాడి నరసింహారావు, లింగోలు పెద్ద అబ్బులు, మామిడి గురవయ్య నాయుడు, నల్లమిల్లి సుబ్బారెడ్డి, పర్వతనేని బాలయ్య చౌదరి, అప్పారి శ్రీ రామూర్తి, అబ్బిరెడ్డి శ్రీకాంత్, సంసాని గంగాధర్, ఇదల సత్తిబాబు, తాటిపాక అబ్బు, మిద్దె ఆదినారాయణ, వెంకన్న బాబు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## రొమ్ము క్యాన్సర్ పై ప్రత్యేక అవగాహన సదస్సు

- హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ ప్రశాంత్ పెనుమాడు
- శ్రీ వెంకటేశ్వర ఇన్స్టిట్యూట్ ఆఫ్ క్యాన్సర్ కేర్, అడ్వాన్స్ రీసెర్చ్ హాస్పిటల్ సదస్సుకు హాజరైన వైద్యులు





**ప్రజాభూమి ప్రతినిధి – తిరుపతి వైద్యం**

తిరుపతిలోని శ్రీ వెంకటేశ్వర ఇన్స్టిట్యూట్ ఆఫ్ క్యాన్సర్ కేర్, అడ్వాన్స్ రీసెర్చ్ హాస్పిటల్లో రొమ్ము క్యాన్సర్ పై ప్రత్యేక అవగాహన సదస్సును శనివారం నిర్వహించారు. అక్టోబర్ నెల రొమ్ము క్యాన్సర్ అవగాహన సదస్సుకు వివిధ కళాశాల నుండి ఇంటర్ డిగ్రీ ఫార్మసీ అండ్ మెడికల్ కాలేజెస్ స్టూడెంట్స్ పెద్ద ఎత్తున హాజరై వారి కళాశాలల తరఫున చిత్రలేఖనం ద్వారా పోస్టల్ ప్రజెంటేషన్ను ఇచ్చారు. అలాగే వివిధ కళాశాలలకు సంబంధించి రొమ్ము క్యాన్సర్ పై క్విజ్ ప్రోగ్రాం నిర్వహించి గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు హాస్పిటల్ యాజమాన్యం ప్రత్యేక మెమొంటోతో సత్కరించి విద్యార్థిని విద్యార్థులను ప్రోత్సహించారు. ఈ సందర్భంగా హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ ప్రశాంత్ పెనుమాడు మాట్లాడుతూ రొమ్ము క్యాన్సర్ అవేర్నెస్ నెల సందర్భంగా ఇక్కడ ఇంటర్, డిగ్రీ గర్ల్స్ స్టూడెంట్స్ కి అవేర్నెస్ నిర్వహించి, వాళ్ళకి కాంపిటీషన్ నిర్వహించి బహుమతులు అందించడం జరిగిందన్నారు. క్యాన్సర్ పట్ల అందరికీ అవగాహన కల్పించాలని ఉద్దేశంతో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. స్టూడెంట్స్ ని గ్రూప్స్ గా ప్రతి ఒక్క డాక్టర్స్ చేత అవేర్నెస్ కల్పించి వారి సందేహాలను తీర్చడం జరిగిందన్నారు. ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని మునుముందు నిర్వహిస్తామన్నారు. ఈ సదస్సులో పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులు తాము రూపొందించిన పలు పోస్టర్లను ప్రదర్శించి వాటి గురించి విపులంగా సదస్సుకు హాజరైన వైద్యులకు వివరించామన్నారు.

## అభివృద్ధి దిశగా మరో అడుగుబుర్రిలంకలో సిమెంట్ రోడ్ ప్రారంభం

- రైతులకు, స్థానిక ప్రజలకు ఉపయోగకరమైన మౌలిక సదుపాయాల అభివృద్ధి
- ప్రభుత్వ ప్రాధాన్యం గ్రామీణ రహదారుల మెరుగుదల
- మంత్రి కందుల దుర్గేష్ ఎమ్మెల్యే గోరంట్ల



**ప్రజాభూమి ప్రతినిధి – కడియం**

కడియం మండలం బుర్రిలంక గ్రామంలో రూ.205 లక్షల వ్యయంతో ఎం.జి.ఎన్.ఆర్. ఈ.జి.ఎస్ మరియు మండల పరిషత్ నిధుల ద్వారా మంజూరు చేయించిన బుర్రిలంక కాలువగట్టు నుండి ఏటి గట్టు వరకు సిమెంట్ రోడ్డును రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక మరియు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్, రాజమహేంద్రవరం రూరల్ శాసనసభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి శనివారం ప్రారంభించారు. మంత్రి దుర్గేష్ మాట్లాడుతూ, ఈ రహదారి నిర్మాణం గ్రామీణ ప్రజలకు, ముఖ్యంగా నర్సరీ రైతులకు ఎంతో మేలు చేస్తుందని అన్నారు. శాసనసభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి చొరవతో పాటు సంబంధిత అధికారుల కృషి వల్ల ఈ పనులు విజయ వంతమయ్యాయని తెలిపారు.

**గత జిల్లా కలెక్టర్ ప్రశాంతి ప్రోత్సాహానికి మంత్రి ప్రశంస**

ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ, "నాటి జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి కృషి, సమన్వయ దృక్పథం, అభివృద్ధి పట్ల చూపిన చొరవ వల్లనే ఈ రహదారి పనులు వేగవంతమయ్యాయి" అని ప్రశంసించారు. ఆమె పాలనలో గ్రామీణ రహదారి అభివృద్ధి, ఉపాధి హామీ పథకాలు సమర్థవంతంగా అమలయ్యాయని తెలిపారు. గ్రామాల అభివృద్ధి పట్ల ఆమె చూపిన కట్టుబాటు ఈ రోజు కూడా స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. జిల్లా పరిపాలనలో పారదర్శకత, ప్రజాప్రయోజనాలు ప్రాధాన్యం కల్పించిన ప్రశాంతి గారి సేవలను మంత్రి స్మరించారు. రాజమహేంద్రవరం రూరల్ శాసనసభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి మాట్లాడుతూ, ఈ రహదారి నిర్మాణం స్థానిక ప్రజలకు ఎంతో మేలు చేస్తుందని తెలిపారు. గోదావరి పుష్కరాలు నాటికి కడియం మండలాన్ని పూర్తిస్థాయి "నో వర్క్ మండలం"గా తీర్చిదిద్దే లక్ష్యంతో అభివృద్ధి పనులు వేగవంతం చేస్తున్నామని అన్నారు. అభివృద్ధి పనులు కొనసాగుతూనే ఉండేలా సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకుని రహదారులు, కాలువలు, డ్రైనేజ్ మరియు ఇతర మౌలిక వసతుల పనులు పూర్తిచేయాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మారిశెట్టి పద్మ, ఎంపీపీ వెలుగుబంటి ప్రసాద్, ఏఎంసి వైస్ చైర్మన్ బోడపాటి గోపి, ఏపీఐఐసీ డైరెక్టర్ మార్గాని సత్యనారాయణ, టిడిపి రాష్ట్ర వైద్య విభాగ ప్రధాన కార్యదర్శిడాక్టర్ గోరంట్ల రవి రామ్ కిరణ్, సొసైటీ అధ్యక్షులు గట్టి నరసయ్య,రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి చెల్లబోయిన శ్రీనివాస్, ఉపసర్పంచ్ పాఠంశెట్టి రాంజీ,మండల కూటమి ప్రజా ప్రతినిధులు, పార్టీల అధ్యక్షులు వెలుగుబంటి నాని, ముద్రగడ జమ్మి, బొరుసు సుబ్రమణ్యం, కూటమి నాయకులు గట్టి సుబ్బారావు, నాగిరెడ్డి రామ కృష్ణ, పంతం గణపతి, మార్గాని ఏడుకొండలు, ఆదిమూలం సాయిబాబా, మల్లు శివ, బండి నాగమణి, ఎంపీడీవో రమేష్, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## వాడపల్లిలో భక్తజన సందోహం... కార్తిక మాసం సందర్భంగా భక్తులతో కిటకిట



**ప్రజా భూమి ప్రతినిధి – ఆత్రేయపురం**

కార్తిక మాసంలో తొలి శనివారం కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వర స్వామి ఆలయం అశేష భక్తజనంతో కిటకిటలాడింది. ఉభయ తెలుగు రాష్ట్రాల నుంచి భక్తులు తరలివచ్చి స్వామివారి దర్శనం చేసుకున్నారు. ఉదయం సుప్రభాతం,తొలి హారతి కార్యక్రమాల తరువాత దర్శనాలు మొదలయ్యాయి. భక్తుల రద్దీకి అనుగుణంగా క్యూలైన్లలో భక్తులకు మంచినీళ్ల సదుపాయం, చిన్నపిల్లలకు పాలు, బిస్కెట్లు, వృద్ధులకు గర్భిణీ స్త్రీలకు ఉచితంగా బ్యాటరీ కార్లలో పార్కింగ్ నుంచి గుడి వరకు వెళ్లే సదుపాయం,మెడికల్ క్యాంపులు తదితర సౌకర్యాలను అధికారులు ఏర్పాటు చేశారు. భక్తులకు ఏ విధమైన ఇబ్బంది తలెత్తకుండా సదరు ఏర్పాట్లన్నీ దేవస్థానం డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధరరావు దగ్గరుండి పర్యవేక్షించారు. ఏడాదిలోపు చంటి పిల్లల తల్లిదండ్రులకు ఉదయం 11 గంటల నుంచి 12 గంటల వరకు ప్రత్యేక దర్శనం సౌకర్యం ఏర్పాటు చేశారు. ఈ సౌకర్యాన్ని పలువురు భక్తులు వినియోగించుకుని స్వామివారిని దర్శనం చేసుకున్నారు. సాయంత్రం భక్తి పాటలతో ఏర్పాటు చేసిన కార్యక్రమం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. వివిధ సేవలు నుంచి స్వామివారికి రూ.42,01,916 లక్షల ఆదాయం లభించింది.

## మొబైల్ ఫోన్ల అక్రమ రవాణాతో తీవ్రప్రమాదం

**ప్రజాభూమి ప్రతినిధి – అమరావతి**



కర్నూలు శివార్లలోని చిన్నటేకూరు సమీపంలో అగ్నిప్రమాదానికి గురైన వేమూరి కావేరి ట్రావెల్స్ బస్సు లగేజీ క్యాబిన్ లో తరలిస్తున్న వందల మొబైల్ ఫోన్లు పేలడం వల్లే ప్రమాద తీవ్రత పెరిగి, భారీ ప్రాణ నష్టానికి దారితీసిందని ఫోరెన్సిక్ బృందాలు ప్రాథమికంగా గుర్తించాయి. 'తొలుత బస్సు ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టగానే దాని ఆయిల్ ట్యాంక్ మూత ఊడిపడి అందులోని పెట్రోల్ కారడం మొదలైంది. అదే సమయంలో బస్సు కింది భాగంలో ద్విచక్రవాహనం ఇరుక్కుపోవడంతో, దాన్ని బస్సు కొంత దూరం ఈడ్చుకెళ్లింది. ఈ క్రమంలో నిప్పురవ్వలు చెలరేగడం, దానికి పెట్రోల్ తోడవడంతో మంటలు ప్రారంభమయ్యాయి. ఇవి తొలుత లగేజీ క్యాబిన్ కు అంటుకున్నాయి. అందులోనే 400కు పైగా మొబైల్ ఫోన్లతో కూడిన పార్సిల్ ఉండటంతో అధిక వేడికి ఆ ఫోన్ల బ్యాటరీలన్నీ ఒక్కసారిగా పేలాయి. ఆ మంటలు లగేజీ క్యాబిన్ పై భాగంలోని ప్రయాణికుల కంపార్ట్మెంట్ కు వ్యాపించాయి. దీంతో లగేజీ క్యాబిను సరిగ్గా పైన ఉండే సీట్లలో, బెర్తుల్లో ఉన్న వారికి తప్పించుకునే సమయం లేకుండా పోయింది. అందువల్లే బస్సు మొదటి భాగంలోని సీట్లు, బెర్తుల్లో ఉన్నవారే ఎక్కువగా ప్రాణాలు కోల్పోయారు అని ఘటనాస్థలాన్ని, దగ్ధమైన బస్సును పరిశీలించిన ఫోరెన్సిక్ బృందాలు గుర్తించాయి. లగేజీ క్యాబిన్ లోని బ్యాటరీలన్నీ ఒక్కసారిగా పేలడం వల్లే భారీ శబ్దం వచ్చింది. దీంతో డ్రైవర్ బస్సును నిలిపి అతని సీటు పక్కన ఉండే కిటికీ డోరు నుంచి దిగి వెనక వైపునకు వెళ్లి చూసి అక్కడి నుంచి పారిపోయాడు. అప్పటికే బస్సు దట్టమైన పొగ, మంటల్లో చిక్కుకుంది. బస్సు లోపల చిక్కుకున్న ప్రయాణికులు తప్పించుకునేందుకు యత్నించినా.. కుడివైపునున్న అత్యవసర ద్వారం తెరుచుకోకపోవడంతో వారి ప్రయత్నాలు ఫలించలేదు. ప్రయాణికుల వాహనాల్లో వారి వ్యక్తిగత లగేజీ తప్ప ఇతర సరకులేవీ రవాణా చేయకూడదు. కానీ ప్రైవేట్ ట్రావెల్స్ బస్సుల యాజమాన్యాలు ప్రయాణికుల వాహనాలను సరకు రవాణా కోసం వాడేస్తున్నాయి. వాటిని లగేజీ క్యాబిన్ లలో పెడుతున్నాయి. ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు వాటికి మంటలు అంటుకోవడంవల్ల ప్రమాద తీవ్రత పెరుగుతోంది. కర్నూలు ఘటనలో కూడా ప్రమాద తీవ్రత పెరగడానికి మొబైల్ ఫోన్ల పేలుడే కారణమని ప్రాథమికంగా తేలింది. సాధారణంగా మొబైల్ ఫోన్ల పై భాగాన్ని ప్లాస్టిక్ తో, బ్యాటరీలు లిథియంతో తయారు చేస్తారు. ప్లాస్టిక్ క్షణాల్లో అంటుకుంటుంది. లిథియం మంటల్లో చిక్కితే పేలిపోతుంది. అది తెలిసి కూడా ప్రయాణికుల వాహనాల్లో వీటిని రవాణా చేయడం ఇంత భారీ ప్రాణనష్టానికి ప్రధాన కారణమైంది.

## సోమ, మంగళ, బుధవారాల్లో స్కూళ్లకు సెలవు

**ప్రజా భూమి ప్రతినిధి – మచిలీపట్నం**



ఈ నెల27, 28, 29 తేదీలలో జిల్లాలో అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలకు సెలవు దినాలుగా ప్రకటిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ఒక ప్రకటనలో తెలిపారు. మొంత తుఫాన్ కారణంగా ఎలాంటి ప్రాణ నష్టం జరగకుండా నివారించే ఉద్దేశంతో జిల్లాలోని అన్ని రకాల ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు గురుకుల పాఠశాలలు, కళాశాలలు ఇతర విద్యాసంస్థలు అన్నింటికి 3 రోజులపాటు సెలవు దినాలుగా ప్రకటించినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని సాంఘిక సంక్షేమ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంక్షేమ వసతి గృహాలలోని విద్యార్థులందరూ ఈనెల 26 వ తేదీ ఆదివారం సాయంత్రంలోగా వారి వారి ఇండ్లకు వెళ్లే విధంగా పర్యవేక్షించాలన్నారు. ఈ విషయమై క్షేత్రస్థాయిలో సజావుగా అమలయ్యే విధంగా జిల్లా విద్యాధికారి, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంక్షేమ శాఖ అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు.

## మెడికల్ కళాశాల కూటమి ప్రభుత్వం ప్రైవేటీకరణ చేస్తే అడ్డుకుంటాం

**ప్రత్తిపాడు నియోజకవర్గం వైసీపీ కో ఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు**



**ప్రజా భూమి ప్రతినిధి – ప్రత్తిపాడు**

కూటమి ప్రభుత్వం మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణ చేసే కుట్రని అడ్డుకుంటామని ప్రత్తిపాడు నియోజకవర్గ వైసిపి కో ఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు శనివారం అన్నారు. కత్తిపూడిలో పార్టీ శ్రేణుల ఆధ్వర్యంలో ఈనెల 28 వ తేదీన ప్రత్తిపాడు నియోజకవర్గంలో నిర్వహించే ప్రజా ఉద్యమ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని గిరిబాబు పిలుపునిచ్చారు. మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ కత్తిపూడిలో కోటి సంతకాల కార్యక్రమంలో భాగంగా రచ్చబండ కార్యక్రమానికి గిరిబాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.గిరిబాబు మాట్లాడుతూ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ ఆపే వరకు ఉద్యమాన్ని కొనసాగిస్తామని వైసిపి ప్రభుత్వం ఏర్పాటు చేసిన మెడికల్ కళాశాలను ప్రైవేటీకరణ చేయడం దారుణం అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వాణిజ్య విభాగ కార్యదర్శి అడపా సోమేశ్,మాజీ ఎమ్మెల్సీ అంగూరి లక్ష్మీ శివకుమారి అసెంబ్లీ పరిశీలకులు ఒమ్మి రఘురాం,గౌతు స్వామి,నరాల శ్రీను,సప్పా రాంబాబు,చల్లా ప్రసాద్, సకురు గుర్రాజు తదితరులు పాల్గొన్నారు.

## రానున్న ఐదు రోజులు భారీ తుఫాన్

### –తహసిల్దార్ లక్ష్మీ లావణ్య హెచ్చరిక

**ప్రజా భూమి ప్రతినిధి – తాళ్లపూడి**

రాగల 5 రోజులు తుఫాను తీవ్రత ఎక్కువగా ఉంటుందని వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో ఈ నెల 27, 28 తేదీ లలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తాసిల్దార్ లక్ష్మీ లావణ్య తెలిపారు. 110 కి మి వేగంతో గాలులు వీస్తాయని మరియు అధిక వర్షాలు కురుస్తాయని ఈ నేపథ్యంలో దూర ప్రయాణాలు చేయవద్దని ఇంటి వద్దే ఉండమని మరియు ప్రజలు గోదావరి నది పరిసరాలకు వెళ్లవద్దని, చెరువులు వద్దకు వెళ్లవద్దని, తుఫాను తీవ్రత వల్ల కరంటు ఇబ్బంది కలిగి త్రాగునీరు ఇబ్బంది కలగకుండా, ప్రజలు త్రాగునీరు నిల్వ చేసుకోవలసిందిగా, పశువులకు పశు గ్రాసము నిల్వ చేసుకోవలసిందిగా వరి పంట కోత కోసిన రైతులు ధాన్యం తడవకుండా భద్రపరచుకోవలసిందిగా ప్రజలకు, రైతులకు ముందస్తుగా తెలియజేస్తున్నామని తాసిల్దార్ లక్ష్మీ లావణ్య అన్నారు. తాహశీల్దార్ కార్యాలయం తాళ్లపూడి నందు కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడమైనది. 24/7 పనిచేయును ప్రజలు ఏమైనా ఇబ్బందులు ఉంటే కంట్రోల్ రూమ్ నెంబర్ 7993636666 కాల్ చేసి తెలియజేయగలరని మండల ప్రజలకు తహసిల్దార్ విజ్ఞప్తి చేశారు.

## తుఫాను పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : ఎంపీడీవో ఎస్ వెంకటాచలం



**ప్రజా భూమి ప్రతినిధి – కాట్రేనికోన**

బంగాళాఖాతంలో ఏర్పడిన అల్ప పీడన ప్రభావంతో ఈనెల 27, 28, 29వ తేదీలలో అధికంగా వర్షాలు కురవడం, బలమైన ఈదురు గాలులు వీయ డంతోపాటు వాతావరణంలో మార్పులు వస్తాయని కావున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అధికారులందరూ పరిస్థితిని ఎప్పటికప్పుడు గమనిస్తూ ప్రజలను అప్రమత్తం చేయాలని ఎంపీడీవో ఎస్ వెంకటాచలం తెలియజేశారు శనివారం కలెక్టర్ మహేష్ కుమార్ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా తెలియజేసిన అంశాలను పంచాయతీ కార్యదర్శులకు తెలియజేశారు. తుఫాను తీరం దాటే సమయంలో చాలా ఇబ్బందికర పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉంటుందని కావున గ్రామాలలోని ప్రజలను నిరంతము అప్రమత్తం చేస్తూ ఎటువంటి ఆస్తి ప్రాణ నష్టం జరగకుండా చూడాలని ఆయన సూచించారు.

**కార్తీకమాసం సందర్భంగా తగిన జాగర్తలు తీసుకోవాలి :**

కార్తీక మాసం సందర్భంగా నెల రోజులపాటు కుండలేశ్వరం ఆలయానికి అధిక సంఖ్యలో భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో ఎస్ వెంకటాచలం అధికారులను ఆదేశించారు . ఆలయం వద్ద, పుష్కర ఘాట్ వద్ద నిరంతరం పర్య వేక్షణ చేయాలని, శానిటేషన్ తాగునీరు విషయాలలో శ్రద్ధ వహించాలని ఘాటు వద్ద లైట్స్ ను ఏర్పాటు చేయాలని ప్రమాదాలు జరగకుండా తగిన జాగ్రత్తలు చేపట్టాలని తెలియజేశారు ఈ కార్యక్రమాలలో తాసిల్దార్ రవికిరణ్, ఎస్సై అవినాష్, కుండలేశ్వరం దేవస్థానం ఈవో కొర్లపాటి సూర్య వెంకట దుర్గ, డిప్యూటీ ఎంపీడీవో ఎన్ శంకర నారాయణ, ఆర్డబ్ల్యూఎస్ జేఈ సుబ్రమణ్యం, ఏవో సంఘమిత్ర, పంచాయతీ కార్యదర్శులు జెవివి సత్యనారాయణ, పివి రామారావు, ఎం టీవి వర్మ, భాగయ్య, కిరణ్, దుర్గమ్మ, ఏ సురేష్, రెవిన్యూ ఇన్స్పెక్టర్ విశ్వనాథం. అంగన్వాడి సూపర్వైజర్లు తులసి, ఎల్వి రమణి, హెల్త్ సూపర్వైజర్లు, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## శ్రీకాళహస్తి లో ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులపై ఆకస్మిక తనిఖీలు

**ప్రజాభూమి ప్రతినిధి – శ్రీకాళహస్తి టౌన్**

కర్నూల్లో బస్సు దగ్ధమైన ఘటనను దృష్టిలో ఉంచుకొని తిరుపతి జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు శనివారంరాత్రి శ్రీకాళహస్తి ఏపీ సీడ్స్ వద్ద ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులపై అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తున్నారు. శ్రీకాళహస్తి డిఎస్పి కే. నరసింహమూర్తి, మోటార్ వెహికల్ అధికారి దామోదర్ నాయుడు, శ్రీకాళహస్తి వన్ టౌన్ సీఐ ప్రకాష్ నేతృత్వంలో దాడులు కొనసాగుతున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా చోటుచేసుకుంటున్న ప్రైవేట్ బస్సు ప్రమాదాలను దృష్టిలో ఉంచుకొని ఈ తనిఖీలు చేపట్టినట్లు అధికారులు తెలిపారు. వాహన పత్రాలు, లగేజ్ పరిమితి, అత్యవసర ద్వారాలు సరిగ్గా పని చేస్తున్నాయా లేదా అని వంటి అంశాలను క్షుణ్ణంగా పరిశీలిస్తూ, డ్రైవర్లకు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు కూడా నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో వన్ టౌన్ ఎస్ఐ కె రవి, కే వెంకటరమణ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## స్పందన ఫైనాన్స్ లో 1.44 లక్షల లోన్లు మాయం చేసిన ఆరుగురిపై కేసు నమోదు

**ప్రజాభూమి ప్రతినిధి – అమలాపురం**

అమలాపురం ఎర్ర వంతెన వద్ద నున్న స్పందన ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ లో రూ.1.44 లక్షలు మాయం చేసిన ఆరుగురిపై శనివారం కేసు నమోదు చేసినట్లు పట్టణ సీఐ పి వీరబాబు తెలిపారు. స్పందనలో లోన్ రికవరీ అధికారులుగా పని చేస్తున్న వారి బండారం ఆడిట్ లో బయట పడింది. స్పందన మేనేజర్ పలివెల వినోద్ బాబు ఇచ్చిన ఫిర్యాదు మేరకు లోన్ రికవరీ అధికారు లుగా వ్యవహరిస్తున్న కాసా కార్తీక్,గెడ్డం కుమార్,దాసరి.విష్ణు ప్రకాశ్, కోసూరి గోపి,కోసూరి ప్రేమ్ కుమార్,చిన్నారావులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు సీఐ పి వీరబాబు తెలిపారు ,